# ఋణానుబంధం

## సాయినాథునితో....

షిరిడీలో జీవించివున్నప్పటి లీలా విశేషాలు






తెలుగు రచయిత

డా॥ ఓరుగంటి ప్రసాద్


Vijaya
HYDERABAD
EDIBLE OILS
Refined Sunflower Oil
OUR NEW LAUNCHED PRODUCTS

# ఋణానుబంధం
## సాయినాధునితో....

షిర్డిలో జీవించివున్నప్పటి లీలా విశేషాలు..




ఇంగ్లీషులో సేకరణ మరియు రచయిత

**విన్ని చిట్లూరి**

తెలుగు రచయిత

**డా॥ఓరుగంటి ప్రసాద్**

| | | |
|---|---|---|
| మొదటి ప్రచురణ | : | ఏప్రిల్ 2022 సంవత్సరము |
| కాపీలు | : | 500 |
| వెల రూ. | : | 150/- |
| ప్రచురణ మరియు ప్రతులకు | : | శ్రీ శిరిడి సాయిబాబా మందిరము<br>రోడ్ నెం.4, లక్ష్మీనగర్ కాలనీ<br>సైదాబాద్, హైదరాబాద్<br>తెలంగాణా-500 059 |
| ఫోన్ | : | 8019262315 |
| ప్రింటింగ్ | : | శ్రీసాయిరాం ప్రింటర్స్, హైదరాబాద్<br>040-23232316 |
| డి.టి.పి | : | ప్రత్తి ప్రవీణ<br>7842912234, 9154603678 |


* * *

| విషయ సూచిక | పేజి నెం |
|---|---|
| కృతజ్ఞతలు | vi |
| సాయి జ్ఞాన యజ్ఞం | vii |
| ముందుమాట | viii |
| గుర్తింపు | x |
| పరిచయం | xii |
| దేవ్ బాబా విజియాసీ అనంత ప్రభు వాలవాల్కం | 1 |
| ఆనందరావు త్రింబకే కొర్డిక్ | 5 |
| అమిదాస్ భవాని మెహతా | 9 |
| ఫిరోజ్ షా హర్మోజి పుడుమ్‌జి | 10 |
| సమదృష్టి | 11 |
| మునిము మరియు 2 1/2 లక్షలు | 13 |
| ఉద్ధ వేశ్ ఎలియాస్ శ్యామ్ దాస్‌బాబా | 15 |
| దాహము తీర్చుట | 19 |
| గిరినార్ పర్వతం మీద శ్యామదాస్ | 22 |
| రామచంద్ర ఆత్మారామ్ తర్కడ్ | 25 |
| మూడు అణాలు - లక్ష రూపాయలు అగును | 27 |
| కృష్ణాజి కాశీనాథ్ జోషి | 29 |
| శ్యామదాస్ మరియు ద్వారకా | 33 |
| రామచంద్ర పాటిల్ | 40 |
| హజరత్ దుర్వేశ్ హాజీ మహమ్మద్ సిద్ది ఫాల్కే | 57 |
| నీలకంఠ రామచంద్ర సహస్రబుద్దె అలియాస్ బాబా సాహెబ్ | 63 |
| లక్ష్మణ్ కృష్ణాజీ నూల్కర్ అలియాస్ తాత్యాసాహెబ్ నూల్కర్ | 65 |
| విశ్వనాథ్ లక్ష్మణ్ నూల్కర్ | 69 |
| మైనాతాయి గణేష్ కువేకల్ర్(చందోర్కర్ కూతురు) | 70 |
| బప్పాజి లక్ష్మణ్ రత్నపార్కె | 71 |
| అన్నా సాహెబ్ కరిందకర్ | 74 |
| శేఖరం హరి అలియాస్ బాపు సాహెబ్‌జోగ్ | 77 |
| సాకురిలోని బాపుసాహెబ్ సమాధి | 81 |
| ప్రలాద్ రామచంద్ర ములెశాస్త్రి | 81 |

| | |
|---|---|
| అద్యేంద్ర సరస్వతి అలియాస్ ఘోలప్ స్వామి లేక బాబాస్వామి | 83 |
| గోపాలరావు ముకుందరావు బుట్టి | 86 |
| ఇటుక | 90 |
| అ రెమాజ సవా రూపియా॥ | 93 |
| బాలక్రిష్ణ కేశవ్ వైద్య అలియాస్ దాదా మహరాజ్ పట్గ్వాంకర్ | 95 |
| విష్ణుగటి | 97 |
| పంగ్యా మరియు  నాణెము | 99 |
| కాశీబాయికి బాబాగారు తన పన్ను ఇచ్చుట | 100 |
| పూనెలోని శివాజినగర్ గుడిలో బాబాగారి దంతము ఎలా ప్రతిష్ఠించారు | 102 |
| లక్ష్మీభాయి గణేష్ కపర్దె | 103 |
| దామోదర్ వామన్ అత్వాలె అలియాస్ దాము అన్న | 104 |
| మారిఆయి మరియు మరణం | 108 |
| చెడు ఆత్మ యొక్క లీల | 111 |
| వినాయక శంకర్ గిరిధర్ | 112 |
| ఆనందరావు పాఖర్డే | 115 |
| గోవింద్ దామోదర్ పండిట్ | 116 |
| లక్ష్మీ బాయి తుసె | 119 |
| శకారామ్ క్రిష్ణపాంగార్కర్ | 121 |
| రామచంద్ర కేశవ్నాయక్ | 124 |
| నాగిన్దాస్ మోతీలాల్ | 127 |
| ఒక గృహస్థుడు మరియు అతని చిన్ని తమ్ముడు | 128 |
| తుముచె మి భర్ వాహినె సర్వతా | 132 |
| నువ్వు ఎంత గొప్ప తల్లివి? నీ బిడ్డను తీసుకో | 133 |
| కాశీనాధ్శంకర్ దుబె మరియు రఘునాథ్ దుబె | 134 |
| ఏకసాయి భక్త కడూన్ | 136 |
| శ్రీమతి జోగ్ మరియు గేదె/ దున్న | 138 |
| జోగ్ మరియు గంగాస్నానము | 140 |
| విఠలుని దర్శనము | 142 |
| శంకరరావు గవాంకర్ మరియు లాలా లక్ష్మీ చంద్ | 145 |
| యోగ మరియు సిద్ధులు | 152 |

| | |
|---|---|
| షిర్డిలో అన్నపూర్ణ దేవత | 154 |
| బాబాగారు తర్కడ్ ఇంటికి 3సార్లు బిక్షకు వెళ్ళుట | 156 |
| బాబాంచ హేమద్రిపంత్ సాన్‌విడాబాబాకు సమర్పించుట | 158 |
| రామకృష్ణ నానా వగల్ మరియు హరిశ్చంద్ర పితలె | 160 |
| హరిశ్చంద్ర పితలె మరియు అతని మూర్ఛ కొడుకు | 164 |
| పురుషోత్తమ్ ఆర్. అవస్థి మరియు రాధాకృష్ణమాయి లీలలు | 165 |
| అవస్థి ప్రసాదము | 166 |
| మాధవరావ్ దేశ్‌పాండే (శ్యామా) | 167 |
| రామాయణం నేర్చుకోవాలనే శ్యామా అన్వేషణ | 168 |
| శ్యామాకి కంట్లో అంటువ్యాధి వచ్చుట | 169 |
| బాబా శ్యామాకు మూడు లోకములు చూపించుట | 171 |
| శ్యామా మరియు విష్ణు సహస్ర నామము | 172 |
| శ్యామా మరియు డబ్బులు | 174 |
| శ్యామా నాగపూర్ ప్రయాణం | 177 |
| శ్యామా మరియు ఏకాదశి ఉపవాసము | 178 |
| రామచంద్ర యమ్ అద్కర్ | 180 |
| గోపాలరావు సోమనాథ్ నిమోన్‌కర్ | 181 |
| సరోజినిములె | 183 |
| బాబాగారి జేబు | 184 |
| సావిత్రి బాయి రఘునాథ్ టెండుల్కర్ | 187 |
| మహదేవ్ యన్ చందోర్కర్ అలియాస్ బాపు | 189 |
| బాబు చందోర్కర్ అలియాస్ వాసుదేవ్ నారాయణ్ చందోర్కర్ | 192 |
| రఘువీర్ బి.పురందరె | 192 |
| కె.జె భీష్మ యొక్క సమాధి | 194 |
| లక్ష్మీభాయి చించినీకర్ | 195 |
| అబ్దుల్‌జాన్ పఠాన్ | 198 |
| రామ్‌బాబా | 199 |
| బాలాసాహెబ్ రుద్ర | 200 |
| ముక్తాయింపు | 202 |

# కృతజ్ఞతలు

* తెలుగులోకి అనువదించడానికి అనుమతినిచ్చిన శ్రీ విన్ని చిట్లూరి గారికి
* నా భార్య అనంతలక్ష్మి సత్యవతికి
* ముద్రణకు ఆర్థికంగా సహకరించిన తెలంగాణ రాష్ట్ర సహకార నూనె గింజల ఉత్పత్తిదారుల సమాఖ్య ఇమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. సురేందర్ గారికి
* శ్రీ సాయిజ్ఞాన యజ్ఞము వారికి
* సాయిరాం ప్రింటర్స్ అధినేత నాగేశ్వరరావు గారికి, వారి సిబ్బందికి
* డి.టి.పి. చేసిన ప్రత్తి ప్రవీణ గారికి
* షిర్డి సాయిబాబా మందిరము లక్ష్మీనగర్ ట్రస్టు మెంబర్లకి

సాయి పాద రేణువు
డా॥ఓరుగంటి ప్రసాద్

ఆధ్యాత్మిక చింతనయే ప్రధాన లక్ష్యంగా శ్రీ సాయిబాబా కథలలోని మాధుర్యాన్ని, బాబా అమృతతుల్యమైన పలుకులను
ప్రతి బాబా భక్తుని ఇంట ప్రసరింపచేయాలనే లక్ష్యంతో ఏర్పడినదే...

# "శ్రీసాయి జ్ఞాన యజ్ఞం"

## విన్నపం

**రోజుకి ఒక్క అధ్యాయం అయినా పారాయణచేద్దాం**

**నిజమైన సాయి తత్వాన్ని ఆచరిద్దాం.. తద్వారా సాయికృపకు పాత్రులవుదాం.**



* వీటిలోని ప్రతి అధ్యాయంలో మానవజీవిత పరమార్థమేమిటో బోధపడుతుంది.
* ప్రతి పదంలోనూ ఆధ్యాత్మిక ప్రభోదం కన్పిస్తుంది
* సంపూర్ణ భక్తి భావంతో సాయికి సర్వస్యశరణాగతి చేస్తే వారి యొక్క దివ్యాశిస్సులు మనపై వర్షించగలవు.
* బాబా యొక్క ప్రేమ అనంతం!! అసామాన్యం!!

## సంకల్పం

**సచ్చరిత్ర లేని ప్రతి బాబా భక్తుని ఇంటికి "సాయి సచ్చరిత్ర" మరియు "స్తవనమంజరి" గ్రంధాలను ఉచిత వితరణ చేయడం**

**శ్రీసాయి జ్ఞాన యజ్ఞం**

**శ్రీ సాయినాథుని కృపతో...** **ఫోన్ : 8555097978, 789300 288**

# ముందుమాట

మా నాన్నగారు, ఆయన శిరిడీ పర్యటనలో ఒకసారి 1950 సం॥లో ఎన్.వి. గుణాజి యొక్క శ్రీ సాయి సచ్చరిత్రను తెచ్చారు. మేము ఆ గ్రంథమును వరుస క్రమంలో చదివితిమి. అప్పుడు నేను ఒక కథా పుస్తకము వలె చదివాను. సాయిబాబా లీలలను మరియు ఆయన దివ్యత్వమును గ్రహించాను. కొలది సంవత్సరములో దానిని నేను మరల మరల చదివాను. కానీ నాకు చాలా విషయములు అర్థం కాలేదు. శ్రీమతి తార్ఖడ్ కుమారుడు ద్వారకామాయిలో బాబా ముందర కూర్చొని ఉండెను. అతను తన ఇంటికి వెళ్ళి బాబా చిత్రపటమునకు నైవేద్యం ఇవ్వాలని చెప్పెను. ఇది నాకు అర్థం కాలేదు. ఈ బాలుడు యెవరు? అతను తన ముందర ఉన్న సాక్షాత్ ఈశ్వరుడు బాబాకు నైవేద్యం ఎందులకు ఇవ్వరాదు? ఈ కథలోపల ఇంకొక కథ వున్నాదా? (శ్రీసాయి సచ్చరిత్ర అధ్యా-9)

పంచభూతములను తన అదుపులో ఉంచిన సాయిబాబా, దేవాదిదేవుడు (సాయి సచ్చరిత్ర అధ్యా-11) మొహిద్దీన్ చేతిలో కుస్తీలో ఓడిపోయిన సంగతి నన్ను చాలా చికాకు పరిచినది. (అధ్యా-5) ఈ జగత్తును సృష్టించి, పరిపాలించు పరమాత్మ! సర్వ వ్యాపృడగు సాయిబాబా, పందెంలో ఓడిపోయి చిరిగిన కఫ్నీని ధరించిరి. ఇది దేనికి సంకేతం? సాయిబాబా భగవంతుడు అయినప్పటికీ, ఆయన వ్యక్తిగతంగా, సామాన్య మానవునికి, అనాగరకుడగు గ్రామస్థునికి, విద్యనభ్యసించినవారికి మరియు భక్తునికి దరిదాపులో ఉండిరి. పేదలు, ధనికులు, ప్రసిద్ధులు, సాధారణ జనులు, అందరూ బాబా పాదముల వద్ద వ్రాలిరి. బాబా చమత్కారముల వలన ఇది సాధ్యమైనదా? కానియెడల ఆయన సమదృష్టియా? ఇంకేదైనను గాఢీముగ, ఋణానుబంధము (కర్మబంధము) వారిని శిరిడీకి గొనివచ్చెనా? వారిని దేనిని కోరి శిరిడీకి రాలేదు! వారు తమ శేషజీవితమంతయూ సాయిబాబాపై భక్తితోనే గడిపిరి. సాయిబాబా యొక్క ప్రేమ, దివ్యత్వము మరియు కరుణ సమదృష్టి, ప్రతి యొక్క భక్తునికి ఆయనపై మిక్కిలి ప్రీతిని గూర్చెను.

శ్రీ సాయి సచ్చరిత్రలో, అనేకముగ ప్రతి అధ్యాయములలోను నాకు అర్థముగాని (గ్రహించుటకు వీలుకాని) కొన్ని భాగములు, పదములు మరియు పిట్టకథలు వుండినవి. అందువలన వాటి జవాబులు కొఱకు నేను ప్రయత్నించాను. అందులో ఒక భాగమున సాయి అంకిత భక్తుల వంశీయులను కలిశాను. వారి పూర్వీకులను గురించి మరిమరి ప్రశ్నించాను. నేను సాయిలీల పత్రికలను, యితర పుస్తకములను చాలా వాటిని చదివాను. వాటి నుండి కొంత జవాబులు లభించెను. నా స్నేహితురాలు మంజులను ఉపనిషత్తులు మొదలగు వాటిని చదివి, నాకు జవాబులు తెలియజేయమని చెప్పాను. వాటికి సంబంధించిన సూచన పత్రములతో (References) తెలియజేయమని కూడా చెప్పాను. ఆమె ఆ విధముగనే జేసెను. గురువులు ఆ విధముగానే చేయుదురు. అన్ని విషయములు ఈ పుస్తకమునందు లేవు. నేను చాలా జవాబులు కనుగొన్నాను. మీ యందరిలో చాలామంది యిలాగే చేసి వుంటారని నమ్ముచున్నారు. కొన్నింటిని నేను జతచేశాను. మీకు వేరైన సమాధానములు తెలిసి వుండవచ్చును.

ఈ పుస్తకము కొందరు భక్తుల జీవితములు, ఛాయాచిత్రములు మరియు లీలతో కూడిన చిత్ర రూపదర్శిని (Kalidoscope) ఇవి వారికి సాయిబాబాతో గల కర్మ మరియు ఋణానుబంధ సంబంధములను విశదీకరించును. ఈ దృశ్యములు చాలా కాలము మనతో నిలిచిపోవునని నాకు దృఢనమ్మకము గలదు. ఈ పుస్తకము శ్రీ సాయి సచ్చరిత్ర పఠనమును సులువు మరియు ఫలవంతము చేయునని నమ్ముచున్నాను.

- విన్నీ చిట్లూరి

# గుర్తింపు
## (ACKNOWLEDGEMENT)

సాయిబాబా భక్తుల వంశీయులను వెదికి వారి వద్ద నుంచి, విషయములను సేకరించిన శ్రీయుతులు సదా ఎన్. ఘోడే గారికి నా కృతజ్ఞతలు. సాయి సచ్చరిత్రములో చెప్పబడిన పేర్లను (భక్తుల నామములను) మాత్రము ఆధారము చేసికొని, కార్యమును ప్రారంభించిరి. వారి చిరునామా/విషయములు మరియు దూరసంవాదక యంత్రము (టెలిఫోన్) ఏమియు లేవు/తెలియదు. సాయిబాబా యందు స్థిరమైన నమ్మకము మాత్రమే చేబట్టిరి. ఘోడేగారు, చాలాసార్లు, అపరిచితులను వారికి ఫలానా భక్తుని గురించి తెలియునా అని నేను ప్రశ్నించితిని. వారి వద్ద నుంచి జవాబు యిలా లభించినది, "ఈ రోజులలో పూర్తి విలాసం యున్న యెడల కూడా, ఒకరిని కనుగొనుట కష్టము. అటులైన నీవు యనబది సంవత్సరముల పురాతనమైన పేరుతో ఉన్న వ్యక్తిని గురించి అడుగుచున్నావు. నీకు మంచి ఫలితములు కలుగాక". కాని 'సదా' సాయిబాబా కార్యమునందు ఏదియు దుర్లబము కాదు యని నిర్ధారించుకొనిరి. ఆయనకు ఆ వ్యక్తులను/ నామములను గురించి తెలియవచ్చెను. "ఏలాగు?" అని నేను ప్రశ్నించితిని. "సాయిబాబా ద్వారా"యని యితను శాంతముగా చెప్పును.

నా స్నేహితురాలు మరియు గురువైన ఎస్.మంజుల గారికి కృతజ్ఞతలు. ఆమె ప్రశ్నలకు జవాబులు వెతికెను. ఆమె, శాంతముగా సంస్కృత పదములకు అర్ధములను, మరల, మరల తెలుపును. నేను రాత్రి పగలు పిచ్చిగా ఆమెను ముఖ్యముగా "సిద్ధిక్ ఫాల్కే"ను గురించి అడిగిన విషయములను తెలుసుకొన్నావా? అని ప్రశ్నించాను. సాయిబాబా 12 అంకెను తరచుగా ఉపయోగించువారు. దాని అర్ధమును గురించి ప్రశ్నించాను. మంజుల నాకు సంఖ్యాశాస్త్రముల గురించిన పుస్తకములను పంపును. కానీ నాకు జవాబు లభింపలేదు. తరువాత ఆమెను నాకు సంతృప్తికరంగా విశదీకరించును. నా స్నేహితురాలికి కృతజ్ఞతలు.

హైదరాబాద్ నివాసి వి.వి. లీలాధర్‌గారు, శిరిడీకి పలుమార్లు రాకపోకలు

గావించిరి. ఆయన ఛాయాచిత్రములను కంప్యూటర్ (గణనయంత్రము) ద్వారా సూక్ష్మ (స్కేన్) పరీక్ష చేయుటయందు సహాయము చేసిరి. నాకు కంప్యూటర్ పరిజ్ఞానము లేనందువలన ఆయన సహకరించిరి. ఆయన తెలుపుటకు వీలుకాని అనేక విధములుగా, సంతోషముతో, నాకు సహాయము చేసిరి.

నేను శ్రీయుతుల సురింధర్ ఘూయ్ గారిని మరియు ఆయన సిబ్బందులకు, నా ఉపకారస్మృతులను (ధన్యవాదములు) తెలిపికొనెదను. వారు, వారి వ్యవధిని చాలాసేపు నాతో గడిపారు. ఈ పుస్తకమును ఆవిష్కరించుటకు, చాలా విధములుగా సహాయపడిరి.

తమ గృహములను తెరిచి మరియు హృదయములను విప్పి, సాయిని గురించి తెలిపిన విషములకు, ప్రతి యొక్క సాయి భక్తునికి నా హృదయపూర్వక కృతజ్ఞతలను తెలిపికొనెదను. అతనిని ఛాయాచిత్రములు తీసుకొనుటకు అనుమతించి, వారి పూర్వీకుల గురించి వారికి తెలిసిన పూర్తి విషయములను తెలిపినందులకు వారికి నా ధన్యవాదములు. వారు, అతని ప్రశ్నలకు జవాబులను అంతులేని శాంతితో మరియు వినయములతో ఒసగిరి.

– విన్నీ చిట్లూరి.

* * *

# పరిచయం

"ఋణానుబంధం" అను పదము సాహిత్యాత్మకముగా "కర్మఋణము" అను అర్థము వచ్చును. దీని యొక్క సరియైన అర్థము వ్రాయుట బహు దుర్లబము. ఏలనగా అలా చేయుటలో బాబా సూక్ష్మభేదములు లోపించగలవు. సాయిబాబా భక్తుల జీవిత ములను చదివినప్పుడు ఈ ఋణానుబంధము అను పదములకు లోతైన అర్థము గలదని తెలియనగును. పెక్కు జన్మల యందు ఈ బంధము నెలకొని యుండెను.

సాయిబాబా భక్తులకు వివిధ నేపధ్యములు (ప్రాతిపదికలు) గలవు. కొందరు బాగుగ (ఉన్నతముగ) చదువుకొన్నవారు. ఇతరులు అనాగరికులైన గ్రామీణులు. కొందరు యువకులు కాగా మరికొందరు మధ్య వయస్కులు. వారి వృత్తులలో స్థిర పడినవారు. కొందరు శిరిడీకి ఏ ఆపేక్షలేకనే వెళ్ళిరి. మరికొందరు ఆకస్మాత్తుగ వెళ్ళిరి. వారు సాయిబాబాను దర్శించిన తక్షణమే వారి జీవితములలో మార్పులు కలిగినవి. కర్మ బంధములు నిప్పారినవి. ఈ విధముగా వారు ప్రత్యక్ష దైవము సాయిబాబాతో ఉండుటకు పలుమార్లు శిరిడీకి రాకపోకలు సాగించిరి. బాబా వారికి పిడికెడు ఊదీని ఒసగిరి. తరువాత కాలమున వారికి ఏమి సంభవించినను, తనకు సాయిబాబా తోడుగా ఉండెదరని తెలియవచ్చెను.

ఈ పుస్తకము లీలలు, ఛాయాచిత్రములు, మరియు సాయిభక్తుల జీవితములను చూపు చిత్రరూపదర్శిని. ఇది సాయి సచ్చరిత్రను పఠించుటకు సులభవంతముగ మరియు ఫలవంతముగజేయును.

విన్ని చిట్లూరి అరవంకాడు (నీలగిరి)లో జన్మించిరి. మధ్యప్రదేశ్‌లోని జబ్బల్‌పూర్‌లో విద్య గడించిరి. ఢిల్లీలో వున్న సరెన్ హాస్పిటలలో శిశు వైద్యమును గురించి పై చదువులు చదివిరి. తరువాత ఆమె అమెరికాకు పయనించిరి.

అచ్చుటి వైద్యశాస్త్ర పరీక్షలో ఉత్తీర్ణులైరి. అమెరికక్ అకాడమి శిశు చికిత్సలో నిపుణురాలు యను బిరుదును పొందిరి. అమెరికాలో నివసించునపుడు తమ కుటుంబముతో గల కర్మ బంధములను గూర్చి చింతింప నారంభించిరి. ఆమె తండ్రి సాయిబాబాను పూజించుచుండిరి. కావున ఈమె కూడా చిరుప్రాయము నుండి బాబాను పూజించుచుండిరి. బాబాను 60సం॥లు సేవించిరి. ఈమె బాబాను మంచి స్నేహితుడను భావముతో పరిగణించుచుండిరి. ఎందులకనగ, ఈమె ఏమి చేసినను, బాబా అనురాగము చూపుచుండిరి.

ఈమె వైద్య వృత్తి నుంచి 50వ సం॥న విరమించి, 1994సం॥న శిరిడీకి వచ్చి స్థిరనివాసమేర్పరుచుకొనిరి, సాయిబాబాను గురించి అధికముగ తెలిసికొనుటకు ప్రయత్నించుచుండిరి. సాయిబాబాను గురించి ఎంత అధికముగ తెలిసికొనినను, యింకను తాను అజ్ఞానిగానే వుండుటను గ్రహించిరి. ఆహా, అతి గూఢమైన సాయిబాబాను గురించి కొంచెము తెలిసికొనవలెనినను, ఆమె పెక్కు జన్మలను పొందవలెను. కాని ఆమె అన్వేషణము యింకను సాగుచునే యున్నది.

* * *

# దేవ్ బాబా విజియాసీ అనంత ప్రభు వాలవాల్కర్

దేవ్‌బాబా తండ్రి రాజారామ్‌కాక సింధు దుర్గము ప్రాంతములోని వలావల్ ప్రాంతమునకు చెందినవారు. అందువలన వారు వలవాల్కర్‌లు అని పిలువ బడుతుంటారు. వారు సత్కుల్‌కుదార్ దేశ్‌కార్ వంశమునకు చెందినవారు. వారు చాలా భగవత్‌భక్తి ఆధ్యాత్మిక భావము కలవారు. వారు దభోల్కర్‌కుమార్తె క్రిష్ణబాయి ఎలియాస్ సీతాబాయిని 1916లో వివాహము చేసుకున్నారు.

వారు బొంబాయిలోని గిరిగామ్‌లో కాపురం పెట్టారు. ఎందుకంటే వారికి అక్కడ అకౌంటేంట్ జనరల్ ఆఫీస్‌లో ఉద్యోగము వచ్చింది. వారు వారకారి సాంప్రదాయము అనుసరిస్తూ విఠల్ దేవుణ్ని ప్రార్థించేవారు. (ఈ సాంప్రదాయం వారు పండరిపురం నడిచి వెళ్తుంటారు.) దేవ్‌బాబా (ఫోటో10) నలుగురు అన్నదమ్ములు మరియు చెల్లెలు తరువాత వాడు. గిర్‌గామ్ మారుమూల ప్రాంతము అవ్వడం వలన వారు దాదర్‌కి మకాము మార్చారు. సీతాబాయికి అది మొదటికాన్పు అవడం వలన బంద్రాలోని తల్లిదండ్రుల ఇంటికి వెళ్ళింది. ఆవిడ గర్భవతిగా ఉన్నప్పుడు అనారోగ్యంగా వుండేది. బహుశా అది ధనుర్వాతం అయివుండవచ్చు.

ధబోల్కర్‌కి ఈ విషయంలో ఆందోళనగా వుండేది. వారు షిర్డికి వెళ్ళి బాబాకు ఈ విషయం చెప్పారు. బాబా గారు ప్రసవం సుఖంగా జరుగుతుందని హామీ ఇచ్చారు. మరియు వారికి ఒక కొడుకు పుడతారని చెప్పారు. బాబా గారి హామీ మీద ధబోల్కర్ ఇంటికి వచ్చి బాబా గారి సహాయము ప్రార్థించసాగాడు. రాజారామ్ తనకు జ్ఞానేశ్వరిలాంటి కొడుకు కలగాలని పాండురంగణ్ణి ప్రార్థించసాగాడు.

ప్రసవ సమయం దగ్గరపడుతుంది. ధబోల్కర్ ఆతృతగా బయట ఎదురు చూడసాగాడు.

1918 ఏప్రిల్ 13న ఇంటికి వెళ్ళి చూసినప్పుడు అక్కడ ఒక అద్భుతం జరిగింది. ఆ తల్లి ఆ పిల్లవాడిని ఒక మూల ముట్టుకోకుండా పడివేసింది. (కౌగిలించుకోకుండా) ఆ అబ్బాయి ఒక మూలపడి ఉన్నాడు. కాని అక్కడ అద్భుతంగా ఒక కాంతి వలయం కిరణం ఆ అబ్బాయి చుట్టూ వుంది. అలాగే ధబోల్కర్ చుట్టూ కూడా ఒక కాంతి వలయం ఉంది.

ఆ కుర్రవాడిని పట్టుకోవడానికి సేవ చెయ్యడానికి ఆమె తల్లిగా భయపడింది. కాని ధబోల్కర్ ఆ కుర్రవాడిని తీసుకుని షిర్డి వచ్చాడు. నేరుగా ద్వారకామాయి వెళ్ళి బాబా గారి పాదాల మీద ఆ కుర్రవాడిని పడుకోబెట్టాడు. తన కొడుకు వింతప్రవర్తన నిరాశ, నిస్పృహల గురించి బాబాకు జరిగినదంతా వివరించాడు. ఇంతలో బాబా గారు ఆ బాలుడిని తన ఒడిలోకి తీసుకుని నెమ్మదిగా కొట్టారు. ఆ అబ్బాయి నోట్లో వేలు పెట్టి లాలించారు. ఆ అబ్బాయి చప్పరించగానే పాలు వచ్చాయి.

సాయి సచ్చరిత్ర 4వ అధ్యాయము, బాబాగారి అద్భుతమైన లీల గురించి ఇవ్వబడినది. (ఫోటో 19) దాసగణుకు ప్రయాగ వెళ్ళి గంగాయమునలో స్నానం చెయ్యవలసిన అవసరం లేదని అవి ఇక్కడే ఉన్నాయని చెప్పారు. బాబా గారి పాదాల వద్ద దాసగణు తల ఆనించగానే బాబాగారి పాదముల నుండి గంగా యమున నదులు ప్రవహించాయి. ఇక్కడ బాబాగారు తన వేలిద్వారా ఆ చిన్నారిని సాకారు. దీనినే అంగుష్టం అని అంటారు. చిన్ని కృష్ణుడు నోట్లో వేలు పెట్టుకొని కనిపిస్తుంటారు. పాలు కారిపోతూ కనిపిస్తుంటాయి.

ఇక్కడ బాబా గారు చిన్నారిని వేలుతో పాలు త్రాగించారు.

శంకరాచార్యుల వారు వ్రాసిన ప్రభోధ సుధాకరంలో వ్రాయబడిన ఒక చక్కటి సూక్తి క్రింద ఇవ్వబడినది.

గంగానది విష్ణు పాదాల నుంచి ఉద్భవించింది. అది భూమి మీదకు వచ్చినప్పుడు శివుని జటాఝూటంలో పడింది. దాని యొక్క ఉధృతి తగ్గింది. కృష్ణుడు సత్‌చిదానందము అని దీని అర్ధం. మరియు సమస్త జీవులకు, దేవతలకు

అందరికీ తానే ఆత్మ మరియు సృష్టికి మూలాధారము. అందువలన బాబా శ్రీకృష్ణ పరమాత్ముడే.

దేవ్‌బాబాకి బాబా గారి అనుగ్రహము ఎల్లవేళలా ఉండేది. అతను ప్రాథమిక విద్య మరాఠి మాధ్యమంలో చదువుకున్నారు. అతను స్కూలుకు ఎక్కువగా వెళ్ళేవాడు కాదు. అతను తరచుగా దగ్గరలో ఉన్న స్వామి సమర్ధ ఆశ్రమానికి వెళ్ళి ధ్యానం చేసేవారు. వారికి స్వామి సమర్థ ఆశీర్వాదము కూడా లభించింది. అతను చిన్న వయస్సులోనే వ్యాయామ అధ్యాపకుడుగా కూర్చీలోని కుర్లా మున్సిపల్ కిర్దె కేంద్రములో పనిచేసారు. అతను విద్యార్థులను సమదృష్టితోను, ఆత్మీయంగాను చూసేవారు. అక్కడ రెండు కులాలకు చెందిన విద్యార్థులు వుండడం వలన, వారు బాబాదేవ్, వేరే కులం వారిని బాగా చూస్తున్నారని అపోహలో వుండేవారు. ఆ విషయంపై వేరే ఉపాధ్యాయులకు ఫిర్యాదు చేసారు. ఒక ఉపాధ్యాయుడు వీరికి గట్టిగా బుద్ధి చెప్పాలని అనుకున్నాడు. ఈ లోపల కొంతమంది ఉపాధ్యాయులు ఈ విషయమై బాబాదేవ్‌కు చెప్పారు. బాబాదేవ్ సర్వ సామాన్యంగా అతడు రోజు స్కూలుకి రాడు అని చెప్పాడు. అనుకోని విధంగా ఆ ఉపాధ్యాయుడు స్నానానికి వెళ్ళి నీటిలో మునిగిపోయి చనిపోయాడు. ఇది జరగగానే బాబా తనకు సిద్దులు ఇచ్చారని బాబాదేవ్ గ్రహించాడు.

తను దైవము గురించి మాత్రమే పనిచేయాలని, ఇతరుల గురించి కాదని నిశ్చయించుకున్నాడు. తను చాలా తీర్థయాత్రలు చేసి హిమాలయాల్లో స్థిరపడ్డాడు. హఠయోగము నేర్చుకొని, ఆధ్యాత్మికంగా ఎదిగాడు.

1945సంవత్సరమునకు చాలా అస్వస్థతలో ఉండి, తన చావు తథ్యమని తెలుసుకుంది. తల్లిని కలుసుకొని బాబాదేవ్ ఒక మంత్రము ఇచ్చి స్మరణ చెయ్యమన్నాడు. అతను షిర్డి వచ్చి సమాధి మందిరములో కూర్చొని సాయిసచ్చరిత్ర పారాయణం చెయ్యడం మొదలుపెట్టాడు. పారాయణం మధ్యలో ఉండగా వారి తల్లికి ఆరోగ్యం బాగోలేదని టెలిగ్రామ్ వచ్చింది. తను వెళ్ళి తన తల్లిని చూడవచ్చునా అని బాబాని అడగగా, బాబా తప్పకుండా వెళ్ళు అని

చెప్పారు. కాని ఆ తక్కువ సమయంలో, అంతదూరం వెళ్ళడం ఎలా అని మధనపడసాగాడు. అంత తక్కువ సమయంలో బాబా వెళ్ళమని ఎలా చెప్పారు అని మధనపడసాగాడు.

బాబాగారు అతని ముందు నిలబడి హామీ ఇచ్చారు. బాబాగారు ఒక గుర్రాన్ని తీసుకువచ్చి. సూక్ష్మ శరీరంతో తనతో రమ్మనమని చెప్పారు. వారిద్దరూ దాదర్ చేరుకున్నారు. అక్కడ తల్లిని కలుసుకొని, బాబాగారు మనతో ఉన్నారని ఆవిడకు అనాయాస, ప్రశాంతమైన మరణము లభిస్తుందని చెప్పాడు. ఆమె ప్రశాంతంగా మరణించింది. అతడు షిర్డి వచ్చి పారాయణము పూర్తి చేసాడు. అతడు తనతల్లి మరణము గురించి అందరికీ చెప్పగా ఎవ్వరూ నమ్మలేదు. ఎందుకంటే అతడు పారాయణంలో ఉన్నాడు కనుక, ఎవ్వరికి నమ్మకం కుదరలేదు.

1952లో కిషోర్‌భాయిని పెళ్ళి చేసుకున్నాడు. అప్పటి నుండి సాయితో ఆధ్యాత్మిక ప్రయాణము మొదలు అయ్యింది.

దంపతులు ఇద్దరు అంబర్‌నాథ్‌లోని తమ పూర్వీకుల గృహంలో కాపురం పెట్టారు. 1967లో మొదటి అంతస్థులో సాయిబాబా మందిరము నిర్మించారు. సప్త ధాతువులుతో కూడిన విగ్రహము తయారుచేసి ప్రతిష్టించారు.

బాబాదేవ్‌కి చాలామంది శిష్యులు వుండేవారు. వారందరినీ బాబా గారిని ప్రార్థించమని చెప్పేవాడు. 1994 మే 25, వైశాఖ వైద్య అపర ఏకాదశి నాడు ఒక ఫలవంతమైన జీవితం గడిపాక నిర్యాణం చెందాడు. తన బంధువులకు ఎటువంటి కర్మలు ఇతర పూజా కార్యక్రమాలు చెయ్యవద్దని చెప్పాడు.

(సూచిక : దేవ్‌బాబాచే చరిత్ర (మరాఠీ) 26,మే 1996)

* * *

## లీల:2
## ఆనందరావు త్రింబకే కార్ణిక్

ఓ పిచ్చుకను 1911లో బాబాగారు లాక్కొచ్చారు. చందోర్కర్ మరియు రామ్‌మారుతికి (కపర్దే షిర్డి డైరీ–1 పేజీ–26లో ప్రస్థావించబడినది. వీరు కార్ణిక్ షిర్డి రావడానికి ప్రముఖ ప్రాత వహించారు. చిన్నప్పటి నుంచి రామ్ మారుతి మరియు కార్ణిక్ ఇద్దరు మిత్రులు. అలాగే చందోర్కర్ ప్రక్క ఇంటిలో చిన్నప్పటి నుంచి వుంటూ ఒకే స్కూలులో చదువుకున్నారు. తరువాత, నానా పెద్ద చదువులు మరియు ఉద్యోగరీత్యా అక్కడ నుంచి వెళ్ళిపోయారు.

1911లో నానా, కార్ణిక్ ఇంటికి, చిన్ననాటి స్నేహితుణ్ణి పలకరించటానికి వెళ్ళాడు. ఎప్పుడూ నానా బాబా గారి లీలలు, దివ్యత్వము మరియు అద్భుతమైన లీలల గురించి మాట్లాడేవారు. ఆ విధంగా మొదటిసారిగా అతనిలో విత్తనం నాటాడు. నానా చందోర్కర్ ఇంట్లో దాసగణు మహరాజ్ కీర్తనలు జరిగేవి. ఆ కార్యక్రమాలకు కార్ణిక్ హాజరు అయ్యేవాడు మరియు భక్తితో నాట్యము చేసేవాడు.

కార్ణిక్ మరియు పిల్లలు దాసగణు భజనలకు హాజరు అయ్యేవారు. 1911 సంవత్సరంలో ప్రదోషకాల ఉద్దీపన పూర్తి చేసుకున్నాడు. ఆ రోజు సాయంత్రము భజన కార్యక్రమం కూడా ఉంది. అందువలన నానా ఇంటికి ఆత్రుతగా వెళ్ళాడు. అక్కడ రామ్‌మారుతిని కలిసి తనకు అనుగ్రహము, మరియు మంత్రోపదేశము చెయ్యమని అడిగాడు. రామ్‌మారుతికి, బాబా ఫోటో వైపు చూపిస్తూ బాబాగారిని పాదాల వద్ద శరణు వేడకోమని అన్నాడు. అంతకుముందు రోజే వారి పెద్ద కొడుకు షిర్డి వెళ్ళాలనే తన కోరిక చెప్పాడు. రామ్‌మారుతి సలహా ప్రకారము షిరిడి వెళ్ళాడు.

షిర్డి బయలుదేరే ముందు తను బాబాకి సత్యనారాయణ వ్రతం మాదిరిగా రూపాయిపావళా దక్షిణ ఇవ్వాలని అనుకున్నాడు. రెండవది బాబా దక్షణ అడగకపోతే ఇంటికి తిరిగి వచ్చేద్దామని అనుకొన్నాడు.

సుఖవంతమైన ప్రయాణము తరువాత వారు కోపర్‌గాంలో దిగారు.

అక్కడ వారికి రామ్‌మారుతితో పాటు షిర్డి వెళ్ళే భక్తులు చాలామంది కలిసారు. ఆ భక్తులు అందరూ అక్కడ ఉన్న ఒకే ఒక ఎడ్లబండి మాట్లాడుకొని షిర్డి వెళ్ళారు. కార్ణిక్ మరియు అతని కొడుకు అక్కడ ఒంటిరిగా ఉండిపోయారు. వారు ఇద్దరూ ఎలాగైనా షిర్డి వెళదామని మానసికంగా నిశ్చయించుకున్నారు. కొద్దిసేపైన తర్వాత ఒక టాంగా వాడు వచ్చి వారిని షిర్డి తీసుకు వెళతానని చెప్పాడు.

వారి షిర్డి ప్రయాణం చక్కగా జరిగింది, మరియు అక్కడికి చేరుకున్నాక టాంగావాలా న్యాయమైన ఛార్జీలు అడిగాడు. వాడికి ఆనందంగా డబ్బులు ఇచ్చి ద్వారకామాయి వెళ్ళారు. అక్కడ దర్శనం చేసుకొని ఆనందంగా హారతి కూడా హాజరు అయ్యారు. బాబాగారు వీరి అబ్బాయిని పిలిచి దక్షిణ మరియు ప్రసాదము అడిగారు. ఈ ప్రసాదాన్ని అతని భార్య చాలా ప్రేమతో భక్తితోనూ తయారు చేసిందీ, బాబాగారు దానిని స్వీకరిస్తారని ఆమె ఆశ, కార్ణిక్ బాబా గారికి పాదసేవ చేసాడు. కాని బాబాగారు వాని వైపు చూడలేదు. కాని కార్ణిక్ కొడుకుకి ప్రసాదము ఇచ్చి, చాలాసార్లు అతని నుదుటిన విబూది అద్దారు. బాబాగారు అందరిని వాడాకు వెళ్ళి ప్రశాంతంగా ఉండమని చెప్పారు. బాబాగారు దక్షిణ అడగలేదు కాబట్టి ఇంటికి వెళ్ళిపోవాలా? అనే సందిగ్ధంలో కార్ణిక్ పడ్డాడు. బాబా అతని కళ్ళల్లోకి సూటిగా చూస్తూ, నా అనుమతి లేకుండా షిర్డి విడిచి వెళ్ళవద్దని చెప్పారు. అలాగే వాడాకు వెళ్ళమని చెప్పారు.

ఇప్పుడు కార్ణిక్ నిజంగా సందిగ్ధంలో పడ్డాడు. ఎందుకంటే మరుసటి రోజు కొడుకు ఆఫీసుకి వెళ్ళాలి. అందువలన కొద్దిసేపైన తర్వాత కార్ణిక్ మరియు అతని కొడుకు, బాబా గారిని కలియడానికి వెళ్ళారు కాని వారు లేరు. మూడవసారి ప్రయత్నం మీద బాబా గారిని కలిసారు. బాబాగారు కార్ణిక్ కొడుకుని లోపలికి పిలిచి సభా మండపములో కూర్చోమని చెప్పారు. భోక్రోత్వ కొనాస్ చుక్తాస్ నహీతె భోగ్‌త్‌లేచి పహిజే (బాధలు సహించవలసిందే, అవి ఎవరిని వదిలిపెట్టవు). అతని కొడుకు ఆ సమయంలో చాలా బలహీనంగా అస్వస్థతగా ఉన్నాడు. అప్పుడు అతను కోపంతో సించియాల ఇట్క దివాస్

కాయాయల ఘాట్లే ఆని మల్కట్ కప్డె ధోనాస్‌మలా సాంగిట్లే, తర్‌నహి మహంతో మాజా మాలతి ధూత్‌లేచ్‌పయాజె, పరంతు, లుకాచి మాజా పాహ"(తర్జుమా చేస్తే సించయా– ఒక అంటరాని వానికి భోజనము చాలా రోజులు ఇవ్వడమైనది. అతని మురికి బట్టలు ఉతుకుక్కోమని చెప్పారు. అతను కాదు అని చెప్పి తన బట్టలను తాను ఉతుకు కుంటానని చెప్పాడు. కాని ప్రజలు ఎంత టక్కరి వారు చూడు) బాబా కార్ణిక్‌ని తన వద్దకు రమ్మనమని చెప్పారు. కార్ణిక్ వెంటనే వెళ్ళి బాబా గారి పాదాలను ముద్దులతో నింపేసాడు. బాబా వెంటనే నాకు దక్షిణ ఇస్తావా అని అడిగారు. కార్ణిక్ తన కొడుకువైపు చూడగా అతడు బాబా గారికి 1–25 దక్షిణ ఇవ్వమని తండ్రికి ఇచ్చాడు. అది బాబా గారికి సమర్పించాడు. ఆ దక్షిణ తీసుకోగానే బాబాగారు ఆనందంగా నృత్యం చేసారు మరియు ఆనందంతో పాడుతూ. 'హ్యనే తర్ సవా రూపాయాదిలా, రు పాయ సవా దిలా, శ్రీరామ్ పర్వార్దిగార్" (అతను నాకు రూపాయి పావళ ఇచ్చాడు చూడండి ఈ రూపాయి పావళా వైపు అని పాడారు) బాబా, ఇది నీ సొంత ఇల్లు అని నేను ఇక్కడ మాత్రమే ఉన్నాను, అంతే, నువ్వు ఇష్టమైనప్పుడు రావచ్చును అని అన్నారు. చాలా సంతోషంగా కార్ణిక్, బాబా గారి మాటలను పదేపదే మనస్సులో తలచుకొని, హృదయంలో నింపుకొన్నాడు. బాబా గారి అనుమతి పొందిన వెంటనే బాబాగారి మాటలను వ్రాసుకున్నాడు. దారిలో పదేపదే వారి మాటలను తలుచుకున్నాడు. అతడు బీదవాడు అవడం వలన షిర్డి తరచూ వెళ్ళలేకపోయేవాడు. బాబా మాటలకు అర్థం తెలియక నానా వద్దకు వెళ్ళాడు. ఎందుకంటే అతని దృష్టిలో బాబాకు నానాకు బేధం లేదు. అతను బొంబాయి వెళ్ళిన వెంటనే నానా వద్దకు వెళ్ళి షిర్డిలో జరిగిన విషయాలన్నీ చెప్పాడు.

నానా అంతావిని రామరక్షస్తోత్రము చదవమని చెప్పాడు. అప్పటి నుంచి చందోర్కర్ ఇంటికి రోజూ సత్సంగానికి వెళ్ళేవాడు.

ఒక నెల తరువాత అతని రెండవ కొడుకు షిర్డి అతని తండ్రితో వెళ్ళాడు. ఆరతి సమయంలో కార్ణిక్, అతని కొడుకు రామమారుతి అందరూ

కలిసి ప్రార్థన చేసారు. బాబా కార్ణిక్ వైపు చూసి 2000 సంవత్సరాల నుంచి మేము మంచి మిత్రులము. అతనికి మొదటి నుంచి మంచి హాస్యము అంటే ఇష్టము అని అన్నారు.

ఆ హారతి అయ్యాక వారు బాబా గారి దర్శనానికి వెళ్ళారు. కార్ణిక్ దూరంగా కూర్చోవడం చూసి, నీకు నాకు చాలా కాలంగా సంబంధము వుంది, దూరంగా కూర్చోవద్దు అని అన్నారు. ఈవిధంగా అని బాబా అతన్ని దగ్గరికి లాక్కొని ఒక తల్లి వలె ప్రేమగా కౌగిలించుకున్నారు. అతని నుదుటి మీద విభూది రుద్దారు. నాకు 6 రూపాయలు దక్షిణ ఇవ్వు అని బాబా అన్నారు. కార్ణిక్ కొడుకుని అడగగా అతను వెంటనే 6 రూపాయలు దక్షణగా బాబాకు ఇచ్చారు. బాబా అడిగిన వెంటనే దక్షణ ఇచ్చిన కొడుకుని, అల్లా దీవిస్తారని చెప్పారు. వెంటనే కార్ణిక్ వైపు తిరిగి, నీకు ఏమి కావాలన్న సంకోచించకుండా నన్ను అడుగు అని అన్నారు. వెంటనే కార్ణిక్ తన కొడుకుని దక్షిణ అడిగి అతని దగ్గర వున్న డబ్బు అంతా ఊడ్చేసారు. అదే సమయంలో ఒక యువ సొలిసిటర్ అక్కడకు వచ్చి, కార్ణిక్‌ని చూస్తూ, బాబాగారిని తన వృద్ధ తండ్రిని దీవించమని అడిగాడు.

నా యొక్క దీవెన/ దయ అందరి మీద సమానంగా వుంటుంది. ఎక్కువ తక్కువ వుండదు. నా దీవెన/ దయ లేకుండా ఆకు కూడా కదలదు అని బాబా అన్నారు. ఆ మాటలు కార్ణిక్ విని అది బాబా గారికి తనకు చెప్పిన కొత్త పాఠము అని అనుకున్నాడు. ముంబాయి వెళ్ళి వెంటనే, నానాకి ఈ విషయము అంతా చెప్పగా, నానా ఈశోపనిషత్తు సారాంశం చెప్పారు.

(సూచన : సాయిలీల-నెం 4-5. సంవత్సరము 4, 1926)

* * *

## లీల:3
## అమిదాస్ భవాని మెహతా

లెండిబాగ్ మధ్యలో వీరి సమాధి వుంది. వీరి అసలు పేరు అమృత్‌లాల్. వీరు భావనగర్‌కి చెందిన నగర బ్రాహ్మణుడు. (ఖతేవాడ–సౌరాష్ట్ర). నరసింగ్‌మెహతా వంశానికి చెందినవాడు. వీరు శ్రీకృష్ణ భక్తుడు మరియు మంచికవి. రోజూ వారు శ్రీకృష్ణుని అత్యంత భక్తి, శ్రద్ధలతో ప్రార్థించేవారు. ప్రతిసారి వారు శ్రీకృష్ణుడి ఫోటో చూసినప్పుడల్లా ఒక ఫకీరుని ఆ ఫోటోలో చూసేవారు.

ఒక ముస్లిము ఫకీరుని శ్రీకృష్ణుడి ఫోటోలో కనబడడంలో ఆశ్చర్యానికిలోనయ్యే వాడు, మరింత అతృత పెరిగింది. వారు షిర్డిలో ఉన్న సాయినాధుడే.

అమిదాస్ చాలా నేర్చుకున్నవారు. వారు భారతీయ సాంప్రదాయంలో సంగీతము మరియు నోటి ద్వారా ఈల పాడటంలో నిష్ణాతులు. ఖతేవాడలోని ఒక చిన్నరాజైన దయాశంకర్ రేవాశంకర్ పాండ్య వద్ద ఉండేవారు, కాగా ఇతడు స్థితిమంతుడు. ఆ రోజుల్లో ఖతేవాడ ప్రాంతం చాలా చిన్న రాజ్యాలుగా విడిపోయాయి మరియు వీటిని గుజరాత్ నవాబులు పాలించేవారు.

తను స్థితిమంతుడు అవ్వటం వలన షిర్డి తరచుగా వెళ్ళేవాడు మరియు అక్కడ ఒక గది అద్దెకు తీసుకునేవాడు. అందువలన షిర్డిలో ఎక్కువకాలం గడిపేవాడు. బాబాగారితో ఎక్కువ కాలం గడిపేవాడు.

వారు గుజరాతి భాషలో బాబాగారి గురించిన ఎక్కువ రచనలు చేసారు. ఈ విధంగా బాబాగారు గుజరాత్‌లో ప్రసిద్ధి చెందారు. వారు స్వతహాగా కవులు, బాబాగారు వీరి దృష్టిలో పూర్ణపరబ్రహ్మ స్వరూపము అందువలన వారి కవిత్వములు బాబాగారి మహిమలు గుణాలు, ఇష్టా, అయిష్టాలు అలవాట్లు వారి జీవిత విధానాలు గురించి ఉండేది. వీరికి బాబాగారితో వున్న సన్నిహిత్యం వలన వారి పుస్తకం "పూర్ణ పరబ్రహ్మ శ్రీసద్గురు సాయినాథ్ మహారాజ్ని–

జనవజోగ్ విగటో తేమజ్ చమత్కారో" పుస్తకంలో, బాబాగారి జీవితము గురించి చాలా చక్కగా వ్రాసారు.

బాబా, అమిదాస్ యొక్క సరళమైన ప్రవర్తన చూసి చాలా ప్రేమించేవారు. షిర్డిలో ఎవరైనా అనారోగ్యంతో ఉంటే బాబా వారిని అమిదాస్ వద్దకు పంపించేవారు. అమిదాస్ చాలా సంతోషంగా ఆ అనారోగ్యముతో వున్న రోగులకు సేవ చేసి వారికి స్వస్థత చేకూర్చేవారు. గురువు గారి సమక్షంలో షిర్డిలోనే చనిపోవాలని వీరి కోరిక. బాబాగారు వారి కోరిక గ్రహించి నువ్వు ఎక్కడ మరణించినా, నువ్వు నాతోనే వుంటావు అని అన్నారు.

వీరు చివరి శ్వాస షిర్డిలో వదిలారు. అందువలన వీరి సమాధి, ముక్తారామ్ సమాధి ప్రక్కన ఏర్పాటు చెయ్యబడినది.

* * *

## లీల: 4
## ఫిరోజ్ షా హర్మోజి పుడుమ్‌జి

1917సంవత్సరంలో ఫిరోజ్ హైస్కూల్‌లో చదువుతున్నప్పుడు వారి తల్లిదండ్రులు షిర్డియాత్ర చేసారు. తిరుగు ప్రయాణంలో వారు బాబాగారి ఫోటోను ప్రసాదంగా తీసుకువచ్చారు. వారు, ఇంట్లో వారికి బాబా గారి దివ్యమైన లీలలు గురించి వర్ణించారు. ఇదంతా విని ఫిరోజ్ వీరంతా బాబాలు మరియు సాధువులు వెంట ఎందుకు పడుతున్నారు అని అనుకున్నాడు. బాబా వీరికి ఆధ్యాత్మికంగాను మరియు బాహ్యపరంగాను సహాయము చేస్తారా అని అనుకున్నాడు. బాబా నిజంగా దేవుడైతే నాకు ఏదో దృశ్యం/గుర్తు చూపిస్తారు అని అనుకొని నిద్రకు ఉపక్రమించాడు.

ఆ రాత్రి నిద్రలో బాబా కనపడి, నా యొక్క దైవత్వానికి నిదర్శనము కావాలా? నేను నిజమా? లేక అబద్ధమా? అని నీ అనుమానమా? నా యొక్క ఫోటోను నీ తండ్రి టేబులు మీద పెట్టాడు అని చెప్పారు. నీవు నిద్ర లేచిన వెంటనే ఆ ఫోటోను తీసుకో అని అన్నారు. నువ్వు ఆ ఫోటో తీసుకున్నట్లు అయితే

నేను అబద్ధాన్ని. ఒక వేళ తీసుకో లేకపోతే నేను నిజం అని తెలుసుకో అని అన్నాడు. ఆ కల రాగానే నిద్రలేచి తెల్లవారే వరకు వేచి చూడలేదు. ఉదయాన్ని భోజనాల టేబుల్ వద్దకు వెళ్ళి బాబాగారి ఫోటో తీద్దామని అనుకున్నాడు. కాని అది చాలా బరువుగా ఉంది. అతను ప్రయత్నం చేసిన కొద్ది అది బరువు ఎక్కి సాగింది. ఆ టేబులుని కదప కలిగాడుగాని, ఫోటోను కదపలేకపోయాడు. అప్పుడు అతనికి నిజంగా బాబాగారు దైవ స్వరూపులు అని తెలుసుకున్నాడు.

తరువాత అతను తన తండ్రి యొక్క మిల్లులో పనిచేయసాగాడు. ఒకరోజు కలలో బాబాగారు కనిపించి నీవు చాలాకాలంగా మా నాన్నగారి మిల్లులో పనిచేస్తున్నావు. నీకు ఇప్పుడు జీతం రావాలి అని అన్నారు. మరుసటి రోజు అతని మామయ్య, మాములుగా మాట్లాడుతూ నీ పనికి జీతం వస్తుందా? అని అడిగాడు. లేదని అతను చెప్పగా, వీరి మావయ్య వీరికి నెలకు 200/ –రూపాయలు జీతము ఇవ్వసాగాడు. ఫిరోజ్ బాబాగారిని కలియలేదు కాని వారి మీద భక్తి పెరగసాగింది. షిర్డి ఎలాగ వుంటుంది? అని ఆశ్చర్యపడసాగాడు.! ఒకరోజు బస్సులో శాంతాక్రుజ్‌లోని సాయిబాబా వీధిలో వెళ్ళసాగాడు. తన ప్రశ్నలకు సమాధానము దొరికిందని అతని అంతరాళంలో అనుకున్నాడు. అతను ఆ సందులోకి వెళ్ళి మోరేశ్వర్ ప్రధాన్, బాబాగారి అంకిత భక్తుడిని కలుసుకున్నాడు. ప్రధాన్ అతను అడిగిన ప్రశ్నలకు అన్ని విపులంగా అతను సంతృప్తిపడే విధంగా సమాధానాలు చెప్పారు.

(సూచిక : సాయిలీల, 1928 ఏప్రిల్ (చైత్రం)

* * *

## లీల: 5
## సమదృష్టి

ప్రతివారిని సమదృష్టితో చూస్తాను. దర్బార్‌కి వచ్చే భక్తులు రకరకాల కోర్కెల తోను, అవసరాలతో వస్తారు. ఇక్కడకు వచ్చే ప్రజలు రకరకాలుగా విభిన్న వ్యక్తిత్వం తోను వుంటారు. కొంతమందికి భగవంతుడు అంటే భయం.

కొంతమందికి జ్ఞానం సంపాదించాలని, మానసిక ఎదుగుదల కావాలని వుంటారు. ఇంకొంతమంది ఆరోగ్యం, ఆస్తులు, పిల్లలు గురించి వస్తారు. కొంతమంది వెధవలు వస్తారు. కాని నేను అందరిని ఒకేలాగ చూస్తానని బాబా అన్నారు.

**అటువంటిది రెండు రకాలు:**

1913 సంవత్సరంలో నామ సప్తాహం, కొంతమంది భక్తులచే నిర్వహింప బడుతున్నది. వారంరోజులు జరిగిన కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చిన భక్తులతో ద్వారకామాయి కిక్కిరిసిపోయి వుంది. సావిత్రిభాయి టెండుల్కర్ మరియు బాబా సాహెబ్ టెండుల్కర్ కూడా వున్నారు.

శ్యామా సభా మండపము గోడ వద్ద ఒక వ్యక్తి నిల్చుని వున్నారు వెళు ్ళ అని బాబా అన్నారు. అతనికి దర్శనం చేసుకోవాలని కోరికగా వుంది. అతనిని వెంటనే ఇక్కడకు తీసుకురా అని అన్నారు. శ్యామా అదేవిధంగా చేసారు. ద్వారకామాయి గోడ వద్ద ఒక మనిషి తోపులాటలో నలిగిపోయి వున్నాడు. చాలా అధ్వాన్న పరిస్థితిలో వున్నాడు.

అతను ముసలివాడు కాదు కాని తలచేతులు కాళ్ళు వణుకుతున్నాయి. నోటిలోంచి ఉమ్ము ఊరుతుంది మరియు అతని శరీరము నుండి పుండ్లు వుండి చీము కారుతుంది. కొన్ని పుళ్ళు తెరుచుకొని వున్నాయి. వాటి నిండా ఈగలు ముసురుతున్నాయి. అతని శరీరము నిండా ఈగలు ముసిరి వున్నాయి. అతను ధరించిన బట్టలు చిరిగిపోయి మురికితో వుండి వాసన కొడుతున్నాయి. చాలా భరించలేని దుర్వాసన వస్తుంది.

శ్యామా ఇతనిని చూసి చలించిపోయి, తన చేతితో పట్టుకొని బాబా వద్దకు తీసుకువచ్చాడు. అతను బాబా కాళ్ళ మీదపడి ఆనంద అశ్రువులతో వారి పాదాన్ని కడిగాడు. బాబా తరువాత తన చెయ్యి అతని తలమీద పెట్టి బహు! నా గురించి ఏమి తీసుకువచ్చావు అని అడిగాడు.అతని ఆనందానికి అవధులు లేవు. నెమ్మదిగా, బాధతో ఒక మురికి గుడ్డతీసి, అందులోంచి ఒక కట్టను తీసాడు. అందులో ఒక కాగితము మరియు రెండు లేక మూడు పంచదార గుళికలు వున్నాయి. వణుకుతున్న చేతులతో అత్యంత భక్తిశ్రద్ధలతో బాబాగారికి ఆ

పంచదార గుళికలు ఇచ్చాడు. దానిని తీసుకుని బాబాగారు వెంటనే నోటిలో వేసుకున్నారు. బాబా అతని తల మీద చేయివేసి కొంత ఊదీ ఇచ్చి అతను బయలుదేరటానికి అనుమతి ఇచ్చారు. అతను ఆనందంతో నెమ్మదిగా ద్వారకామాయి నుంచి వెళ్ళిపోయాడు. ఈ సన్నివేశం అంతా చూస్తున్న బాబా సాహెబ్ తర్కడ్ చాలా శ్రద్ధతో గమనించాడు. బాబా గారి యొక్క ప్రేమ, ఉదారత్వం చూసి చలించిపోయాడు. కళ్ళల్లో కన్నీళ్ళు తిరిగాయి.

(సూచిక: సాయిలీల అంకం -1-2 సంవత్సరము 8, 1930)

* * *

## లీల: 6
## మునిము మరియు 2 1/2 లక్షలు

రామచంద్ర తర్కడ్‌తో, అన్ని రకాల మనుషులు అంటే వని, తేలిఖ, వరుల్, కులకర్ణి మరియు తంబోలిలు ఇక్కడకు వస్తారు అని బాబా అన్నారు. అది 1915 సంవత్సరంలో దసరా సెలవులు. మధ్యాహ్నం 2-30ని॥ మహతార మరియు అతని మిత్రులు బాబాగారికి పాదసేవ చేస్తున్నారు. (బాబా గారు తర్కడ్‌ని మహతార అని పిలుస్తారు). చిన్న మునిమ్ (మేనేజర్) బాబాగారి దర్శనానికి వచ్చాడు. జితేంద్రతర్కడ్ మరియు మునిమ్ ఒకరినొకరు ఆశ్చర్యంగా చూసుకొన్నారు. ఎందుకు ఆందోళన చెందుతున్నారు, ప్రశాంతంగా మీ ముందు జరుగుతున్న చర్యలు గమనించండి, నిశ్చింతగా మరియు కలవరపాటుతో వుండకండి అని బాబా అన్నారు. మునిమ్ చాలా ఆందోళనలో వున్నాడు. అతను గెడ్డం పెంచుకొని, ఆకలిగొన్నవాడిలా వున్నాడు. అతని ముఖంలో ఆందోళన కనబడుతుంది. ముందుగా బాబాగారి పాదాలమీద తలవంచాడు తరువాత తర్కడ్ పాదాలను తాకాడు. దీక్షిత్ వైపు చూస్తూ బాబా (అక్కడ కూర్చున్న ఒక భక్తుడితో) కాకా ఈ వ్యక్తిని నీ వాడాకు తీసుకువెళ్ళి మరియు భోజనం అయిన తరువాత దర్శనానికి తీసుకురా అని అన్నారు. బాబాగారు చెప్పినట్లే కాకా చేసాడు.

తర్కడ్ యొక్క ఆలోచనలు, సుడులు తిరుగుతున్నాయి. నేనేమి చెయ్యాలి. ఈ వ్యక్తి, జూదంలో 21/2 లక్షలు కాటన్ వ్యాపారంలో ఊహాగానాలు మరియు అమ్మ కాలలో పొగొట్టుకున్నాడు. ఆ కంపెని యజమాని ఇతనిపై పోలీసుకేసు పెట్టాడు. మరియు ఇతని గురించి వెతుకుతున్నాడు. ఇతనిని పట్టుకొనే వాడికి, బహుమతి కూడా ప్రకటించారు. నేను నా మేనేజరుని వ్యతిరేకించలేను, ఇతను బాబా గారి ఆశ్రయము పొందుతున్నాడు. నేను మేనేజరుకి విధేయుణ్ణి, అదే సమయంలో బాబాయందు నాకు విశ్వాసము మరియు భక్తి వున్నాయి. బాబాగారు మరల ఎందుకు ఆతృత చెందుతున్నావని అన్నారు.

ఈ లోపల తర్కడ్‌ని చాలామంది భక్తులు ఆవ్యక్తి ఎవరని అడిగారు. అతనిని బొంబాయిలో తెలుసునని అనిశ్చితమైన సమాధానము చెప్పాడు. కాని వారు ఊరుకో లేదు. నేను మా పై అధికారికి ఏమి చెప్పాలి అని ఆలోచించసాగాడు. అతను షిర్డి వచ్చాడని చెప్పాలా అని ఆలోచించసాగాడు. బాబా అతనికి తిరిగి హామీ ఇచ్చారు. మునిము దీక్షిత్ వాడాలో స్నానము చేసి భోజనము చేసాడు. ఇద్దరూ ద్వారకామాయి వెళ్ళారు. బాబాగారు లౌక్యంగా, తర్కడ్‌ని మరియు దీక్షిత్‌ని వేరేపని మీద పంపించారు. మునిముతో బాబా ఒంటరిగా మాట్లాడారు. నీవు వెంటనే నీ మేనేజర్ వద్దకు వెళ్ళి జరిగినదంతా చెప్పి క్షమాపణ వేడుకో అని అన్నారు.

ఒక 5 నెలల తరువాత, మునిము బొంబాయి బయలుదేరి వెళ్ళాడు. అనుకోకుండా, ఆ కంపెని మేనేజరు ఈ మునిముని విడిచి పెట్టమని పోలీసులకు చెప్పాడు. బాబాగారు అతని మనస్సు మార్చి వారిలో దయా గుణము ప్రవేశపెట్టారు.

తర్కడ్, బొంబాయి చేరిన వెంటనే, షిర్డిలో ఏమి జరిగిందో మేనేజరుకి చెప్పాడు. ఈ తర్కడ్ మాటలతో మేనేజరు ఆందోళన పడకుండా, అంతా సవ్యంగా జరుగుతుందని చెప్పాడు. మునిము, బాబా గారిని శరణాగతి వేడుకున్నాడు. వారి దయతో, క్షమతో ప్రమాదము నుంచి బయటపడ్డాడు.

* * *

## లీల: 7

## ఉద్ధ వేశ్ ఎలియాస్ శ్యామ్ దాస్‌బాబా

ఇతను 1865 జూన్ 9న జన్మించాడు. ఆగష్టు 8, 1951లో సమాధి చెందాడు.

అతని పూర్వీకులు, కొంకణ ప్రాంతంలోని రత్నగిరి జిల్లా దేవ్‌ఘడ్ గావ్‌కి చెందినవారు. తరువాత వారు ఠాణెకి వెళ్ళారు. (ఫోటో 15,16) అక్కడే ఉద్ధవ్‌దేశ్ పెరిగాడు. 1865 జూన్ 9న జన్మించాడు. చిన్నప్పటి నుంచి దైవభక్తి కలిగి చాలా పుణ్యక్షేత్రాలు తిరిగి సాధుసంతులను కలుసుకున్నాడు. 1804సం॥లో షిర్డి మొదటిసారి వెళ్ళాడు. ఇది బాబా గారి ఆదేశాలు ప్రకారము జరిగినది. కాలినడకన వార్ధా నుంచి రామేశ్వరము నడిచి వెళ్ళాడు. గజానన్ మహరాజ్ దర్శనం తరువాత వారు షేవ్‌గామ్‌కి దగ్గరగా వెళితే అతని గురువు దొరుకుతాడు అని చెప్పారు. హరిహరబాబా అనే సాధువు వీరు హరిహర నామము తప్ప వేరే మాట్లాడారు. వారు సంజ్ఞలతో నీ మోక్ష గురువు పశ్చిమ దిశగా వున్న షిర్డి (షిలాది) వద్ద వున్నారని చెప్పారు.

షిప్లి వద్ద ఉద్ధవ్‌దేశ్ ప్రయాణానికి ఒక పొగరుబోతు గుర్రాన్ని ఇచ్చారు. ఆ గుర్రం ఎంత చెడ్డది అంటే మీరు వెనకల నుంచుంటే కాలితో తన్నుతుంది మరియు ప్రక్కకువస్తే తలతో పొడుస్తుంది. ఆ గుర్రముతోనే అహ్మద్‌నగర్‌లోని జిల్లాకి వచ్చాడు. ఇది సాధువుల యొక్క ప్రదేశము అని పిలుస్తారు. బేలాపూర్‌లో కేశవగోవింద సమాధి సందర్శించుకొని, కోపర్‌గాం వచ్చాడు. గోదావరిలో స్నానం చేసిన తరువాత నామజపం చేసుకొని షిర్డి వచ్చాడు.

అప్పట్లో షిర్డి ఒక మారుమూల ప్రదేశము మరియు ఆ ప్రదేశము అంతా తుమ్మ చెట్లు పొదలతో వుండేంది. ఒక చెట్టుకి గుర్రాన్ని కట్టివేశాడు. దాని మూతిని తాడుతో కట్టివేశాడు. కాళ్ళు కూడా చెట్టుకి కట్టివేశాడు. దానివలన దొరికిపోయేవారికి హాని జరగకుండా చేశాడు. అక్కడ ఒక ఫకీరు చిరిగిపోయిన బట్టలు వేసుకొని చేతిలో చిన్న రేకు డబ్బా పట్టుకుని అటూఇటూ లక్ష్యం లేకుండా తిరుగుతున్నాడు. అతడు ఆ సాధువు వద్ద షిర్డి సాయిబాబా ఎక్కడ

వుంటారని మర్యాదగా అడిగాడు. అతనిని ఆ సాధువు తిట్లతో దీవించాడు. ఈ ఉదంతంతో ఆయన బాధపడి షిర్డి గ్రామములోకి వెళ్ళాడు. ఈ పిచ్చి ముసలివాడు, మర్యాదగా సమాధనమివ్వకుండా నన్ను నా తల్లిని తిట్టాడు అని అనుకొన్నాడు. గ్రామములోని మసీదుకి వెళ్ళాడు. అక్కడ ఒక గుడిశలో ఒక ముసలి ఆవిడ రొట్టెలు మరియు కూర చేస్తుంది. వారు షిర్డిలోని సాధువు గురించి అడిగాడు. అతను బయటకు వెళ్ళాడని ఎప్పుడు వస్తాడో తెలియదని చెప్పింది. బయటకు వెళ్ళారని అతను వచ్చినప్పుడు తినటానికి ఆమె రొట్టెను కూరను చేస్తున్నది. అతను ఎలాగ వుంటాడని ఆమెను అడిగాడు. ఆమె బాబా గురించి చాలా విపులంగా చెప్పి, చిరిగిన బట్టలుతోను తలమీద పాగాతోనూ వుంటారని చెప్పింది.

మసీదు ముందు అంతా చెత్త వుంది. కాని లోపల చాలా పరిశుభ్రంగా వుంది. ఒక మారుమూల నాలుగు దీపాలు వెలుగుతున్నాయి. విసుర్రాయి ఎండిపోయిన దండలు మరియు చామంతిపూల దండలు వున్నాయి. స్థంభము వుంది. ధుని వెలుగుతుంది. అవన్నీ చూసి ఉద్దవ్‌దాస్ ఆశ్చర్యపోయాడు. ఆవిడ హిందువు, మరియు ఆమె చెప్పిన ప్రకారము ఆ సాధువు ముస్లిము అయి వుంటాడని, తికమకపడ్డాడు. మసీదులు అవి ఏమిటి అనే ప్రశ్నలు ఆయన మనస్సును చుట్టుముట్టాయి. అక్కడ తన గుర్రాన్ని దువ్వుతున్న బాబా కనిపించారు. బాబా ఒక చెయ్యి గుర్రం నోట్లో పెట్టారు. ఇంకొక చెయ్యితో గుర్రం తలను నిమురుతున్నారు.

ఉద్దవ్ వెంటనే చాలా జాగ్రత్త మహరాజ్ అది చాలా ప్రమాదకరమైనది మిమ్మల్ని కరుస్తుంది అని అన్నాడు. వెంటనే వెళ్ళి బాబా కాళ్ళ మీద తలపెట్టాడు. అతను చాలా ప్రశాంతంగా బాబాగారి ముందు నిలబడి, మహరాజ్ నా గురువు ఎక్కడ దొరక లేదని అడిగాడు. బాబా గుర్రాన్ని నిమురుతూ, ఇలా అన్నారు. "కల్లెలపుడె వెతుకొతూన్ అలాస్! మితార్ వెదా ఫకీర్ ఆహే" (నేను పిచ్చి ఫకీరుని  కొన్ని రోజుల తర్వాత నువ్వు ఎక్కడ నుంచి వస్తావో తెలుసుకుంటావు అని అన్నారు. మరల అయిదు సంవత్సరాల

తరువాత అంతా సవ్యంగా జరుగుతుంది అని అన్నారు. సరే నీవు వెళ్ళి సాధన చెయ్యి అని అన్నారు. బాబా, ఉద్దవ్‌దేశ్ మసీదుకి తిరిగి వచ్చారు. ఒక భక్తుడు కొబ్బరికాయ ఇచ్చాడు. బాబాగారు అందులో సగము ఉద్దవ్‌దేశ్‌కి ఇచ్చారు. మరల సాయి అన్నారు. ఒకసారి కడుపులోకి ఆహారము ఎలా వెళ్తుంది. అయిదేళ్ళ తర్వాత నువ్వు తెలుసుకుంటావు అప్పుడు కలుసుకుందాము అని అన్నారు. అప్పుడు ఉద్దవ్‌దేశ్ బాబాగారి పాదాలకు నమస్కరించి, తనకు వచ్చిన వారితో కలిసి తీర్థయాత్రలకు బయలుదేరాడు.

1906 మరియు 1911 మధ్య అదృష్టవశాత్తు అతను నానాచందోర్కర్, జవార్దన్ గోండెదేవ్ కండికర్ మరియు బాలాసాహెబ్ దేవ్‌ను కలుసుకోగా, వారు బాబా యొక్క దివ్యమైన లీలలు వివరించారు.

1906లో షిర్డి వెళ్ళి బాబాను కలియగా, బాబా శ్యామాదాస్, నువ్వు ఇక్కడకు రావడం మంచిది అయ్యింది అన్నారు. గోద బయిల్ చావ్‌కా. అమాసీ బేత్‌తో పావ్‌కా (దీని అర్థం: ఎద్దులు గుర్రాలు కొట్టుకొంటాయి. కాని నన్ను కలుసుకున్నప్పుడు సాధు ప్రవర్తనతో వుంటాయి) ఇది అతని మనస్సులో నాటుకుపోయింది. ఎందుకంటే బాబా తన యొక్క పొగరుబోతు గుర్రాన్ని ఎలా దారిలో పెట్టారో అతనికి తెలుసు. హరిహర బాబా, ఉద్దవ్‌దేశ్‌తో అతని మోక్ష గురువు షిర్డిలో దొరుకుతాడు అని చెప్పారు. షిర్డి వెళ్ళినప్పుడల్లా వీలైనన్ని ఎక్కువ రోజులు వుండేవాడు.

ఒక్కసారి ద్వారకామాయికి వెళ్ళినప్పుడు బాబాగారు గోధుమలు విసరడం చూసాడు. బాబా కొంతవరకు విసిరి, మిగతా గోధుమలు విసరడానికి సిద్ధము అవుతున్నారు. అవి విసురుతూ మందిరములోనికి వెళ్ళి, బాబాగారు పాడటం వేదాంత పరంగా మాట్లాడటం, తిట్టటం గమనించాడు. బాబా విసరటం చూసి, బాబా నువ్వు ఎందుకు గోధుములు విసురుతున్నావని అడిగాడు? అప్పుడు బాబా "ఇతే జే యాతాత్ త్యాంచే మలా దలావ లగతబారా ( నా దగ్గరికి ఎవరు వచ్చినా వారి గురించి విసరవలసి వస్తుంది). బాబాగారు తన దగ్గరకు వచ్చిన వారి బాధలు, కర్మలు ఈ విధంగా విసరడం ద్వారా

నశింపచేస్తున్నారని గ్రహించాడు. బాబా మాటలు అతని హృదయంలో గట్టిగా నాటుకున్నాయి. బాబాగారు భక్తులు గురించి ఎంత బాధలు, కష్టాలు పడుతున్నారో అని గ్రహించాడు.

మన సంచిత కర్మలు (మన పూర్వజన్మ మరియు ఈ జన్మలో చేసుకున్న పాపపుణ్యాలు) మరియు క్రియామన్(ఈ జన్మలో మనము చేసే కర్మలు యొక్క ఫలాలు వచ్చే జన్మలో కనిపిస్తాయి). మన చుట్టూ ఒక చక్రము వలె తిరుగుతాయి. అక్కడ మన యొక్క ఆశలు, కోరికలు, జీవితలక్ష్యాలు మరియు ప్రయత్నాలు వుంటాయి. ఒక సద్గురువు మాత్రమే మన యొక్క కర్మలను భుజం మీద వేసుకొని మనకు ఈ బాహ్య ప్రపంచములోని కోరికలు తీరుస్తారు. చివరకు మనల్ని ఆధ్యాత్మిక మార్గంలో నడిపించి, ఒక తల్లి తన బిడ్డను క్రింద పడకుండా చేసినట్టు ఆయన రక్షిస్తారు. ఒక సద్గురు మాత్రమే మనల్ని ఈ జనన మరణ చక్రాల నుంచి రక్షిస్తారు. వేరొకరి వల్ల సాధ్యంకాదు.

షిర్డి విడిచి వెళ్ళే ముందు బాబా వద్దకు వెళ్ళి బాబా, నన్ను ఎందుకు తరచుగా పిలవ కూడదు? అని అన్నాడు. అప్పుడు బాబా, బాలషింపే వైపు తిరిగి అతను నన్ను తరచుగా పిలవటం లేదు అని అంటున్నాడు కాని మేము 15 రోజులకొకసారి  కలుస్తున్నాము అని బాబా అన్నారు. మేము కలియటం లేదా అని ప్రశ్నించారు. శ్యామదాస్ ప్రతి నెల ఏకాదశి రోజున బాబా గారిని కలియటం, బాబాగారు అదే ప్రశ్న అడగటం పరిపాటి అయ్యింది. బాబా ఈ విషయాన్ని లేవనెత్తారు. బాబాగారు మామూలుగానే వారికి ఊదీ ఇస్తూ ఆశీర్వదించారు. తల్లిలాగ బాబా, నువ్వు ఇప్పుడు వెళ్ళిపోతున్నావు కదా? అరెశ్యామదాస్ నేను ఎప్పుడు నీ వెంటనే వుంటాము అల్లారామ్ మాలిక్ నిన్ను ఆశీర్వదిస్తారు. ఎప్పుడు మంచి చేస్తారు. సరేనా అని అన్నారు.

తన ఆఖరి సందర్శనంలో ద్వారకామాయికి సుమారు 3గంటలకు వెళ్ళి కూర్చున్నారు. కొంతమంది భక్తులు సభామండపంలో కూర్చొని, ద్వారకామాయి వద్దకు వెళ్ళవద్దని అన్నారు. బాబాగారు నిశ్చలంగా, కూర్చొని ధ్యాన ముద్రలో ఉన్నారు. అప్పుడే ఒక భక్తుడు దర్శనానికి పైకి వెళ్ళాడు.

బాబాగారు వెంటనే భక్తుణ్ణి సటకాతో కొట్టారు. తిట్ల వర్షం కురిపించారు. భక్తులు ద్వారకామాయి నుంచి పారిపోయారు. శ్యామాదాస్ బాబా వద్దకు వెళ్ళి ఏమి తెలియనట్లు మాట్లాడాడు. బాబా, కూర్చొని వున్న శ్యామాదాస్‌ని చూస్తూ నీవు మరల ఎప్పుడు వస్తావు? అని అడిగారు. నేను తొందరలోనే వస్తానని చెప్పి, శ్యామాదాస్ ఊదీ తీసుకొని వెళ్ళిపోయాడు. అతడు సభా మండపము దాటకుండానే బాబాగారు వెనక్కి పిలిచారు. వెనక్కి వచ్చి బాబాను కలిసాడు. ఇక మీదట షిర్డి రావద్దు, నేను ఎప్పుడు నీతోనే వుంటానని బాబా చెప్పారు. సరే వెళ్ళు అని అన్నారు. ఇక్కడ వున్న ప్రజలు చాలా మారిపోయారు. తమ కోరికలతో, డబ్బు మీద ఆశతో నన్ను చాలా బాధపెడుతున్నారు అని అన్నారు. వీరితో నేను అలసిపోయాను అని అన్నారు. నువ్వు యాత్రకు వెళుతున్నావా? నీ కుటుంబాన్ని చూడటానికి వెళుతున్నావా? అని అడిగారు. నేను ఎప్పుడు నీతోడుగా వుంటాను అని అన్నారు.

అతను వెళ్ళటానికి బాబా గారు అనుమతి ఇచ్చారు. ఏమైనను అతను షిర్డికి రాలేదు మరియు ఏకాదశి రోజున ఉత్తరములు రాయలేదు. శ్యామదాస్‌కి చాలామంది భక్తులు బాబాగారు మహాసమాధి చెందారని ఉత్తరాల ద్వారా తెలిపారు.

(సూచిక: సాయిలీల : అంకము 4-5 సంవత్సరము 4, 1926)

* * *

## లీల: 8
## దాహము తీర్చుట

నా నానా కష్టంలో వున్నాడు. అతను దాహంతో బాధపడుతున్నాడు. మనము అతనికి దోసడు నీళ్ళు ఇవ్వలేమా? అని ద్వారకామాయిలో బాబా అన్నారు.

భద్రనిక ఉపనిషత్తు, అధ్యాయం 3 నుండి 7వరకు శ్లోకము4లో ఈ విధంగా వుంది. ఎవరైతే నీళ్ళను నియంత్రిస్తారో వారు శరీరంలోనే నియంత్రిస్తారు.

నీళ్ళ గురించి తెలియదు. కొందరు శరీరము నీళ్ళతో వుండి తనలోనే నియంత్రిస్తారు. అతను అంతర్గతంగా రాజు/చక్రవర్తి. ఆ విధంగా బాబా నానాకు నీళ్ళు ఇచ్చారు. అలాగే శ్యామదాస్‌కి గిర్నార్ పర్వతం మీద ఇచ్చారు. ఎంతటి భీకర తుఫానునైనా వారు నియంత్రించగలరు. షిర్డిలో భయంకరమైన వర్షం వచ్చినప్పుడు వారు నియంత్రించారు (సాయి సచ్చరిత్ర అధ్యాయం 11) అదేవిధంగా చాంద్‌పాటిల్‌ని కలిసినప్పుడు చిలుము చుట్టూ వుండే గుడ్డను తడపడానికి నీళ్ళను సృష్టించారు. (సాయిసచ్చరిత్ర 5వ అధ్యాయము.)

ఒక్కొక్కరితో ఒక్కొక్క విధమైన ఋణానుబంధం వుంది కాని అందరి ఎడల వారి ప్రేమ, కరుణ, దయ, సమదృష్టి ఒకే విధంగా వుంటాయి మరియు అంతులేనివి. నానా లావుగా వున్న కొండమీద వున్న దేవాలయాలు దర్శించటానికి ఉత్సాహం చూపేవారు. హరిశ్చంద్ర కొండమీద దేవి గుడి వుంది, అది షిర్డికి 40 మైళ్ళ దూరంలో వుంది.

ఒకసారి నానాసాహెబ్ చందోర్కర్ (ఫోటో 37) తన బంట్రోతులు మరియు ఉద్యోగులతో యాత్ర చేసాడు. అది ఎండకాలము మరియు ఆ కొండఅంతా రాళ్ళ ప్రదేశము మరియు చెట్టు చీమలులేని మైదానములాగ ఉంది. అక్కడ చెట్టు కాని త్రాగటానికి నీళ్ళు కూడా లేవు. వారంతా సగం దూరం వెళ్ళారు. అప్పటికీ నానా దాహంతో బాధపడుతున్నాడు అలసిపోయాడు. వారు తెచ్చుకున్న తిండి సామాగ్రి, కూడా అయిపోయింది. సహ ఉద్యోగులు తిరిగి వెళ్ళిపోదామని అన్నారు. బాగా అలిసిపోవడం మరియు దాహం వలన నానా ఎటు కదలలేకపోయాడు.

ఒకరాయి మీద కూర్చొని బాబా నిజంగా వుంటే నా దాహం తీరుస్తారు అని అనుకున్నాడు. అతని సహ ఉద్యోగులకు అది చాలా వింతగా అనిపించింది ఎందుకంటే అక్కడ బాబా లేరు కనుక కాని బాబా, నానాతో ఎల్లప్పుడు వుంటారు.

ఇక్కడ బాబాగారు షిర్డిలో నానా కష్టంలో వున్నాడు అని అన్నారు. అదే సమయంలో ఒక భిల్లుడు కొండ క్రింద నడుస్తూ కనిపించాడు. నేను దాహంతో

వున్నాను. త్రాగడానికి నీళ్ళు ఉన్నాయా! అని అడిగాడు. ఏమిటి నీళ్ళా? నువ్వు కూర్చున్న రాయి క్రిందే నీళ్ళు ఉన్నాయి అని భిల్లుడు అన్నాడు. అతను వెళ్ళిపోయాడు. నానా బంట్రోతులుతో సహ ఉద్యోగులు ఆ బండను తొలగించగా నిర్మలమైన జలం కనిపించింది, తన దాహము తీరడానికి సరిపడ నీళ్ళు ఉన్నాయి. నానా ఆ నీళ్ళు త్రాగి దాహము తీర్చుకొని తన యాత్రను కొనసాగించాడు. అమ్మవారి దర్శనం చేసుకొని ఇంటికి చేరాడు.

ఇక్కడ ఈ ప్రార్థన పెద్ద దైవశక్తితో ఒకే విధంగా ముడిపడి ఉంది. ఏకాగ్రతతో ముడిపడి ఉంది. మన ఆత్మ ఆ భగవంతునితో భక్తితో అనుసంధానము చెందినప్పుడు ఆ భగవంతుని శక్తి ఈ యొక్క జీవాత్మలో ప్రవేశించి మంచి ఫలితాన్ని ఇస్తుంది. ఇక్కడ బాబాగారిని స్మరించిన వెంటనే ఫలితము కనిపించింది. మన విశ్వాసము, భక్తి ప్రేమ మన ఆలోచనలో ఉంటే బాబా గారి అనుగ్రహము లభిస్తుంది. తరువాత నానా, షిర్డి వెళ్ళినప్పుడు బాబా నానాతో, నువ్వు దాహంగా వున్నప్పుడు నీళ్ళు ఇచ్చాను. దానిని నువ్వు త్రాగవా? అని అడిగారు. దీనితో బాబాగారి యందు నానాకు భక్తి విశ్వాసాము మెండు అవసాగాయి. నానాకు, బాబా సర్వశక్తిమంతుడు, సర్వంతర్యామి అని, ప్రేమ గలవారు, దయగలవారు అని ఆ చెట్లులేని కొండప్రాంతమునకు, ఒక భిల్లుడు లాగ వచ్చి తన ప్రాణాలు కాపాడాడు అని గ్రహించాడు. ఇదంతా ద్వారకామాయి భక్తులతో వుండి బాబా గారు చేసారని గ్రహించాడు.

తాత్యా సాహెబ్ నుల్కర్. ఇతనిని బాబాగారు (యల్.కె. నూల్కర్) ప్రేమతో మహతారా లేక/ వృద్ధ మనిషి అనిపిలిచేవారు. ఇతడు తరచు తన మిత్రులకు మరియు తనను దిద్దిన నానా చందోర్కర్‌కి ఉత్తరాలు వ్రాసేవాడు. 20/7/1909లో తాత్యా ఈ విధంగా వ్రాసాడు నేను చెప్పేది ఏమిటంటే, ఎల్లప్పుడు గురువుగారు ప్రత్యక్షంగా గుర్తు పెట్టుకుంటారు, ఉదయము రాత్రి అనే భేదము లేకుండా ఎవరు గుర్తు పెట్టుకొంటారో వారే గురువు. రాత్రి పగలు అతను, నానా, నానా, మరియు కాకా, కాకా అని బాబా పిలుస్తుంటారు.

ఈ విధంగా తాత్యా, బాబాకు, నానాకు వున్న ఋణానుబంధము

వారి మధ్య ఉన్న ప్రేమ గురించి వర్ణించారు.

నానా, కబీరు వ్రాసిన ఒక కవిత్వము నుంచి ఉదాహరణ చెపుతూ

ఇనుము తన యొక్క గుణము మార్చుతుంది, పరశువేది తగలగానే, అది బంగారంగానే మారుతుంది. నేను సాయిమహరాజ్ దయవల్ల మారాను ఇప్పుడు నీ ప్రయత్నం మీద మంచి పెరుగుదల పొందండి. ఇంకా నానా ఈ విధంగా వ్రాసారు. అమ్మ ఒడిలో నిద్రపోవాలని వుంటుంది. తల్లి మన కోరిక తీరుస్తుంది. ఇక తల్లి మన కళ్ళముందే వుంటుంది. ఆవిడ కోరికలను మనము నెరవేర్చాలి. అప్పుడు ఆ తల్లి (గురుమౌళి), మహతా పేరును మారుస్తుంది. కాకా మరియు నానా లాగ, వీరి విషయంలో జరిగిన విధంగా, దీనిలో అనుమానము వద్దు.

ఇది ఎంత అందమైన ఉత్తరం, అంటే దీంట్లో కరుణ, ఎంతో లోతైన విషయము, అర్థము చేసుకొనే తత్వం మరియు ప్రేమ వున్నాయి. గురుమౌళి యొక్క ప్రేమ చాలా మధురమైనది. ఆత్మీయమైనది.

* * *

## లీల: 9

## గిరినార్ పర్వతం మీద శ్యామదాస్

సాధారణంగానే శ్యామదాస్ ఇంకొక తీర్థయాత్ర, ద్వారకా, పోర్‌బందర్, గిర్నార్, సోమనాథ్ ఇంకా చాలా పుణ్యక్షేత్రంల దర్శనం మొదలుపెట్టాడు. దీనికి 31/2 నెలలు పట్టింది. అతడు ఇతర యాత్రికులు తన బంట్రోతుతో గిర్నార్ పర్వతం వద్దకు వెళ్ళాడు. వారు కొండ మీదకు వెళ్ళి దత్తాత్రేయ పాదుకలు, మరియు అంబాజీ టెక్డీ (ఆ కొండ మీద ఉన్న అంబాదేవి), మరియు గురు శంకర్‌నాథ్ దర్శనము చేయలనుకొని ప్రణాళిక వేసారు. కొండ ఎక్కిన రోజు గురువారము అయ్యింది, అందుకని వారంతా కలసి ముందుగా దర్శనం చేసుకొని తరువాత భోజనం చేద్దా మనుకున్నారు. వారు తొందరగా బయలుదేరినా, దారిలో ఆలస్యం అయింది.

శ్యామాదాసు కొండ ఎక్కుతుండగా "బాబాగారు, నీ వెంటనే వుంటాను అనే మాటలు విన్నాడు. అతడు ఆనందంగా కొండ ఎక్కాడు ఇంకా 30 నుంచి 40 మెట్లు చాలా నిటారుగా వున్నాయి. మరియు అవి ఎక్కడం చాలా కష్టం. ఎండాకాలం, చాలా వేడిగా వుంది, అతను తెచ్చిన నీళ్ళు కూడా అయిపోయాయి. ఇంకా 200 నుంచి 300 మెట్లు ఎక్కవలసి వుంది. శ్యామదాస్ తన బృందముకంటే 4,5 మెట్లు ముందు ఉన్నాడు. చాలా దాహంగా ఉన్నాడు. చాలా దాహంగా వుండి గొంతు పిడచ కట్టుకుపోయి క్రింద స్పృహ తప్పి పడిపోయాడు. వారి బృందము ఇతనిని చేరగానే, అతను స్పృహ తప్పి ఎడమ ప్రక్కకు పడిపోయి ఉన్నాడు.

అతను కుడివైపుకి పడి వుంటే ఆ లోయలో పడి శరీరం కూడా దొరికేది కాదు. తారాబాయి మరియు ఇతర బృందము వెంటనే అతనిని రక్షించడానికి వచ్చారు. అతను వడదెబ్బ తిని, సొంగలు కార్చుకుంటూ స్పృహ తప్పి పడి ఉన్నాడు. తారాబాయి, అతని తలను ఒడిలో పెట్టుకుని నోటిని తుడిచి గుడ్డతో గాలి వీచసాగింది. ఆ బృందానికి ఏమి చెయ్యాలో తోచలేదు. వారికి నీటి ఆవశ్యకత ఏర్పడింది, కాని ముందు మెట్లు తప్ప ఏమి కనిపించటం లేదు. కొండ దిగి వెళ్ళి నీరు తెద్దామని కొందరు అనుకున్నారు.

వారు ఒక వైపు చూడగానే ఒక స్వామిజీ, ఒక రేకు డబ్బాతో నీళ్ళు పట్టుకొని వీరి వైపు వస్తున్నాడు. ఆ సాధువు నీళ్ళు తారాబాయికి ఇస్తూ, తల్లి, అతని ముఖము మీద ఈ నీళ్ళను చల్లండి మరియు త్రాగించు అని అన్నారు. ఇలా చెబుతూ, ఆ రేకు డబ్బా ఆమెకు ఇచ్చి, ఈ నీళ్ళు మొత్తము అతని చేత త్రాగించు అని చెప్పారు. నేను పనిమీద వెళ్తున్నాను మరల వచ్చి కలుస్తాను అని చెప్పి మెట్లు దిగి వెళ్ళిపోయాడు. ఆ స్వామిజీ చెప్పినదంతా వారు చెయ్యిగా శ్యామదాస్ మామూలు స్థితికి వచ్చాడు. అతడు ఆగోస్వామి 20మెట్లు ఎక్కి తరువాత మాయము అయినట్టు గమనించాడు. ఒక గంట తర్వాత అతను కోలుకున్నాడు. అప్పుడు వారి ప్రయాణం కొనసాగించారు. అన్ని దేవాలయాల యొక్క అద్భుతమైన దర్శనము జరిగింది. ఆ గోస్వామి ఎవరు? శ్యామదాస్‌కి

నీళ్ళు ఎలా తెచ్చాడు అన్నీ చాలా చక్కగా చెప్పారు అని ఆ యాత్ర బృందము ఆలోచించసాగింది.

కాని శ్యామదాస్‌కి తనను కాపాడింది బాబా అని తెలుసు. బాబాగారు చెప్పిన మాటలు, నేను ఎల్లప్పుడు నీతోనే వుంటాను అన్నవి గుర్తుకు వచ్చాయి. నీతో ఎల్లవేళలా ఉంటాను అని బాబా హామీ గుర్తుకు వచ్చింది. షిర్డి ఎక్కడ? గిర్నార్ ఎక్కడ? కాని గురుమౌళి తన పిల్లల్ని రక్షించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటారు.

వారు ఆ ప్రదేశానికి తిరిగి వచ్చి గోసాయి గురించి ఎదురు చూడసాగారు. అక్కడ గంటసేపు నిరీక్షించారు. కాని మిగతా బృందము దిగిపోదామని ఒత్తిడి చేసారు. అప్పటికే సాయంత్రము 5గంటలు అయ్యింది. చీకటిపడిపోతుంది. దిగి పోదామని ఒత్తిడి చేసారు. అందరూ ఆకలితోను, మరియు అలసిపోయి వున్నారు. శ్యామదాసు గత్యంతరం లేక బృందంతో కొండదిగిపోయి జునాగడ్‌గావన్ చేరుకున్నాడు. అక్కడ భోజనం చేసి ఆ రాత్రి అక్కడే విశ్రాంతి తీసుకున్నారు.

కాని శ్యామదాసు నిద్రపోలేదు. అతను జరిగిన ఉదాంతంతో చాలా ఆనందంగా ఉన్నాడు. అతనికి అక్కడ అక్కడ గీరుకుపోయింది. మోకాళ్ళు కొట్టుకుపోయాయి. కాని పెద్ద దెబ్బలు తగల్లేదు. ఇప్పుడు అతను స్థిమితంగా ఉన్నాడు. కాని, తనను రక్షించిన ఆగోసాయిని కలవలేక పోయినందుకు బాధపడసాగాడు. ఎందుకిలా జరిగిందని మదనపడసాగాడు. ఆరాత్రి అతను ఏడుస్తూ నిద్రపోయాడు. ఆరోజు తెల్లవారుఝామున 4 గంటలకు కల వచ్చింది బాబా, శ్యామ్‌దాస్, ఊరికినే ఏడవకు అని అన్నారు. నువ్వు చాలా పని, భవిష్యత్తులో చెయ్యాలి. నీకు భవిష్యత్తులో తెలుస్తుందని అన్నారు. ఇప్పుడు నువ్వు లేచి నిలబడు  అని అన్నారు. బాబాగారు ప్రేమ తనయందు చూపిస్తున్న ప్రేమానురాగముతో, శ్యామ్‌దాస్ బాబా తడిసి ముద్ద అయిపోయాడు. కొన్ని నెలల తరువాత అతను షిర్డి వచ్చాడు. అతను ద్వారకామాయిలోకి అడుగుపెట్టగానే, బాబా, శ్యామ్‌దాస్! రా నేను నీ దాహము తీరడానికి

మంచినీళ్ళు ఇవ్వలేదా? అని ప్రశ్నించారు. బాబా పాదాలమీద శ్యామదాస్ తలపెట్టి వారి పాదాలను అశ్రువులతో తడిపాడు. బాబాగారు ప్రేమతో అతని తలమీద చెయ్యి పెట్టి అతనికి ఊదీ ఇచ్చారు.

(సూచిక : సాయిలీల అంకము 4-5 సంవత్సరము 4, 1926)

* * *

## లీల: 10
## రామచంద్ర ఆత్మారామ్ తర్కడ్

జీవితము అనే చదరంగములోని ఒడుదుడుకులు, ఆటుపోటులు, కర్మలు అతని జీవితాన్ని భారం చేసాయి. అందువలన రామచంద్ర ఆత్మారామ్ తర్కడ్ సెలవు తీసుకొని షిర్డి వెళ్ళాలని అనుకొన్నాడు.

బాబాగారి పాదాల వద్ద కొన్ని రోజులు గడిపి ఇనుమడించిన కొత్త చైతన్యంతో ఇంటికి తిరిగి వద్దామని అనుకొన్నాడు. తన కుటుంబాన్ని వదిలి 1910 డిసెంబర్ 6న తన మిత్రునితో కలిసి షిర్డి వెళ్ళాడు.

ట్రెయిన్‌లో 11గంటలు ప్రయాణం తరువాత కోపర్‌గాం చేరుకున్నాడు. గోదావరిలో స్నానం అనంతరం టాంగాలో షిర్డి చేరుకున్నాడు. మన్మాడ్ ఉ॥ 9గం॥లకు వెళ్ళాడు. ఉదయమే టీ త్రాగడం అలవాటు కాని ఆరోజు త్రాగకపోవడం వలన, దాని లోటు కనిపించింది. సాఠెవాడ వెళ్ళి తన సామాన్లు పెట్టుకున్నాడు. ఎరుపురంగు కఫ్నీ వేసుకొని ఒక సాధువు కనిపించి, బాబా సాహెబ్ నువ్వు షిర్డి వచ్చావా? అని అడిగాడు. ఇక్కడ నీకు ఏమి వస్తుంది? చాలామంది నీలా చదువుకున్న వారు ఇక్కడకు వస్తున్నారు, వారు ఏ కారణం లేకుండా ఇక్కడకు వస్తున్నారు అని అన్నాడు. అది విని తర్కడ్ ఆందోళన చెందాడు. అతను ఎందుకు ఆందోళన చెందాడంటే అతని స్వరం చాలా గట్టిగా వుంది. అది చాలా నిస్పృహతోను హేళనగాను వుంది. ఇతను మాట్లాడే లోపల ఇంకొక సాధువు ఒక చిన్న కర్రకి పువ్వులు కట్టుకుని తెల్లని బట్టలతో వచ్చి ఇతన ముందు నిల్చున్నాడు. స్థిత ప్రజ్ఞ అంటే ఏమిటి? అని ఆ సాధువు ఇతని చెవిలో

గట్టిగా అడిగాడు. నాకు స్థిత ప్రజ్ఞ అంటే ఏమిటో అర్థం చెప్పు అని అడిగాడు. ఈ దెబ్బలకు, తర్కడ్ సహనం కోల్పోయి కోపంతో ఊగిపోయాడు. తను షిర్డి ఎందుకు వచ్చాడో అర్థము కాలేదు. ఆ రోజే బాబావారి వద్దకు వెళ్ళి వారి యొక్క అనుమతి తీసుకొని అదేరోజు, బొంబాయి వెళ్ళిపోదామని అనుకున్నాడు. అప్పుడే బాబాసాహెబ్ భాటె, వేడి టీ తీసుకొని వచ్చి అతనికి ఇచ్చి, అతని సామాన్లు తీసుకుని వస్తానని, అతను దర్శనానికి నిర్భయంగా వెళ్ళవచ్చని చెప్పాడు.

ఈసరికి తర్కడ్ చాలా అనిశ్చితి పరిస్థితిలో వున్నాడు. తొందరగా బొంబాయి వెళ్ళిపోదామని అనుకొన్నాడు. తనకుతాను నిభాళించుకొని, తర్కడ్ ద్వారకామాయి వెళ్ళి బాబా పాదాల వద్ద తన తలను ఆనించాడు. అతని తలమీద బాబాగారు చెయ్యిపెట్టి, శ్యామా ఇతను ఏమిచేస్తున్నాడు? ఇతన్ని వాడాకు తీసుకువెళ్ళి ఏదైనా చెప్పు అని అన్నారు.

ఇద్దరూ ద్వారకామాయి నుంచి బయటకు వచ్చాక శ్యామా, తర్కడ్‌ని ఎందుకు ఆందోళన మరియు ఉద్రేకంగా ఉన్నావని అడిగాడు. తర్కడ్ తను బొంబాయి నుంచి వచ్చినప్పటి నుంచి, ఇక్కడ జరిగిన సంఘటనలు అన్నీ చెప్పి, వీటివలన తన మనస్సు స్థిమితంగా లేదని, ప్రశాంతత బదులు, కలవరంగా వుంది అని అన్నాడు.

ఇది అంతా బాబాగారి లీల, ఈ సంఘటనల ద్వారా బాబా నీకు ఒక గుణపాఠం మరియు నా ప్రశ్నలకు సమాధానం కూడా చూపెడుతున్నారు అని శ్యామా అన్నాడు. ప్రతి వ్యక్తి జీవితంలోని ఒడుదుడుకులు, కష్టనష్టాలు, మాన మానావమానాలు ఎన్ని ఎదురైనా తన యొక్క మనో నిశ్చయం కోల్పోకూడదు. నిలకడగా వుండాలి. అది అంతా భగవంతుని నిర్ణయానికి సమర్పించాలని శ్యామా అన్నాడు. వీళ్ళు మరల వెనుకకి ద్వారకామాయికి వెళ్ళినప్పుడు, బాపునువ్వు శ్యామా సలహాని పాటించు అని బాబా అన్నారు. బాబా గారి సలహాను తర్కడ్ పాటించి జీవితంలో ఎదురు అయ్యే, కష్టనష్టాలని, తుఫానులను, ఆర్థికంగా సమస్యలు వచ్చినప్పుడు, మనో నిబ్బరంతో, నిగ్రహము

కోల్పోకుండా ఎదుర్కొన్నాడు. వారికి బాబాగారి మీద వున్న విశ్వాసము మరియు బాబాగారి సలహా, అతని జీవితంలో శోభను నింపింది.

* * *

## లీల 11
## మూడు అణాలు - లక్ష రూపాయలు అగును

తన జీవితం అంతా కష్టాలు, బాధలు, మరియు ఒడిదుడుకులుగా ఉంది. బాబాగారి దయతో వుంటే 3 అణాలు ఒక లక్షరూపాయలు అవుతుంది. బాబూరావు బొరావ్కె పూనా దగ్గర సస్వాడ్‌లో నివసిస్తున్నాడు. అతని చిన్నప్పుడే తల్లితండ్రులు చనిపోయారు. ఇది అవకాశము తీసుకొని అతని బంధువులు మరియు మావయ్య వారి తండ్రి ఆస్తులు మరియు డబ్బులు దాచుకొని అతన్ని నిరుపేదని చేసారు. చేతిలో డబ్బులు లేక స్కూలు వదిలిపెట్టి, ఉద్యోగము వెతుకుకోవలసి వచ్చింది. ఇతని తల్లి తాలుకా మావయ్యలు, బంధువులు షిర్డిలో వుంటున్నారు. వారికి చెరుకు పొలాలు మరియు తోటలు వున్నాయి. చెరుకు నుంచి బెల్లం తీసేవారు.

వీరి మావయ్య బాబా గారి భక్తులు మరల ఎల్లప్పుడు బాబాగారి లీలలు గురించి బాబూరావుకి వర్ణించేవాడు. త్వరలోనే బాబూరావు బాబాగారి భక్తుడు అయ్యి, బాబాగారి దర్శనం కావాలని కోరుకున్నాడు. ఏదో విధంగా షిర్డికి వెళ్ళడానికి, కోపర్‌గాంకి టిక్కెట్టు కొన్నాడు. అహ్మద్‌నగర్ స్టేషన్‌లో బాబాగారి దర్శనం అయినంత వరకు ఉపవాసము వుండాలని అనుకొన్నాడు. కోపర్‌గాంలో దిగి 3మైళ్ళ వరకు అంటే గోదావరి ఒడ్డు వరకు టాంగాలో వెళ్ళాడు. తన జేబులో 3 అణాలు వుండడం వలన అది తనకు షిర్డికి టాంగాలో వెళ్ళటానికి సరిపోదని నడవడం మొదలు పెట్టాడు.

తన మేనమామ ఇల్లు షిర్డి దారిలో ఉండటం వలన వారి ఇంటికి వెళ్ళాడు. వారి అత్తయ్య భోజనం చేసి షిర్డి వెళ్దామని చెప్పింది. ఆమెకు, షిర్డి వెళ్ళేంతవరకు ఉపవాసము వుండాలన్న తన నిర్ణయాన్ని చెప్పాడు. అలాచెప్పి

షిర్డి నడిచి వెళ్ళాడు. లెండి తోట వద్ద తన మావయ్యను కలిసాడు. అతడు కూడా భోజనం చెయ్యమని చెప్పాడు. కాని బాబూరావుకి బాబా గారి దర్శనం మొదట చేసుకోవాలని ఆత్రుతగా ఉంది. వాళ్ళ మావయ్య రూపాయి ఇచ్చి భోజనం చెయ్యమని చెప్పాడు. ఆ రూపాయి తీసుకుని మసీదుకి వెళ్ళిపోయాడు. బాబాగారి దివ్య స్వరూపము చూడగానే, అతని హృదయము ఆనందంతో నిండిపోయింది. వెంటనే బాబాగారి వద్దకు వెళ్ళి, వారి పాదాలపై తల ఆన్చాడు. బాబా అతనిని కూర్చోబెట్టి ఆప్యాయంగా పలకరించారు. బాబా అతనిని దక్షిణ అడిగారు. అప్పుడు బాబూరావు తన నిస్సహాయతను, అసక్తతను వెలిబుచ్చి, తనకు దక్షిణ ఇచ్చే స్థోమత లేదని చెప్పాడు. నీ జేబులో చెయ్యిపెట్టు ఆ రూపాయి ఎందుకు దోచావు? అని బాబా అన్నారు. వెంటనే బాబూరావు జేబులో చెయ్యిపెట్టి తనుమర్చిపోయిన ఆ రూపాయిని బయటకు తీసి బాబాకు దక్షిణగా ఇచ్చాడు.

ఈ అనుభవంతో అతను షిర్డిలోనే వుండిపోవాలని నిశ్చయించుకొన్నాడు. అతని మావయ్య పొలములో రోజూ చెమటోడ్చి పనిచేసి, బాబా దర్శనం చేసుకొనేవాడు. అతని కష్టం ఫలించి, మంచి పంట చేతికి వచ్చింది. అందువలన ఎక్కువ మొత్తములో బెల్లం వచ్చి మంచి లాభాలకు అమ్ముడు పోయింది. ఆ లాభాన్నంతా బాబూరావు తన మావయ్యకి ఇచ్చివేసాడు. ఒక రోజు వారి మావయ్య మిత్రుడు వారి ఇంటికి వచ్చాడు. ఆ పొలాన్ని చూసి ఆశ్చర్యపోయాడు. ఇటువంటి బీడు భూమిని ఇంత చక్కగా పచ్చటి పొలంగా ఎలా మార్చావని అడిగాడు? వారి మావయ్య బాబూరావు కృషి ఫలితంగా ఇది జరిగింది అని చెప్పాడు. ఆ మిత్రుడు, బాబూరావుని తనతో సహ భాగస్వామిగా వస్తావా అని అడిగాడు. దానికి బాబూరావు అంగీకరించాడు.

రోజు అతను వాళ్ళ మావయ్య పొలానికి వెళ్ళి అక్కడ నుంచి కోపర్గాం వెళ్ళి సాయంత్రం వరకు పని చేసేవాడు. అతని కష్టం ఫలితంగా ఆ సంవత్సరం చివరికి అతనికి లక్ష రూపాయలు వచ్చింది. మూడు అణాలతో షిర్డి వచ్చిన బాబూరావు ఇప్పుడు కోటీశ్వరుడు అయ్యాడు.

ఇదంతా బాబాగారి దయవల్ల జరిగిందని అతని విశ్వాసము. అతను

షిర్డికి దగ్గరలోని ఒకగ్రామంలో ఇల్లు కొనుక్కొని రోజూ బాబాగారి దర్శనానికి వచ్చేవాడు.

* * *

## లీల-12
## కృష్ణాజి కాశీనాథ్ జోషి
## (కుషా బావు)

బాబా అతడిని కొట్టి దుర్భాషలు ఆడేవారు. బాబాగారు వదిలిపెట్టిన 'ఉచ్ఛిష్ఠ భోజనం' వదిలిన అన్నం ప్రసాదంగా తిని ఆనందపడేవాడు. కుషాబావు (ఫోటో 13) ఒకరోజు ఏకాదశి రోజున ఉపవాసము వుండగా అతడు ఏమి తిన్నావని బాబా అడిగారు. కందమూలాలు బంగాళాదుంపలు, తియ్యటి దుంపలు మరియు దుంప కూరలు, చిలకడ దుంపలు తప్ప ఏకాదశినాడు ఏమి తినను అని చెప్పాడు. బాబా నవ్వుతూ నువ్వు ఉల్లిపాయి తిన్నావని అన్నారు. అన్యోపదేశంగా 'అ' అనగా ఉల్లిపాయ అని అర్థము వచ్చేటట్లు బాబా చెప్పారు. సాంప్రదాయక బ్రాహ్మణులు ఏకాదశి నాడు ఉల్లిపాయ తినరు. ఏమైనా కాని బాబా కాని ఉల్లిపాయిలు తీసుకొని తినమని బలవంతం చేసారు. బాబా తింటే తనకు అభ్యంతరము లేదని బావు అన్నాడు. ఇద్దరూ ఉల్లిపాయలు తినడం మొదలు పెట్టారు. అప్పుడే కొంతమంది యాత్రికులు ద్వారకామాయి దర్శనానికి వచ్చారు. వారివైపు చూస్తూ బాబా, చూడండి ఈ బ్రాహ్మణుడు ఈ రోజు ఉల్లి పాయలు తింటున్నాడని అన్నారు. వెంటనే బావు బాబాగారు తినమన్నారని, తను తింటున్నానని చెప్పాడు.

అప్పుడు బాబా తను నోటిలోంచి బయటకు ఉమ్మి వేయగా అందులో తియ్యని చిలకడ దుంపలు కనపడ్డాయి. కుషాబావు ఒక్కనిమిషం ఆసల్యం చెయ్యకుండా, దానిని తినివేశాడు. బాబా వాడిని కొట్టారు ఈ రోజు నుంచి ఒకపని చెయ్యి, నీ అరచేతులు తెరువు అదినాధుని నుండి వచ్చే విభూదితో నిండి వుంటుంది అని బాబా అన్నారు. ఇది నువ్వు అనారోగ్యంతో వున్నవాళ్ళకి

బాగు చెయ్యడానికి వారు బాగుపడడానికి ఉపయోగించు అని అన్నారు. (సూచిక భక్తుల అనుభవాలు పేజి 206)

కాశీనాథ్ పంత్ (వీరితండ్రి) అహ్మద్‌నగర్‌జిల్లా మెజ్‌గావ్‌కి చెందినవారు. వీరు చాలా ధార్మికమైన బ్రాహ్మణుడు మరియు తన జీవితమంతా సమాజంలో జబ్బుతో వుండేవారికి, ఆపదలలో వుండేవారికి సహాయము చేసేవారు. వారు ఆధ్యాత్మికంగా ఉన్నతమైన వ్యక్తి. 1872లో ఒక కొడుకు పుట్టాడు వానికి కృష్ణ అని పేరు పెట్టారు. కృష్ణ కూడా తండ్రిలాగ చాలా ఆధ్యాత్మిక భావాలుకల వ్యక్తి. చిన్నప్పటి నుంచి పురాణగాథలు వినటానికి ఇష్టపడే వాడు. గ్రామంలో వున్న దేవాలయాలు దర్శించేవాడు, పురాణ పురుషుల గాథలు చదివేవాడు. చాలా మంత్రాలు ఉచ్చరించేవాడు. గ్రామంలో ఉన్న కృష్ణ, హనుమంతుని గుడికి వెళ్ళి, పూజలు చేసేవాడు.

ఒక రోజు గుడిలో ఒక సాధువుని చూసాడు. పులి చర్మము లాంటి బట్ట ధరించి ఒక విధమైన తేజస్సుతో వెలిగిపోతున్న సాధువుని చూసాడు. మారుతికి పూజ నమస్కారము పెట్టిన తరువాత సాధువుకి కూడా నమస్కారము పెట్టాడు. ఆ సాధువుపేరు వక్రతుండ మహరాజ్.ఆ సాధువు కృష్ణని తనతో కూడా కూర్చోమని చెప్పాడు. కృష్ణతో ఆ సాధువు కొన్నిపురాణ కథలు, విషయాలు చెప్పాడు. అతను పాలు తప్ప ఏమీ స్వీకరించరు. పాలు మీద బ్రతుకుతున్నారు.ప్రతిరోజు కృష్ణకి డబ్బులు ఇచ్చి పాలు తెమ్మని చెప్పేవారు. కృష్ణ ఆనందంగా ఆ పని చేసేవాడు. ఒకరోజు కృష్ణ పాలు తీసుకువచ్చి చిల్లర ఇవ్వలేదు. ఆ మరుసటిరోజు మహరాజ్, ఆ చిల్లరతో ఏమి చేసావని అడిగారు.

వెంటనే ఆ కుర్రవాడు, ఆ డబ్బుతో కోవాకొని తినివేసాను అని చెప్పారు. వక్రతుండ మహరాజ్ నవ్వుతూ దూరంగా ఉన్న చెట్టుని చూపించాడు. అక్కడకు వెళ్ళు ఆ చెట్టు క్రింద ఒక కుండ వుంటుంది. అది తెరిచి అందులో వున్నది తిను అని చెప్పారు.

కృష్ణ ఆవిధంగానే చేసాడు. ఆ కుండనిండా కోవా బిళ్ళలు ఉన్నాయి. తను మనస్సునిండా తృప్తిగా తిన్నాడు. ఆ కుండని యథాస్థానంలో పెట్టి మట్టితో

మూసివేసాడు. ఆ రాత్రి సాధువు మేజగావ్ విడిచి వెళ్ళిపోయాడు. కృష్ణ అతనిని అనుసరించాడు. వక్రతుండమహరాజ్ ఆప్రయాణంలో తన వద్ద వున్న సిద్ధులు అన్ని కృష్ణకి ఇచ్చాడు. కాని కృష్ణకి సంతృప్తి లేదు. తనకు క్షుద్రశక్తులు కావాలని అడిగాడు. అతని గురువు అతనికి నేర్పడానికి సిద్ధపడలేదు కాని కృష్ణ మంకుపట్టు పట్టాడు. గురువు చివరికి అతనికి ఆసిద్ధులు ఇచ్చారు. అతను ఇనుప కడియం ధరించి కావాలసిన క్షుద్ర పూజలు చేస్తూ ఈ యొక్క క్షుద్ర పూజలు, మరియు వ్యతిరేక శక్తులు పొందాడు.

అప్పటికి అతని వయస్సు 22 సంవత్సరాలు. అతని గురువు అతనికి వీడ్కోలు చెప్పి బాబాగారి సంరక్షణలో వదిలి వెళ్ళిపోయాడు. షిర్డిలో వున్న మా సోదరుని వద్దకు వెళ్ళు అని అన్నారు. ఈ విషయం  చెబుతూ హిమాలయాలకు వెళ్ళి అక్కడ సమాధి చెందారు.

కుషా బావుని చూడగానే, బాబా గట్టిగా అరుస్తూ ఇనుప కడియం గోదావరిలో పడివెయ్యి అని అన్నారు. ఆ విధంగానే చేసి మంత్రశక్తి ద్వారా కోవాబిళ్ళలు సృష్టించడం మానివేసాడు. అతనిని ద్వారకామాయికి రావడానికి బాబా ఒప్పుకోలేదు. అతనిని ఒక మూల కూర్చొమని దాస బోధ మరియు ఇతర ఆధ్యాత్మికమైన పుస్తకాలు చదివించారు. కుషాబావు 3 సంవత్సరాలు బాబాగారితో వుండి ఆధ్యాత్మికంగా చాలా ఎదుగుదల సాధించాడు. అతనిని పెళ్ళి చేసుకోమని బాబా చెప్పారు. పెళ్ళి అయ్యాక కూడా అతను చాలాసార్లు షిర్డి వచ్చాడు.

ఒకరోజు, కుషాబావు షిర్డి వెళ్ళినప్పుడు నీవు శ్రమ తీసుకుని అంత దూరం నుంచి ఎందుకు వస్తున్నావు? నేను అక్కడ కూడా వున్నాను అని బాబా అన్నారు. అతను ఉన్న ఒక స్థలము గురించి బాబా గారు వివరంగా చెప్పారు. ఆ స్థలాన్ని భావు కొన్ని ఆ తుప్పలు కొట్టివేసి శుభ్రం చేయగా ఒక సమాధి కనపడింది. అది హజారత్ ఫకీర్‌షా యొక్క సమాధి కుషాబావు తరుచుగా ఆ సమాధిని సందర్శించేవాడు. ఇక్కడే బాబాగారు అతని సశరీరంగా సాక్షాత్కారం ఇచ్చారు.

కుషాబావు, బాబాగారి మార్గదర్శకత్వంతో ఆధ్యాత్మికంగా చాలా ఎదిగాడు. దీనితోపాటు చాలా సిద్ధులు కూడా వచ్చాయి. ఇవి చాలా జాగ్రత్తగా, మానవాళికి సహాయము చెయ్యడానికి ఉపయోగించాడు. ఇంతకుముందు చేసిన విధంగా మంత్రాలు చదివి, పాలకోవా సృష్టించడము మానివేసాడు. క్షుద్ర విద్యలు మానివేసాడు.

బాబాగారి యొక్క మహిమలు అన్ని భజన రూపంలోనూ హారతిరూపంలోను, ప్రతి గ్రామానికి వెళ్ళి వ్యాప్తి చేసాడు. మరియు హారతులు, విభూదితో చాలామంది వ్యాధులు నయం చేసాడు. అతనికి చాలా మంది శిష్యులు తయారు అయ్యారు. వి.ఆర్. కులకర్ణి ఆయన ప్రధాన శిష్యుడు. దత్తాత్రేయుల వారు కుషాభావు యొక్క ఇష్టదైవము ప్రతి సంవత్సరము తన గ్రామానికి వెళ్ళి దత్తాత్రేయ జయంతి అత్యుత్సాహంతో జరిపేవాడు. పూనెలో కుషాభావు తన నివాసము ఏర్పర్చుకొన్నాడు. ఎందుకంటే అతని శిష్యులు పూనెలో ఎక్కువమంది వున్నారు. మరల తను అక్కడే సమాధి పొందాలని అనుకొన్నాడు. తన శిష్యులు అందరూ బాబా మరియు దత్తాత్రేయుల వారి శిష్యులుగా తయారు చేసాడు.

1944 సంవత్సరము శనివారము, దశమి, మాఘ(ఫిబ్రవరి) మాసము 10వ రోజున సమాధి చెందారు. తను సమాధి చెందే ముందు కులకర్ణి మరియు ఇతర శిష్యులకు, తన సమాధి గురించి అన్ని రకాలైన సూచనలు ఇచ్చారు. అతని సమాధి (ఫోటో 14) ఒక గుడిలో పూనెలోని పర్వతి అనే ప్రాంతములో ఒక గుడిలో ఏర్పాటు చెయ్యబడింది.

గుడిలోకి ప్రవేశించగానే భావు సమాధి, దానిపైన దత్తాత్రేయ మరియు బాబా గారి విగ్రహాలు వున్నాయి. కుషాభావు కోరిక ఏమిటంటే తన సమాధి తన ఇష్టదైవములైన బాబా మరియు దత్తాత్రేయుల వారి అభిషేకము నీటితో తడవాలని అతని కోరిక. వారి భక్తులు సద్గురుదాస్ కిసెన్‌సాయి బాబా మండలిని స్థాపించి వారి యొక్క కోరికలు, నెరవేరుస్తున్నారు. పూనెలోని కుషాభావు సమాధి రెండు కారణాల వల్ల ప్రసిద్ధి చెందింది. ఇక్కడ సేవ చేసేవారికి

వారి కోరికలు నెరవేరుతాయని మొదటి నమ్మకం. రెండవది, పాలరాతి సమాధి మీద ఒక మానవ రూపంలో బాబాగారు సాక్షాత్కారం ఇస్తూ ఉండటం.

(సూచిక శ్రీకృష్ణ నాథ్ మహారాజ్ యాచ పరిచయే. వి.ఆర్. కులకర్ణి గారిచే ప్రచురించబడింది. ఇది శ్రీకృష్ణనాథ్, దత్త మందిరము వద్ద ప్రచురించబడినది)

* * *

## లీల: 13

## శ్యామదాస్ మరియు ద్వారకా

కొంతమంది యాత్రికులతో శ్యామదాస్ ద్వారకా తీర్థయాత్రకి వెళ్ళాడు. రానుపోను స్టీమరుకి టిక్కెట్లు తీసుకున్నారు. పర్సులో డబ్బులతోపాటు పెట్టుకున్నాడు. అతడు స్టీమరు రైలింగ్ వద్ద నిలుచున్నప్పుడు పర్సు నీళ్ళల్లో పడిపోయింది. స్టీమరు అధికారులకు ఈ విషయం చెప్పినప్పుడు, తిరుగు ప్రయాణానికి టిక్కెట్లు ఉన్నాయి కాబట్టి ప్రయాణానికి అనుమతించారు. డబ్బులేకపోవడం పెద్ద సమస్య అయ్యింది. ఆ రోజు రాత్రి అతని కొడుకు గోపాల్ గిరిధర్‌కి ఒక వైవిధ్యమైన కల వచ్చింది. ఒక ఫకీరు ఆయన గదిలోకి వచ్చి, తట్టిలేపి ద్వారకాలో వున్న నీ తండ్రికి డబ్బు పంపించు అని అన్నారు. చుట్టూ ఎవరూ లేకపోవడం చూసి తిరిగి పడుకున్నాడు. ఆ సాధువు మళ్ళీ వచ్చి ఈసారి కోపంతో, ద్వారకలో బాధపడుతున్న నీ తండ్రికి డబ్బులు పంపు అని అన్నారు. అతను చుట్టూ చూసి, తాళం వేసివున్న గుమ్మం వద్దకు వెళ్ళాడు. అక్కడ ఫకీరు కనిపించలేదు. అతను మేల్కొని  ద్వారకాలో తనతండ్రి కష్టంలో వున్నాడని గుర్తు చేసుకున్నాడు. తన కల గురించి ఆలోచించి. ఆ రోజే ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి అతనికి డబ్బు వచ్చింది, ఆ డబ్బు వాళ్ళ నాన్న శ్యామదాస్‌కి పంపించాలని నిశ్చయించుకున్నాడు. తెల్లవారగానే శ్యామదాస్‌కి 50/- రూపాయలు పంపించాడు. ఆ డబ్బుని చూసి శ్యామదాసు ఆశ్చర్యపోయి తన మిగిలిన యాత్రని సంతృప్తిగా పూర్తి చేసుకొన్నాడు. ద్వారక నుంచి వచ్చిన తరువాత తన కొడుకు గిరిధర్‌ని ఆ కష్టకాలంలో డబ్బు ఎలా పంపించావు అని

అడగగా, గిరిధర్ జరిగినదంతా పూస గుచ్చినట్టు చెప్పాడు.

శ్యామదాస్ షిర్డి వెళ్ళినప్పుడు కోపర్గాంలో టాంగా దొరకక ఇబ్బంది పడ్డారు. అతడు గోదావరి నదిలో స్నానం చేసి పూజాదికాలు పూర్తి చేసుకొని, దత్త మందిరము దర్శనం తరువాత ఇద్దరు ప్రయాణికులతో ఒక టాంగా అతని ముందు ఆగింది. అందులో వున్న ప్రయాణికులు ఇతనిని షిర్డి రమ్మనమని కోరారు. షిర్డిలో టాంగావాడు అయిదు రూపాయలు సాధారణ ఛార్జి కాకుండా రూపాయి ఛార్జీ అడిగాడు. ధూళి దర్శనము గురించి శ్యామ్‌దాస్ ద్వారకామాయి వెళ్ళాడు. అప్పుడు బాబాతో బూటీ, బాలాసాహెబ్ భాటె, చించి నికర్ మరియు ఇతర భక్తులు వున్నారు. బాబాగారు ద్వారకామాయి గుడి వద్ద వుండి, తన చిలుము బడేబాబకి ఇచ్చి శ్యామ్‌దాస్‌ని చూసారు. ఈ లోగా శ్యామా బాబా, నీ దర్శనానికి శ్యామ్‌దాస్ వచ్చాడు అని బాబాతో చెప్పాడు. నేను చాలా కాలము నుంచి అతని గురించి ఎదురుచూస్తున్నాను. భవిష్యత్తులో కూడా అతనిని చూస్తాను అని బాబా అన్నారు. శ్యామ్‌దాస్ నువ్వు సముద్రంలో డబ్బు పారేసుకున్నావు. అల్లామాలిక్ నీకు డబ్బు మరియు త్రాగడానికి నీళ్ళు కూడా ఇచ్చారు అని బాబా అన్నారు. బాబాగారి అనన్యమైన ప్రేమను చూసి శ్యామాదాస్ ఉప్పొంగిపోయాడు. తన శిరస్సుని బాబా గారి పాదాలపై 15నిమిషాలు పెట్టాడు. అతని తలపై ప్రేమగా కొట్టి, శ్యామాదాస్! లే, నా దగ్గర వున్నప్పుడు కూర్చొవాలి అని బాబా అన్నారు. బాబాగారి ప్రేమ అనురాగము శ్యామదాస్ జీవితము చివరి వరకు కొనసాగాయి.

(సూచిక : సాయిలీల. అంకము 4-5 సంవత్సరము 4, 1926)

అత్వాల్ రాసిన ధ్యానేశ్వరి పుస్తకాన్ని, ద్వారకా యాత్రలో శ్యామదాస్ చదవసాగాడు. అతని పర్సు, డబ్బుతో సహా సముద్రంలో పడిపోయింది.

అతడు ఆ అధ్యాయం మనస్సుపెట్టి చదవలేక యాంత్రికంగా చదివాడు. బాబా చేప్పే వరకు నేను ఏ పుస్తకాన్ని చదవను అనే ప్రతికూల నిర్ణయాన్ని తీసుకున్నాడు. దీని తర్వాత షిర్డి వచ్చాడు. అప్పుడు బాబా దక్షిణ అడగలేదు. ఇతను ఇవ్వలేదు. ఏ మతపరమైన పుస్తకాలు చదివాలో అనేది

చర్చకు రాలేదు. ఇతను ఇంటికి వచ్చేసాడు. అతను బాబాగారికి ఏకాదశి రోజున ఉత్తరం వ్రాసాడు. దానికి జవాబు కూడా వచ్చింది. అలాగే రెండు మూడు సంవత్సరాలు గడిచాక, చిదంబర్ కేశవ్ గాడ్గిల్‌తో శ్యామదాస్ ఉత్తరాన్ని బాబాకు చదివి వినిపించగా అతనిని వెంటనే రమ్మనమని బాబా చెప్పారు.

ఆ ఉత్తరం అందిన 4 రోజులలోనే శ్యామదాస్ షిర్డి వెళ్ళాడు. ప్రతిరోజు 11రూ॥ బాబా దక్షిణ అడిగేవారు. అలా 10 రోజులు గడిచింది. అతను ప్రతిరోజు మధ్యాహ్నం 3:30కి ద్వారకామాయికి వెళ్ళేవాడు. అప్పుడే బాబా దక్షిణ అగిగేవారు. 11వ రోజున బాబా యదాలాపంగా దక్షిణ అడిగారు. అతని వద్ద డబ్బులు లేవు. బాబా నీకు దక్షిణ ఇవ్వడానికి డబ్బులులేవు. ఏమిచెయ్యలో మీరే చెప్పండి. నా 10 ఇంద్రియాలు మనస్సు మీకు దక్షిణగా సమర్పిస్తాను అన్నాడు. అవి నా దగ్గరే వున్నాయి అని బాబా అన్నారు. ఇవ్వడానికి నీవు ఎవరు అని బాబా అన్నారు. బాపుసాహెబు బూటి వద్దకు వెళ్ళి 11 రూపాయిలు అడిగి, నా దక్షిణ ఇవ్వు అన్నారు. అది వినగానే శ్యామదాస్ లేచి వెళ్ళి డబ్బులు తీసుకోవడానికి వెళ్ళాడు. అతను సభామండపము దాటకముందే బాబా వెనక్కి పిలిచారు. బాపు సాహెబ్‌జోగ్ దగ్గరకి వెళ్ళి దక్షిణ తీసుకురా అని అన్నారు. మళ్ళీ ఇక్కడ కూర్చో అని అన్నారు. అతను ప్రసాదము ఊదీ తీసుకుని వాడాకు వెళ్ళాక దక్షిణ 11రూ॥ గురించి మార్చిపోయాడు. 3:30కి బాబా దర్శనానికి వెళ్ళినా దక్షిణ గురించి బాబా అడగలేదు. సాయంత్రము నువ్వు బాపుసాహెబ్ జోగ్ వద్దకు వెళ్ళి 11రూ॥ తీసుకొని అతనిని కూడా తీసుకొనిరా అని బాబా అన్నారు.

శ్యామదాస్ వాడా వెళ్ళేటప్పటికీ బాపుసాహెబ్ జోగ్ ఏకనాథ భాగవతం చదివి అక్కడ ఉన్నవారికి వినిపిస్తున్నాడు. బాబాగారి ఉత్తర్వులు చెప్పిన తరువాత ఇద్దరు కలసి ద్వారకామాయికి వెళ్ళారు. వారిని చూడగానే బాబాగారు ఆశీర్వదించారు కాని దక్షిణ అడగలేదు. తరువాత వాడాకి తిరిగి వచ్చారు. ఇక్కడ భక్తులు పదకొండు రూపాయల దక్షిణ ఉదంతము దాని మర్మము

గురించి తెలియజేయమని చెప్పారు. శ్యామదాస్ దాని గురించి ఆలోచించలేదు. ప్రతిరోజు వారిద్దరూ కలసి బాబాగారి వద్దకు వెళ్ళేవారు కాని బాబా దక్షిణ అడగలేదు.

నాల్గవ రోజు సాయంకాలము బాబా సాహెబ్ జోగ్‌ని ఇప్పటివరకు ఈరోజు ఎన్ని రూపాయలు పంచావని అడిగారు. 61 రూపాయలలో బూటీ 50 రూపాయిలు శ్యామదాస్ 11 రూపాయలు తీసుకున్నారు అని చెప్పాడు. నిశ్శబ్ధంగా నా వైపు చూసి బాబాగారు, నీకు 11 రూపాయలు అందాయా అని అడిగగా అవును అని అన్నాడు. లేదు నీకు అందలేదు. ఈ లోపల నీవు పుస్తకం చదువు అని అన్నారు. వారందరూ వాడాకి వచ్చి బాబా చెప్పిన 11 రూపాయల అర్ధం ఏమిటి అని చర్చించుకుంటున్నారు. బాబా బాబాసాహెబ్ బూటి తన సూక్ష్మ బుద్ధితో ఏకనాథ భాగవతము చదవడమే దక్షిణ అని చెప్పాడు. బాబాగారు చెప్పకుండా తను పుస్తకం ఎందుకు చదవలేదు అని తన నిర్ణయాన్ని గురించి ఆలోచించసాగాడు. మశీదుకి వెళ్ళగా బాబాగారు చెప్పిన కథలు ఈ క్రింది విధంగా వివరిస్తున్నాను.

మేమ ఇద్దరు అన్నదమ్ములము చాలా దూరప్రయాణము చేస్తుండగా, మా సోదరుడు ముందుగా వెళ్ళసాగాడు మరియు అతను పాముకాటుతో మరణించాడు. నేను నెమ్మదిగా నడుస్తూ వెనుకబడి ఉండగా అయిదుగురు ఆరుగురు వచ్చి మా సోదరుని అడగగా, వారు పాముకాటుతో మరణించారని చెప్పాను. నేను అతన్ని పాతిపెట్టానని చెప్పినా వారు వినలేదు. వారు నా మాటల మీద నమ్మకం లేక అతన్ని వెతికి పట్టుకొని వెనక్కి తీసుకు వద్దామని అన్నారు. అక్కడ పెద్ద సర్పం ఉంది మిమ్మల్ని కూడా కాటు వేస్తుంది అని చెప్పాను.

నా మాటలను పెడచెవినపెట్టి వారు ముందుకు వెళ్ళి పాముకాటుతో చని పోయారు. వారి శవాలను కూడా పూడ్చి నేను ముందుకు సాగిపోయాను.

ఇంకొక బలమైన స్త్రీ వచ్చి సోదరుని గురించి అడగగా వారు పాముకాటు వల్ల చనిపోయారని వారి పూడ్చాను అని చెప్పాను. మిగతా ఆరుగురు గురించి కూడా అడగగా, వారు కూడా నా సోదరుని వలె పాటుకాటుతో

చనిపోయారని చెప్పాను. ఆమె నా మాట వినకుండా మా సోదరుని వెతకడానికి వెళ్ళగా ఎందుకు అనవసరంగా వెళుతున్నారని చెప్పగా నేను అక్కడికి వెళ్ళి అతనిని శోధించి పట్టుకుంటాను అని ముందుకు వెళ్ళి, పాముకాటుతో చనిపోయింది. అదే దుస్సంఘటన జరిగింది. ఆవిడను కూడా పూడ్చాను. నేను చాలా దూరం ప్రయాణం చేసాను. నాకు దారిలో 5 లేక 6 ముస్లిములు ఎదురుపడి నన్ను ఆగమని చెప్పారు. నేను ఆగాను ఒక మేకను తీసుకువచ్చి దానిని చంపి దానిని ముక్కలు క్రింద కోసారు. నన్ను తినమని చెప్పారు. నేను బ్రహ్మణుడిని కాబట్టి తినలేనని చెప్పాను. వారిలో ఒకడు నాచేత బలవంతంగా తినిపించాలని చూడగా, ఒక నిమిషం ఆగండి, నేను దేవుణ్ణి ప్రార్థించి తింటాను అని చెప్పాను. ఒక గుడ్డను తీసుకొని మూతికి కట్టుకొని భగవంతుణ్ణి ప్రార్థించగా ఆ మాంసపు ముక్కలు గులాబి పువ్వులుగా మారాయి. అటువంటి పెద్ద గులాబిలు షిర్డిలో కూడా దొరకవు. ఆ ముస్లిములు వెళ్ళిపోయారు. నా ప్రయాణం కొనసాగించాను. వెనకకు చూడగా స్పటిక లాంటి పరిశుద్ధమైన జలము చిన్నగా కనపడగా కొంచెము దూరము నడిచాను. నా ముందు వెనుక ప్రక్కన కూడా దారికనపడకుండా నీళ్ళు ఉన్నాయి. ఇది అల్లామాలిక్ యొక్క సృష్టి మరియు అతను బీదవారికి రక్షకుడు.

బాబా యొక్క మాటలకు, పర్యాయపదాలకు, పిట్ట కథలు అర్థముకావు. ఏ భక్తుడిని ఉద్దేశించి మాట్లాడలేరు. వారికే అర్థము అవుతుంది దాని అర్థము క్రింద ఇవ్వబడినది.

ఇక్కడ ఇద్దరు అన్నదమ్ములు అంటే వారి ప్రయాణము నిజమైన నేను అంటే ఆత్మ, నేను, ఒక రెండవ అన్నదమ్ముడు స్పష్టమైన నేను అంటే, శరీరము, బుద్ధి, వాసనలు, తెలివితేటలు అంటే ఈ శరీరానికి సంబంధించి, మానసిక బాహ్యమైన పదార్ధం. ఈ యొక్క బాహ్యమైన పదార్ధం అంటే కోరికల వల్ల బాధలు ఆనందాలు వస్తాయి. దీని నుంచి బయట పడాలంటే, దానిని మనము నిర్ధాక్షణ్యంగా పాతివేయాలి. బాబాగారు ఇక్కడ యోగా ద్వారా వీటిని ఎలా అణచి వేయవచ్చునో సూచించారు.

పాముకాటు అంటే కుండలిని శక్తి లేపడం ద్వారా నేను అనే అతి అహంకారాన్ని అణిచివేయడం. ఈ యొక్క యోగమార్గంలో కుండలిని శక్తిని మేల్కొలుపుకొని, ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణం చెయ్యడమో. అది పైకి లేచే కొలది అన్ని చక్రాలను మేల్కొలుపుతుంది. ఈ యొక్క ఆరు చక్రాలు వాటి యొక్క శక్తులకు నిదర్శనాలు, ఇవన్నీ కూడా సహస్రారములో కలసిపోతాయి. అది మెదడులోని వెయ్యి రేకులతో వున్న పద్మం, మరియు ఇది సమాధి స్థితి. మన వాసనలు నాశనం అయినప్పుడు ఈ కుండలినిశక్తి ఎంతో దూరంలో వుండదు.

బాబాగారు చెప్పిన ఐదు లేక ఆరుగురు వ్యక్తులు పంచేంద్రియాలు మరియు ఆరు అరిషడ్వార్గాలు. ఈ యొక్క మాయలు నిజమైన సాధకుణ్ణి బాధించవు. ఇంకొక విధంగా అతనిచేత సమాధి చెయ్యబడతాయి. ఆ విధంగా బాబాగారు చెప్పిన పెద్ద సర్పము, నేను పాతిపెట్టాను, దూరమైన ప్రయాణము అనేవి, మన వాసనలను నాశనం చెయ్యడమే.

ఇక్కడ చెప్పబడిన, ఆ స్త్రీ మాయకి చిహ్నం. మన అజ్ఞానం వలన మనము ఏమిటి అనేది మరిచిపోతున్నాము. అప్పుడు తను ఏమిటని తెలుసుకొనే దారిలో వుంటాడు. ఈ విధంగా ప్రతి వ్యక్తి పుట్టుక, మరణం, బాధలు, ఆనందము, మంచి చెడు అనే విషవలయంలో చిక్కుకున్నాడు. ఇదంతా నిజంగా అనిపించినా, మన నిద్రావస్థ మరియు జాగృతి అవస్థలు రెండూ కూడా ఎండమావి వంటివి. ఈ యోగమాయ మనలోని పరిశుద్ధమైన ఆత్మ. ఈ మాయవల్ల కప్పబడి వుంది. అందువలన మనము దీనిని సమాధి చేసినప్పుడే నిజమైన పరిశుద్ధమైన ఆత్మను మనము తెలుసుకోవచ్చును. బాబాగారు చెప్పిన మాట, "మాయను పూడ్చడము మరియు ఆ స్త్రీకి కూడా అదే దుర్గతి పట్టింది అనేవి ఈ విషయములో ఋజువు చేస్తున్నాయి/ బలపరుస్తున్నాయి. వాసనలు వెంబడిస్తున్నాయి అంటే 5,6గురు మేకను కోసి తనను బలవంతంగా తినిపించడం అని బలపరుస్తున్నంది. ఈ వాసనలు మరియు మాయ చాలా బలమైనది. ఇక్కడ బ్రాహ్మణుడు అంటే బ్రహ్మను తెలుసుకున్న వాడు అని అర్థం. బ్రహ్మ మీద జ్ఞానము ఉండడం వలన మాంసము ముక్కల్ని

గులాబి పువ్వులుగా మార్చారు. ఇది వాసనలను పరిజ్ఞానంగా మార్చడం సూచిస్తుంది.

ఇక్కడ పరిశుద్ధమైన, స్పటికమైన నీరు, చిన్ని దారి అంటే, సాధకుడు, తన సాధన ద్వారా పరబ్రహ్మను చేరుకోవడం, తన చుట్టూనీరు ఉండడము మరియు దారి లేకపోవడం అనేది. తన గురించి తను తెలుసుకోవడం అనే ఆధ్యాత్మికత ఉన్నది.

మరియు పరిశుద్ధమైన స్మారకస్థితి, ఆ విధంగా సాధకుడు పరబ్రహ్మలో లీనము/ ఏకము అయిపోతాడు.

మరుసటిరోజు ఉదయము నుంచే బాబాగారు చాలా కోపంగా వున్నారు. కొంతమంది భక్తులు తిట్లు, దెబ్బలు కూడా తిన్నారు. కాని వారి దినచర్య మామూలుగా సాగింది. శ్యామ్‌దాస్ 3.30కి ద్వారకామాయికి వెళ్ళి బాబాగారి పాదచరణ సేవ చేయసాగాడు. నీకు 11 రూపాయిలు అందాయి కదా శ్యామా అని బాబా అడగగా ఆపదకొండు రూపాయలు పుస్తకం గురించి అయితే అవును అని అంటాను. కాని నేను ఏ పుస్తకం చదవాలి. బాబాగారు 'ఋణాను బంధం గురించి క్లూ ఇచ్చి నీకు నాకు మధ్య ఉన్న సంభాషణ గురించి వున్న పుస్తకం చదువు (కర్మ సంబంధమైన బంధాలు మరియు అప్పులు) అని అన్నారు. ఈ మాటలతో అతను సందిగ్ధావస్థలో పడ్డాడు. తను గీత లేక జ్ఞానేశ్వరి ఏది చదవాలి అని ఆలోచించాడు. అరె, శ్యామదాస్, బాపుసాహెబ్ జోగ్‌వద్దకు వెళ్ళి అతను చదవుతున్న పుస్తకం తీసుకురా అని బాబా అన్నారు. బాబాగారి వద్దకు ఆ పుస్తకం తీసుకురాగానే, ఏకనాథ భాగవతంలోని 11వ అధ్యాయము చూపించి ఇది నీ జీవితాంతం చదువు అని చెప్పారు. ఇది ఉన్నది ఉన్నట్లుగా చదివి, నీ అంతట నువ్వు అర్థం చేసుకోవాలి అని అన్నారు. అల్లా మాలిక్ నీకు మంచి చేస్తాడని చెప్పారు.

* * *

## లీల: 14

## రామచంద్ర పాటిల్

వీళ్ళిద్దరి ఋణాను బంధము ఎంతని వర్ణించగలము? వారిద్దరి ఋణాను బంధము చాలా లోతైనది మరియు అర్ధము చేసుకోలేనిది. రామచంద్ర పాటిల్ షిర్డిలో జన్మించాడు. రాధాభాయి మరియు దాదాకోత్ కాడె పాటిలు యొక్క పుత్రుడు. ఇతనికి ముగ్గురు సోదరీమణులు ఉండేవారు. అతను పుట్టుకతోనే స్థితిమంతుడు. అతని పూర్వీకుల ఆస్థి, షిర్డి చుట్టు ప్రక్కల గ్రామాల వరకు వ్యాపించి వుంది. వారి తండ్రికి చాలా పొలాలు వున్నాయి. అందులో ధాన్యము మరియు చెరుకు పండించేవారు. అందువలన అతను కూలివాళ్ళ పని మీద పర్యవేక్షణ చేసేవాడు.

రామచంద్ర ఫోటో (65) చాలా తెలివైన వాడు మరియు మారాఠీలో 7వ తరగతి చదివాడు. తను ఎక్కువగా న్యాయసంబంధమైన విషయాలంటే మక్కువ చూపించేవాడు. బీరగావ్ గ్రామాన్ని షిర్డిలో కలపడానికి తనవంతు ప్రయత్నం చేసి సఫలమయ్యాడు. (మారుతి మందిరంలో వున్న రెండు విగ్రహాలలో ఒకటి షిర్డికి, రెండవది బీరగావ్‌కి చెందినది). అప్పటిలో షిర్డి యొక్క సరిహద్దు చావడి వరకు వుండేది తరువాతది బీరగావ్‌లోకి వచ్చేది.

దక్షిణ భిక్ష సంస్థ సెక్రటరీగా పనిచేసాడడు. ఇతడు 11 ఏళ్ళ వయస్సులోనే బాబాగారి సేవ చెయ్యడం మొదలుపెట్టాడు. అతనికి బాబా అంటే అమిత విశ్వాసము వారి మాట వీరికి శిరోధార్యం. 1916లో ఆయన ఇన్‌ఇన్‌ఫ్లులుయంజాతో తీవ్ర అస్వస్థతకు లోనయ్యాడు. (సాయి సచ్చరిత్ర–అధ్యాయము6.42) బాబాగారు సాక్షాత్కారం ఇచ్చి “తు గబ్రోనకోస్, తులా పుష్కల్ ఆయుసే అహేయ” (నీకు చాలా జీవితం వుంది భయపడకు) అని అన్నారు. దీంతో రామచంద్ర పాటిల్ ఉపశమనం పొంది తన మిత్రుడు తాత్యా గురించి అడిగాడు. ఇప్పటి నుండి రెండు సంవత్సరాలప్పుడు తాత్యా మరణం సంభవిస్తుంది. ఇది ఎవరికి చెప్పవద్దు అని అన్నారు. బాబాగారు చెప్పిన దానితో చాలా కలత చెందాడు. ఈ విషయాన్ని తాత్యా బాల్యమిత్రుడు అయిన

బాలషిండెతో చెప్పాడు. చిన్నప్పటి నుంచి కలసి పెరిగారు. బాబాగారు వారి మిత్రత్వాన్ని ఎలా బలపరిచారు అంటే, ద్వారకామాయిలో ప్రసాదాన్ని ఇద్దరూ ఒకే కంచంలో తినేవారు.

రామచంద్ర సీతాభాయిని పెళ్ళాడాడు కాని పిల్లలు లేకపోవడం వలన రెండవ వివాహము చేసుకున్నాక, ఇద్దరు కొడుకులు పుట్టారు. బాబాగారు సమాధి చెందిన తరువాత, ఆ రాత్రంతా వారి సమాధి తయారు చెయ్యడానికి, భక్తులు శ్రమపడుతున్నారు. కొరాల్‌కి చెందిన శక్కర్ అనే పహిల్వాన్ రామచంద్ర పాటిల్ తాతగారైన అప్పాజికొతె పాటిల్ వద్దకు వెళ్ళి శవాన్ని ఊరి మధ్యలో ఖననం చెయ్యడం వలన ఆ ఊరికి అరిష్ఠమని నచ్చ చెప్పాడు. ఆ సమాధిని బూటీ మందిరంలో కట్టాలని అందులో ఒక బ్రాహ్మణ పూజారిని పెట్టాలనుకొంటున్నారు. దానికి తాళం వెయ్యడం వలన ముస్లిములు లోపలకు వెళ్ళలేరు అని అన్నాడు. దీనికి సమ్మతించిన అప్పాజి గ్రామస్థులనందరిని పిలిచి వారి అభిప్రాయము అడగగా బాబా వారి శరీరాన్ని షిర్డి బయట వుంచాలని తీర్మానించారు.

ఇది విన్న రామచంద్రపాటిల్ దీనిని వ్యతిరేకించి బాబాగారి కోరిక తీర్చడం ద్వారా వారిని గౌరవించినట్లు అవుతుందని చెప్పాడు. అప్పాజికి కోపము వచ్చి తన ఇంట్లోకి అడుగుపెట్టవద్దని అన్నాడు. బాబాగారి కోరికను ఎలాగైనా తీర్చాలనే పట్టుదలతో దీనికి ఒప్పుకున్నాడు. తన మొదటి భార్య అక్కడ నివసిస్తున్నా 12 సంవత్సరాలు తన తాతాగారి ఇంట్లోకి అడుగుపెట్టలేదు. తాత్యా, రామచంద్ర పాటిల్‌ని సమర్ధించాడు. గ్రామస్థులు మళ్ళీ కలుసుకున్నారు కాని, విభేధాలతో రెండుగా విడిపోయారు. కొంతమంది అప్పాజిని సమర్ధించారు. కొంతమంది యువకులు బాబాగారి కోరికను మన్నించలేదు. రామచంద్ర పాటిల్ ఒక్కడే గ్రామస్థులనందరిని, వారిని, బాబా కోరికను తీర్చడంలో, ఒప్పించడానికి సఫలమయ్యాడు. 36 గంటలు పార్ధివ శరీరము ద్వారకామాయిలో ఉంది. గురువారం సా॥4గంటలకు గ్రామములోంచి పెద్ద ఊరేగింపుతో బాబా శరీరము బూటీ వాడాలోని సమాధిలో ఉంచబడింది. 13వ రోజు పాటిల్ అందరికి ఉ

త్సవం/ విందు ఏర్పాటు చేసాడు. భక్తులందరికి, కొన్ని వేల లడ్డూలను భక్తులు ఇచ్చారు. ఇది అద్భుతంలోకెల్లా అద్భుతం జరిగింది. లడ్డూలు అన్ని ఇచ్చివేసినా తిరిగి అదే మొత్తము లడ్డూలు ఉండసాగాయి. ఆ విధంగా రెండు నెలలు లడ్డూలు భక్తులందరికి పంచిపెట్టారు.

రామచంద్రపాటిల్ అంటే బూటికి మంచి అనురాగము, అందువలన చాలాసార్లు అతనిని నాగపూర్ ఆహ్వానించారు. తనతో వుండి తన వ్యాపార వ్యవహారాలు చూసుకోమని బూటీ అడగగా, తను షిర్డి వదిలి వెళ్ళలేనని చెప్పాడు.

రామచంద్రపాటిల్ 20 సంవత్సరాలు షిర్డికి సర్పంచ్‌గా చేసాడు. గ్రామ పంచాయితీలో గోడకి వారి ఫోటో తగిలించి వుంది. తన ఉ ద్యోగంతోపాటు సంస్థాన్ కార్యక్రమాలలో పాల్గొనేవాడు, మరియు చాలాకాలము జాయింట్ సెక్రటరీగా పనిచేసాడు. ఉదయమే లేచి టీ త్రాగి, హారతి అయ్యేదాకా ఏమి తినేవాడు కాదు. హారితికి రోజూ హాజరయ్యేవాడు. ఎప్పుడు అస్వస్థతకు గురికాలేదు, మరియు 70ఏళ్ళ వయస్సులో చనిపోయాడు. అతడు మధ్యాహ్న భోజనానికి కొంతమంది అతిథులను పిలిచాడు. వారు ఆలస్యం అయ్యేటప్పటికి ఇతనిని భోజనం చెయ్యమని ఇంట్లోవారు సలహా ఇచ్చారు. మధ్యాహ్న హారతి వరకు ఉంటానని చెప్పాడు. తల తిరుగుతున్నట్లుగా  వున్నట్టు అనిపించి క్రిందకూర్చున్నాడు. డాక్టరుని పిలిచే లోపే అతను చివరి శ్వాస ప్రశాంతంగా నిశ్చింతంగా వదిలాడు. ఇతని వారసత్వం వారు ఇప్పుడు షిర్డిలో వున్నారు.

నా హృదయంలో ఓ గొప్ప భక్తుడికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. వీరికి మరియు గోపాలరావ్ బూటికి కృతజ్ఞతగా వుంటాను. ఎందుకంటే, వీరు సమాధి మరియు సమాధి మందిరము మనకు బహుమతిగా ఇచ్చారు.

<u>ద్వారకామాయి మరియు బాబా:</u>

హెచ్ ఆఫి' లె ద్వారకామాత!

మశిడిచ్చె యె ఆకి బైసత లేక్రు దేహి నిర్భయస్థ

(ఇది మన ద్వారకామాత ఇక్కడకు వచ్చి మసీదులో కూర్చునే పిల్లలకు

ఎటువంటి భయంలేదు.) బాబాగారు తన ద్వారకామాయి మోయెటాక్రిపాలు అని (అత్యంత దయ, కరుణ కలది) మరియు భక్తులు ఈ జీవితము అనే సముద్రాన్ని సులభంగా దాటగలరు (బేడాపార్)అని చెప్పేవారు. బాబాగారు తమ భక్తుల కోర్కెలను ఆశలను, తీర్చేవారు / నెరవేర్చేవారు. వారుకాక ఇంకెవరు తీర్చగలరు.

షిలాది అనే పుస్తకంలో డా॥గవాన్‌కర్, మసీదు గురించి చక్కగా వివరణ ఇచ్చారు. వారు మా–షి–దా అని ఆ పదాన్ని విడగొట్టారు. మా అంటే – మహాని (ఉన్నతమైన) షి–శివపాదము (శివుని పాదము లేక బాబా పాదము) మరియు ద–దేయినారి జాగ(కోర్కెలను తీర్చేది) అంటే దీని అర్ధము ఈ ఉన్నతమైన/ గంభీరమైన స్థలములో బాబాగారి పాదాలు ఉన్నాయి. ఈ మసీదులోనే సత్–చిత్ ఆనందములు బాబాగారు చిన్మయానందంలో వుండి తమ భక్తుల కోర్కెను తీర్చేవారు.

ఈ ద్వారకామాయి నుంచే తన దివ్యత్వాన్ని 60సంవత్సరాలు మరియు తరువాత కూడా ప్రదర్శించారు. తను వెయ్యి సంవత్సరాల నుంచి ఇక్కడ ఉన్నానని బాబా చెప్పారు. ఆ పాత మసీదు పాడుబడిన స్థితిలో వుండి 15/17 అడుగులు ఉంది. ఈ యొక్క పవిత్రమైన ప్రదేశము మనకి చాలా విలువైన పాఠాలు నేర్పుతుంది. బాబాగారి జీవితమే ఒక ఎత్తైన నిజానికి నిదర్శనము మరియు వారి మత బోధనలు అన్ని ఒకేవిధంగా ఉండేవి మరియు ఉదాహరణలతో వాటిని బోధించేవారు. వారు ఉపన్యాసాలు కాని ఉపదేశాలు కాని ఇవ్వలేదు. వారు చెప్పే ఒక్కొక్క మాట భక్తులను ఆధ్యాత్మిక రంగంలో ముందుకు తీసుకువెళుతుంది.

ద్వారకామాయిలో బాబాగారి జీవించినప్పుడు చేసిన ప్రయాణములోని అర్ధము మరియు గుర్తులు గురించి వివరిస్తాను. వారు ఈ ప్రపంచానికే రారాజు. ఈ యొక్క పాడుబడిన మశీదులో వారి యొక్క సంపూర్ణమైన వ్యవస్థను పదిలపరిచారు. ఇక్కడ తొండలు కూడా ఉండకుండా పారిపోయేవి. ఈ విధంగా పైకప్పు ఒకటి, మనల్ని అన్నింటికిమించి, భూతాల నుంచి కాపాడడానికి అని

బాబా చూపారు. పెద్ద భవంతి అవసరం లేదని చూపారు. ద్వారకామాయి పవిత్ర గర్భగుడిలోకి ప్రవేశించిన వెంటనే సాయి దక్షిణామూర్తివలె దక్షిణాభిముఖంగా ఆసీనులై వుండేవారు. దీనికి అర్థము పరిపూర్ణత్వం పొందిన వ్యక్తి. కాలాన్ని దాటి వెళ్ళిన వారు. యమపాశంలో చిక్కినవారికి వారి యొక్క ఆత్మజ్ఞానం మరియు వీరి గురువు యొక్క కృప కాపాడుగలదు. వారు శిష్యుడిని అమరత్వము వైపు తీసుకు వెళ్ళగలరు. దక్షిణము యమస్థానము. యముడు అంటే అన్ని స్వాధీనంలో వుంచేవాడు. అది మనల్ని మనము స్వాధీనంలో వుంచు కోవడము, మన యొక్క స్థితిని బట్టి అదుపులో వుంచుకోవడము బాబా గోనె పట్టా మీద కూర్చునేవారు. ఈ గోనె సంచెలోని దారము రకరకాలుగా అంటే క్షితిజ సమాంతర దారాలు వేసి వుంటాయి. ఇవి వ్యక్తి యొక్క జీవితంలోని దురాశలు, ఆశలు, జీవితలక్ష్యాలు, కొన్నివేల కోరికలుకి, అత్యాశకి చిహ్నాలు. నిలువుగా వున్న దారాలు సద్గురువు లేక గురువు యొక్క కోరిక/ నిర్దేశము అడ్డుగా ఉన్న దారాలు ఒక మనిషి తన జీవిత లక్ష్యాన్ని చేరుకున్నాడో లేదో అని తెలిపే మైలు రాళ్ళు. ఇది జీవితము యొక్క సారాంశాన్ని సూచిస్తుంది.

వెయ్యి కోరికలు వున్న మనలాంటివారికి ఏది కావాలో అదేవారు తీరుస్తారు. వారిచ్చే దానిని మనము ఆనందంగా స్వీకరించారు. సాయి శరణానంద చెప్తుండేవారు. మన జీవితము అనే బట్ట, జ్ఞానము భక్తి అనే దారములతో నేయబడి వుండాలి. మరియు జ్ఞానము మరియు భక్తి కలిస్తే గాని జపము మరియు ఇతర ఆధ్యాత్మిక ఎదుగుదల పూర్తి అవ్వదు.

బాబాగారు ఈశాన్యం మూలలో కూర్చుంటారు. తన ఎడమ చెయ్యి రెయిలింగ్ (కటడా) మీద పెడతారు. కాళ్ళు చాచుకుని కూర్చుని భక్తులను ఆశీర్వదిస్తుంటారు. ఈ ప్రపంచంలో 4 దిక్కులు, లేక 4 మూలలు వుంటాయి. ఒక్కొక్క దిక్కుకు ఒక్కొక్క దిక్పాలకుడు వుంటారు. బాబాగారు కూర్చున్న ఈశాన్యమూలాన్ని ఇసాన లేక ఎద్దు కాపల కాస్తుంది. ఇది ఒక వ్యక్తి తన వాసనలను బట్టి ఒక్కొక్క దిశలో ప్రయాణిస్తుంటాడు. ఈశాన్యంలో వున్న

దేవుడు ఈ ప్రపంచాన్ని నడిపిస్తాడు. అతడు ఎద్దు మీద వచ్చి ఈ జీవులలో పేరుకొని వున్న వాననలను తొలగిస్తాడు. ఆ విధంగా బాబాగారు ఈశాన్య మూల కూర్చొని ప్రతి వ్యక్తిని సరియైన దారిలో నడిపిస్తారు. అందువలన ఏ పూజైనా అష్టదిగ్బంధముతో మొదలు అవుతుంది. అందువలన ఒక వ్యక్తి యొక్క మనసు ఎటూపోకుండా నిశ్చలంగా వుంటుంది. తన యొక్క నిజమైన ప్రకృతిని తెలుసుకుంటాడు.

ద్వారకామాయిలోని నేల, శుభ్రంగాను, సక్రమంగాను వుంటుంది. గోవు పేడతో అలకబడి వుంటుంది. అక్కడ వున్న అఖండదీపము మనలో వున్న అంతర్ జ్యోతిని సూచిస్తుంది. బాబాగారు బ్రహ్మ ముహర్తాలలో లేచేవారు. భక్తులు వచ్చేటప్పటికి ధుని ముందు బాబా కూర్చొనేవారు. (అగ్ని అంటే మనల్ని వికాసము వైపు తీసుకువెళుతుంది. సూచన నిరుక్తి). ప్రతివారికి అగ్ని మరణము అయితే, నీరు అగ్నికి మరణం.

మనలోని పాపాలు కాలకపోతే, నశించకపోతే, నీళ్ళు దానిని నాశనము చేస్తాయి. ఎందుకంటే నీరు అగ్నిని నాశనము చేస్తుంది కనుక. దీని అర్ధము మనలోని ధునిని ప్రజ్వలింపచేయాలి. దానిలో మనలోని కోరికలు మరియు అత్యాశని, ఆహారము/ సమిధలు క్రిందవెయ్యాలి. బద్రినాయక ఉపనిషత్తు అధ్యాయం 2, అయిదవ శ్లోకము, 9 నుంచి 14 దాకా భగవంతుడు అగ్నికి విశ్వాసము అనే సమిధలు అర్పిస్తారు. ఆ విధంగా చంద్రుడు వచ్చాడు.

బాబా లెండీబాగ్‌కి రోజుకి రెండు సార్లు వెళ్ళేవారు. లెండీబాగ్‌లో రకరకాల పూలచెట్లు, పొదలు, గడ్డి, కలుపు మొక్కలు కూడా వుంటాయి.

లెండీబాగ్ దాక ఊరేగింపుగా వెళ్ళి తను ఒక్కరే లెండీబాగ్‌లోకి వెళ్ళేవారు. అక్కడ ఒక తోట మాలివలె మొక్కల సంరక్షణ చేసేవారు. ఈ యొక్క కలుపు మొక్కలు, మనల్ని నాశనం చేసి, రకరకాలుగా వివిధ మార్పుల్లోకి తీసుకువెళతాయి. లోనికి వెళ్ళగానే బాబా నాలుగు దిశల నీళ్ళు చల్లేవారు. బాబాగారు పశ్చిమము వైపు కూర్చొని వుండేవారు. ఇది వరుణుని స్థానము. వరుణుడు అంటే మనము కోరినది ఇచ్చేవాడు మరియు మాయను

తొలగించేవారు. (నికృతి అధ్యాయము పది (3వ పద్యము) వరుణుడు మొసలి మీద ఉండి సమయాన్ని నిర్ధేశిస్తాడు.

తూర్పున ఉన్న గోడలు 'నింబారు' వుంటుంది. అది మక్కాని సూచిస్తుంది. దానివైపు తిరిగి ముస్లిములు నమాజ్ చేస్తారు. బాబాగారు భోజనం సమయంలో దానివైపు వీపు ఆన్చి కూర్చునేవారు. దానిని భక్తులు పూలమాలలతో అలకరించేవారు. ఆవిధంగా అన్ని మతాలు ఒకే దారిని సూచిస్తాయి అని తెలుసుకుంటారు. దానినే బాబాగారు సంక్షిప్తమైన పదాలతో "అల్లామాలిక్ ఏక్" అనేవారు. ఈ రోజుకి కూడా ద్వారకామాయిలోని పూజారి దీనిని పూలమాలతో అలంకరిస్తారు.

నింబారు ప్రక్కనే విసురురాయి వుంది. శ్రీసాయిసచ్చరిత్ర మొదటి అధ్యాయం 1.బాబాగారు విసుర్రాయి/ తిరగలిలో గోధుమలు విసురారు అనే దివ్య లీల గురించి వివరించబడింది. ప్రతిరోజు బాబాగారు విసుర్రాయి/ తిరుగలిలో భక్తుల యొక్క పాపాలు, మానసిక మరియు బాహ్యమైన కర్మలు మరియు భక్తుల యొక్క బాధలు తొలగించేవారు.

ఆ విసుర్రాయికి రెండు రాళ్ళు వుంటాయి. పై రాయి భక్తికి ప్రతీక అయితే రెండవ రాయి కర్మకి ప్రతీక, ఆయొక్క పట్టుకొనే కర్ర జ్ఞానము. మన ఆధ్యాత్మిక ఎదుగుదలకి అహంకారాన్ని రజ, తమ, పాపాలు, కోరికలు. అందులో (ఆ రాయిలో పెట్టి) విసిరితే మనము ఎదుగుతాము ఆధ్యాత్మికంగా. భక్తి మరియు నిస్వార్ధము కర్మ మరియు, గురువు ఆశీర్వాదంతో జ్ఞానము అనే లక్ష్యాన్ని చేరుకోవచ్చును. ద్వారకామాయిలో బాబా వద్ద కొన్ని వస్తువులు ఉండేవి. అవి క్రింద ఇవ్వబడినవి.

**<u>1. నీటికుండ:-</u>**

ఇది నీళ్ళను నిలవ చేసి మట్టితో తయారు చేసే కుండ/పాత్ర. ఈ మట్టిపాత్ర ఈ శరీరానికి చిహ్నము. అది ఎప్పుడైనా పగిలిపోవచ్చును. లేక చనిపోవచ్చును. అది క్షణికమైన మానవ జీవితాన్ని సూచిస్తుంది. నీరు ఆత్మను సూచిస్తుంది. అది ఈ జీవితానికి అవసరమైన మూలకం. నీటికి రంగు

గుణం వాసన లేవు. అలాగే ఆత్మ కూడా దీనికి రూపం, గుణములేవు. దేనిచేత తాకబడదు మరియు ప్రభావితం అవ్వదు. వాసన లేదు. ఇది నిర్లింగము మరియు నిర్లిప్తత కలది. రూపము లేనిది, నీరు, ఏ పాత్రలో వుంటే ఆ రూపము వచ్చినట్టు, ఆత్మ ఏ శరీరములో ఉంటే ఆ రూపము వస్తుంది. ఇక్కడ గుణపాఠము ఏమిటంటే, అన్ని ఆత్మలు ఒక్కటే. బాబా అన్నిటా ఉన్నట్లే. శ్రీ సాయిసచ్చరిత్ర 9వ అధ్యాయములో శ్రీమతి తర్కడ్, ఒక కాకికి ఆహారము పెట్టింది. అలాగే ఒక బురదతో వున్న పందికి అన్నము పెట్టింది. మరియు బాబాగారి ఆకలి ఆవిధంగా తీరింది.

<u>2) కొలంబా(పాత్ర)</u> :-

బాబా బిక్ష నుంచి వచ్చిన ఆహారాన్ని కొలంబాలో కలిపేవారు. అది కొంత స్వీకరించి మిగిలిన భక్తులకు ప్రసాదంగా ఇచ్చేవారు. మన నాలిక చిన్నదైనా రుచి చూసే గుణం ఉంది. అన్నం తిన్న తరువాత రుచి ఉండదు. ఈ చిన్న నాలుక జరిగే అన్ని పరిణామాలకు బాధ్యత వహిస్తుంది. బాబాగారికి తన నాలిక మీద ఆధిపత్యము  ఉండేది. ఆ అన్నము కుళ్లిపోయిందా? రుచిగా ఉందా? బాగా వుందా? అనేది బాబాకు పట్టేదికాదు. నందరాం అనే మార్వాడి వద్ద బిక్ష తీసుకున్న తరువాత, వారు మనకు మతము, కులము అంతా సమానము అని చూపించారు. అందువలన అన్నము పరబ్రహ్మ స్వరూపము మరియు దాని రుచి గురించి వెంపర్లాడకూడదు. జీవితం చేదును, తియ్యదనాన్ని ఇస్తుంది. దానిని మనము బాబాగారి ప్రసాదంగా ఆనందంగా స్వీకరించాలి. బాబాగారు రోజూ ఏడు, బదులు ఐదుగురు భక్తుల ఇళ్ళ నుంచి బిక్ష స్వీకరించేవారు. ఇవి దత్త భక్తుల మధుకరి సాంప్రదాయము. మధుకరి అనేది తేనెటీగల నుంచి వచ్చింది. ఎందుకంటే ఇవి అన్ని పువ్వుల మీద వాలి వాటి సువాసనను ఆఘ్రాణించి, తేనెను తయారుచేసి, తేనె పట్టు పెడతాయి.

మధుకరి సాంప్రదాయములో ఇళ్ళ నుంచి బిక్ష స్వీకరించడం అనేది, మన యొక్క ఆస్తులు కూడబెడతాము కాని అవి మన మరణం తరువాత వదిలి పెట్టాల్సిందే. భిక్షలో దొరికే ఆహారాన్ని ఎంతో ప్రేమతో, భక్తితో స్వీకరించి

మన ఆకలి తీర్చుకోవాలి.

ఏడు ఇళ్ళు అనేవి ఏడు రుచులు, అంటే అయిదు వాసనలు, మనస్సు మరియు తెలివితేటలు.

సూర్యభగవానుడు ఏడుగుర్రాల రథంమీద ప్రయాణిస్తాడు. లేక 5 వాసనలు, మరియు అహంకారత్వం. ఈ ప్రపంచానికి జీవనాధారము సూర్యుడు, ఈ ప్రపంచము అంతా అతని మీద ఆదారపడి వుంది. బాబా బిక్షాటన ద్వారా తనకు శరీరము మీద మమత లేదని చూపించారు.

ఈ ఐదు గృహాలు – ఐదు ప్రాణాలకి ప్రతీకలు.

అవి. 1 ప్రాణ – మన శరీరానికి సంబంధించిన శక్తి అది శరీరంలోనికి అన్నీ తీసుకుంటుంది.

2. అపాన – అది అవసరము లేని దానిని బయటకు పంపిస్తుంది.

3. సమాన – ప్రాణము ద్వారా వచ్చినవన్ని శరీరములోకి ఇమిడ్చేటట్టు చేస్తుంది.

4. వ్యాన – ఇది రక్త ప్రసరణ ద్వారా జీర్ణింపబడిన పదార్థాన్ని శరీరంలోని అన్ని భాగాలకు పంపుతుంది.

5. ఉదయాన– ఇది శరీరాన్ని రక్షిస్తుంది మరియు అహంకారము, మనలోని ఆలోచనల్ని కొత్త పుంతలు తొక్కడానికి అర్థము చేసుకోవడానికి ప్రయత్నిస్తుంది.

బాబా ఒక ఫకీరు జీవితాన్ని, చాలా సాధరణంగా గడిపేవారు. వారికి కోరికలు తక్కువ. వారి కఫ్నీ ద్వారా వారి యొక్క జీవిత వేదాంతాన్ని తెలుసుకోవచ్చు. ఆ కఫ్నీ మాయకు నిదర్శనము. వారి కఫ్నీ చిరిగిపోయినా తెల్లగా, స్వచ్ఛంగా ఉండేది. మాయ అనేది రెండు శక్తుల ద్వారా పనిచేస్తుంది అని ఆవర్ణ(కప్పుట) మరియు విక్షేప (ప్రదర్శించుట) తెల్లని బట్టలు, కోరికలు అన్నీ దహింపబడ్డాయి అనటానికి నిదర్శనము. వారి కోరికలు అన్నీ దహించబడితే అప్పుడు పసుపు ధరిస్తారు. ఆ స్థితి దాటిపోతే తెల్లటి బట్టలు ధరిస్తారు. అది

స్వచ్ఛత మరియు మచ్చలేని దనానికి నిదర్శనం. దీనివలన మనకు గుణపాఠము ఏమిటంటే మనల్ని కప్పిన మాయను గుడ్డను చింపినట్లు చింపివేయాలి మరియు బయట పెట్టుకోవాలి.

బాబాగారి కఫ్నీ ముతక గుడ్డతో తయారు చేయబడినది. మొదటి రోజులలో ఆరెంజ్ లేక తెలుపు కఫ్నీ ధరించేవారు. బాబాషింపె ఆకుపచ్చ కఫీని బాబాగారికి కుట్టి తెచ్చాడు. బాబా తనకు తెల్లని కఫ్నీ మాత్రమే కుట్టమని చెప్పారు. ద్వారకామాయిలో కట్టలు కట్టి కఫ్నీలు పెట్టబడి వుండేవి. బాబా అంత తొందరగా కొత్తవి ధరించేవారు కారు. తాత్యా కొత్త కఫ్నీ వేసుకోమని బలవంతము చేసేవాడు. కాని తరువాత రోజుకి అది బాబా వాయిదా వేసేవారు. ఆ విధంగా రోజులు త్రోసిపుచ్చేవారు. తాత్యా కన్నాలని ఇంకా పెద్దవి చేసేవాడు. అందువలన బాబా కొత్త కఫ్నీ ధరించవలసివచ్చేది. ఒక్కొక్కసారి బాబా కఫ్నీలను పంచిపెట్టేవారు. కొతమంది భక్తులకు ఇచ్చేవారు. వారిలో కొద్దిమంది బాలరామ్ మాన్కర్, ఉద్దేశ్‌బువా, కాకా దీక్షిత్, తాత్యాసాహెబ్ నూల్కర్.

ఒకసారి నూల్కర్ షిర్డి వచ్చినప్పుడు ఈ విధంగా రాసాడు. అప్పాకోత్ ఒకసారి చావడి స్థంభము వద్ద నుంచుని తనవేలు చుట్టూ ఒక గుడ్డను మెలిపెట్టగా, వేలు నొప్పి పెట్టిందా అని అడగగా లేదు అని చెప్పి అది బాబా కఫ్నీ తాలుకా గుడ్డ అని చెప్పాడు. అది ఎందుకు చింపుతున్నావు అని అడగగా బాబా తన కఫ్నీని మిత్రుల కొరకు చింపుతున్నారని, అందులోంచి మిగిలిన భాగాన్ని తను తీసుకున్నాను అని చెప్పారు. అతను అడగగా, బాబాషింపే, ఆ కఫ్నీ గుడ్డను ఆనందంగా ఇతనికి ఇచ్చి వేశాడు. తాత్యా సాహెబ్, తనకు బాబాగారు తనకు కఫ్నీ ఇస్తారని కొద్దిగా తెలుసును. ఆ రోజు మధ్యాహ్నం, బాబా ఇతనిని ద్వారకామాయికి పిలిచారు. బాబా అతనికి కఫ్నీ ఇచ్చి, ఇది చలి నుంచి కాపాడి వెచ్చగా వుంచుతుంది అని అన్నారు.

ఇక్కడ బాబాగారి కఫ్నీ గురించి ఒక లీల చెప్పుకుందాం. జ్యోతింద్రతర్కడ్ చిన్న వయసు నుంచి బాబా భక్తుడయ్యాడు. అది తండ్రి కొడుకుల అనుబంధము కంటే గొప్పది. అతను షిర్డి వెళ్ళినప్పుడు ఈ అద్భుతం

జరిగింది (ఫోటో 55). అతను ఏమి ఆశించకుండా బాబా సేవ చేసేవాడు. తను లెండీబాగ్ స్నానానికి వెళుతున్నానని బాబా ఇతనితో అన్నారు. నీవు చిన్న పనిచేయవలసి వుంటుంది, అది చెయ్యగలవా? అని అడగగా ఏమిలేదు, నేను స్నానము చేసినప్పుడు నీకు కఫ్నీ ఇస్తాను. అది బావి వద్దకు తీసుకువెళ్ళి ఉతుకు. నేను స్నానము చాలాసేపు చేస్తానని నీకు తెలుసు. అప్పుడు అది ఆరిపోతుంది. కాని దానిని నేలమీద ఎండడానికి పరచవద్దు అని చెప్పగా, జ్యోతింద్ర తర్కడ్ ఆనందంగా ఒప్పుకున్నాడు.

ఈ విధిలో ఏదో పాఠం వుందని అతను గ్రహించాడు. బాబాగారు గదిలోకి స్నానానికి వెళ్ళారు. చాలా సమయము అయిందికాని బాబాగారి స్నానము పూర్తికాలేదు. ఈ లోపల తర్కడ్‌కి అసహనము పెరిగి ఆ తలుపుకున్న కన్నము ద్వారా చూడాలని అనుకొన్నాడు. ఆ దృశ్యము చూసి నోటిమాట రాలేదు నిశ్చేష్ఠుడయ్యాడు. బాబాగారి నుంచి కాంతివలయాలు వెలువడుతున్నాయి. ఆ కాంతికి ఇతని దృష్టి పోతుందని భయపడ్డాడు. బాబాగారిని నగ్నంగా చూసినందుకు బాధపడ్డాడు. అదే సమయంలో బాబా తనకు కఫ్నీ ఇవ్వమని పిలిచారు.

కంగారుగా, జ్యోతింద్ర బావి వద్దకు వెళ్ళి కఫ్నీని వుతికాడు. తరువాత ఎండలోకి వెళ్ళి ఎండకు రెండు చేతులతోను కఫ్నీ పట్టుకున్నాడు. సమయము గడిచేకొద్ది, ఆ కఫ్నీ తేలిక కావడం బదులు బరువుకాసాగింది. అతని చేతులు నొప్పిపుట్టి, తను ఈ పరీక్షలో తప్పిపోతానని భయము పట్టుకుంది. ఆఖరి ప్రయత్నంగా హనుమంతుని తనకు శక్తిని ఇవ్వమని ప్రార్థించసాగాడు. లంకను నాశనం చేసిన హనుమంతుడు నా ఈ కార్యక్రమాన్ని పూర్తి చెయ్యడానికి బలము ఇవ్వు అని వేడుకొన్నాడు. ఓ రామభక్త హనుమ నేను బాబాగారి భక్తుడిగా సేవ చెయ్యటానికి శక్తి ఇవ్వు అని వేడుకున్నాడు. నిశ్శబ్ధంగా ప్రార్థన చెయ్యసాగాడు. అప్పుడు బాబాగారు అరె బాహు, హనుమంతుని ఎందుకు ప్రార్థిస్తున్నావని అడిగారు. అప్పుడే కఫ్నీ తేలిక అవ్వడం మొదలు పెట్టింది. జ్యోతింద్ర తన తప్పుని క్షమించమని వేడుకున్నాడు. బాబాగారు ఎప్పుడూ సట్కాను పట్టుకొని

వెళ్ళేవారు. అది క్రమశిక్షణకి నిదర్శనము. కమండలము అనేది అన్ని జీవుల ఎడల ప్రేమకు నిదర్శనము మరియు తలపాగా త్యాగానికి ప్రతీక.

**iii) శ్యామకర్ణి గుర్రము :-**

ఫకీరుకి గుర్రము ఎందుకని నేను ఎప్పుడూ ఆలోచించేవాడిని. అశ్వము అనే దానికి చాలా అర్థాలు వుంటాయి. అశ్వము అనగా ఎక్కువగా తినే వాడని అర్థము. ఇక్కడ గుర్రము మన కర్మలను తినివేస్తుంది. ఇది మన విజ్ఞానానికి దర్శనము. ఈ యొక్క విజ్ఞానము మనలోని బాహ్యా కోరికలను అంతము చేసి, ఈ ప్రపంచానికి చెందిన తాత్కాలిక ఆకర్షణల నుంచి మనల్ని దూరము చేసి, నిజమైన ప్రయాణానికి దారి చూపెడుతుంది.

ఇంద్రుడు అహంకి నిదర్శనము వారి వాహనము గుర్రము (సూచిక-నిరుక్తి) భద్రినాయక ఉపనిషత్తు అధ్యాయము1 ఓవి 5 గుర్రము దేనిని సూచిస్తుందో వివరంగా ఇవ్వబడింది.

గుర్రము తల సూర్యోదయము లాగ వుండి కళ్ళు సూర్యబింబము లాగ వుండి, దాని శక్తి గాలిలాగ వుంటుంది. దాని నోరు అగ్ని లాగ వుండి విశ్వనార అని పిలువబడుతుంది. శరీరము సంవత్సరానికి ప్రతీక. దాని వెన్ను స్వర్గము, కడుపు ఆకాశము, దాని మూపరము భూమి. దాని ప్రక్కలు నాలుగు సమయాలు (ఆరోజులో సమయము). దాని ఛాతి ఎముకలు, బ్రహ్మముహుర్తం మధ్యాహ్నం, పగలు, రాత్రి సూచిస్తాయి. దాని మర్మావయాలు ఋతువులను సూచిస్తాయి. దాని ప్రక్కకీలు నెలలు, మరియు పక్షాన్ని సూచిస్తాయి. దాని కాళ్ళు పగలు, రాత్రి, ఎముకలు చుక్కల్ని, మాంసము మేఘాల్ని సూచిస్తాయి. సగము అరిగిన ఆహారము, ఇసుక, రక్తనాళాలు నదిని సూచిస్తాయి. కాలేయము మరియు ప్లీహము కొండలుని సూచిస్తే, వెంట్రుకలు పొదలు చెట్లుని సూచిస్తాయి. ముందు భాగాలు, ఉదయిస్తున్న సూర్యుణ్ణి, దాని అరుపు1సంకిలి. ఒక మెరుపు, అది ఒళ్ళు దులుపుకున్నప్పుడు, ఉరుముల్ని అది నీటిని వర్షముగా మారుస్తుంది. దాని సకిలింపు, ఒక స్వరము.

శ్యామ అంటే అర్థము, మచ్చలేని, ఆహ్లాదకరమైన, ప్రసన్నమైన నలుపు.

కాని హిందూ పురాణము ప్రకారము స్వచ్ఛమైనది మరియు పవిత్రమైనది. చాలా పదాలకు ముందు చేర్చబడినది. ఉదాహరణకు, శ్యామ్‌సుందర్ అనేది శ్రీకృష్ణుడిని సూచిస్తున్నది. శ్యామ కంఠము లేక శ్రీశంకరుడు.

అశ్వమేధములో ఉపయోగించే గుర్రము పేరు శ్యామకర్ణ. బాబాగారికి శ్యామాకి మధ్యవున్న ఋణానుబంధము చాలాలోతైనది, చెప్పలేనిది/అర్థము చేసుకోలేనిది. ప్రతి హారతిలోను బాబా ముందు నృత్యము చేసి తన తలను వంచి బాబాకు వందనము చేసేది. ముందుగా దానికి విభూది పెట్టి మిగిలిన వారికి బాబా విభూదిని ప్రసాదంగా ఇచ్చేవారు. ఈ యొక్క ప్రపంచానికి ప్రతీక అయిన శ్యామా బాబా ముందు తలవంచి, వారికి పూజ జరిగేటప్పుడు నృత్యము చేసేది. దాని సమాధి లెండీభాగ్‌లో వుండడం ఆశ్చర్యకరము. బాబా మహా సమాధి తరువాత కూడా, అది హారతి సమయంలో నృత్యము చేసేది, ఇది దాని మరణించే వరకూ సాగింది. ఇది 1945లో మహా సమాధి చెందింది. దీని సమాధి లెండీభాగ్‌లో ఉంది.

(సన్యాసి యొక్క చెక్క చెప్పులు) కడావు

బాబా గారు చెప్పులు లేకుండానే షిర్డిలో తిరిగే వారు. ఆ విధంగా ఆ భూమి, మట్టి పవిత్రము అయ్యింది. తన కడావులను కొంతమంది భక్తులకు ఇచ్చివేసారు. ఈ బాహ్య ప్రపంచానికి చెందిన వస్తువులైన కాంచనం (బంగారము) కామిని (స్త్రీ మరియు కోరికలు) భూమి (ఆస్తులు, భూమి) ఇవన్నీ ఈకర్ర కడావు ద్వారా నా మనస్సులోంచి బయటకు వెళ్ళిపోవాలని వారి భావన (కర్ర –భూమికి ప్రతీక)

కాకా దీక్షిత్ ఇవి లభించిన అదృష్టవంతుడు. దీక్షిత్ వారి జీవితంలో. ఒక తపస్విలాగ తన మనస్సును మలుచుకున్నారు. బాబా, వారిని వాడలో (ఏకాంతంగా) కూర్చొబెట్టి, ధ్యానము మరియు మత గ్రంథము చదివేటట్టు చేసారు. బాబాగారు తన చెక్క పాదుకలు ఇచ్చి అతనికి ఆమోదముద్ర వేసారు. (ఫోటో 43)

నానాసాహెబు నిమోన్‌కర్ ఇంకొక అదృష్టవంతుడైన భక్తుడు. అతను,

వారి భార్య షిర్డి వచ్చి ఉదయము నుంచి సాయంత్రము వరకు బాబా సేవలో గడిపేవారు. వారి ఆధ్యాత్మిక సంక్షేమాన్ని బాబా గారు చూసుకొనేవారు. అతనికి రాని సంస్కృతములో వున్న భగవద్గీత చదవాలని కోరిక. అతని మనోభావాల్ని గమనించి బాబా ఆ పుస్తకం ఎందుకు చదవకూడదు అని అన్నారు. తనకు సంస్కృతము రాదని చెప్పగా, ఈ యొక్క మసీదు మాయి అన్ని నేర్పిస్తుంది. దాని గురించి ఆలోచించకు, ఈ రోజే మొదలుపెట్టు అని అన్నారు. బాబాగారి సలహా అనుసరించాడు. సంవత్సరంలో ప్రావిణ్యం సంపాదించి, దానితో ఉపన్యాసాలు కూడా ఇచ్చే స్థాయికి ఎదిగాడు. గీత మరియు జ్ఞానేశ్వరి కూడా చదివాడు. బాబాగారు సమాధి చెందిన రెండు నెలలకు వీరు నిర్యాణము చెందారు. ఆ సమయంలో వారికి బాబా తప్ప వేరే ధ్యాసలేదు. అతడు రామభక్తుడు, చివరిగా శ్రీరామ్ అంటూ శ్వాస వదిలాడు. అతనికి బాబా గారి ద్వారా చెక్క పాదుకలు అందడం చాలా సమంజసము. దానిని అతడు ధరించలేదు. దానిని బాబాగారి బహుమతిగా గౌరవంతో పూజించసాగాడు. నిమోన్‌గావ్‌లోని వారి గృహంలోని పూజా మందిరంలో ఆ చెక్కపాదుకలు ఉన్నాయి.

<u>కాకా సాహెబ్ దీక్షిత్‌కి ఇచ్చిన వస్తువులు (హరి సీతారామ్ దీక్షిత్)</u>

కాకా సాహెబ్ దీక్షిత్, చాలా శ్రీరామభక్తుడుగా ప్రసిద్ధి పొందాడు. ఇతను చాలా గొప్ప విద్యావేత్త మరియు బొంబాయిలో సొలిసిటర్‌గా వుంటూ రాజకీయంగా సత్సంబంధాలు వుంటూ సామాజికంగా మరియు ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న వ్యక్తి. 1909లో చందోర్కర్ సలహా మీద షిర్డి వచ్చినప్పుడు అతని వయస్సు 44 సంవత్సరాలు అప్పటి నుంచి గురుసేవ తప్పించి వేరే ధ్యాసలేదు. తనకు ఆదాయము తెచ్చే, ప్రాక్టీసుని 1912లో వదిలిపెట్టి, తన బంధువులను, మిత్రులను ఆశ్చర్యపరిచే విధంగా అన్ని త్యజించి షిర్డి చేరుకున్నాడు. 1911 శ్రీరామనవమి నాడు వాడాలోను కొత్తగా నిర్మించిన ఇంట్లోకి గృహప్రవేశము చేసి అక్కడే నివసింప సాగాడు (సాయి సచ్చరిత్ర అధ్యాయము 4)

1912, నుంచి ఒంటరిగా వుంటూ బాబాగారు చెప్పిన పుస్తకాలు

చదువుతూ 9 నెలలు గడిపాడు. ఆ విధంగా ఆధ్యాత్మికంగా ఉన్నతి సాధించాడు. వారిని ఆధ్యాత్మికంగా బాబా గారు చూసుకొనేవారు. బాబాగారు, దీక్షిత్ కోరిన వస్తువులన్నీ ఇచ్చేవారు వారి భారము మోసేవారు.

**1-కఫ్నీ**

కఫ్నీ అనే మాట కఫ్నీ అంటే ముసుగు. అది త్యాగానికి నిదర్శనము. దీక్షిత్ ఆధ్యాత్మికంగా వున్నతి సాధించాక తన కఫ్నీ ఇచ్చారు. తనతోపాటు భోజనానికి బాబాగారు అనుమతించేవారు. గురువుతో భోజనం చెయ్యడం వలన ఒక గౌరవము మరియు కులము, మతములోను గొప్ప అన్న అహంకారము పోతాయి. కాకా ఈ యొక్క కఫ్నీని వేసుకొని ధ్యానము మరియు పూజలు చేసేవాడు.

2. చెక్క పాదుకలు (కడావులు)

3. బాబాగారి చిత్ర పటము

4. వెండిపాదుకలు (ఫోటో 44) ఒక పెట్టెలో వుండే దానిపైన మారుతి విగ్రహము ఉండేది. బాబావారిని, ఆ పెట్టెను తన వెంట తీసుకు వెళ్ళమని అది అతనిని రక్షిస్తుందని చెప్పారు.

**క్రిష్ణ కాశీనాథ్, ఖజ్‌గేవాలె, అలియాస్ నానా సాహెబ్.**

క్రిష్ణాంజి (నానా సాహెబ్) రత్నగిరి జిల్లాలోని కారాలలో జన్మించాడు. లిమాయో అనే బ్రాహ్మణ కుటుంబానికి చెందినవారు. వారి పూర్వీకులు మహారాష్ట్రలోని సముద్ర ప్రాంతము నుంచి వలస వచ్చారు. వీరి పూర్వీకులు చాలా ధృడకాయులు మరియు ధైర్యవంతులు. జ్వాజిపంత్ అలియాస్ అన్నా ఖజ్‌గేవాలె, పశ్చిమ ముఖ్య ప్రదేశములోకి అడుగుపెట్టినప్పుడు, రెండు జతల బట్టలు, ఆహారము తెచ్చుకున్నాడు. దారిలో జ్యోతిబా (దేవత) దర్శనముతో ఆశీర్వదింపబడ్డాడు. ఆ తల్లి ఆశీర్వాదంతో పేష్వా రాజ్యంలో ఖజ్‌గెవాలె (మేనేజర్) ఉద్యోగం దొరికింది. ఆ విధంగా ఖజ్‌గెవాలె అనే పేరు స్థిరపడింది. ఆ యొక్క నామము (టైటీలు)తో పాటు, ఆస్థి, పేరు వచ్చి, ఆ కుటుంబము బాగా జీవనం సాగించింది.

బ్రిటీష్‌వారు పేష్వా రాజ్యాన్ని స్వాధీనపరిచి వారిని పతనం చేసినప్పుడు నానా సాహెబ్ ఖజ్‌గెవాలె కుటుంబంలో పుట్టాడు. పెద్దవారు కొంతమంది బ్రిటీష్ ప్రభుత్వంలో చేరగా, నానా తండ్రి ఆ ఉద్యోగానికి ఇష్టపడలేదు. దీనివలన వారికి వచ్చిన ఖజోగెవాలె అనే పేరు పోయింది మరల బీదరికానికి చేరుకొన్నారు.

నాసిక్‌లోని సింగ్వేగావ్‌లో, వారి పూర్వీకులు యొక్క ఆస్థులు ఉన్నాయి. వాడాలో ఉన్నారు మరియు వారు ఓవరు సీర్లగా ఉండేవారు. బిరుదుతో పాటు వారు సర్వస్వం కోల్పోయారు.

నానా, మనువడు సుధాకర్ ఇట్లా అన్నాడు. నానాసాహెబ్, మానసిక వ్యధతో అటుఇటు తిరుగుతూ వుండేవారు. నిఫాడ్‌లో వారు నానా సాహెబ్ బార్వేను కలుసుకోగా నానాను అతడు షిర్డి తీసుకువెళ్ళాడు. షిర్డిలో మానసిక ప్రశాంతత లభించగానే, నానా అది తన ఇల్లుగా చేసుకోవాలని నిశ్చయించుకొన్నాడు. అతడు బాబా గుర్రము శ్యామ కర్ణాకి శిక్షకుడుగా నియమితుడయ్యాడు. (ఫోటో 72)

నానా సాహెబ్ ధృడకాయంతో వుంటూ, మంచి పహిల్వాన్ కాగా అతనికి, గుర్రాలు అంటే మంచి అవగాహన వుండి గుర్రంతో ఎక్కువ సమయము గడిపేవాడు. అది 1910లేక 1912 సంవత్సరంలో అతను షిర్డి వచ్చాడు. అతన్ని చూడగానే బాబా, ఏడు తరాల కింద లక్ష్మీదేవి మిమ్మల్ని వదిలి పెట్టడం వలన దరిద్రంలో మగ్గారు. కొద్ది కాలంలోనే ఆమె మీ వద్దకు వస్తుంది అని అన్నారు. అదే విధంగా ఇప్పుడు ఆ కుటుంబము సంపన్నమైంది.

షిర్డిలో గణపతి పూజలు ఖజ్‌గేవాల్స్ వారే ప్రారంభించాలి. వారి బాధ్యత. దాసగణు మహరాజ్ కీర్తనలు ఆసక్తిగా వినేవాడు. దీనితో బాబాగారంటే విశ్వాసము అంతులేనిదిగా పెరిగింది. వీరి తండ్రి బాహుసాహెబ్ మరియు ఇతను అప్పుడప్పుడు బాబాగారికి మసాజ్ చేసేవారు.

శ్యామకర్ణి చనిపోయిన తరువాత దాని సమాధి లెండీభాగ్‌లో ఏర్పాటు చెయ్యబడింది. ఆ సమాధి ముందు బోర్డు మీద ఈ విధంగా వ్రాసి వుంది.

శ్రీమతి నానా సాహెబ్ ఖజ్‌గెవాలె ఈ గుర్రానికి శిక్షణ ఇచ్చి, బాబాగారి ముందు తలవంచడం నేర్పించాడు. ఆ యొక్క అదృష్టవతి అయిన గుర్రం యొక్క సమాధి (సూచన: సంత్‌కవిశ్రీదర్శన్‌గణు మహరాజ్ దర్శన్)

ఇప్పుడు ఖజ్‌గెవాలె కుటుంబం పూనెలో నివసిస్తుంది.

కాల్‌బట్టా (రోకలి మరియు సున్నం)

ఘవునెకెసర్ చావటి, మాగె లవెకి హస్తెయుటి తంబులా అర్సిత్‌కరసె పుంటి ప్రసన్న దృష్టి సాయిచె. దబోల్కర్ ఈ అందమైన ఒ.వి. వ్రాసారు (శ్రీసాయి సచ్చరిత్ర అధ్యాయము 37, ఓ.వి.191)

ఒక సిల్వర్ గిన్నె తీసుకుని కాషాయ బట్టలతో, బాబాగారి చేతుల మీద విబూది రాసేవారు. తరువాత భగవత్పరమైన వారి చేతికి తాంబూలము ఇచ్చేవారు. ఈ సమయంలో బాబాగారి హావభావాలు దైవికంగా మరియు ప్రసన్నంగా వుండేవి. ఇది బాపుసాహెబ్‌జోగ్ రోజూ బాబాగారికి చేసే సాంప్రదాయకపూజ. చావడి ఊరేగింపు రోజు తప్పించి రోజు ద్వారకామాయి నుంచి చావడికి వెళ్ళేది.

<u>త్రయోదాస్ గుణె వీడ లేక తాంబులం</u>

1. దైవసంబంధమైన తమలపాకు, 2. విరగొట్టిన వక్క, 3. సున్నము, 4. కైరాచకత్తా, 5. కుంకుమపువ్వు, 6. కస్తూరి, 7. బాదము, 8. ఏలకులు, 9. జాపత్రి, 10.లవంగాలు, 11. జాజికాయ, 12. గులాబ్‌పక్తి 13. బంగారము

ఈ 13 పదార్థలను దంచి కొడతారు. దానిలోంచి చక్కటి పొడరు తీసి బాబా గారికి ఇస్తారు. ఏ ధార్మిక పూజ కూడా సద్గురువుకి, తాంబులము మరియు ప్రసాదముతో  కాని పూర్తి కాదు. బాబా తను షిర్డిలో చేసిన ఆధ్యాత్మిక ప్రయాణంలో ఈ కల్‌బట్ట అనేది ఈ యొక్క పనికి వాడపడేది. బాబాగారు 1918లో మహాసమాధి చెందిన తరువాత తాత్యాకు వెకల్‌బట్ట తన వద్ద వుంచుకొని (ఫోటో 24) తరువాత దానిని దాదాజీ గోపీనాథ్ జోషికి ఇచ్చివేసాడు.

* * *

# లీల: 15
# హజరత్ దుర్వేశ్ హాజీ మహమ్మద్ సిద్ధి ఫాల్కే

సాయి సచ్చరిత్ర 11వ అధ్యాయంలో సిద్దేఫాల్కే మీద బాబాగారు ఎలా కొప్పడ్డారు వివరించారు (ఫోటో 42). బాబా ఎలా 3 ప్రశ్నలు సంధించారు. దానికి ఫాల్కే యొక్క అద్భుతమైన సమాధానములు చక్కగా ఇవ్వబడింది. 1841లో దువేర్వేష్ హాజీ సిద్ధి ఫాల్కే కళ్యాణ్‌లో జన్మించాడు. అతను పెద్ద జమిందారు, కొన్ని వేల ఎకరాల భూమి ఉంది. అతను తెలివైన వాడు. ఆధ్యాత్మికత గలవాడు, బాగా చదువుకున్నవాడు మరియు అధునాతన భావాలు కలవాడు. అతడు చాలా దూరప్రదేశాలు తిరిగాడు, అవి బాగ్దాద్, కాన్‌స్టాంట్ నోపిల్, మక్కా ఇవి అతను సందర్శించిన కొన్ని ప్రదేశాలు మాత్రమే. నానాసాహెబ్ ఖపర్డే, తన షిర్డి డైరీలో 14-12-1911 నుండి 23-12-1911 మధ్య కాలంలో వీరి యొక్క షిర్డి దర్శనము గురించి రాసారు.

నానాసాహెబ్ కపర్దే స్వతహాగా బాగా చదువుకున్నవాడు. ఆధ్యాత్మిక భావాలు కలవాడు. వీరు సిద్ధికి ఒక పాత తరానికి చెందిన పెద్ద మనిషి అని, తెలివైన వాడు, మరియు కర్మయోగి అని రాసారు. ఆధ్యాత్మిక ఎదుగుదల బాగా చదివిన మనిషి అని రాసారు. వారిద్దరి మధ్య జరిగిన సంభాషణ చాలా ఆహ్లాదకరంగా మరియు బోధన పద్ధతిలో వుంది. బాబా ఫాల్కేను బాగా ప్రేమించేవారు మరియు వారి కోర్కెలు తీర్చేవారు.

బాబాసాహెబ్‌ఫాల్కేకి షిర్డిలో వచ్చిన ఒక కల గురించి బాబాగారిని దాని గురించి అడగమని దాదాసాహెబ్‌ని అడిగాడు. ఆ కలలో ముగ్గురు అమ్మాయిలు వచ్చి ఒక గ్రుడ్డి వృద్ధురాలిని ఆటలలో ఆనందపరిచారు. ఒకరువచ్చి, వాళ్ళని బయటకు వెళ్ళగొడతానని చెప్పి, ప్రార్ధన చేసుకోసాగాడు. గ్రుడ్డి మనిషి మరియు ముగ్గురు, ఆడపిల్లలు ఆ ప్రార్ధన విని పారిపోయారు. తరువాత అతను ఆ గదిలో వున్న అందరిని, మరియు ఇంట్లో వారిని, ఊరిలో వారిని ఆశీర్వదించాడు. బాబా సాహెబ్ కూర్చోకుండానే బాబాగారి చేత ముందురోజు

రాత్రి చేతి మీద మరియు మర్మాంగం మీద కొట్టబడ్డాడు. అతను చేతుల మీద నూనె రాసుకొన్నాడు. చుట్టు కలియ చూసి అగ్ని దగ్గర స్టూలు మీద కూర్చొని స్వస్థత పొందాడు.

సిద్దిక్ ఫాల్కే, కుర్షీద్ అనే అమ్మాయిని వివాహమాడాడు. అతనికి ఇద్దరు కొడుకులు, పేర్లు గులామ్ ముస్తఫా మరియు మొహమద్ ముకరమ్. ఫాల్కేకి మచ్చలేని తెల్లబట్టలు ధరించడం ఇష్టం. ద్వారకామాయిని పేడతో అలికినప్పుడల్లా బాబాగారు ఫాల్కేని, అతని ఇష్టానికి విరుద్ధంగా నేల మీద కూర్చొమనేవారు. కాని అతను పైకి లేచినప్పుడు ఈ గుడ్డలుకి ఎక్కడా మరక వుండేది కాదు.

బాబా ఇతన్ని బాగా ప్రేమించేవారు, మరియు ఫాల్కే షిర్డి విడిచి వెళ్ళడానికి అనుమతి కోరినప్పుడు బాబాగారు అతనితో ఒక వంద అడుగులు, నిబంధనలు అతిక్రమించి ద్వారకామాయి పగిలిన గోడ వద్ద వరకు అతనితో నడిచేవారు. ఫాల్కే కళ్యాణ్‌లోని పెద్ద భవంతిలో నివసించే వారు దానిని ఇప్పటికి ఫాల్కే వాడ అనిపిలుస్తారు.

సాయి సచ్చరిత్ర 11వ అధ్యాయంలో బాబాగారి అనుగ్రహము పొందటానికి ఏమి చేసాడో రాసారు.

షిర్డిలోని ఉత్తరముఖంగా వున్న చావడిలో 9 నెలలు బాబాగారి దర్శనము గురించి ఆ గర్భగుడిలోకి ప్రవేశానికి నిరీక్షించాడు. చివరగా శ్యామా సహాయము తీసుకున్న బాబాగారు దానిని నిరాకరించారు. అప్పుడు బాబాగారు శ్యామాతో బారవి బావి ప్రక్కన ఉన్న సన్నటి మరియు సూటిగా నేరుగా ఉన్న సందులోంచి రాగలడా అని అన్నారు. అది కష్టమైన దారి అయినా, అందులోంచి జాగ్రత్తగా రాగలనని చెప్పారు.

అసలు బారవి అనే పేరు గల బావి షిర్డిలో గాని, చుట్టు ప్రక్కల గ్రామాలలో గాని లేదు. బహుశా బాబాగారు బారవి అంటే 12 అనే సంఖ్యను ఉద్దేశించి చెప్పి వుంటారు. కష్టం కూడిన చిన్నని సన్నటి దారి ద్వారా రావడం

ఇష్టమేనా అని బాబా అడిగారు. (ఆధ్యాత్మిక మార్గము) 12 సంవత్సరాల తపస్సు చెయ్యగలవా అని అడిగారు. మనలోని 12 క్రమశిక్షణలు అంటే 1) వివేకము, 2) వైరాగ్యము, 3) నిస్వార్థం, 4) శాంతి, 5) దయ (మనస్సుని నిగ్రహంలో పెట్టుకోవడం), 6) ఉపరతి (తనని తాను ఉపసంహరించుకోవడం), 7) తితిక్ష (ఓర్పు), 8) సమాధానము, 9) శ్రద్ధ, 10) సత్సంగము, 11) మౌనము, 12) ఏకాంత ధ్యానము, ఆఖరిగా గురువు గారి అనుగ్రహము లేకుండా ఏది రాదు.

12 సంవత్సరాలు ఫాల్కే షిర్డి తరుచుగా వచ్చేవాడు. నువ్వు 4 వాయిదాల పద్ధతి మీద 40,000/- ఇవ్వగలవా అని అడుగగా, నేను ఆనందంగా 40 లక్షలు అడిగితే ఇవ్వగలను అని అన్నాడు. సిద్ధిక్ ఫాల్కే ధనవంతుడు అయినా ఆ డబ్బులు ఇవ్వడానికి సిద్ధపడ్డాడు. దాని అంతరార్థం ఈ క్రింద విపులీకరించబడినది.

ఒక మనస్సు/బుద్ధి(తెలివి), అహం(గర్వము), చిత్తం (అంతరాత్మ), అంతఃకరణ, చతుష్టయ ఈ జీరో '0' అనేది 3 శరీరాలని సూచిస్తుంది. మొదటి సున్నా భౌతిక, సూక్ష్మ మరియు కారణ శరీరాలు.

రెండవ సున్నా త్రిపుటి అంటే జ్ఞానము సూచిస్తుంది. 2. జ్ఞాయ (జ్ఞానము గురించి తెలుసుకోవడము) మరియు జ్ఞాత్రు అంటే ఇది అనుభవించే వ్యక్తి)

మూడవ సున్న పంచేద్రియాలను సూచిస్తుంది. అని 5 కామేంద్రియాలు, అవి. 1. స్పర్శ, రుచి, వాసన, దృష్టి మరియు వినికిడి మరియు జ్ఞానేంద్రియాలు, అవి శబ్ధ (చెవులు), స్పర్శ (శరీరము) రూపము (కళ్ళు), రస (నాలిక) మరియు గంధ (వాసన)

4వ సున్న అరిషడ్వార్గాలను సూచిస్తుంది. అవి కామ, క్రోధ, మద, మాత్సర్య, మోహ, లోభ. హాజీ నలభై లక్షలు ఇస్తాను అన్నాడు అంటే 2 సున్నాలు ఎక్కువ ఉన్నాయి. అంటే 5వ సున్న అర్థము తాను 5 ప్రాణాలు అంటే ప్రాణ, అపాన, ఉదాన, వ్యాన మరియు సామాన అన్నమయ కోసం, ప్రాణమయ కోశం

6వ జీరో (సున్న) పంచకోశాలు సూచిస్తుంది అని అన్నారు. అవి అన్నమయ్యకోశ, ప్రాణామాయ కోశం, మనోమయ కోశం, విజ్ఞానమయ కోశం మరియు ఆనందమయ కోశం. ఇక్కడ హాజీ తాను సంపూర్ణ శరణాగతి అవ్వడానికి సిద్ధమయ్యాడని సూచిస్తుంది. నల్లభై లక్షల మాట విని బాబాగారు కోపంతో పళ్ళెం విసిరివేశారు. బాబా గారికి తన శిష్యుడు సంపూర్ణ శరణాగతి అవుతాడని తెలుసు. తన శిష్యుడు ప్రారబ్ధ కర్మలు అన్నీ నశింపచేసుకొని పరిశుద్ధుడు అవ్వాలని కోరిక. అందువల్లే బాబా కోపం ప్రదర్శించారు. బాబాగారు తన జేబులోంచి 55 రూపాయలు చూసి లెక్క పెట్టి ఫాల్కేకు ఇచ్చారు. డబ్బు అనేది శ్రీలక్ష్మి. ఇక్కడ 5+5 అనేది ఒక సన్యాసి వేసుకునే డ్రస్సు నియమావళి గురించి లాంచన ప్రాయంగా చెబుతున్నారు. 1) కౌపీనము అనేది పూర్తిగా శరణాగతుడవ్వడం 2) పీతాంబరము త్యాగానికి నిదర్శనము, 3) దండము అంటే క్రమశిక్షణ, 4) కమండలము జ్ఞానేంద్రియాలకి సూచన, 5) ఖడవ్ అంటే కర్ర చెప్పులు/పాముకోళ్ళు. మామిడికాయలు బుట్టలు తెప్పించి ఫాల్కేకు, బాబా ప్రేమతో ఇచ్చారు. బాబాగారి దర్బార్‌లోకి ఆహ్వానించబడ్డాడు. మామిడిపళ్ళు పవిత్రతకు నిదర్శనము.

మూడవ ప్రశ్న బాబా అడిగినది, ఆ మేక యొక్క ఏ భాగము తినడానికి ఇష్టపడ్డాడో? ఎముకలతో కూడిన మాంసమా? లేక వృషణాలు తినాలని అనుకుంటున్నాడా? అని బాబా అన్నారు. బాబా అతనికి ఏ విధమైన అసాధ్యములు లేవని తెలుసుకోవాలనుకున్నారు. అది షడ్రోషపేతమైన భోజనము లేక సాధారణ రుచులకు సంబంధించి అయి వుండవచ్చు. సిద్ధిక్ ఫాల్కే యొక్క జవాబు చాలా విలువ కట్టలేనిది. బాబాగారు ఏది ఇచ్చినా అది ఆనందంగా స్వీకరిస్తానని చివరకు కొలంబాలో చిన్నముక్క అయినా సరే అని అన్నాడు.

**55కి అర్థము:-**

సాయినాధుడు ఫాల్కేకి 55 రూపాయలు ఇచ్చారు. దీనిద్వారా బాబాగారు ఈ ప్రపంచంలో సంసారము ఈతిబాధలు చెప్పారు. అవి తాత్కాలికమైనవని సూచించారు. ఇంకొక విధంగా వేదాల సారము తెలిపి

వుండవచ్చు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు, అర్జునికి ఉపదేశము ఇస్తూ ఈ ప్రపంచము అశ్వద్ధ వృక్షము వంటిది. ఇక్కడ వేళ్ళు పైకి కొమ్మలు క్రిందకి వుంటాయి. ఆ వృక్షము నిత్యము శాశ్వతమైనది. దాని ఆకులు వేదాలు. ఇది తెలిసిన వారికి వేదాలు గురించి తెలుస్తాయి. ఈ విశ్వము అంతా అశ్వద్ధ వృక్షముతో పొలుస్తారు. కాని ఈ మొక్క ఎటువంటి పళ్ళు, పువ్వులు ఇవ్వదు, కాని దానిని విశ్వంతో పోలుస్తారు. ఎందుకంటే, ఈ విశ్వములోని అన్ని గుణాలను ఇది ప్రతిబింబిస్తుంది. శరీరము మరియు జీవితాన్ని కూడా.

అశ్వద్ధ అనే పేరు ఈ యొక్క ప్రపంచములోని స్వల్పకాల ప్రాపంచిక జీవితాన్ని సూచిస్తుంది. ప్రతిక్షణము మారుతూనే వుంటుంది. అది ఎక్కడా నిలకడగా వుండదు. ఈ ప్రపంచము అశ్వము లేక గుఱ్రము నుంచి వస్తుంది. గుఱ్రము స్వతహాగా అసహనము మరియు సచేతనంగా ఉండటం దాని సహజ గుణం. మనము అన్ని సంఖ్యలను 1 నుంచి 10 వరకు కలిపితే అది 55కు సరిపోతుంది. అశ్వద్ధ అనే దానికి అర్ధం ఈ విధంగా వుంది.

1) ఈ వృక్షానికి సంబంధించిన మూల ప్రకృతి, పరబ్రహ్మ లేక ఊహాతీతమైన శక్తి అశ్వద్ధ వృక్షానికి రెండు రకాలు అయిన ఫలాలు వుంటాయి.

ఎ) ఇహ అనే పండు లేక ప్రవృత్తి మార్గము లేక ఈ బాహ్య ప్రపంచములోని జీవితానికి సంబంధించిన మార్గము.

బి) నివృత్తి మార్గానికి చెందిన ఫలము. ఇది ఆధ్యాత్మికత మరియు తనను తాను తెలుసుకోవడం. దీనికి 3 రకాలైన వేళ్ళు ఉంటాయి. లేక మూడు గుణాలు – సత్య, రజ మరియు తమస.

2) ఈ పళ్ళల్లోను 4 రకాలైన రుచులు అవి ధర్మ, అర్ధ, కామ, మరియు మోక్షము.

3) వేళ్ళు 5 భాగాలు – అవి పై నుంచి క్రిందకి 1శబ్ధ, స్పర్శ, రూప, రస మరియు గంధ

4) పైన ఉన్న గాలిలోకి వేళ్ళలో, లేక జీవితంలో 6 స్థితులు అంటే భావ విక్రాస్ వాటి పేర్లు

ఎ) పిండస్థితి

బి) జన్మ తీసుకోవడం

సి) పెరుగుదల

డి) చిన్న పిల్లవాడి నుండి యవ్వన స్థితి

ఇ) క్షీణించడం

ఎఫ్) చివరగా మరణం

5) ఈ చెట్టుకి 7 పొరల బెరడ ఉంది. అవి మన చర్మములోని కణజాలాలను సూచిస్తున్నాయి. అవి శరీరపు రంగు, శరీరము, కండలు, రక్త నాళాలలోని రక్తము, ఎముకలలోని మూలుగు, కొవ్వు, కొవ్వుతో కూడిన కణజాలము మరియు అస్థి పంజరము.

6) ఆ యొక్క 8 విభాగాలు మరియు చిన్న కొమ్ములు (గాలిలో లేనివి,)

ఎ) దేవుడు మరియు దేవతలు

బి) గంధర్వులు

సి) మానవులు

డి) దానవులు

ఇ) రాక్షసులు

ఎఫ్) పిశాచాలు

జి) జంతువులు మరియు పక్షులు

హెచ్) చెట్లు, మొక్కలు మరియు తీగలు

ఐ) ఇక్కడ చెట్టులో వున్న 9 రంధ్రాలు, మన నవ రంధ్రాలను సూచిస్తున్నాయి.

జె) పది ఆకులు – 5 జ్ఞానేంద్రియాలను, 5–కర్మేంద్రియాలకు ప్రతీక.

* * *

# లీల: 16
# నీలకంఠ రామచంద్ర సహస్రబుద్దె అలియాస్ బాబా సాహెబ్

నీలకంఠ మరియు తాత్యాసాహెబ్ నూల్కర్ పూనెలోని హైస్కూల్‌లో చదివినప్పటి నుంచి మిత్రులు. విధి నిర్ణయము, కాలంతో వారు వేర్వేరు దారులు పట్టారు. నూల్కర్ పండరీపురం వెళ్ళాక నీలకంఠముతో సాన్నిహిత్యము కోల్పోయాడు. నీలకంఠము (ఫోటో 61) చాలా దయ కల, ఆధ్యాత్మిక మనిషి. అతడు వేదాలు ఉపనిషత్తులు చదివి దానిని బోధించేవాడు. అవకాశం దొరికినప్పుడల్లా సాధువులు మరియు సత్పురుషులతో సత్సంగము చేసేవాడు. సామాజికంగా, స్త్రీ యొక్క స్వాతంత్ర్యము, వారి చదువు, బాల్య వితంతు వివాహాల మీద బడుగువర్గాల వారి విషయాల మీద పోరాటం చేసేవాడు. ఎవరికైనా సహాయము కావల్సి వస్తే ముందు వుండి ఎంతో ఉత్సాహంతో పనిచేసేవాడు. 1904, ప్లేగు వచ్చిన సమయంలో తన ధనము మరియు డబ్బులు ఖర్చు చేసి, ఆ రోగులను ఆదుకొన్నాడు. చుట్టు ప్రక్కల నివసించే వాళ్ళు ఇళ్ళు ఖాళీ చేసి వెళ్ళిపోతే, తను ఒక్కడే శవాలను స్మశానానికి తీసికెళ్ళి ఖననం చేసేవాడు.

అతను చాలా ఉద్యోగాలు చేసాడు. మిలటరీలో అకౌంటెంటుగాను, బొంబాయి మున్సిపల్ కార్పోరేషన్‌లో సెక్రటరీగాను, బోస్లే కుటుంబంలో మేనేజర్‌గాను పనిచేసాడు. ఒకసారి వీని మిత్రుడు గురువు గురించి అడుగగా, గురువు బజారులో దొరికే వస్తువు కాదని చెప్పాడు. సాధకుడు, పూర్తి దయ, జాలితో, వినయంతోను తనలో ఉన్న ఆరుగురు అంతర్గత శత్రువులను జయించాలని, వినయంతోను, సహనంతోను ఉండాలని, అప్పుడే సద్గురువు యొక్క కృప మన మీద కురుస్తాయని చెప్పాడు.

1911లో కొన్ని వంటపాత్రలను షిర్డి పంపాలని నానాచందోర్కర్ అనుకుని ఒక సరియైన వ్యక్తికి ఈ పని అప్పగించాలని అనుకున్నాడు. అనుకోకుండా నీలకంఠంని షిర్డి పంపించాడు. అతను సాఠెవాడకు వెళ్ళగా

అక్కడ ఉన్న నూల్కర్‌ని చూసి ఆశ్చర్యపోయాడు. మాల్కర్ ఇతనిని గుర్తు పట్టలేదు. కాని నీలకంఠ్ ఇతనిని గుర్తుపట్టి పలకరించాడు. నూల్కర్ ఇతనిని తన అతిథిగా ఉండమని తన ఆతిథ్యం స్వీకరించమని కోరాడు. నూల్కర్ మరియు ఇతన భక్తులు సత్సంగము వింటుంటే, బాబాగారు చెప్పినవి నెమరువేస్తుంటే, నీలకంఠ్ వీరికి మానసికమైన ఆశ్రయము కావాలని అనుకున్నాడు.

నీలకంఠ్ బాబాగారి దర్శనానికి వెళ్ళినప్పుడు, బాబా అన్నారు నువ్వు, నూల్కర్ మరియు బాపుసాహెబ్‌జోగ్‌కి నమస్కారము పెట్టడం వలన నీవు కోల్పోయేది ఏది లేదు. నీ గుణం కూడా తగదు అని అన్నారు. తాత్యా సాహెబ్‌కి సేవ చెయ్యి అని అన్నారు. బాబాగారు ఈ విధంగా మూడు రోజులు ఆజ్ఞాపించారు.

శ్యామా చాలాసార్లు నీలకంఠ షిర్డి విడిచి వెళ్ళటానికి బాబాగారి అనుమతి అడిగాడు. అతనిని నాలుగు లేక ఐదు రోజులు తర్వాత వెళ్ళవచ్చని బాబాగారు ఒకసారి చెప్పారు. కొన్ని రోజుల తర్వాత శ్యామా తిరిగి అడగగా అతనిని మసీదు ముందు కుక్కలాగ పడుకోమని చెప్పు అని అన్నారు. అతను ఒక ముఖ్యమైన పని చెయాల్సి వుంది అని అన్నారు. అందువల్ల నీలకంఠ షిర్డిలో వుండడానికి నిశ్చయించుకున్నాడు. అప్పుడప్పుడు, మీ గురువు గారి కోరిక ప్రకారము ఏమి సేవ చెయ్యాలో సెలవు ఇవ్వు అని తన మిత్రుడు తాత్యాసాహెబ్‌ను ఆట పట్టించేవాడు. బాబాగారి మాటల్లో ఏదో అంతరార్థము వుందని, అవి కొన్ని రోజుల తర్వాత తెలుస్తుందని తాత్యాసాహెబ్ అనుకున్నాడు.

అక్కడ వున్నన్ని రోజులు నీలకంఠ్‌కి చాలా అనుభవాలు జరిగి బాబాగారు సర్వాంతర్యామి అని అనుకొన్నాడు. నీలకంఠ్‌కి సందేహాలు వచ్చినప్పుడల్లా బాబాగారు దక్షిణ మిషతో కాకాసాహెబ్ దీక్షిత్ లేక బాబాసాహెబ్ జోగ్ వద్దకు పంపించేవారు. వారు పుస్తకాలు చదివినప్పుడు అందులోని విషయాలతో లేక అధ్యాయాలతో ఇతని అనుమానాలు తేలేవి. ఆ విధంగా అతనికి బాబాయందు భక్తి అధికమైనది. ఈలోగా తాత్యాసాహెబ్‌కి, చక్కెర వ్యాధి పొడ సూపింది. అది కాలము గడిచేకొద్దీ నియంత్రణలోకి రాకుండా పోయి

ఎక్కువ అవసాగింది. తాత్యాసాహెబ్‌కి శరీరము నిండా చీముతోకూడిన పుళ్ళు లేచి, అవి శరీరమంతా వచ్చాయి. నీలకంఠ్ తాత్యావెంట వుండి అతని పుళు ్ళ కడిగి, కట్టు కట్టేవాడు. తాత్యాసాహెబ్ మంచము మీద లేవలేని దశలో, అతనికి నీళ్ళు తెచ్చి పట్టేవాడు. మరియు మూత్రము కూడా పట్టేవాడు. తాత్యా ఇది చూసి చాలా ఆనందపడ్డాడు కాని అదే సమయంలో కలత చెందేవాడు. నీలకంఠ్ ఇదేమీ ఆలోచించకుండా తన పని తాను చేసుకొని పోయేవాడు. చేయకూడనివి కూడా చేసేవాడు. అతను తాత్యా సమాధి చెందిన వరకు, అతనికి సేవ చేస్తూ అతని అవసరాలని తీరుస్తూ అతనితోనే వున్నాడు.

* * *

## లీల: 17
## లక్ష్మణ్ కృష్ణాజీ నూల్కర్ అలియాస్ తాత్యాసాహెబ్ నూల్కర్

తాత్యా చనిపోయినప్పుడు ఒక నక్షత్రము మసీదు ప్రక్క రాలిపోయిందని బాబా అన్నారు. బాబాకి ఇంత గొప్ప భక్తుడు మీద వున్న ప్రేమ మరియు గౌరవము సూచిస్తున్నాయి. బాబా ఇతనిని ముద్దుగా తాత్యాబా లేక మతర అని పిలిచేవారు. నానా సాహెబ్ చందోర్కర్‌కి, నూల్కర్ తన షిర్డి ప్రయాణము గురించి వ్రాసేవాడు. ఈ ఉత్తరాల ద్వారా మనకు నూల్కర్ మరియు బాబా మధ్య గాఢమైన ఋణానుబంధం తెలుస్తుంది. తాత్యాసాహెబ్ జలగావ్ నుంచి వచ్చారు. అతడు పూనెలో చదువుకొని పండరీపురంలో ఉద్యోగము చేస్తూ తన చివరి సంవత్సరము బాబాగారి పాదాల వద్ద గడిపాడు.

నానాసాహెబ్‌కి వ్రాసిన ఒక ఉత్తరంలో "నేను శుక్రవారం రోజు ద్వారకామాయికి వెళ్ళాను. బాబాగారు అమిర్‌బాయితో వున్నారు. బాబాగారు చిలుము పీలుస్తున్నారు. అప్పుడు వారు "హే దేశి తంబాకో కాదులగ్తే" (ఈ దేశవాశి పొగాకు చాలా చేదుగా ఉంది) నేను ఈ మధ్య ఈజిప్టు పోగాకు త్రాగేపైపు తెచ్చాను అది చాలా బాగుంటుంది. దానిని సాయి స్వీకరిస్తారని

అనుకొన్నాను. నేను వారి గురించి కొంత పొగాకు తెచ్చాను. సాయి దానిని తెరిచి చాలా బాగుందని మెచ్చుకొన్నారు. అమిర్‌బాయి బాబాగారి చిలుములో ఆ పొగాకుతో నింపాడు.

బాబాగారు కొద్దిసేపు పీల్చిన తరువాత, ఆ డబ్బా తిరిగి ఇచ్చివేస్తూ ఇది మహతారకి ఉపయోగపడుతుంది అని అన్నారు. దేశవాళి పొగాకు మనకు మంచిది అని అన్నారు. మరుసటి రోజు బొంబాయి నుంచి రుచికరమైన మామిడిపళ్ళు తెప్పించి దానితో మామిడి రసము తీసి బాబాకు నైవేధ్యంగా ఇద్దామని అనుకొన్నాడు. కొన్ని మామిడిపళ్ళు మిగిలిపోయాయి. మామిడిపళ్ళు అమ్మకానికి రావాలని కోరుకున్నాడు. కొద్దిసేపైన తరువాత శ్యామా వచ్చి, బాబా "హే బగ్ శ్యామా శంబర్ అంబే గావ్యని ఆని పుష్కల్ రస్ కడావె ఆని కుచ్ కావ"అన్నారు అని చెప్పాడు. (శ్యామా 100 మామిడి పళ్ళు తీసుకుని చాలా రసము తయారు చేసి, మనము సంతృప్తి అయ్యేదాక తాగుదాము అని అన్నారు). ఈ లోపల బుట్టతో మామిడిపళ్ళు పట్టుకొని రాగా, నేను వాటిని కొని చాలా రసము తయారు చేసాను. ఆ ఆదివారముతో మామిడిపళ్ళు అయిపోతాయని అనుకొన్నాను. కాని బుట్టలో ఒక మామిడికాయ వుండవచ్చుని, అది నైవేధ్యంగా పంపవచ్చని అనుకొన్నాను. నా భార్య ఆ బుట్టలో నాలుగు మంచివి. నాలుగు కుళ్ళిపోయినవి వున్నాయని చెప్పింది. అది విని ఎంత సంతోషించానో మీకు తెలుసును. బాబాగారు వదిలిన చిన్నముక్క నాకు తెమ్మనిమని అప్పాతో చెప్పాను. అతడు మర్చిపోయాడు. బాబాగారు ఒక మామిడికాయ కోసి తిన్నారు. రెండవదాని నుంచి కొన్ని ముక్కలు కోసి శ్యామాకి ఇతరులకు ఇచ్చారు. ఆఖరి ముక్క తీసుకొని బాబా ఆపన్‌సాగలె, కథో త్యా మదరాలా ఏక్‌ఫంక్ నకోకరె శ్యామా.

(మనము ఈ మామిడి పళ్ళు తింటున్నాము. ఒక ముక్క ఆ ముసలివాడికి ఇవ్వలి కదా శ్యామా అని అన్నారు.)

అప్పా ఈ సందేశాన్ని గుర్తు చేసుకొన్నాడు. ఇంకొకసారి వెళ్ళినప్పుడు తాత్యాసాహెబ్, పాయసం తీసుకువెళ్ళగా బాబాగారు దానిని స్వీకరించారు.

బాబా అన్నారు "మహతారా లా ఆసు దే కహీ ఉద్య కాయిలీ కహీపార్వ కాయిలీ (ఇది మహతారకి వుంచండి. ఇది అతను ఈ రోజు, మరియు రేపు తింటాడు అని అన్నారు.) అందువలన ఆ బుట్ట ప్రక్కనపెట్టబడినది. సాయి, కొత్తగా కట్టిన చావడికి వచ్చినప్పుడు మేమంతా వుండబోయే వాడాలో వుండు అని అన్నారు. (సాహెబ్ ధర్మశాల) మమ్మల్ని అక్కడికి తీసుకువెళ్ళారు. అక్కడ గుర్రాలు కట్టబడి వున్నాయి. వంటగది పూర్తికా వస్తుంది. అక్కడ చాలా మట్టి చెత్త చుట్టూ వుంది. ఇది చాలా సుఖవంతమైన స్థలము మరియు సురక్షితమైన ప్రదేశము అని సాయి అన్నారు. నీకు నచ్చిందా అని సాయి అడుగగా, అవును మనము ఇక్కడే వుందాము అని అన్నాను. సాయి బయటకు వస్తూ నీవు ఇక్కడ వుండవద్దు కొత్త చావడిలో వుండు అని అన్నారు. నీకు రేపు నచ్చితే వాడాకు వెళ్ళు అని అన్నారు. మేము కొత్త చావడికి వెళ్ళాము, అదే సమయములో బాబాగారు మసీదుకి వెళ్ళారు. వెళుతూ వెళుతూ సాహెబ్ చెవిలో వాడా అంతా చెమ్మగా వుంది అందురూ చావడిలో వుండండి అని చెప్పారు. ఈ ఉత్తరం ద్వారా బాబాగారు నూల్కర్ ఆరోగ్యము గురించి ఎంత శ్రద్ధ తీసుకొన్నారో అర్థము అవుతుంది.

## ధోపేశ్వర్‌కి చెందిన రఘునాథ్ అలియాస్ కాకా పురాణిక్

బాబాగారి దర్శనం తరువాత తాత్యాసాహెబ్‌తో (లక్ష్మణ్ క్రిష్ణాజి నూల్కర్) చాలా మార్పు వచ్చింది. ఒక కొత్త వ్యక్తిలా తయారు అయ్యాడు. షిర్డిని తన నివాసము చేసుకొని తన చివరి శ్వాస అక్కడే వదిలాడు. బాబా అతనిని మహతార అనే పేరుతో పిలిచారు. (ముసలివాడు) అది వయస్సును బట్టి కాదు. అతను సమాధి చెందేప్పటికి 48సంవత్సరాలు మాత్రమే. వారిది వృద్ధ ఆత్మ (బాగా అత్యున్నతమైన స్థాయికి చెందిన ఆత్మ). బాబాగారిని కలిసినప్పటికి చాలా పరిపక్వత పరిణితి పూర్ణత్వము సాధించి బాబాగారు తనకు సద్గతి ఇవ్వటానికి అర్హత సాధించాడు. బాబాగారు ఆయనకు బాహ్య ప్రపంచానికి చెందిన బహుమతులు అంటే ధనము (లక్ష్మి) ఇచ్చారు. వారియొక్క కఫ్నీ మరియు తనరెండు ఫోటోలు ఇచ్చారు. ఈ ఫోటోలు జలగామ్‌లోని వారి ఇంట్లో ఉ

న్నాయి. వీరి మనుమడు రఘునాథ్ విశ్వనాథ్ మాల్కర్ (ఫోటో 21) ఆ ఫోటోలోని బాబా సరిగా ఉండలేకపోవటం చూసి వీటిని పూనె తీసుకువచ్చి వాటికి పూజాది కార్యక్రమాలు నిర్వర్తించి, అన్నదానము, భజనలు చేసి సాయి పరివార్‌కి సమర్పించాడు.

బాబాగారి సమకాలీనులల్లో మహాసత్పురుషుడు ఒకడు. (1821-1910) వారు రత్నగిరి జిల్లాలోని రాజ్‌పూర్ జిల్లాకి చెందినవారు తాత్యాసాహెబ్ నూల్కర్ మరియు డి.ఆర్. పండిట్ వీరి శిష్యులు/భక్తులు. ఒకసారి నూల్కర్ యొక్క చుట్టము ఆరున్నర నెలల బాలుడు, జబ్బు పడితే కాకాపూర్ణిక్ విబూది ఆ బాలుడుకి ఇవ్వమని పంపించారు. ప్రాణాపాయ స్థితిలో వున్న ఆ బాలుడుకి స్వస్థత చేకూరింది. తాత్యాసాహెబ్, చందోర్కర్‌కి వ్రాసిన వుత్తరంలో పండరీపురంలో, కాకా (1909 ఫిబ్రవరిలో పురాణ్ణిక్ (ఫోటో 28) వున్నప్పుడు నాకు నాలుగు రూపాయలు ఇచ్చి వుంచమన్నారు. నేను ఈ కథతో ముడిపెడుతున్నాను. 'త్యానె మాజె చర్ బహుమార్లె.) (నా నాలుగు సోదరులను చంపివేసాడు). ఈస్టర్ రోజున బాబా గారు మనల్ని ఒక్కొక్కరిని నాలుగు రూపాయలతో రమ్మనమని చెప్పిన విషయం గుర్తు వుండి వుంటుంది. నేను ఇవన్నీ అనుసంధానము చేస్తున్నాను. ఈ నాలుగు సంఖ్యలు మనలోని క్లిష్టమైన అహంకారాలు. 1. మనస్సు, 2. బుద్ధి, 3. చిత్తము, 4. అహంకారము మరియు వాటిని మా సద్గురువు పాదాలకు సమర్పించవలసిన అవసరము మరియు (అన్నదములు) ఆ నాలుగు గుణాలు భక్తుని దారి తప్పించేవి.

ఈ ఉత్తరంలో ఆ ఇద్దరు, సంయుక్తంగా ఒకే విషయము మీద పనిచేసేరు. చాలా లోతుగా వివరించారు. ఈ విధంగా భక్తునితో, వారి మీద ప్రగాఢమైన విశ్వాసము నెలకొల్పారు.

<u>డా॥జగన్నాథ్ ఉలీల్ పండిట్ జెమినిన్</u>

డా॥పండిట్, తాత్యాసాహెబ్‌నూల్కర్‌కి తల్లివైపు బంధువు. కాకాపూర్ణిక్‌కి పూర్తిగా అంకితమైన భక్తుడు. సాయిసచ్చరిత్ర 11వ అధ్యాయములో డా॥పండిట్ బాబాగారికి త్రిపుండము/ నుదిటికి చందనం అద్దడం చక్కగా

విపులీకరించబడినది. తన గురువు కాకాపూర్ణిక్‌కి ఏ విధంగా పూజ చేసేవాడో అదేవిధంగా చేసాడు. పండిత్ మంచి భక్తుడు మరియు అమాయకుడు. దీనిద్వారా ఒక నిజము తెలుస్తుంది. అదేమిటంటే తన బ్రాహ్మణ గురువుకి మరియు కఫ్నీ ధరించిన బాబాకి తేడా లేదని వారి హృదయాన్ని తెలుసుకొని బాబాగారు అతని పూజను స్వీకరించారు.

డా॥పండిట్ (ఫోటో 27) రత్నగిరి జిల్లాలోని కోల్హాపూర్‌కి చెందిన మెడికల్ డాక్టర్ కలకత్తాలోని వైద్య విద్యాలయంలో వైద్యవిద్య చదివాడు. వారి పూర్వీకులు పూనెవాసులు. ఆత్రిపుండం మూడు గుణాలకు (రజ, తామ, సత్వ) చిహ్నాలు. ఆత్రిపుండాలు డా॥పండిట్ తన గురువు నుదుటి మీద రాసినప్పుడు తనలోని ఈ మూడు గుణాలు గురువు నాశనం చేస్తాడని విశ్వాసం. కుదురుగా త్రిపుండాలు బాబాగారి త్రిపుటి నాసిక మీద రాసాడు. దానివలన వీరిలోని మూడు గుణాలు బాబాగారు చాలా సులభంగా నాశనం చేస్తారు.

* * *

## లీల: 18

## విశ్వనాథ్ లక్ష్మణ్ నూల్కర్

ఇతడు పుణ్యాత్ములైన లక్ష్మణ్ మరియు జానకి నూల్కర్‌కి (ఫోటో 21) మధ్య ప్రదేశ్‌లోని నర్సింగపూర్‌లో 1989 నవంబరు 19న జన్మించాడు. మరియు చిన్నప్పటి నుంచి బాబాగారి దయ పూర్తిగా వుంది. ఇతడు తాత్యాసాహెబ్ యొక్క చిన్న కొడుకు. పూనెలో హైస్కూలు చదువు సాగింది. పూనెలోని దక్కన్ కాలేజ్ ఆఫ్ కామర్సులో చదివాడు. తరువాత మున్సిపల్ కార్పోరేషన్‌లో చదివాడు. తాత్యాసాహెబ్ షిర్డీ 1909లో వెళ్ళాడు. విష్ణుని (అతని తల్లిదండ్రులు ఇలా పిలుస్తారు) బాబాగారు శాల వద్దకు వెళ్ళమని చెప్పారు. ఇది రాధాకృష్ణమాయి ఇల్లు. అది ఆధ్యాత్మికతతో నిండి వుంది. తరువాత ఇంటికి తల్లిదండ్రులతో వచ్చేసాడు. కాలేజీకి వెళ్ళినా అతని మనస్సు షిర్డీలో వుండి, వైరాగ్యము పెరగసాగింది. బాబాగారితోనే వుండి వారికి సేవ చెయ్యాలని అనిపించసాగింది. అతని అదృష్టంకొద్ది

సేవ దొరికింది. తాత్యా, విష్ణు విషయంలో ఆందోళన చెందాడు. ఎందుకంటే అతని ఇల్లు విడిచి వెళ్ళిపోయి సన్యాసి అవుదామని అనుకుంటున్నాడు. అతను ఎలా వున్నాడు ఏమి చేస్తున్నాడు అని అనిపించి వెళ్ళాడు. గోదావరి తీరాన తెల్లబట్టలతో బాబాగారి లాగ వస్త్రము ధరించి, తపస్వి లాగ వున్న విష్ణుని చూసాడు. బాబాగారికి తాత్యా కొన్ని నెలలుగా నెలకొన్న సంక్షోభం అర్థమయ్యింది. బాబాగారు అతనిని వెనక్కి పంపించివేశారు. విష్ణు తన చదువు పూర్తి చేసుకొని మున్సిపల్ కార్పోరేషన్‌లో చేరాడు.

1914లో యస్.వి. జెమినిస్ గారి అమ్మాయి సుశీల జెమినీస్‌ని వివాహము చేసుకున్నాడు. ఆ పెళ్ళి కూతురుని బాబాగారే ఎంపిక చేసారు. బాబాగారి వద్దకు రెండు ఫోటోలను తాత్యాసాహెబ్ వారి అంగీకారం కొరకు తీసికొచ్చి చూపించాడు. సుశీల ఫోటో గ్రఫీ మీద వేలు పెట్టి ఎంపిక చేసాడు. విష్ణు పని చేసే పూనెలోనే వారు కాపురం పెట్టారు. వారికి ఆరుగురు పిల్లలు పుట్టారు. సతారలో సమాధి చెందాడు.

బాబాగారు ప్రేమతో గిఫ్రా అని పిలిచేవారు. (పొడగైన జుత్తు కలవాడు). అతని తమ్ముడు వామనరావు 1892లో నర్సింగ్‌పూర్‌లో జన్మించాడు. అతని సోదరుడు చదివిన స్కూల్‌లోనే చదివాడు. తన వైద్య విద్య పూర్తి చేసిన తరువాత జనరల్ ప్రాక్టీషనర్‌గా వృత్తి సాగించాడు.

* * *

## లీల: 19

## మైనాతాయి గణేష్ కువేకల్‌ర్(చందోర్కర్ కూతురు)

ఈమె 1887లో నానాసాహెబ్ చందోర్కర్ మరియు రాధాబాయి చందోర్కర్‌లకు జన్మించింది. ఆమెకు 13ఏళ్ళ వయస్సు అప్పుడు 1900 సంవత్సరంలో తల్లిదండ్రులతో పాటు షిర్డి వెళ్ళింది. ఈమె చాలాసార్లు షిర్డి వెళ్ళి బాబాగారి లీలలను, బాబాగారి వారి నాన్న గారికి ఇచ్చే సందేశాన్ని వినేది. చిన్న వయస్సులోనే బాబా గారి అనుమతి లేకుండా వెళ్ళిన వారికి ఏ దుర్గతి

పట్టిందో చూసింది. కుటుంబంతో నాసిక్ పెళ్ళికి హాజరు అవటానికి వెళ్ళింది. బాబాగారు అనుమతి లేకుండా ప్రయాణము అయ్యారు. దాని ఫలితంగా 3లేక4 గంటలు ఆకలితో గడిపారు. అదే బాబాగారి మాట విని వుంటే చాలా సుఖవంతమైన, ఆహ్లాదకరమైన ప్రయాణము జరిగి వుండేది. (అది ఎంత చేదుగావున్నా)

చిన్న వయస్సులోనే పెళ్ళి అయి పూనె భర్తతో వెళ్ళిపోయింది. కాని 1904లో భర్త ప్లేగు అంటువ్యాధితో చనిపోయాడు. ఆవిడ గర్భవతిగా వున్నప్పుడు, ఆమె తల్లి ప్రసవానికి జామ్నేర్ తీసుకుపోయింది. ఆమె ప్రసవ సమయంలో చాలా కష్టపడింది. ఇదే సమయంలో జామ్నేర్‌లో చమత్కారము జరిగింది. (సాయి సచ్చరిత్ర అధ్యాయం 33) దయార్ధ హృదయం గల బాబాగారు, ఊదీని అద్కర్ రాసిన హారతిని రామ్‌గీర్ బువాతో పంపించారు. దానిలో బాబాగారు బంట్రోతులాగ కనిపించి రామ్‌గీర్‌బువా టాంగాను జామ్నేరు తీసికెళ్ళి అక్కడ అంతర్ధానమయ్యారు.

కష్టం నుండి గట్టెక్కడానికి అదేసమయంలో నానా ఇంట్లో నవ చండీ హోమము సప్తపది చదువుతున్నారు. బాబాగారు పంపించిన విభూది నీళ్ళలో కలిపి మైనతాయికి త్రాగించిన పిదప మాత్రమే ఆ నొప్పి తగ్గి సుఖప్రసవం అయ్యింది. కాని పిల్ల చనిపోయింది. దానితో ఆమె నిరాశ, నిస్పృహలకు లోనయ్యింది. ఈ విషయం తెలుసుకొని, దాసగణు, బాబాగారి పాదుకలను ఆమెకిచ్చి ఆమెను ఓదార్చారు. అక్కడ నుండి ఆమె స్వాంతన పొందింది. ఆమె తన అత్తమామలతో పెద్దదైన ఉమ్మడి కుటుంబంలో జీవించి 1945లో పూనెలో చనిపోయింది.

* * *

## లీల: 20

## బప్పాజి లక్ష్మణ్ రత్నపార్కె

వీరి పూర్వీకులు పే స్వాస్‌కి, రత్నాలు, వజ్రాలు విలువలు తెలిపేవారు. అందువల్ల వారి ఇంటిపేరు రత్నపార్కె అని వచ్చింది. వీరు వృత్తిరీత్యా పూజారులు మరియు బ్రాహ్మణులు. వీరు షిర్డికి వలస వచ్చి పూజారులుగా స్థిరపడ్డారు.

బప్పాజి (ఫోటో 17) షిర్డిలో లక్ష్మణ్ మరియు యమున రత్నపార్కెకు జన్మించాడు. 1886, వీరి నాన్నగారు ఆగ్రామంలో పూజారి మరియు జ్యోతిష్కుడు.

బప్పాజికి చిన్నప్పటి నుండి బాబా తెలుసును. ద్వారాకామాయికి చాలా స్వేచ్ఛగా వెళ్ళేవాడు. బాబాతో ఎక్కువ సమయము గడిపేవారు. బాబాగారు చాలా ప్రేమించేవారు మరియు ఇద్దరు కలసి ఆడుకునేవారు. 1910 నుంచి బాబాసేవ ప్రారంభించాడు. బప్పాజీ మరాఠీ స్కూలులో 7వ తరగతి వరకు చదివాడు. దేశీయమైన వైద్యులలో నిష్ణాతుడయ్యాడు. గ్రామంలో వారికి వచ్చే చిన్న వ్యాధులను నయం చేసేవాడు.

వాళ్ళ నాన్నగారు చాలా సనాతన బ్రాహ్మణుడు మరియు కొన్ని విషయాలలో కఠినంగా ఉండేవాడు. ఒకసారి బప్పాజీ మరణశయ్యపై వున్నప్పుడు వీరితండ్రి బాబా వద్దకు పరిగెత్తాడు. బాబాగారు అతనిని కోపంతో తిట్టి దుర్భాషలాడి కొద్దిసేపైన తరువాత ఇంటికి వెళ్ళారు. తన చెయ్యిని ప్రేమతో అతని నుదుటి మీద పెట్టగా అతను స్వస్థుడయ్యాడు. ఈ సంఘటనతో అతనికి బాబా మీద దృడ విశ్వాసము, భక్తి పెరిగాయి. ఇప్పటికీ వారు అదే ఇంట్లో అంటే బాబా సాక్షాత్కారము ఇచ్చి బాగు చేసిన ఇంట్లోనే వుంటున్నారు. ఇది విఠల మందిరము ప్రక్కన వుంది. వీరు శ్యామాకు బంధువులు మరియు వారు ఇచ్చిన 50 గజాలలో ఇళ్ళు కట్టుకున్నారు.

తాత్యాసాహెబ్ నూల్కర్ సుగర్ వ్యాధి తీవ్రతతో బాధపడి ఒంటిమీద పుండ్లతో బాబాగారి దర్శనానికి వెళ్ళాడు. అతనికి బాబాను చూడాలని కోరికగా వుంది. ఆ రోజు మధ్యాహ్నం ద్వారకామాయిలో బాబాగారితో సంభాషించాడు. అప్పుడు కొంతమంది పిల్లలు బాబాగారిని ఏడిపిస్తున్నారు. ఆ సమయంలో ఒకడు బట్టలు అమ్ముకుంటూ వెళ్ళసాగాడు. ఆ బట్టల వైపు చూస్తూ, బాబాగారిని ఒకటి కొనమని అన్నాడు. బాబా అలాగే అని, ఒక ఎర్రటి గుడ్డ కొని అతని తలచుట్టూ కట్టారు. అతని బుగ్గలు గిల్లారు. వెంటనే ఆ గుడ్డను బాబాగారి పాదాలవద్ద పెట్టాడు. బాబాగారు చిన్న పిల్లవాడి వలె తిరిగి ఆ గుడ్డను అతని తలకు కట్టారు. ఈ ఆట కొంతసేపు జరిగింది. ఆశ్చర్యకరమేమిటంటే ఇది నూల్కర్ సాఠె వాడలోంచి ఈ దృశ్యం చూడసాగాడు.

చిన్న పిల్లవాడిగా బప్పాజీ ద్వారకామాయి వద్దకు వెళ్ళి గోడ ఎదురుగా కూర్చునేవాడు. బాబాగారు హండి అన్నదానము జరిపినప్పుడు ఆ ప్రసాదము గురించి వేచ్చి ఉండేవాడు. బాబాగారు తన చేతులతో పరమాన్నం వండడం చూసేవాడు. వారు బాధపడటం చూడలేదు. మిగిలిన సమయంలో బాబాగారు 16పొరల చపాతీ చేసేవారు. తరువాత ధుని వద్ద వేయించేవారు.

బాబాగారు స్నానము చేసే రోజుల్లో ఒక కుండలకొద్ది వేడినీరు మరియు చన్నీళ్ళు తెమ్మని చెప్పేవారు. వాటిని సమపాళ్ళల్లో కలిపి స్నానము చేసేవారు. బప్పాజీ మరియు బయ్యాజీ బాబాగారి వీపును రాయితో రుద్దేవారు. బాబాగారు స్నానము తరువాత పీతాంబరము ధరించేవారు, మరియు కౌర్పీనాన్ని చాలా వేగంగా, ధరించేవారు. అలాగే కఫ్నీ ధరించేవారు.

బాబాగారు రోజూ 500రూ॥ పంచేవారు అని చెప్పాడు. బయ్యాజీకి 10 రూపాయలు ఇచ్చేవారు. దాని నుంచి ధునికి కట్టెలు తెచ్చేవారు. రామచంద్రదాదాకి 15 రూపాయలు చెరుకు కొనడానికి ఇచ్చేవారు. బాబాగారు తరుచుగా

సబ్ పైసాకి బాయి. అప్నాకోయినహీ (దీని అర్థము. ప్రతివారు సంపదకి చెందుతారు. మేము దేనికి చెందము)

1917మే 19న కపర్దె మరియు లోక మాన్యతిలక్ బాబాగారి దర్శనానికి వచ్చారు. ఆ సమయంలో బప్పాజీ బాబా వద్ద వున్నారు. బాబాగారు అక్టోబరు 15,1918లో సమాధి చెందినప్పుడు బాబాతో ద్వారకామాయిలోఉన్నాడు. బాబా, ఆందోళనతోను ఆత్రుతోను వున్న భక్తులను ఇంటికి పంపించి వేసారు. బాబాగారి ప్రక్కన వున్న కొద్ది మంది భక్తులతో బప్పాజి ఒక్కడు. అతని తండ్రి లక్ష్మణమాయి మరుసటి రోజు కాకడహారతి నిర్వహించాడు. (శ్రీసాయి సచ్చరిత్ర అధ్యాయము 43)

గీతాభాయి అనే ఆవిడను బప్పాజీ పెళ్ళి చేసుకున్నాడు, మరియు వారికి కొద్దిమంది పిల్లలు పుట్టారు. తన తండ్రి మరణము తరువాత విఠల్ మందిరానికి పూజారి అయ్యాడు. 1987లో సమాధి చెందాడు.

* * *

## లీల: 21

## అన్నా సాహెబ్ కరిందకర్

ఈ యొక్క ఆణి ముత్యము ధను రోడ్డు స్టేషన్ అనే ఊరిలో శక1772లో జన్మించాడు (1851). 24 మార్చి 1931న మధ్యాహ్నం 2-30కి తన ఎనభయ్యో ఏట మల్యాన్‌లో మరణించారు. తను మరణించే దాక మంచి స్పృహలో ఉన్నారు. తన మరణ కాలము సమీపిస్తుందని అతనికి తెలుసు. తన కుటుంబ సభ్యులను అందరిని పిలిచి బాబాగారి హారతి మరియు నామ జపము చెయ్యమని చెప్పాడు. చివరగా చనిపోయేముందు భగవద్గీత వినాలనే అతని కోరికను కూడా తీర్చారు.

మరాఠీలో 7వ తరగతి వరకు చదివి కళ్ళు దెబ్బతినడం వలన మానివేశాడు. కాని అతనికి చదవాలనే కోరిక ఎక్కువగా సాగింది. అతని ఇంట్లో మంచి గ్రంథాలయము ఉంది. అందులో మత గ్రంథాలేకాకుండా మతానికి సంబంధము లేనివి, రకరకల పత్రికలు, న్యూస్ పేపర్లు కూడా వుండేవి. ఒక సాంఘికవేత్తగా, మరియు విద్యావేత్తగా, దాతృత్వం కల వాడిగా సమాజానికి మంచి చేసే పనులు చేసేవాడు. ఇతరుల వద్ద ఉద్యోగం చెయ్యడం ఇష్టం లేక వ్యవసాయం చేపట్టారు.

తన పొలంలోని పంటను, ఆకలిగొన్నవారికి, గుళ్ళకి, ఇతర సంస్థలకు ఇచ్చేవాడు. వివిధ రకాలైన ఉత్సవాలలో జరిగే అన్నదానానికి, బియ్యము ఇచ్చేవాడు.

షిర్డిసాయి బాబా సంస్థానము మరియు సాయి లీలా పత్రిక ఆయనకు ఇష్టమైన ప్రాజెక్టులు పనులు. మొదటి సాయిలీల పత్రికకు చందా కట్టడమే కాకుండా మిగతా వారిని కూడా చందాలు కట్టమని ప్రోత్సాహించేవాడు. ప్రతి, పత్రిక కూడా తేదీలవారి చాలా జాగ్రత్తగా భద్రపరిచారు అని చెప్పవచ్చును. ఈ పత్రికలో, పెళ్ళి ప్రకటనలు, ఇతర శుభకార్యాలకు ప్రకటనలు ఇచ్చేవాడు. ఆ విధంగా చెయ్యడం వలన ఆ పత్రికకు ఫండు వస్తుందని ఆనందించేవాడు.

కాలము గడిచేకొద్దీ బాబాగారి భక్తులు ద్వారా షిర్డి సంస్థానానికి చందాలు పంపేవాడు. ఒక అకౌంటెంట్ వలె డబ్బు ప్రతిసారి కొద్దిగా ప్రక్కనపెట్టి ప్రతి పండుగకు సంస్థానానికి పంపేవాడు. అతడు వంద రూపాయలతో సభ్యత్వం తీసుకొన్నాడు. అతని కొడుకులు ఒక్కక్కడి పేరు మీద వంద రూపాయలు చందా పంపేవాడు వారి పేర్లు శ్రీకృష్ణ జనార్ధన్, కేశవ్ మహదేవ్ మరియు హరిబావుకర్ణిక్. ఆ విధంగా తన కొడుకులని కూడా చందాదారులుగా చేర్చాడు. ఒకసారి నానా చందోర్కర్ ఇంటికి వెళ్ళినప్పుడు దాసగణు మహరాజ్ వ్రాసిన, సంత్‌లీలామృతము, భక్తలీలామృతము నిర్లక్ష్యంగా ప్రక్కన పడివేసి ఉండడం చూసాడు. నానాచందోర్కర్ అనుమతితో అవి 150/– రూపాయాలకు అమ్మాడు. ఆ డబ్బును, నానాచందోర్కర్ కొడుకులు ఇద్దరి పేరున ఆ పత్రికకు చందాగా సంస్థానానికి పంపించాడు.

బాబాగారి ప్రేమానురాగాలు అతని మీద వర్షించి ఒక ఫోటో రూపంలో ఇతని ఇంటికి వచ్చారు. ఇక్కడ ఒక అద్భుతమైన లీల ఇవ్వబడింది. ఇతని అల్లుడు పేరు కేశవ్ గణేష్ జోషి. గ్యాన్‌సాగర్ లితో ప్రెస్ యజమాని ద్వారా బాబాగారి ఫోటో గీయించాడు. కాకామహజని సాయం కోసము అడిగాడు, ఎందుకంటే కాకా దగ్గర ఉన్న ఫోటోలాంటిది, తనకు కావాలని అనుకున్నాడు. ఆ విధంగా అందమైన చిత్తరువు వచ్చింది. దానిని మంచి ఖరీదైన కర్రతో బద్దీ/ ఫ్రేమ్ కట్టించాడు. అది సిద్ధమైన తర్వాత సంతృప్తితో, తను బి.వి.దేవ్ ఆ ఫోటోను ఇంటికి తీసుకెళ్ళారు.

అన్నిరకాల పూజలు జరిపాక దానిని గోడకు తగిలించారు. కొన్ని రోజుల తర్వాత ధనులో వున్న అన్న సాహెబ్ ఇంటికి వెళ్ళాడు. తన ఇంట్లో వున్నటువంటి పటము ఇక్కడ వుండడం చూసి ఆశ్చర్యపోయాడు. ఇది అతని ఇంటికి ఎలా వచ్చిందని ఆత్రుతగా అడిగాడు. అప్పుడు అతను జోషి ఈ ఫోటోను ఇంటికి తీసుకువచ్చి గోడకు తగిలించాడు. జోషి కలలో బాబా కనిపించి ఈఫోటోను ధనులో వున్న దేవ్‌కి ఇవ్వు అని చెప్పారు. బాబాగారి కోరికను జోషి మన్నించాడు. దేవు ఉదయం, సాయంత్రం హారతులు ఇస్తూన్నాడని

వేరే చెప్పనవసరంలేదు. విష్ణు సహస్ర నామము రోజూ చదివి, నైవేద్యము పెట్టి, దానిని జాగ్రత్తగా చూసుకొన్నాడు. 1910లో దేవ్ అన్నాసాహెబ్, మరియు కవాజిపాటిల్ షిర్డి వెళ్ళారు. ద్వారకామాయి వెళ్ళి బాబాకు సాష్టాంగ ప్రణామము చేసి అక్కడ కూర్చున్నారు. దేవ్‌బాబాకి గౌరవంగా ఒక రూపాయి ఇచ్చి దక్షిణ ఇచ్చాడు. బాబాగారు ఇంకొక రూపాయి అడగగా ఆనందంగా ఇచ్చాడు. బాబా మరల చేయి చాపి ఇంకొక రూపాయి అడిగారు. దేవ్ ఆనందంగా ఇచ్చాడు. ఆ విధంగా దేవ్ నుంచి 3 రూపాయి తీసుకున్నారు. అప్పుడే అన్నా తన దగ్గర వున్న డబ్బులు దక్షిణగా ఇవ్వడానికి జేబులోంచి తీసాడు. వారివైపు బాబా తిరిగి రూపాయి నాణెము దక్షిగా తీసుకున్నారు. తరువాత అన్నాను ఇంకొక రూపాయి అడుగగా ఆనందంగా ఇచ్చాడు. ఆ విధంగా బాబా అన్నా వద్ద 2 రూపాయలు తీసుకొన్నారు. కాకాజి నుంచి ఏమి తీసుకోలేదు. బాబా అతని మీద కోప్పడి, గర్భగుడిలోకి రావద్దని అరిచారు.

తరువాత వెళ్ళినప్పుడల్లా, బాబా అన్నా వద్ద ఏమీ దక్షిణ తీసుకోలేదు. దీనితో అతనిలో అసంతృప్తి పెరిగింది. కాని దేవ్‌ని అడిగేవారు దీనితో బాధపడిన దేవ్‌తో అన్నాను. బాబా నా దగ్గర దక్షిణ ఎందుకు తీసుకోవడం లేదు. పైగా నేను దక్షిణను ఆనందంగా ఇవ్వడానికి సిద్ధంగా వున్నాను. నన్నెందుకు అడగడం లేదని అడిగాడు. బాబా నీ ద్వారానే సేవలు చేయించుకుంటారు అని దేవ్ చెప్పాడు. దక్షిణ ఇవ్వడం ఒకటే బాబాగారి సేవ కాదు అని చెప్పాడు. బాబా ఎప్పుడు ఏమి చేస్తారో ఎవరికి తెలుసును అని అన్నాడు. వారు ఎవరికి అర్థంకారు మరియు వారు ఎవరికి అంతు పట్టరు. కాని ఎవరికి ఆపద తలపెట్టరు అని చెప్పాడు.

* * *

# లీల: 22

## శేఖరం హరి అలియాస్ బాపు సాహెబ్‌జోగ్

బాబాగారు ఇతనిని అమితంగా ప్రేమించేవారు. ఇతడు మొదట షిర్డి వెళ్ళినప్పుడు బాబాగారు ఇతనిని ఇంటికి వెళ్ళడానికి అనుమతి ఇవ్వక అతని సామాన్లు తెచ్చుకోమన్నారు. ఇతడు బహుశా 1856లో జన్మించి వుండవచ్చు. అతను ప్రభుత్వంలో సూపర్‌వైజర్ ఉద్యోగం చేసి 1909లో స్వచ్ఛంద పదవీవిరమణ తీసుకుని షిర్డి భార్యతో వచ్చి స్థిరపడ్డాడు. వారికి పిల్లలు లేరు, కాని వారికి వచ్చే పెన్షన్‌తో చాలా ఆనందంగా గడిపారు.

సాధుసత్పురుషుడు విష్ణుబువా, ఇతనికి దగ్గర బంధువు షిర్డి వెళ్ళేముందు ఇతను కబాద్ వెళ్ళి సాదుశకహరాం మహరాజ్ దర్శనం చేసుకున్నాడు. అక్కడ సేవ చేస్తూ కొంతకాలము గడిపాడు. బాపుసాహెబ్ కొంతకాలము షిర్డిలో గడిపి, తిరిగి కబాద్ వచ్చి తన జీవితాంతము ఇక్కడ సేవ చేస్తూ గడపాలని అనుకొన్నాడు. కాని బాబాగారి ప్రణాళిక వేరే విధంగా వుంది. షిర్డిలో సాఠె వాడాలో వుండేవాడు. ఇతర భక్తులు ఏమైనా చెబితే వారిని బెదిరించి తను కబాద్ వెళ్ళాలని అనేవాడు. ఈ సాఠెవాడ వానితండ్రిదా? దాదాకేల్కర్‌తో నీకు ఇబ్బంది కలిగించవద్దని చెబుతాను అని బాబా అన్నారు. నువ్వు అక్కడ ప్రశాంతంగా వుండు అని బాబా చెప్పడంతో వారి మాటలకు మంత్రముగ్ధుడై అక్కడే వుండిపోయాడు.

బాపుసాహెబ్ చిత్‌పవన్ కొంకణస్థే బ్రాహ్మణ కుటుంబానికి చెందిన వారు. వీరు చాలా సాంప్రదాయకమైన వారు. చాలా నిష్ఠగా స్వచ్ఛమైన పూజలు చేసేవారు. తన పనులలో, పూజలలోను మోహమాటం లేకుండా, నిజాయితీగా ఉండేవాడు. వారి భార్య కూడా ఇటువంటి స్వభావం కలది అవ్వడం వలన ఇద్దరూ ఆదర్శ దంపతులు అయ్యారు. ఆవిడ పేరు తాయి కాని బాబా ఆయి అని పిలిచేవారు. ఇతడు మంచి దత్త ఉపాసకుడు /దత్తసాంప్రదాయము ప్రకారము వారి కర్మలు నిర్వర్తించేవారు. వారి సాధనను చాలా నిశ్శబ్దంగా

చేసేవారు. అతని గదిలో అందరు దేవుళ్ళు మరియు భగవంతుని విగ్రహాలు ఉండేవి. ప్రతి దత్త జయంతి రోజున నైవేద్యంతో పాటు కఫ్నీని కూడా దత్తునికి సమర్పించేవాడు. ఒకసారి షిర్డిలో ఉండగా దత్త జయంతిరోజున బాబాకు కఫ్నీ సమర్పించాలని అనుకొన్నాడు. షింపేను కఫ్నీ కుట్టమని చెప్పాడు. దత్త జయంతి రోజున, పూజలు చేసి ఆ కఫ్నీ బాబాకు సమర్పించాడు. బాబాగారు ఆ కఫ్నీ తీసుకొని తన కఫ్నీని వారికిచ్చారు. దానిని ఆనందంగా తీసుకొని భద్రపరిచాడు. ఆ సాయంకాలము కఫ్నీ ధరించి తలకు తెల్లని గుడ్డ కట్టుకొని బాబావారి దర్శనానికి వెళ్ళాడు. అది దర్బారి పోషక్ (కోర్టు బట్టలు డ్రస్సు) అని పిలిచేవాడు. మిగతా రోజులలో సాధారణమైన బట్టలు వేసుకొనేవాడు.

బాపూసాహెబ్ దయార్ధ్ర హృదయము కలవాడు మరియు పెద్దమనిషి తన ఉద్యోగరీత్యా మరియు కార్మికులతో పనిచేయించడం వలన గట్టిగా కనపడేవాడు. చాలా తొందరగా కోపము వచ్చేది. బాబాగారు ఇతనిలో చాలా మార్పు తీసుకొచ్చారు. ఇతడు సాధారణ జీవితము గడిపి కొంతడబ్బు కూడబెట్టాడు. బాబాగారు దక్షిణ మీద దక్షిణ అడిగి అతని వద్ద ఏమిలేకుండా చేసారు. అది అతను ఒక గుణపాఠంగా భావించాడు. ప్రతినెలా కోపర్‌గాం వెళ్ళి తన పెన్షను తీసుకొని, షాపువాళ్ళుకి ఇవ్వవలసిన డబ్బులు ఇచ్చివేసి మిగిలినది బాబా ముందు పెట్టేవాడు. బాబాగారి అతనిని నమ్మి తన వద్ద వున్న డబ్బును అతని వద్ద జాగ్రత్తగా దాచమని చెప్పేవారు. ఆడబ్బు జాగ్రత్తగా కాపాడేవాడు. ఎందుకంటే అది బాబాగారి సొమ్ము అని అతనికి తెలుసు. బాబాగారు అవసరమైనప్పుడు ఏదైనా వస్తువులు ఆ డబ్బుతో కొనమని చెప్పేవారు. బాబాగారు తరచుగా వంద రూపాయలు ఇచ్చేవారు. ఒకసారి హాస్యంగా బాపుసాహెబ్ నేను నీకు కొద్దిరోజుల క్రితము 125 రూపాయలు ఇచ్చాను తీసుకునిరా అనేవారు. కాని బాపుసాహెబ్ అయ్యా మీరు వంద రూపాయలు మాత్రమే ఇచ్చేరు అని అనేవాడు. ఇలా చాలాసార్లు జరిగింది. బాపుసాహెబ్ చాలా అసహనంగా బాబా మీ డబ్బులు నా వద్ద వద్దు ఎవరి వద్దనైనా పెట్టండి అని అన్నాడు. బాబా అతనిని సాంతపరుస్తూ. బాపు నేనే పొరబడ్డాను, అవి వంద

రూపాయలు మాత్రమే అని అన్నారు. ఒకసారి బాబాకు ఒక భక్తుడు గినియా ఇచ్చాడు. బాబా అది, బాపుసాహెబ్‌కి చూపిస్తూ ఇది ఏమిటని అడగగా ఇది గినియా అని .. అది 15 రూపాయలతో సమానమని చెప్పారు. ఇది ముప్పై రూపాయలకు సమానము. ఇది తీసుకుని ముప్పై రూపాయలు ఇవ్వు అని బాబా అన్నారు.

19 జనవరి 1912 మేఘ మరణము తరువాత, బాపు బాబాగారి వ్యవహారాలు చూసుకొనేవాడు. బాబా నిర్యాణం 1918 చెందినంతవరకు బాబా హారతి ఇచ్చే అదృష్టం ఇతనికి దక్కింది.

మేఘా నిర్యాణము అనంతరము అతను చేసే పూజలు అన్నీ ఇతని మీద పడ్డాయి అంటే ద్వారకామాయిలోని సాయంత్రము హారతి, సాఠెవాడలో, దీక్షిత్ వాడలో హారతి, మరియు గురు పాదుకా స్థానంలో హారతి. తన విధులను చాలా నిజాయితీతోను, నిష్కపటంగా నిర్వహించేవారు. మాములుగా హారతి సమయంలో చాలామంది భక్తులు గుమిగూడేవారు. ఒక్కొక్కసారి భక్తులు లేకపోయినను అతను లెక్క పట్టించుకోకుండా అదే ఉత్సాహంతోను, భక్తితోను చేసేవాడు. బాపుసాహెబ్ మరియు తాయి ఒక పవిత్రమైన జీవితము నిర్వహించేవారు. బ్రహ్మ ముహుర్తంలో లేచేవారు. చల్లటి నీళ్ళతో స్నానము చేసి, సంధ్యావందనము చేసి పూజాదికాలు నిర్వర్తించేవారు. ముందుగా ఇంట్లో వున్న దేవతా విగ్రహాలకు వైదికంగా పూజలు చేసి పుస్తకం చదివేవారు. తరువాత ద్వారకామాయి బాబాగారి దర్శనానికి వెళ్ళేవారు. బాపుసాహెబ్ సాయినాధుని అవసరాలు తీర్చేవాడు. తాయి ఇంటికి వెళ్ళి మధ్యాహ్న హారతికి ప్రసాదము తయారు చేసేది. తరువాత బాబాగారు పంపే లెక్కలేనంతమంది అతిధులను చూసుకునేది. తాయి భక్తికి పరాకాష్ఠ/ నిదర్శనము. బాబాగారంటే అమితమైన భక్తితో వారికి అంకితమయ్యింది. ఆమెకు తన గురువు అంటే ఎంత ఉద్రేకం అంటే, ఆమె బాబాగారి నిర్యాణం తరువాత తన శరీరము పట్టుకోల్పోయింది. తన గురువును వెతకడానికి అన్నట్లు షిర్డిలోని అన్ని వీధులలో పిచ్చిదానిలా తిరిగింది. ఆమె కళ్ళల్లో వైరాగ్యం కనపడింది. చుట్టూ వున్న ప్రదేశాలు నిస్పృహ,

నిరాశ కలిగించాయి. ఆమె అదే కృంగుబాటుతో బాబాగారు చనిపోయిన రెండు నెలల తర్వాత చనిపోయింది.

బాపు సాహెబ్ చాలా సాంప్రదాయమైన వాడు మరియు తన తిండి విషయంలో చాలా కఠినంగా వుండేవాడు. అతడు ఏకాదశి మరియు ఇతర పండగ దినాలలో ఉపవాసము ఉండేవాడు. ఆ రోజులలో ఉల్లిపాయలు ముట్టుకునేవాడు కాదు. బాబాగారు అతని మీద గౌరవంతో అతనిని బలవంతము పెట్టేవారు కాదు. అతనిని బాబాగారు తరచుగా కొంతమంది భక్తులను అతని, ఇంటికి భోజనానికి పంపేవారు. ఎవరైనా భక్తులు పళ్ళు, స్వీట్లు ఇస్తే అవి బాబాగారు ఇతనికి బుట్టతోను/పెట్టెతోను ఇచ్చేవారు.

బాపు సాహెబ్, బాబాగారిని, తనకి ఎప్పుడు సన్యాసం ఇస్తారని అడిగాడు. ఈ యొక్క బాహ్య ప్రపంచము యొక్క బంధాల నుంచి విముక్తుడయినప్పుడు అని బాబా అన్నారు. బాపుసాహెబ్ ఇప్పుడు స్వతంత్రుడయ్యాడు. అతడు షిర్డిలో కొన్ని సంవత్సరాలు వుండి, బాబాగారి సమాధి చూసుకున్నాడు.

కాకాసాహెబ్ దీక్షిత్ మరణం తరువాత చాలామంది భక్తులు షిర్డి విడిచి వెళ్ళిపోయారు. తాను ఒంటరిగా ఉంటాడు కాబట్టి సాకోరి వెళ్ళిపోదామని తాను నిశ్చయించుకున్నాడు. అక్కడ కఫ్నీ ధరించి సన్యాసం స్వీకరించాడు. ఒక విషయం మనకు ద్రిగ్భ్రాంతి కలిగిస్తుంది. ఎందుకంటే వీరికి ఉపాసినిబాబాకి, ఎప్పుడు సత్సంబంధాలులేవు. ఒకసారి ఉపాసినిని ద్వారకామాయికి లాక్కొని వచ్చాడు. వారిద్దరి మధ్య జరిగిన విభేదం గురించి చెప్పి బాబాగారిని జడ్జిలా తీర్పు ఇవ్వమని చెప్పాడు. కాని సాకురిలో, బాబాగారికి చేసినట్లే అంటే భక్తితోను ప్రేమతోను, ఉపాసినికి సేవ చేసేవాడు. అతను సన్యాసిగా చనిపోవడం వలన ఆయన సమాధి సాకురిలోని ఉపాసిని ఆశ్రమము ఎదురుగా వుంది.

(సూచిక :- సాయిలీల, అంకము 13 సంవత్సరము 4,1926)

* * *

## లీల: 23

## సాకురిలోని బాపుసాహెబ్ సమాధి

కాకాసాహెబ్ దీక్షిత్ ఏకాదశి రోజున సమాధి చెందాడు. పౌర్ణమి తరువాత 11వ రోజున వస్తుంది. అది జ్యేష్ఠమాసము శక 1848(1926). ఇది జరిగిన ఆరు నెలల తరువాత బాపుసాహెబ్ సమాధి చెందాడు. ఇది ఎలా జరిగిందంటే ఒక భక్తుడికి ఒక వింతైన కల వచ్చింది. అక్కడ కొంతమంది భక్తులు బాబాగారి ముందు కూర్చొని వున్నారు. వారు కళ్ళు తెరచి చూస్తున్నారు. వారి ప్రక్కన దీక్షిత్ కళ్ళు మూసుకొని ధ్యానంలో వున్నట్లు కూర్చున్నాడు. వారి ప్రక్కన ఒక సీటు ఖాళీగా వుంది. ఒక భక్తుడు బాబాగారిని దీక్షిత్ పక్క సీటు ఖాళీగా ఎందుకు వుందని అడిగారు? మరియు కాకా కళ్ళు మూసుకుని ఎందుకు వున్నారని అడిగారు. అప్పుడు బాబా, దీక్షిత్ కొత్తగా వచ్చాడని ప్రక్కన ఉన్న సీటు ఒక ప్రియమైన భక్తుడి గురించి ఉంచబడినదని, వారు అతనిని ఆరు నెలల్లో చేరుకుంటారని చెప్పారు. ఆ విధంగా బాబాగారు బాపుసాహెబ్ మరణము గురించి ఆరు నెలలు ముందే చెప్పారు.

* * *

## లీల: 24

## ప్రలాద్ రామచంద్ర ములెశాస్త్రి

నానాసాహెబ్ నిమోంకర్ కొడుకు సోమనాథ్ శంకర్‌దేశ్‌పాండే బాబాగారు నడిచేటప్పుడు, షిర్డి వీధుల్లోని తడి మట్టిమీద బాబాగారి కాలి ముద్రలో మత్స్య మరియు ధనుష్య (ధనుస్సు) ముద్రలు చూసానని చెప్పేవాడు.

భక్తుల అనుభవాలు–పేజి 178 ఇవి గీతలో, ముద్రలోకాదు, చిహ్నాలు కాదు, అవి బాబాగారు ఒక అవతారమని సూచిస్తున్నాయి.

బూఠీని కలియడానికి సోమనాథ్ మరియు ములేశాస్త్రి షిర్డి వచ్చారు. బాబాగారు ఒక అద్భుతమైన లీలను చూపించి అతని జీవితాన్ని మార్చారు.

ములేశాస్త్రి యొక్క ఉదంతం(ఫోటో 18) సాయి సచ్చరిత్ర అధ్యాయము 12లో ఇవ్వబడింది. ప్రలాద్ 1879ప్రాంతంలో జన్మించాడు. అతను, బాగా చదువుకొన్నాడు, సాముద్రిక జ్యోతిష్యంలో మంచి ప్రావీణ్యం సంపాదించాడు. అతను నాసిక్‌కి చెందినవాడు మరియు ఇతని పూర్వీకులకు వాజ్‌పూర్ దగ్గర కొన్ని వేల ఎకరాలు ఇనాముగా ఇవ్వబడ్డాయి(జాగీరు). అది ప్రలాద్‌కి ఏడు తరాల ముందు జరిగింది.

ఇతడు సాంప్రదాయక బ్రాహ్మణుడు మరియు స్నానము తర్వాత మడి పాటించేవాడు. అంటే స్నానము తరువాత పట్టుబట్టలు ధరించి పూజ చేసేవాడు. ఎవరైనా ముట్టుకుంటే తనకు అంటరానితనంగాను, తన పవిత్రతకు భంగము అనితలిచేవాడు. అతను బాబా గారిని కలియటానికి వెళ్ళేటప్పటికి బుట్టి బాబాగారి దర్శనానికి పవిత్రమైన గర్భగుడికి వెళ్ళాడు. అతడు బాబాగారి పాదాలు మరియు అతని అరిపాదాల మీద వున్న ముద్రలు చూసి ఆశ్చర్యపోయాడు/ దిగ్భ్రాంతి చెందాడు.

అతనికి దానిమీద సహజమైన ఆసక్తి పెరిగింది. తనకుతాను సంభాళించుకోలేకపోయాడు. అతని చెయ్యిని చూడడానికి అనుమతి ఇవ్వాలని బాబాతో అన్నాడు. అతనిని కూర్చోమని బాబా అన్నారు. 12వ అధ్యాయంలో బాబాగారి చేతిలో ధ్వజ, వజ్ర మరియు అంకుశం ముద్రలు వారి చేతిలో కనపడ్డాయి. బాబాగారి చరణాలు చూసి ఆశ్చర్యపోయాడు. బాబాగారు అతనిని కూర్చోమని చెప్పి నాలుగు అరటిపళ్ళు ముందుకు చాచిన చేతిలో పెట్టారు.

తన సహజమైన హాస్య ధోరణిలో, ఒక భక్తుని కాషాయ రంగు పట్టుకురమ్మన్నారు. దానితో కాషాయ వస్త్రాలు ధరిస్తానని అన్నారు.

ములేశాస్త్రి గదికి వచ్చి స్నానాదికాలు ముగించి ధ్యానం మరియు ప్రార్థన ముగించి కూర్చున్నారు. ఈలోగా వారి వద్ద నుంచి దక్షిణ తీసుకురమ్మని బూటీని పంపించారు. చలించిపోయి చింతాక్రాంతుడు అయ్యి బాబాగారి దర్శనానికి ద్వారకామాయి వచ్చాడు. అక్కడ బాబాగారి స్థానంలో తన గురువు కూర్చున్నారు.

(సూచిక సాయిసచ్చరిత్ర 12వ అధ్యాయము)

ములేశాస్త్రి వేణుబాయిని పెళ్ళి చేసుకున్నాడు. అతనికి ఒక కూతురు, కొడుకు

వున్నారు. అతను నిరాశతో/ నిస్పృహతోను అక్కడికి ఇక్కడికి తిరగసాగాడు.

ఇతను చాలా డబ్బు కలవాడు. ఎందుకంటే అతని చేత జ్యోతిష్యం చెప్పించు కోవడం ద్వారా, మంచి ముహుర్తాల ద్వారా వ్యాపారము చెయ్యడానికి తేదీలు నిర్ణయించు కోవడానికి, చాలామంది వచ్చి బాగా డబ్బులు ఇచ్చేవారు. అతను చిలుము త్రాగుతూ, ఈ యొక్క ధార్మిక పూజలు, కర్మలు, ఆచారాల పట్ల చాలా ఖచ్చితంగా వుండేవాడు. బాబాగారు అతని జీవితాన్ని పూర్తిగా మార్చివేసే, ఒక పుస్తకం ఇచ్చి అది చేతితో వ్రాసినది, దానిలో మను సూత్రాలు ఉన్నాయి. అందులో కుటుంబ జీవితంలో తనంతట తాను ఎలా ప్రవర్తించాలి అనేది ఉంది. మొదటి పేజీలు పోవడం వలన, ఆ టైటిలు పేరు, రచయిత గురించి తెలియదు. చాలా ఆసక్తికరంగా, ఇది జీవితానికి, దాని విధానము గురించి విపులంగా వ్రాయబడింది. ఒక గృహస్థుడు ఎట్లా వుండాలో అనే నియమావళి ఇందులో వ్రాయబడింది మరియు మనిషి యొక్క వివిధ జీవిత దశలు, అంటే సన్యాసము గురించి వ్రాయబడింది. తరువాత వైజాపూర్ వెళ్ళి ములేశాస్త్రి స్థిరపడ్డారు. అక్కడ ప్రశాంతమైన సంతృప్తికరమైన జీవితము గడిపాడు. ఇప్పుడు కూడా అతడి వంశస్థులు తమ వంశపారంపర్యంగా వస్తున్న జ్యోతిష్యం మరియు భవిష్యత్తు చెబుతున్నారు.

* * *

## లీల: 25
## అద్వేంద్ర సరస్వతి అలియాస్ ఘోలప్ స్వామి లేక బాబాస్వామి

శివరాం భట్ గోలప్ (ఫోటో 19)సంగమనేర్‌లో భార్యతో జీవిస్తున్నాడు. ఆమె ముగ్గురు కొడుకులకు జన్మనిచ్చింది. కాని వారు శిశువులుగానే పోయారు. పుట్టే కొడుకు బ్రతికితే తన ఇష్ట దేవతకు అంకితమిస్తానని మొక్కుకున్నాడు. కాలక్రమేణా ఒక కుర్రవాడు పుట్టాడు. ఆ కుర్రవాడికి రెండేళ్ళు రాగానే, భార్యభర్త కాలినడకన సంగమనేర్ నుంచి త్రయంబకేశ్వర్ వరకు కాలినడకన

వెళ్ళి, ఆ కుర్రవాడికి దుండిరాజ్ అని పేరు పెట్టారు. చిన్నప్పటి నుంచి ఇతడు నెమ్మదిగాను ఒంటరిగాను ఉండేవాడు. తండ్రి కోరిక ప్రకారము పెళ్ళి చేసుకొన్నాడు ఒక కొడుకు పుట్టాడు. వాడి పేరు రామచంద్ర. దుండిరాజ్ ఇక్కడ అక్కడ తిరుగుతూ సంసారానికి దూరంగా వుండేవాడు. కాని వీరి భార్య బాధ్యత గల ఆవిడ. ఆమె తన కొడుకు రామచంద్రుని చదివించి నాధు అప్పు దగ్గర వదిలి పెట్టింది. నాధు అప్ప, హస్తసాముద్రికము, హిందూ ధర్మ శాస్త్రాలలోను జ్యోతిష్యంలోను నిష్ణాతుడు. వీరి శిష్యరికంలో రామచంద్ర వీటిలో మంచి పట్టు సాధించాడు. వీరి ప్రావీణ్యం వలన, చాలామంది పెద్దవారు, వ్యాపారస్థులు వీరిని సంప్రదించేవారు. అందువలన వారికి మంచి పేరుప్రఖ్యాతలు వచ్చి, వీరి వద్దకు చాలా పెద్దవారు తమ కష్టాలు చెప్పుకోడానికి వచ్చేవారు.

తండ్రి దుండిరాజ్ ఒకసారి రోడ్డు మీద రామచంద్ర తన శిష్యులతోను, విద్యార్థులతోను వెళ్ళడం చూసి తన కొడుకు పేరు, ప్రఖ్యాతి, ధనము మీద గల వ్యామోహము గుర్తించాడు. అతనిని ప్రక్కకు పిలిచి ఉపదేశము ఇచ్చాడు. తన తండ్రి అతనికి ప్రథమ గురువు అయ్యాడు. నెమ్మదిగా రామచంద్రకి బాహ్య ప్రపంచ ఆకర్షణల మీద, ఆస్థి, పేరు ప్రఖ్యాతలు మీద విముఖత కలిగింది.

త్రయంబకేశ్వర్ గుడిలో మహారుద్రపూజ మరియు సూర్యపూజ, సంధ్య, మరియు అగ్ని సేవ చేసేవాడు. తన బ్రాహ్మణ వృత్తిని నిర్వహిస్తూ, జ్యోతిష్యం మరియు హస్త సాముద్రికము ఆచరణ మొదలుపెట్టాడు.

అతను చాలా మత గ్రంథాలు రాసాడు. తనతండ్రి కోరిక మేరకు పెళ్ళి చేసుకున్నారు. ఇద్దరు కొడుకులు ఒక కూతరు కలిగారు. అతని భార్య కొంతకాలము తర్వాత చనిపోయింది. అతడు అగ్నిసేవ చెయ్యడం మొదలుపెట్టాడు. రెండు వివాహాలు చేసుకున్నాడు. ఇద్దరు భార్యలు చనిపోవడం వలన అగ్నిసేవ వదిలిపెట్టి సన్యాసము తీసుకున్నాడు. ఇప్పుడు అతను అద్వైంద్ర సరస్వతి అలియాస్ గోలప్‌స్వామి లేక బాబాస్వామి పేరుతో పిలవబడ్డాడు.

సన్యాసముతోపాటు ఒక సాక్షాత్కారము ఇచ్చే మహాపురుషుడు అయిన గురువు గురించి వెదకసాగాడు. నాసిక్‌లో ఉంటూ చాలామంది సాధు సన్యాసులను

కలుసుకున్నాడు. కాని ఎవరు అతనికి నచ్చలేదు. ఒకసారి ఉ॥3:30కి లేచి గోదావరి ఒడ్డున పూజాది కార్యక్రమాలు, కర్మలు పూర్తి చేసుకున్నాడు. మరియు సాధన పూర్తి చేసుకొన్నాక, ఒక సత్పురుషుని చూసి విద్యుత్‌ఘాతము తగిలినట్టు అనిపించసాగింది. అపురూపమైన దివ్యమైన, ఆకట్టుకునే శరీర సౌష్టవము, అయాస్కాంత శక్తిలాంటి దేహ ధారుడ్యము, మరియు వారి కళ్ళు సంపూర్ణమైన పరిపూర్ణత్వాన్ని సూచిస్తున్నాయి. గోలప్ ఒకసారి వెళ్ళి వారి పాదాల మీద పడ్డాడు. నీకు ఈ యొక్క కర్మ ఫలాలను ఇవ్వడానికి నేను అకల్‌కోట నుంచి వచ్చానని ఆ సత్పురుషుడు అన్నారు. గోలవ్‌కి, ఈ యొక్క అవతార పురుషుడు, తన గురువు అని తెలుసుకున్నాడు. మరల గోలప్, నాకు ఆశ్రయము కల్పించడానికి వారిని మీరు అకల్‌కోట నుంచి వచ్చారని అన్నాడు. చూడగానే గోలప్‌నాథ్ మనస్సు ప్రశాంతత మరియు శాంతితో నిండిపోయి, అతని ప్రశ్నలకు సమాధానము దొరికింది. మరియు అతని ప్రేమకు కృతజ్ఞతతో నిండిపోయాడు. ఆసత్పురుషుని తన ఆశ్రమానికి ఆహ్వానించాలనుకున్నాడు కాని వారు అదృశ్యమైపోయారు.

ఈ యొక్క అద్భుతాన్ని నెమరువేసుకుంటూ ఆశ్రమానికి తిరిగి వచ్చాడు. దీని తర్వాత ఒంటరిగా సమయము గడపసాగాడు. కాని అతనిలో అకల్‌కోట వెళ్ళి గురువుని కలవాలనే కోరిక పెరిగి పెద్దది అవసాగింది. వెంటనే ప్రయాణము సాగించాడు. అక్కడ ఒక తోటలో మంచము మీద పడుకొని వున్న స్వామిసద్గురును చూసాడు. వెంటనే గురువు గారి పాదాల మీద సాష్టాంగపడగా "గురువుగారు నువ్వు నాసిక్ నుంచి ఎప్పుడు వచ్చావు? అని అడిగారు. దీనిని బట్టి వారు తనని శిష్యుడిగా అంగీకరించారని తెలుసుకొని నోటి మాటరాలేదు. గోలప్ కొంతకాలము అక్కల్ కోటలో గడిపి, ఆధ్యాత్మికంగా ఎలా తొందరగా ఎదిగాడు. నాసిక్‌కి తిరిగి వస్తూ స్వామి సమర్థ పాదుకలు తెచ్చుకున్నాడు. వాటిని పూజిస్తూ స్వామి సమర్థ సేవ చేసేవాడు. 1809 శకము (1887) ఆషాడము 13న అతను సమాధి పొందాడు. పాదుకలతో సహ/ అతని సమాధి నాసిక్‌లో వుంది (ఫోటో 20)

* * *

# లీల: 26

## గోపాలరావు ముకుందరావు బుట్టి

అశ్విని నెలలో ప్రపంచ నలుమూలల నుంచి, భక్తులు దసరా మరియు బాబా సమాధి ఉత్సవాలు, విజయదశమినాడు ఘనంగా జరుపుకుంటున్న సమయంలో గోపాలరావు ముకుందరావు బుట్టి గురించి వ్రాయడం(ఫోటో81) సమంజసంగా వుంటుంది. సమాధి మందిరము ప్రక్క నుంచి వెళ్ళినప్పుడల్లా సమాధి మందిరము కట్టినందుకు బుట్టికి నేను వినయంతో కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను.కాని దురుదృష్టవసాత్తు ఈ భక్తుడి గురించి చాలా తక్కువగా వ్రాయబడింది.

వీరు పూర్వీకులు నాగపూర్‌లోని బర్డిలో నివసించేవారు. వీరి ఇంటి పేరు గర్జాలె. వీరి తాతగారు తెలివైన వారు సూక్ష్మగ్రాహి, కాని దయగల వ్యాపారస్థుడు, వీరు బోస్లే రాచ కుటుంబం వద్ద పనిచేసేవారు. రఘజిరాజె బోస్లే చనిపోయిన తరువాత బ్రిటీషు ప్రభుత్వం వారు వీరి యొక్క రాజ్యాన్ని స్వాధీనపరుచుకుని వీరిని నిరాశ్రయులు చేసారు. అప్పుడు గుర్రాలు, ఏనుగులు, మణిమణిక్యాలు వజ్రాలు, చాలా సంపద, ఎద్దులు అన్ని కూడా తక్కువ ధరకు వేలం వెయ్యిబడ్డాయి. సదాశివ, చాలా సంపద, బంగారము, మణిమాణిక్యాలు తీసుకొని, తన సంపదని ఇంకా పెంచాడు. అందువల్ల బూటీ అనగా అనగా ఇంగ్లీషులో లూటీ అనే పేరు స్థిరపడింది.

వీరియొక్క కుటుంబ వ్యాపారము అప్పులు ఇవ్వడము, బ్యాంకు వ్యాపారాలు చెయ్యడమే. వారు గొప్ప స్థితిమంతులైనను, వ్యాపార మనస్సుతో వున్నను, చాలా దాతృత్వం కలవారు. వారు ధనవంతులు మరియు బీదవారితో సత్సంబంధాలు కలిగి వుండేవారు. బూటీ నాన్నగారు ఆధ్యాత్మికత మరియు దైవభక్తి కలవాడు. వారి ఇష్టదైవము కృష్ణుడు మరియు అన్ని పండుగలు, చాలా గొప్పగా ఉత్సాహంగానే చేసేవారు. శేద్‌గావ్‌లో వుండే గజానాన్‌ను మహారాజ్ వీరి గురువు మరియు తరచు వీరి ఇంటికి వచ్చేవారు.

వీరు శాండిల్య గోత్రమునకు చెందిన చరక్ బ్రాహ్మణులు. చరక్ పురాణంలో వీరి యొక్క వంశవృక్షము గురించి బాబాగా వివరించబడింది. వీరి యొక్క ధార్మిక మరియు సామాజిక కార్యక్రమాల గురించి ఇవ్వబడింది. వీరు చాలా ధర్మశాలలు, గోశాలలు, వైద్యశాలలు, పాఠశాలలు మరియు కవులు, పండితులు, రచయితలకు చాలా ఆర్థిక సహాయము చేసేవారు.

నాగపూర్‌లోని సీతా బర్దిలో 1873లో బూటీ జన్మించారు, మరియు ముగ్గురు అన్నదమ్ముల్లో ఇతను చిన్నవాడు. వీరికి తనతండ్రి యొక్క ప్రభావము వుంది. 15లేక 16ఏళ్ళ చిన్న వయస్సులోనే స్కూలు నుంచి రాగానే కాళ్ళు, చేతులు కడుక్కొని, గజానన్ మహరాజ్ దర్శనం చేసుకునేవాడు. గోపాలరావు చాలా సంస్కారము కలవాడు. బాగా చదువుకున్నవాడు. (మాంచెస్టర్ యు.కెలో కొంతకాలము చదువుకున్నాడు/ సాహిత్యము, పద్యాలు చదవడం అంటే చాలా ఇష్టము మరియు సాధువులను కలియడం అంటే ఇష్టం.

కండవ్వాల్కర్ కుటుంబానికి చెందిన, చదువుకున్న మంచి సంస్కారము గల అమ్మాయిని పెళ్ళి చేసుకున్నాడు. వారికి ముగ్గురు కొడుకులు. గోపాలరావు మరియు అతని భార్య వారి వంతు దాతృత్వ గుణము కొనసాగించారు.

బూటీ, చరిత్రకారుడైన నీలకంఠ యస్.హాడెకడమ్‌కి సహాయము చేసి, అతడు భారత చరిత్ర మీద వ్రాసిన పుస్తకాలను మరియు శ్రీకృష్ణ లీలా అమృతము మీద వారు వ్రాసిన వ్యాఖ్యలు కూడా ప్రచురించారు. నారాయణ వామన తిలక్ అనే కవిని వారి ఇంటికి ఆహ్వానించి, ఆభవంతిలో ఒక గది ఇచ్చి తన యొక్క రచనలు భంగము లేకుండా ప్రశాంతంగా రాయడానికి అవకాశము కల్పించారు. శకరామ్. బి.ధుమాల్ బూటీని 1908వ ప్రాంతంలో షిర్డి తీసుకువెళ్ళాడు. బాబాగారి యొక్క దైవికమైన స్వరూపాన్ని చూసి బూటీ చాలా ఆనందపడ్డాడు. మరియు ఇది ఇతని జీవితాన్ని మార్చి వేసింది. ఇతడు షిర్డి చాలా సార్లు, మరియు కుటుంబంతోను షిర్డి వెళ్ళాడు. అక్కడ రెండు వాడాలు మాత్రమే వుండడంతో తన కుటుంబము ఉండటానికి (ఒక చిన్న వాడా కట్టాలని అనుకొన్నాడు. ఇతను కట్టిన వాడాను బాబాగారు ముద్దుగా దగ్గి వాడా అని పలిచేవారు. అదే ఇప్పటి

సమాధి మందిరము. (సాయి సచ్చరిత్ర)–39వ అధ్యాయంలో వివరాలు ఇవ్వబడ్డాయి).

సాయి సచ్చరిత్రలో బూటీకి సంబంధించి అనేక లీలలు ఇవ్వబడ్డాయి. అన్నీరాస్తే ఒక చిన్న పుస్తకం అవుతుంది. విద్యావంతుడు మరియు ధనికుడైన గోపాలరావు బాబా ముందు చాలా వినయంగా, నమ్రతగా వుండేవాడు. బాబాగారి పాదాల వైపు చూస్తూ నిశ్శబ్ధంగా వుండేవాడు.

ఒకసారి జ్యోతిష్కుడు ఒకడు బాబాగారి దర్శనానికి వెళ్ళాడు. జ్యోతిష్కునికి సంబంధించిన పుస్తకాన్ని బాబాకు ఇచ్చాడు. అది తిరిగి తనకు ఇస్తాడని ఆశించాడు. కాని ఆ పుస్తకం బాబాగారు బూటికి ఇచ్చారు. బూటికి జ్యోతిష్యం గురించి తెలియకపోయినా బాబాగారు ఇచ్చినందువల్ల చదవసాగాడు. కొద్దికాలంలోనే జ్యోతిష్యంలో ప్రావీణ్యత సంపాదించాడు. అనేకమంది భక్తులు వీరి వద్దకు వచ్చే వారు. ఎందుకంటే జరగబోయేవి చెప్పినవి జరిగాయి.

45 ఏళ్ళ పిన్న వయస్సులోనే 1927లో చిన్న అస్వస్థతతో సమాధి చెందాడు. ఆ జబ్బు శరీరానికి పాకి సర్వనాశనం చెయ్యగా దానిని భరించలేకపోయాడు. మరణానికి రెండు రోజుల ముందు కొద్దిగా స్వస్థత చేకూరింది. వెంటనే తనకు బాగా విశ్వాసమున్న శ్యామాని పిలిచాడు. బాబాగారు ఇతనితో, మాధవరావుని నీ దగ్గర వుంచుకో. అతను వుంటే నేను వున్నట్లే అని అన్నారు. గోపాలరావు శ్యామాని చూసి ఆనందపడి, నన్ను బాబాగారు తొందరలోనే తీసుకొనిపోతున్నారు. నీ గురించి నాకు బాగా తెలుసు. నీవు దగ్గరుంటే బాబాగారు వున్నట్లే అని అన్నాడు. తన తలను శ్యామా పాదాలకు ఆనించాడు. కళ్ళవెంట ఆనందభాష్పాలు రాలగా తన తనువు చాలించాడు. బూటీ జీవితం నుంచి చాలా విలువైన పాఠాలు నేర్చుకోవచ్చును. ఇప్పటికీ నాకు సందేహము ఏమిటంటే ఆ భవంతి మీద బూటీ వాడ అని కాని, బూటీ హవేలి అని కాని, తను షిర్డి సంస్థాన్‌కి దానంగా ఇచ్చాననే ఫలకాలు ఎక్కడా పెట్టలేదు. 1917లో బూటీ కొన్ని లక్షలు ఖర్చు పెట్టి తన ఇల్లు లేక సమాధి మందిరము కట్టి చాలా ప్రశాంతంగా బాబా మందిరానికి ఇచ్చివేసాడు.

సమాధిమందిరము ముందు షిర్డిసాయి సంస్థాన్ వారు ఈ విధంగా వ్రాసారు.

"శ్రీసాయిబాబాచే అదనాన  కైలాస్ వాసి శ్రీమంత్ గోపాలరావు ముకుందరావు బుట్టి రా నాగపూర్ యానిహవాడ స్వీకర్చానిసన్ 1917 తే 1918మధ్య బంద్లె. విజయదశమి శఖ 1840 మంగళవార్యా దివిసీ అపర్ణవ్యాపిని ఏకాదశి శ్రీ9 దినక్ 15 అక్టోబర్ ఇసిసన్ తారీఖ్ 9 మోహరమ్దేహ్ హెగ్రిసన్ 1825 దోపారీ లీన్ వజ్నాచ సోమరస్ శ్రీసాయిబాబానే ద్వారకామాయి యేతూన్ దేహ్ తేవెల. తేతూన్తో సమర రంభపూర్వక్ అనూన్ త్యాంచె ఇచ్చె అనుసార్ యా వాడత్ లేవెన ఆల.

ఆ శిలా ఫలకము మీద ఇలా వుంది.

బాబాగారి ఆదేశము ప్రకారము నాగపూర్ నివాసి స్వర్గీయ శ్రీమంత్ గోపాలరావు ముకుందరావు బుట్టి, ఈ వాడాను 1917-1918 మధ్య ప్రాంతంలో తన సొంత డబ్బుతో నిర్మించారు. విజయదశమిరోజున శక 1840, మంగళవారము ఏకాదశి రోజున 15, అక్టోబరు (హిందూ కాలెండరు ప్రకారము) మరియు మొహరము  ఆ రోజు హెగ్రీ సన్ 9న తారీఖు (ముస్లిము క్యాలెండర్ ప్రకారము) ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ సాయిబాబా తన శరీరాన్ని ద్వారకామాయిలో విసర్జించారు. అక్కడి నుంచి పూజలతోను, వారి కోరిక ప్రకారము, వారి శరీరము ఇక్కడ ఉంచబడినది.

శ్రీ సాయిబాబాచే 34వ వాయ పుణ్య తిథిచా ఉత్సవ్ ప్రసంగి ఇజ్ 1952 సంస్థాన్ వాస్థపక్ సమితి తరఫ్ శ్రీసంత్ పార్ణికర్ మహరాజ్ యాంచేహేస్తే యామందిర్ అవరె సువర్ణ కళశ్ బస్వాయన్ ఆత్ ఆలా వ 36వ వ్యా పుణ్యహ్యతిథి ఉత్సవ్ ప్రసంగి సమేర్ (1854) శ్రీసాయి బాబాచా సంగమరేర్ పూర్ణ కృతుమూర్తి చివిధి పూర్వక్ స్థాపన్ సనస్ద వాస్దపాపకక్ సనేతి తర్ఫాల్ ఆలె.

ఆ శిలాఫలకంలో శ్రీసాయిబాబా 34వ పుణ్య తిథి ఉత్సవము 1952, మేనేజింగ్ ట్రస్టీ, శ్రీసంత్ పార్మేకర్ మహరాజ్ (ఫోటో 11) సువర్ణ కలశాన్ని మందిరము పైన స్థాపించారు. 34వ పుణ్యతిథి ఉత్సవము 1954 బాబాగారి

పాలరాతి విగ్రహము అన్ని రకాల పూజలలోను. వేదమంత్రాలతోను ప్రతిష్ఠించబడినది మరియు దాని యొక్క విధిని స్థాపన్ సంస్థ వాస్తపక్ సమాధి వారిచే నిర్వహించబడినది.

* * *

## లీల: 27

## ఇటుక

బాబాగారు ద్వారకామాయి వచ్చినప్పటి నుంచి వారి వద్ద ఇటుక వుండేది. మరియు అది వారితో ఎల్లప్పుడు సహచరుడిలాగ వుండేది. చాలా ప్రేమతో మరియు జాగురకతతో బాబాగారు దానిని చూసుకొనేవారు. అది ప్రాణములేని వస్తువైనా బాబాగారు దానిని దాని జీవిత కాలపు నేస్తము అని అనేవారు. బాబాగారు తన సహజ ధోరణిలో 'ఆమె' అని సంభోదించేవారు. అది మట్టి ఇటుక అయినా చాలా గట్టిగా ధృడంగా ఉండేది. ఒక అడుగు పొడుగు, 9 అంగుళాల వెడల్పు, 3 అంగుళాల లోతు ఉండేది. తను ఏకాంతంగా ఉన్నప్పుడు చెయ్యి దాని మీద ఆన్చేవారు. పడుకొనేటప్పుడు తలగడ లాగ ఉపయోగించేవారు.

మంగళస్నానముతో మహల్సాపతి మరియు కాశీరామ్ షింపే దానికి పూజలు చేసేవారు. తర్వాత జాగ్రత్తగా ధుని ఎదురుగా ఉన్న స్థంభము ముందు పెట్టి ఎండ బెట్టేవారు. రాత్రిపూట పరిశుభ్రమైన గుడ్డలు కట్టి, బాబాగారి తలగడ కోసము ఇచ్చేవారు. మహల్సాపతి, కాశీరామ్‌లు బాబాగారితో ఎప్పుడు ఉన్నా ఆ ఇటుక గురించి అడగాలని తట్టలేదు.

ద్వారకామాయిని ఊడ్చి పరిశుభ్రంగా ఉంచే మధుఫస్లే ఆ ఇటుకను చాలా జాగ్రత్తగా చూసుకొనేవాడు. రోజు దానిని కడిగి ధుని ముందు వుంచి ఎండబెట్టేవాడు. తరువాత పరిశుభ్రమైన గుడ్డలో చుట్టి, అలమరాలో పెట్టేవాడు. ఇందులో బాబాగారి బట్టలు ఉండేవి. క్రింద సిమెంటు ఫ్లాట్‌ఫారము ఉండడం వల్ల ఇటుక భద్రంగా ఉండేది. తన జీవితము కంటే బాబాగారు దానిని అమితంగా ప్రేమించేవారు. ఎప్పుడు కూడా మర్చిపోలేదు. చాలా గంటలు దానితో

గడిపేవారు. తనను తాను మరిచి పోయేవారు. పరిసరాలు కూడా మరిచిపోయేవారు.

ఒకసారి బయటకు వెళ్ళినప్పుడు ఒక కొత్త సేవకుడు ద్వారకామాయి శుభ్ర పరుస్తుండగా, ప్రమాదవశాత్తు ఆ ఇటుక క్రిందపడిపోయి రెండు ముక్కలైంది. జరిగే పరిణామాలకు భయపడి ఆ వ్యక్తి రెండు ఇటుక ముక్కలు ఒక దగ్గరిగా చేర్చి, ధుని ముందు పెట్టి వెళ్ళిపోయాడు. బాబాగారు తిరిగిరాగానే మహల్సాపతిని ఇటుక గురించి అడిగారు. మహల్సాపతి ఇటుకను చేతిలోకి తీసుకోగానే ఒక ముక్క క్రిందపడిపోయింది.

ఇదిచూడగానే బాబాగారు విషాదంలోపడి, ఒక సాధారణ మనిషివలె ఏడవసాగారు. ఇది ఇటుక కాదు నా అదృష్టం బద్దలు అయ్యింది అని అన్నారు. నాతో ఎల్లప్పుడు ఉండే సహజీవి అది నన్ను విడిచి వెళ్ళిపోయింది. నేను కూడా విడిచే సమయం వచ్చింది అని అన్నారు. నేను దానిని బంగారు తీగతో కడతానని మహల్సాపతి ఓదార్పుగా బాబాతో అన్నాడు.

ఓ భగత్, ఈ ఇటుక చాలా విలువైనది, ఎన్ని బంగారు ఇటుకలు అయినా దీనికి సాటిరావు అని అన్నారు. నా సహచర జీవి పగిలిపోయింది అందువలన నేను ఇక్కడ ఉండలేను అని అన్నారు. తర్వాత బాబాగారి ఆరోగ్యము క్షీణించి, 5వ రోజున మహాసమాధి చెందారు. సాయి సచ్చరిత్ర 44వ అధ్యాయంలో దీని గురించి ఇవ్వబడింది. పండరీపురంలోని విఠలుడు ఇటుక మీద నిలబడగా ఇక్కడ పరబ్రహ్మ స్వరూపుడైన సాయినాథుడు ఈ ఇటుకను తలగడగా ఉపయోగించుకొన్నారు.

ఆ ఇటుక యొక్క విశిష్ఠత ఏమిటని నేను చాలాసార్లు ఆలోచించాను. ఇటుక మీద నుంచున్న విఠల్ దేవుడికి, బాబాగారి వద్దనున్న ఇటుకకు చాలా సారూప్యాలు ఇవ్వబడ్డాయి. ఆ ఇటుక విశిష్ఠత ఏమిటంటే, అది ఇసుక మరియు మట్టి మిశ్రమంతో చేయబడింది. దానికి ఒక రూపము ఇచ్చి తేమలేకుండా ఎండ బెట్టపడింది.

ఇది మనిషి శరీరంతో చిహ్నంగా పోల్చబడింది. అది పగిలిపోవడం

అంటే మరణంతో సమానము. అది ఒక ఇటుక బట్టీలో కాల్చబడుతుంది. అందువల్ల గట్టితనం వస్తుంది. అయినా అది పగిలిపోతుంది. ఈ కాల్చబడడం అనేది మనిషిని అరిషడ్వర్గాలతో కలిపి ఒక వల వలె కప్పబడి వుంది. విఠల్ దేవుడు ఆ ఇటుక అనే అరిషడ్వర్గాల మీద నుంచున్నారు. అది ఒక ముద్ర వేసారు. బాబాగారు ఆ ఇటుకను తలక్రింద పెట్టుకోవడం ద్వారా ఒక విధమైన దివ్యశక్తిని పంపి, ఆ అరిషడ్వార్గాలను ప్రపంచ వ్యామోహాల నుంచి తనవైపు తిప్పుకునేవారు. ఒక ఉదాహరణ ఏమిటంటే కామము అంటే ప్రేమ మీద వ్యామోహము మరియు కోరికలు, బాబావైపు మళ్ళింపవచ్చు. ఈ యొక్క ఉ ద్వేగంతో కూడిన ప్రేమను బాబావైపు భక్తులు మళ్ళించేవారు. ఎలాగంటే గోపికలు, కృష్ణుడిని ప్రేమించినట్లు. రేగే చెప్పినట్లు ప్రేమ ద్వారానే భగవంతుడిని చేరుకోవచ్చును. సద్గురువును అత్యంత ప్రేమతోను, విశ్వాసంతోను, అధికంగాను మీరు ఉద్వేగంతో వారిని ప్రేమించాలి. మీ హృదయం మరియు ఆత్మతోను వారిని పూజించాలి. అంటే అంకితమైన భక్తి, ప్రేమ ఉండాలి.

1918లో బాబా మహాసమాధి చెందిన తరువాత వారి కోరిక ప్రకారము వారి పార్థివ శరీరము బూటీవాడలో సమాధి చెయ్యబడినది.

మధుఫస్లే, ఈ పగిలిన ఇటుకను, బాబాగారి తలక్రింద పెట్టాడు. ఈ విషయాన్ని మధు ఫస్లే, శ్యామా మరియు తాత్యాకొతె పాటిల్, డా॥గవాంకర్‌కి చెప్పారు. ఈ విధంగా ఆ అదృష్టవంతురాలైన ఇటుకకు సముచిత స్థానము దొరికింది.

* * *

# లీల: 28

## అ రెమాజ సవా రూపియా॥

సిర్వాల్ అనే చిన్న పట్టణము పూనె మరియు సతార మధ్య వుంది. అక్కడ నారాయణ స్వామీజి అనే సత్పురుషుడు 400 సంవత్సరాల క్రితము వుండేవారు. రామ మందిరము ప్రక్కనే వీరి సమాధి వుంది, అలాగే వీరి సమాధి ప్రక్కన బాజ బువ సమాధి ఉంది.

ఇక్కడ కథ ఏమిటంటే ఎవరైనా సమాధి వద్ద శ్రద్ధగా పూజలు చేసి అమిత విశ్వాసంతో 'భాజిడోలె' అంటే ఈ సమాధి కదులుతుందని నమ్మిక. ఇది విని మాధవరావు పేష్వా షిర్వాల్ వెళ్ళాడు. అతడు పూజలు చేసిన తరువాత అమిత భక్తి విశ్వాసములతో భాజిడోలె అని పిలవగా ఆ సమాధి ఊగసాగింది. కొన్ని సంవత్సరాల క్రితము చాంగ్‌దేవ్ మహరాజ్ సింహము మీద స్వారీ చేస్తూ విష సర్పాన్ని కొరడాగా ఉపయోగించి, జ్ఞానేశ్వర మహరాజ్‌ని చూడడానికి వెళ్ళాడు. జ్ఞానేశ్వర్ మహరాజ్ ధ్యానంలో వుండి, చాంగ్‌దేవ్ మహరాజ్ తనని పలకరించడానికి వచ్చాడని తెలిసి తను కూర్చున్న గోడని మహరాజ్‌ని కలవడానికి ముందుకు కదలమని ఆదేశించాడు. ఆ గోడ నిజంగా కదిలింది.

కొన్ని సంవత్సరాల తరువాత పరబ్రహ్మమూర్తి బాబాగారు షీలాదిలో జన్మించారు. వారు పాడుబడిన మసీదులో వుండి తమ భక్తుల యోగక్షేమాలను చూసేవారు. ఒకరోజు మసీదులో శ్యామాతో బాబా ఇలా అన్నారు. మాజె సమాధి బోలెలె, మాజె హర్డ్ తర్బాత్‌తునె బోలెతిల్ బార్ కా శ్యామా (దీని అర్థము. నా సమాధి పలుకుతుంది. ఈ సమాధి నుండియే నా శరీరం భక్తులతో మాట్లాడుతుంది)

ఆ విధంగా బాబాగారి అంకిత భక్తులకు చాలా అద్భుతమన అనుభవాలు జరిగాయి. అందులో కొన్ని

1932 సం॥లో శ్రీరామనవమి ఉత్సవాలకు బాబాసాహెబ్ తర్కడ్ హాజరు అయ్యాడు. భక్తి ప్రేమలతో అంకితమైన స్నానాంతరము, అంకితమైన భక్తి భావములు, ప్రేమతో ద్వారకామాయి వెళ్ళాడు.

బాబాగారి ఫోటోకు దణ్ణము పెట్టి కర్పూరము, అగరుబత్తి, దక్షిణతో పూజ మొదలుపెట్టాడు. సాష్టాంగ నమస్కారము తరువాత ధుని నుండి ఊదీ తీసుకొని పెట్టుకున్నాడు. బాబాగారి అనుమతి తీసుకొని సమాధి మందిరానికి వెళ్ళాడు. అక్కడ దక్షిణ సమర్పించి సమాధిని కూడా ప్రార్థించాడు. శ్రీరామనవమి అయిపోయింది కాబట్టి ముంబాయి వెళ్ళాలని తలచాడు.

సరిగ్గా 11గంటలకు బస్సు గురించి వెళ్ళాడు. అందులో బొంబాయి వెళ్ళే యాత్రికులకు 3సీట్లు ఖాళీగా వుంటాయి. కాని ఆ రోజు అన్ని బస్సులు ఊపిరి సలపనంతగా కిక్కిరిసిపోయి వున్నాయి. అందువలన దీక్షిత్‌వాడాకు వచ్చేసాడు. అక్కడ అతని మనస్సు అంతా ఆందోళనగా వుంది. ఈ నా పూజలో ఏదో తప్పు జరిగింది అందువలన ఇలా జరిగింది అనుకున్నాడు. రాత్రి గడిచేకొలది ఆందోళన ఎక్కువ అయ్యి విరామం లేకుండా అనిశ్చతలో వున్నాడు.

మరుచటి రోజు ద్వారకామాయి వెళ్ళి బాబాగారి ఫోటో దర్శనం చేసుకున్నాడు. ఫోటోలో బాబాగారి ఉగ్రరూపము చూసి ఆశ్చర్యపోయాడు. దిగ్భ్రాంతి చెంది నోటమాట రాలేదు. తను ఎక్కడో తప్పు చేసానని అనుకున్నాడు. కాని ఎక్కడ? వెంటనే సమాధి మందిరముకి వెళ్ళి బాబా పాదుకలపై తలవుంచాడు. అప్పుడు బాబా మాటలు "అరె మాజ సవరుపియా"! వెంటనే అతనికి తన కోడలితో బొంబాయిలో అన్న మాటలు గుర్తుకు వచ్చాయి. ఆమె ఇతనికి 1-25దక్షిణ ఇచ్చి సమాధి మందిరములోని హుండీలో వేయమంది. అప్పుడు కోడలితో, ఈ డబ్బులు హుండీలో వేస్తే సంస్థాన్ వాళ్ళకి జనరల్ హుండీలోకి వెళ్ళిపోతాయి. కాని అది డోనేషన్ కౌంటర్‌లో ఇస్తే, నీ పేరు సాయిలీల మ్యాగజైన్‌లో వస్తుంది అని అన్నాడు. పేరు మీద నాకు వ్యామోహము లేదు. ఈ డబ్బును నేను ప్రేమతోను, భక్తితోను ఇస్తున్నాని చెప్పింది. అప్పుడు బాబా సాహెబ్ వినయంగా డబ్బును హుండీలో వేసాడు.

(సూచిక : డా॥డా కె-బి.గవాంకర్ వ్రాసిన షిరిడి పుస్తకంలోనిది. ఇది షిర్డి సాయిబాబా సంస్థాన్‌వారు ప్రచురించారు.)

బాలాజీ పిళ్ళైకి గురవ్‌కి కూడా ఇటువంటి అద్భుతమైన అనుభవము

జరిగింది. వారు సమాధి మందిరంలోని గ్యాలరీలో పేకాట ఆడుతుండగా ఒక వీణ శబ్ధము వినపడింది. వారు చుట్టు చూసారు కాని ఏమీ కనబడలేదు. వాళ్ళు క్రిందకి వెళ్ళి చూడగా సమాధి మీద వున్న దోమ తెర నుండి ఈ యొక్క వీణానాదము వస్తుంది. సమాధి నుంచి చాలా మధురమైన దేవలోక సంబంధమైన, శ్రావ్యమైన వీణా నాదము సమాధి నుంచి విన్నారు. పది నిమిషాలు ఆ యొక్క సంగీతము వచ్చింది.

ఇంకొక సందర్భంలో శ్రీరామనవమి నాడు సమాధి నుంచి నీళ్ళు వస్తున్నాయి. వారు సమాధిని పరిశీలించగా అంతా బాగానే వుంది. ఆ నీరు సన్నని దారగా సమాధి మీద ప్రవహిస్తుంది. ఆ నీరుని పట్టుకుని తీర్థంగా వాడారు. ఇలాగ ఒక నెల వచ్చి తర్వాత ఆగిపోయింది.

* * *

## లీల: 29
## బాలక్రిష్ణ కేశవ్ వైద్య అలియాస్ దాదా మహరాజ్ పట్‌గ్వాంకర్

ఇతడు రత్నగిరి జిల్లాలోని రాజపూర్ దగ్గర ఒక చిన్న గ్రామము పాట్‌గావ్‌కి చెందినవారు.

జలంధర్ సాంప్రదాయానికి చెందిన నవనాథ్‌ని అనుసరిస్తారు. (శ్రీజలంధర్ సాంప్రదాయ) ఆధ్యాత్మికంగా చాలా ఉన్నతి సాధించి, దయ మరియు ప్రేమపాత్రుడిగా ఆ ప్రాంతంలో వీరికి మంచి పేరుంది.

చాలామంది పేద మరియు అణగదొక్కబడిన వారికి వీరు సహాయము చేసి భక్తి మార్గంలో పెట్టేవారు. బాబాగారు, వీరు సమకాలీనులైనను ఎప్పుడు కలుసుకోలేదు. ఒకరికి ఒకరు తెలుసును మరియు టెలిపతి ద్వారా సంభాషించుకునేవారు.

బొంబాయిలో ఒక గృహస్థుకి చెడు ఆత్మ ఆవహించింది అతనిని చాలా వెర్రివాడుగా చేసింది. పిచ్చివాడిగా చేసింది. దీనివలన తన బంధువులకు హాని

తల పెట్టేవాడు. వారి కుటుంబం చాలారకాలుగా చికిత్స చేసిందికాని ప్రయత్నం ఫలించలేదు. ఇతని పిచ్చి రోజురోజుకి ముదిరిపోవడంతో అతనిని కుర్చీకి తాడుతో కట్టివేసారు. ఆ పరిస్థితుల్లో అతనిని షిర్డికి తీసుకువచ్చారు.

ఇది చూసి బాబా, ఇతన్ని చాలా బలవంతమైన దెయ్యము ఆవహించబడి వుంది, ఇతనికి చికిత్స నేను ఇవ్వలేను, పాట్‌గావ్‌లో వున్న బా వద్దకు తీసుకు వెళ్ళి నేను పంపించానని చెప్పండి అని అన్నారు. బాబాగారి సలహా ప్రకారము అతనిని పాటగావ్ తీసుకు వెళ్ళారు. అక్కడికి చేరడానికి 15 రోజులు పట్టింది. వాళు ్ళ వచ్చే రోజున దాదామహరాజు, బాబాగారు పంపిస్తున్న హింసాత్మకమైన పిచ్చి వ్యక్తి వస్తున్నాడు అని అక్కడ వున్న భక్తులతో అన్నారు. అంతకముందు దాదాను వారు చూడలేదు. పైపెచ్చు అతను సన్యాసులు వేసుకునే కాషాయరంగు వస్త్రాలలో లేకపోవడం వలన వారిని గుర్తు పట్టలేకపోయారు. కాని పిచ్చితో జబ్బుపడిన వ్యక్తి వారిని గుర్తించి వారి పాదాలకు నమస్కరించాడు.

దాదా ఆ వ్యక్తిని 8 రోజులు తనవద్ద నుంచి అతని వద్ద వున్న చెడు ఆత్మని వదిలించి, స్వస్థత చేకూర్చారు. ఆ వ్యక్తి పాట్‌గావ్ నుంచి పవిత్రమైన, ప్రశాంతమైన మనస్సుతో బొంబాయి వెళ్ళాడు.

ఒకసారి కొంతమంది భక్తులు పాట్‌గావ్‌లో దాదా దర్శనానికి వెళ్ళారు. మరల అక్కడ నుంచి వదిలి వెళ్ళినప్పుడు షిర్డి వెళదామనుకొన్నారు. ఇది వినిన వెంటనే దాదామహరాజ్ హృదయం ఆనందంతో నిండిపోయింది. వారికి ఒక జరీపేట ఇచ్చి (బంగారముతో ఎంబ్రాయిడరీ చేయబడిన, గుడ్డ ఇది తలకు చుట్టుకుంటారు/తలపాగా). ఇది బాబాగారికి నమస్కారము చేసి ఇవ్వండి, వారికి ఏమి చెప్పకండి అని అన్నారు. ఆ విధంగానే వారు షిర్డిలో బాబాగారి దర్శనము చేసుకొని ఆ గుడ్డను వారి చేతిలో పెట్టారు. చేతులు జోడించి ఒక ప్రక్కగా నిలబడ్డారు. "ఆ గుడ్డను తీసుకుని బాబాగారు ఆనందంతో నృత్యం చేస్తూ" నా బాలా నాకు ఈ జరీ ధోతి పంపించాడు. ఆ బట్టను తలకు చుట్టుకొని ద్వారకామాయి వచ్చిన భక్తులందరికీ ఇది చూపిస్తూ, ఇది చూడండి. నా బాలా ఈ యొక్క మనోహరమైన, అందమైన, ధోతి నాకు పంపించారు అని అన్నారు.

* * *

# లీల: 30

# విష్ణుగటి

విష్ణుగటి, దాదామహరాజ్ శిష్యుడు. విజయద్‌దుర్గ్ వద్ద ముటాటా అనే గ్రామంలో నివసించేవాడు. ప్రతి గురువారము పాట్‌గావ్ వెళ్ళేవాడు. వారి దర్శనం అయిన తరువాత వారిని ఇంటికి ఆహ్వానించేవాడు. ఎప్పుడూ దాదా తను త్వరలో వస్తానని అనేవారు కాని అది ఎప్పుడూ జరగలేదు. ఇలా చాలాకాలం గడిచింది. ఒక గురువారము దర్శనము అనంతరము విష్ణు గటె, మహరాజ్ మీరు మా ఇంటికి వస్తారా? రారా ఏదో ఒకటి చెప్పండి అని అడిగాడు. నేను తప్పకుండా 15 రోజులలో నీ ఇంటికి వస్తాను, కాని ఈ లోపల షిర్డి వెళ్ళు అని అన్నారు. విష్ణు గటి అన్ని ఏర్పాట్లు చేసుకుని, షిర్డి వెళ్ళేముందు మహరాజ్ అనుమతి గురించి వెళ్ళాడు. మహరాజ్ అతనికి వీడ్కోలు చెబుతూ రెండు, కోవా పెట్టెలు ఇచ్చారు. ఈ పెద్ద పెట్టిలోని కోవాను బాబాగారికి ఇవ్వు, చిన్న పెట్టెలోని కోవాను నీ కుటుంబ సభ్యులు నువ్వు తీసుకోండి అని అన్నారు. డబ్బులు ఒక జేబులో పెట్టుకోకుండా రెండు జేబుల్లో పెట్టుకోండి. ఎందుకంటే ఒక జేబులో డబ్బులు దొంగిలింపబడితే ఇబ్బంది అని అన్నారు. గటి అలాగే అని బయలుదేరాడు.

ఇంటికి వెళ్ళి సామాన్లు సర్దుకొన్నాడు. తన ప్రయాణపు ఆనందం అనే ఉద్వేగంలో చిన్న ప్యాకెట్‌లోని పేడాలు బ్యాగులో పెట్టాడు. ఆ తరువాత పెద్ద ప్యాకెట్‌లో వున్న కోవాలు ఇంటిలో అందరికి పంచాడు. అతను షిర్డి వెళ్ళడానికి చాలా రోజులు పడుతుంది కాబట్టి దాదా అతనికి అతని వద్ద నున్న డబ్బు వేరే జేబులలో పెట్టమని చెప్పారు. కాని బొంబాయి వచ్చిన తరువాత, మహరాజ్ చెప్పినది మరిచిపోయి డబ్బులు అన్నీ ఒక జేబులోనే పెట్టాడు.

షిర్డి వెళ్ళిన వెంటనే ద్వారకామాయికి బాబాగారి దర్శనానికి వెళ్ళాడు. బాబా చుట్టూ చాలామంది భక్తులు గుమికూడి వున్నారు. భక్తులు మధ్య ఎలాగోలా త్రోవ చేసుకుని, పవిత్ర మందిరము/గర్భగుడిలోకి ప్రవేశించి, ఆపెట్టెలోని కోవాను బాబాకి ఇచ్చాడు. బాబాగారు ఆ ప్యాకెట్ తీసుకొని

చుట్టూ ప్రక్కల చూసి కోపంతో అరుస్తూ అరె నాకు ఇచ్చిన రెండిటిలోను పెద్ద ప్యాకెట్ కోవాలు ఏమి అయ్యాయి? అని కేకలేశారు. నువ్వు చిన్న పాకెట్ ఇచ్చి చెయ్యి దులుపుకోవాలనుకుంటున్నావా? అని అన్నారు.

వాని మీద తిట్ల వర్షము కురిపించిన తరువాత, బాబా, వెధవా నీకు, నీ నాన్నకి ఏమైనా ఋణపడి ఉన్నానా? ఎందుకు నువ్వు నన్ను నీ ఇంటికి పిలుస్తున్నావు? మీ ఇంటికి రావడం తప్ప వేరే పని లేదా? నువ్వు మీ ఇంటికి పిలిస్తే జరిగే పరిణామాలకు నీవు బాధ్యుడు అవుతావు అని గుర్తు పెట్టుకో అని, అవసరమైతే నువ్వే నా దగ్గరికిరా? నీకు చాలా పాఠాలు నేర్పాలి అని అన్నారు. తరువాత, బాబా అతని జేబులో ఉన్న డబ్బులు మొత్తము తీసుకున్నారు. మా బాల ఎంత గొప్పవాడో నీకు తెలీదు. అతడు శంకరుడు మరియు దత్తుడు. అతడే నీకు శ్రీరామరక్ష. రేపు వెళ్ళు అని అన్నారు.

విష్ణు భయంతో వణికిపోయాడు. దూరంగా దాదాతో తను అన్న మాటలు బాబాగారికి ఎలా తెలిసాయి అని అనుకొని మరుక్షణంలో, ఒక వెలుగు ద్వారా/మెరుపులాగ ఆలోచన వచ్చింది. వీరు ఇద్దరూ సంభాషిస్తుంటారు అని అనుకొన్నాడు. విష్ణు ఒక తోలుబొమ్మ మాత్రమే. ఎందుకంటే అతడి త్రాడులు, దాదాగారి చేతిలో వున్నాయి. వీరి హృదయంలో బాబా సర్వాంతర్యామి అనే భావన వచ్చింది.

అతడు బాబా కాళ్ళ మీదపడి బాబా నేను మీ పిల్లవాడిని నన్ను క్షమించండి అని అన్నాడు. నా మీద దయ చూపండి అన్నాడు. మీ పాదాల దగ్గర ఆశ్రయం ఇవ్వండి అని అన్నాడు. బాబాగారు అతని అర్థత చూసి కరిగిపోయారు. జాలితో అతనిని పైకి లేవదీసి, వీపు మీద కొట్టి, కౌగిలించుకొని, సభామండంలో కూర్చోమని చెప్పారు. విష్ణు లేచి సభామండపము ఎదురుగా గోడకు ఆన్చి కూర్చున్నాడు. అతడికి కడుపులో ఆకలి వేస్తుంది కాని డబ్బులు లేవు. దాదా సలహా మర్చిపోయి బొంబాయిలో డబ్బులు మొత్తము అన్ని ఒక జేబులో పెట్టాడు. ఇప్పుడు డబ్బులు లేవు. ఇక్కడ ఎవరిని డబ్బులు అడుగుదామన్న అంతా కొత్తవారే. బొంబాయి వెళ్ళడానికి టికెట్ కొనడానికి డబ్బులు లేవు అనే

సందిగ్ధంలో పడ్డాడు. ఈలోగా మంచి ఖరీదైన బట్టలు వేసుకున్న పెద్ద మనిషి వచ్చి వీని ప్రక్కన కూర్చున్నారు. తను బొంబాయి వెళుతున్నానని విష్ణు తనతో తప్పకుండా రావాలని చెప్పగా, విష్ణు ఆశ్చర్యపోయాడు. ఇప్పుడు భోజనానికి వెళదాంరా అని అన్నాడు. ఇక్కడ విశ్రాంతి తీసుకొని రేపు బొంబాయి వెళదాము అని అన్నాడు. అతడు చాలా హుందాగా విష్ణుకి ఆతిధ్యం ఇచ్చి అతని ప్రతి కోరికను నెరవేర్చాడు. మరుసటిరోజు వారు బొంబాయి బయలుదేరి వెళ్ళారు. బొంబాయిలో తనకు ఆతిధ్యం ఇచ్చిన ఆ వ్యక్తి గుంపులో కలిసిపోయి కనబడనందుకు ఆశ్చర్యపోయాడు. విష్ణు రెండు రోజులు బొంబాయిలో వుండి ఇంటికి వెళ్ళిపోయాడు.

ఇంటికి వెళ్ళిన రోజున పాట్‌గావ్ వెళ్ళాడు. వెళ్ళిన వెంటనే దాదా మహరాజ్ కాళ్ళ మీదపడి "మహరాజ్, మీరు నాకు గుణపాఠం చెప్పాలంటే షిర్డి పంపించడ మెందుకు, అది ఇక్కడే చెప్పవచ్చు గదా అని అన్నాడు. దానికి దాదా మహరాజ్ కంసాలి మాత్రమే చెవికి కన్నము పెట్టగలదు. దీని ద్వారా బాబా గారంటే, మహరాజ్‌కి ఎంత గౌరవము అనేది తెలిసింది. అతను వీరిద్దరికి భక్తుడు అయ్యాడు.

1941లో కార్తీకమాసము 6వ తేదీన దాదామహరాజ్ సమాధి చెందారు.

* * *

## లీల: 31

## పంగ్యా మరియు నాణెము

శాంతతనయ తన కుటుంబంతో బొంబాయిలో జీవిస్తున్నాడు. అతనికి మూర్ఛలు వచ్చేటప్పటికి తమ్ముడికి 4సంవత్సరములు. వారి కుటుంబం ఎన్ని మందులు వాడినా అది తగ్గలేదు. వారి కుటుంబమిత్రుడు ఒకడు ఎలక్ట్రోపతి అంటే కరెంటు పెట్టండి అని సలహా ఇచ్చాడు. డాక్టరు దగ్గరికి వెళ్ళగా ఒక చిన్న ఇనుపరాడ్ చెవి క్రిందపెట్టాడు. కొన్ని రోజులలోనే మూర్ఛ నుండి తేలుకుంటాడని డాక్టరు చెప్పాడు. కాని ఆ విధంగా జరగలేదు. పైపెచ్చు ఆ

కుర్రవాడికి శరీర ఉష్ణోగ్రత ఎక్కువ అయి అతని పరిస్థితి మరి అధ్వాన్నంగా తయారయ్యింది. చాలామంచి డాక్టర్లు వచ్చారుకాని వ్యాధి కుదరలేదు. జ్వరం అలాగే కొనసాగింది. రోజురోజుకి పరిస్థితి అధ్వాన్నంగా మారసాగింది. అతని యొక్క నాడి బలహీనపడింది. బక్క పల్చబడిపోయి, నిశ్శబ్ధతతో వుండి ఒకవిధమైన తీవ్రమైన కుదుపులో ఉన్నాడు. మరల డాక్టర్లని పిలిచారు. వారు చికిత్స చేసి ఆశలు వదులుకున్నారు. వారి కుటుంబానికి చెందిన మిత్రుడు ప్రక్కనే నివసిస్తున్నారు. వారి యొక్క దీన పరిస్థితిని చూసి బాబాని ప్రార్థించమని చెప్పాడు. వారి అన్నయ్య, బాబా ఫోటో వద్దకు వెళ్ళి హృదయపూర్వకంగా ప్రార్థన చేశాడు. ఒక గంట తరువాత ఆ అబ్బాయికి విపరీతంగా చెమలు పట్టాయి. ఆ అబ్బాయి బిగ్గరగా అరుస్తూ బాబా వచ్చి నన్ను పిలిచారు అని అన్నాడు. పంగ్యా నువ్వు దిగులు పడకు కాసేపట్లో మాములు మనిషివి అవుతావు అని అన్నాడు. సంతతనయకి తన సోదరుణ్ణి సంవత్సరము క్రితం షిర్డి తీసుకువెళ్ళినప్పుడు బాబా అతన్ని పంగ్యా అని పిలిచి ఒక నాణెము ఇచ్చిన విషయము గుర్తుకు వచ్చింది. ఈ సంఘటన జరిగిన తరువాత ఆ బాలుడు క్రమంగా జ్వరం నుంచి మేల్కొన్నాడు మరియు మూర్ఛ రోగం కూడా తగ్గిపోయింది.

* * *

## లీల: 32

## కాశీబాయికి బాబాగారు తన పన్ను ఇచ్చుట

వివాహం అయిన తరువాత తన భర్తతో నీఫాడ్‌కి కాశీబాయి, షిర్డిని, తల్లిదండ్రులను విడిచి నీఫాడ్‌కి వెళ్ళింది. అత్తమామల ఇంట్లో చాలా ఆనందంగా వుండేది. వారు రైతులు మరియు ఆర్థికంగా బాగానే వున్నారు. ఒక సంవత్సరము తరువాత భర్త చనిపోయాడు. ఆ సమయంలో కాశీబాయి గర్భవతి. తనకు పుట్టిన కొడుకుకి మాధవ్ అని పేరు పెట్టింది. మాధవ్‌కి ఐదేళ్ళ వయస్సులో షిర్డి వచ్చి తన తల్లి దండ్రులతో స్థిరపడింది. కాశీబాయి తన ఇంటి పనులతో మాధవ్‌ని కూడా చూసుకొంటూ వుండేది.

ఈమె తల్లిదండ్రులు బీదవారు, అప్పటకి మాధవ్‌కి 2 1/2 సంవత్సరాలు. అందువల్ల కాశీబాయి పొలం పనులు చేయాలని అనుకొన్నది. ప్రతిరోజు ఉదయాన్నే మాధవ్‌ని ద్వారకామాయిలో వదిలిపెట్టి పనికి వెళ్ళేది. సాయంత్రము పని అయ్యాక ఇంటికి తీసుకువెళ్ళేది. బాబా ఆమెకు రోజూ ఒక రూపాయి ఇచ్చేవారు. కాని కాశీబాయి జీవితాన్ని చాలాకష్టంగా నెట్టుకొస్తున్నది. ఒక రోజు సాయంకాలము, మాధవ్‌ని తీసుకెళ్తూ నిష్ఠూరంగా మాట్లాడింది. బాబా అందరికి ఎక్కువ మొత్తములో డబ్బులు ఇస్తున్నావు. నా మాధవ్‌కి ఒక రూపాయి మాత్రమే ఎందుకు ఇస్తున్నావు? అతడు నీ పనులన్నీ చేస్తున్నాడు కదా. ఇది సరైన పద్ధతి కాదు అని అంది. నేను ఇతరులకు ఇచ్చే డబ్బును ఎప్పుడు అయినా ఆపివేయవచ్చును. కాని మాధవ్‌కి అలాకాదు అది ఎప్పుడు ఆగదు అని అన్నారు. "మేతుమ్‌చె సర్క్యా అనాధి మహిలె చామట్టి ఆహే" (నేను నీలాంటి అనాధ స్త్రీలను రక్షించేవాడిని అని అర్థము)

కాశీబాయికి బాబా చెప్పేది అర్థముకాక, మరల అరచి అంది. " నా అదృష్టం నా భర్త పోయిన అయిదు సంవత్సరాల క్రితమే మట్టిలో కలిసిపోయాయి అని అంది. అది విని బాబాగారు కోపంతో ఊగిపోయారు. బాబాగారి ఉగ్రరూపు చూసి కాశీబాయి మాధవ్‌ని అక్కడ నుంచి తీసుకువెళ్ళింది. భయంతో, రెండు మూడు రోజులు దాక కాశీబాయి మసీదుకి వెళ్ళలేదు. బాబగారు మాధవ్ ఎక్కడ అని అడిగి ఒకరిని, మాధవ్‌ని తీసుకు రావడానికి పంపారు. కాశీబాయి మాధవ్‌ని మసీదుకి తీసుకువచ్చి బాబా ముందు వినయంతో నుంచున్నారు. బాబాగారు వారిని దగ్గరకు రమ్మనమని నవ్వుతూ పిలిచారు.

తన యొక్క దంతాన్ని సున్నితంగా పీకి, దానిని ఊదిలో పెట్టారు. దానిని ఒక పాత గుడ్డలో కట్టి, కాశీబాయికి ఇస్తూ ఇది నీ దగ్గర జాగ్రత్తగా ఉంచు. అల్లా అంతా మంచి చేస్తారని చెప్పారు. ఇంటికి రాగానే కాశీబాయి దానిని తాయెత్తులాగ చేసి, పన్ను మరియు విబూది అందులోపెట్టి మాధవ్ చేతికి కట్టింది. కాశీబాయి చనిపోయిన తరువాత మాధవరావు నీఫాడ్ తన కుటుంబంతో వెళ్ళాలని నిశ్చయించుకున్నాడు.

* * *

# లీల: 33
# పూనెలోని శివాజినగర్ గుడిలో బాబాగారి దంతము ఎలా ప్రతిష్ఠించారు

దామోదర్ రాస్నే (దాము అన్న సాయిసచ్చరిత్ర 25 అధ్యాయంలో ఇవ్వబడింది) అహ్మద్‌నగర్ నివాసి. వీరు పూనెకి తన కుటుంబంతో వెళ్ళిపోయాడు. శివాజినగర్‌లో, అనేక అంతస్థులు వున్నభవంతి కొన్నారు (చావల్) వీరి కొడుకు 1945 ఈ భవంతిలో రెండు రూములు కొని, దానిని పుణ్యక్షేత్రంగా మార్చాడు. దూరప్రాంతాల నుంచి భక్తులు అక్కడ పూజలకు, హారతులకు, పండుగలకు హాజరు అవుతుంటారు. క్రమంగా వారి సంఖ్య పెరగసాగింది. భేడ్‌గురువారము మరియు పండుగ రోజులలో, ఆ క్షేత్రం భక్తులతో కిక్కిరిసిపోయి వుంటుంది. తొందరలోనే ఈ భక్తులందరు ఒక గుడి కట్టాలని అనుకొన్నాడు. నికామ్ అనే ఇంకొక భక్తుడి, సహాయము తీసుకున్నాడు. ఇతను భేడ్‌లో పోలీస్ శాఖలో పనిచేస్తున్నాడు. మరియు నానాసాహెబ్ కోరిక మీద రాజీనామ చేసి పూనె వచ్చాడు.

రాస్నే భవంతి ముందు చిన్నగుడిని కట్టి అందులో బాబా గారి ఫోటోను శ్రద్ధతో యధావిధిగా అన్ని రకాల పూజలతోను పూజించసాగారు. నికామ్ తన శక్తిని వెచ్చించి, ఆ గుడిని కట్టాడు. అతడు ఆ గుడి బాధ్యతలు స్వీకరించి, రోజువారి కార్యక్రమాలు, గుడి నిర్వహణ చేపట్టాడు. ఒకరాత్రి ఇతని కలలో బాబాగారు కనిపించి నీఫాడ్ వెళ్ళి మాధవ్ వద్ద వున్న పన్ను తీసుకు రమ్మనమని చెప్పారు.

మాధవరావును షిర్డిలో చాలాసార్లు కలవడం వలన ఇతని పని సులభం అయ్యింది. అదే సమయంలో మాధవరావు కలలో బాబాగారు కనపడి, రేపు నీ వద్దకు వచ్చే వ్యక్తికి పన్ను ఇవ్వు అని చెప్పారు. నికామ్, నీఫాడ్‌లోని మాధవ్‌రావు ఇంటికి వెళ్ళగా వీరి గురించే అతను ఎదురు చూస్తున్నాడు. నికామ్ వచ్చిన

కల గురించి విని మాధవరావు ఆశ్చర్యపోయి ఆ తాయెత్తు అతనికి ఇచ్చివేసాడు.

1950లో శ్రీ బి.వి. నరసింహస్వామి బాబాగారి ఫోటోను, చిలుమును, పన్నును ప్రతిష్ఠించారు. (ఫోటో 64) ఆ గోడలో బాబాగారి పాదుకలను, ఈ పన్ను, మరియు చిలుము ఉంచబడినది.

* * *

## లీల: 34

## లక్ష్మీభాయి గణేష్ కపర్దె

లక్ష్మీభాయి చాలా ధార్మిక భావాలు, నెమ్మదితనము సంస్కృతి గల వ్యక్తి మరియు ధనవంతురాలు. గజానన్ మహరాజ్ ఈమె గురువు. వారు సమాధి చెందే ముందు తన భక్తులనందరిని షిర్డిలో ఉన్న బాబాగారి దగ్గరకి వెళ్ళమని చెప్పారు. ఆ సాయిబాబా వారి యొక్క సంసారిక, ఆధ్యాత్మిక సంబంధించిన క్షేమము చాలా చక్కగా చూసుకుంటారని చెప్పారు. చాలామంది భక్తులు కపర్దె, ధుమాల్ మరియు బూటీ, మహరాజ్ సలహా మీద షిర్డి వచ్చారు.

లక్ష్మీబాయి మరియు సాయిబాబాల మధ్య ఋణానుబంధం చెప్పలేనిది. వర్ణించలేనిది. అర్థం కానిది. 1912లో మొదటిసారి షిర్డి వచ్చి ఏడు నెలలు వుండగా కపర్దె నాలుగు నెలలు వున్నారు. రోజు బాబాగారికి ప్రసాదం చేసి, బాబాగారు నైవేద్యము తిన్నాక తను కొంత తిని, తర్వాత భోజనం చేసేది. గర్భగుడిలోని కర్టెన్లు వేసిన తరువాత ఆడవారిని ఎవరిని అనుమతించకూడదని నియమము ఉంది. బాబాగారు ఈమెను ప్రసాదం పళ్ళెంతో అనుమతించడమేగాక, చరణసేవకి కూడా అనుమతి ఇచ్చేవారు. ఈ విషయము సాయి సచ్చరిత్ర 27వ అధ్యాయమంలో విపులంగా ఇవ్వబడింది. అక్కడ పంచభక్షపరమాన్నాలు ఉన్నా, అందరూ తెచ్చే ఆహారపదార్ధాలు స్వీటులు వున్నయి. ఈమె తెచ్చినది ముందుగా స్వీకరించేవారు. శ్యామా ఒకసారి ఈ పక్షపాతము ఎందుకు అని బాబాను అడిగాడు.

అప్పుడు బాబా, ఆమె తెచ్చిన ఆహారంలోని మాధుర్యాన్ని ఎలా వర్ణించను? అని శ్యామాతో అన్నారు. ఆమె యొక్క 4 జన్మల వృత్తాంతము చెప్పారు. ప్రతిజన్మలోను బాబాతో మంచి అనుబంధము. ప్రేమ, భక్తి ఉండేవి. బాబా ఆత్రుతతో ఆమె తెచ్చిన ఆహారముతిని, కడుపునిండా త్రేన్చి, ఆవులించేవారు. సంతృప్తిగా వుండేవారు. తరువాత లక్ష్మీభాయి బాబాకి చరణ సేవ చేసేది. తిరిగి బాబాగారు తన పాదచరణ చేస్తున్న ఆమె చేతులను పట్టేవారు. ఈ విధంగా శక్తిపాతము బదిలీ చేసేవారు. ఆమె చెవిలో "రాజారామ్ రాజారామ్" అని ఉచ్చరిస్తూ వుండు అని బాబా చెప్పారు. ఆమె తన జీవితము చివరి వరకు ఇది పాటించింది.

* * *

## లీల: 35

## దామోదర్ వామన్ అత్వాలె అలియాస్ దాము అన్న

దాసుగణుకి బాబాతో ఉన్న ఋణానుబంధము చాలా లోతైనది మరియు భావోద్రేకంతో కూడినది. బాబాగారు తన అన్యన్యమైన ప్రేమ, దయ, దాసుగణు పెంపుడు కొడుకు మరియు అంకిత భక్తుడి మీద ప్రసరించారు. ఆ హృదయాన్ని హత్తుకునే కథ క్రింద ఇవ్వబడింది.

దాసుగణు పూనె వెళ్ళినప్పుడల్లా జాగేశ్వరి సందులోని వామనరావు పోదర్ ఇంట్లో వుండేవారు. ఒకసారి పోదర్ ఇంట్లో కిటికి ముందు నిల్చున్నాడు. ఆ వీధి చివర తొమ్మిదేళ్ళ బాలుడు గట్టిగా ఏడవడం వినిపించింది. దీనికి కారణము, అప్పుడే అతడు భిక్ష ముగించుకొని ఇంటికి వెళుతున్నాడు. దారిలో ఒక టాంగావాలా ప్రేమతో ముట్టుకున్నాడు. ఆవిధంగా అపరిశుభ్రము అయినందువలన అతడు భోజనము ముట్టుకోలేదు. ఆ రోజుల్లో అంటరానితనము ఎక్కువగా వుండేది దానికి తోడు పురాతన సాంప్రదాయములు మరియు మూఢ నమ్మకాలు. ఆ అబ్బాయి తనముందు వున్న ఆహారము పోయినందుకు ఆకలితో బాధపడసాగాడు. పూనెలాంటి పట్టణంలో ఈ అబ్బాయి సాంప్రదాయక ఆచారాలు

పాటించడము ఆశ్చర్యమేసింది. దాసుగణు దయా హృదయమువాడు కాబట్టి ఆ అబ్బాయిని తనతో భోజనం చెయ్యమని చెప్పాడు. తను పూనెలో వున్నప్పుడు భోజనానికి ఇబ్బందిపడవలసిన అవసరములేదని దాము అన్నాతో అన్నాడు. ఇదివిని ఆ అబ్బాయి ముఖము వెలుగుతో నిండిపోయి వారి పాదాల మీద పడి, సాష్టాంగ ప్రమాణము చేసాడు.

ఆ అబ్బాయి యొక్క ప్రవర్తన అంటే అతని కళ్ళల్లో ఉన్న కృతజ్ఞతను చూసి, ఆ అబ్బాయి అంటే అమితమైన ప్రేమ కలిగింది. దాసగణు ఆ అబ్బాయి తలనిమిరి, వెన్ను తట్టాడు. దాసగణు చూపిన ప్రేమకు ఆ అబ్బాయి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఆ అబ్బాయి జీవితం గురించి అడుగగా, దామోదర్ ఆ అబ్బాయి కొంకణ్‌లోని గుహాగర్ అనే గ్రామానికి చెందినవాడిన చెప్పాడు. వేదాలు చదవడానికి పూణె వచ్చానని తన సోదరునితో వుంటున్నాడని చెప్పాడు. వారి సోదరునికి రంపపు మిల్లు ఉన్నను ఇతని క్షేమ సమాచారాల మీద శ్రద్ధ లేదు. అందువల్ల బిక్షకు వెళ్ళాడు. దామోదర్ (ఫోటో 26)లో రెండు గొప్ప గుణాలు ఉన్నాయి. అవి వారి చేతి వ్రాత చాలా బాగుంటుంది. అలాగే చాలా మధురమైన శ్రావ్యమైన గొంతువుంది. దాసుగణు అతని గొంతు గాలికి ఊగే గంటానాదము లాగ వుందని మరియు అతను పెద్దగా రాగం పాడినప్పుడు ఒక పెద్ద పర్వతము అంత ఎత్తు వుంటుందని చెప్పాడు. ఈ రెండు గుణాలు అతనిని దాసుగణు వద్దకు చేర్చాయి. ఎందుకంటే తను మాట్లాడేటప్పుడు ఎవరినైనా వ్రాయమని చెప్పేవాడు. అది 1905 దాసగణు అర్వచన భక్తి లీలామృతము ఆఖరి అధ్యాయము వ్రాస్తున్నాడు. దామోదర్ అతని గురించి వ్రాస్తున్నాడు. ఆవిధంగా దాము అన్నా దాసుగణుకి అంకితభక్తుడు అయ్యాడు. వారి మధ్య ఋణానుబంధం చాలా గొప్పది. దాసుగణుకి పిల్లలు లేకపోవడం వల్ల రాము అన్నాని దత్తత తీసుకున్నాడు. ఇద్దరూ కలిసి కీర్తనలకి వెళ్ళేవారు. దాము అన్నా దాసుగణు ప్రక్కన ఉండి కీర్తనలు చాలా ఆసక్తిగా వినేవాడు. ఒకసారి కీర్తన విని, మరల జ్ఞాపకం చేసుకొని పాడాడు. కీర్తనలు తన జీవితంలో భాగము చేసుకొని, జీవితాంతము ఇది కొనసాగించాడు. క్లుప్తంగా చెప్పాలంటే అతను సంపూర్ణమైన భక్తుడు

మరియు కొడుకు. అతను తన్మయత్వంతో పాడేవాడు. అందువల్ల జనసమూహము ఈయన కీర్తనలు వినడానికి, గుమికూడేవారు. దాసుగణుని ఎవరైనా సత్కరిస్తే అది అతని కొడుకుకి చెందినదని చెబుతుండేవారు.

దాసుగణు గొప్ప రచయిత మరియు సంత్ చరిత్ర అంటే ఎక్కువ మంది మునుల చరిత్ర రాయాలని అనుకొన్నాడు. అందువలన దీని సమాచారము కొరకు ఒక ప్రదేశము నుంచి ఇంకొక ప్రదేశానికి వెళ్ళేవాడు. అందువలన అహ్మద్‌నగర్‌లో వున్న నానాచందోర్కర్ వద్ద తన కుమారుణ్ణి వదిలిపెట్టి వెళ్ళేడు. నానా చాలా గొప్ప మనస్సు ఉన్నవాడు అవటం వలన దాము అన్నాని తన సొంత కొడుకువలె ఏ లోటు రాకుండా చూసుకొన్నాడు.

ఒకసారి నానా చందోర్కర్ దామును షిర్డి తీసికెళ్ళాడు. అది చూసి బాబా, అరె దాసుగణు కొడుకుని నీతో ఎందుకు వుంచుకుంటున్నావు. తండ్రి తన కొడుకుని చూసుకోవాలి. సాంసారిక బంధంలో ఎందుకు చిక్కుకుపోతున్నావు. వాడిని వాడి తండ్రి వద్దకు పంపించి వెయ్యి అని బాబా అన్నారు. బాబాగారి అంకిత భక్తుడైన నానా సాయి మాటలు శిరోధార్యంగా భావించి దాము అన్నవి 1 1/2 సంవత్సరాలు చాలా జాగ్రత్తలు తీసుకొని పెంచి దాసుగణు వద్దకు పంపించివేశాడు. దాసుగణు షిర్డి వెళ్ళినప్పుడు బాబాని ఎందుకు అలాగ చేసారని అడగగా, అప్పుడు బాబా అరె నీ కొడుకు నానా వద్ద ఎందుకు? నీ కొడుకు క్షేమము నువ్వు చూసుకో భగవంతుడు, నీ వైపే నీ క్షేమము చూస్తున్నాడు అని చెప్పారు. శిష్యబోధ అనే పుస్తకానికి బాబా ఈ విధంగా విత్తనము నాటారు. దీనిని చాలామంది గురువులు, దీనిని ఒక పాఠ్యాంశంగా రిఫరెన్స్ పుస్తకంగా వాడుతున్నారు. దాసుగణుకి 43 ఏళ్ళప్పుడు దాము యవ్వన దశలో వున్నారు. దాసుగణు వ్రాసిన శిష్యబోధను గుర్తు పెట్టుకొని దాము అన్నా ఆ యొక్క బోధనలు అన్ని గుర్తు పెట్టుకుని చెప్పేవాడు. దీనితోపాటు దాము అన్న శ్రావ్యమైన గొంతు/ పాట చాలా దూరప్రాంతాలకు పాకింది. దాము అన్నాకి శిష్యబోధ పుస్తకాన్ని దాసుగణు ఇచ్చాడు. దాసుగణు, దాము అన్నా కొడుకుకి చత్రబోధ్ (విద్యార్థులకు భోదించేది) అనే పుస్తకాన్ని ఇచ్చారు. దాసుగణు ఒక చక్కని తండ్రిగా, ఒక గురువుగా దాము

అన్నా జీవితంలో స్థిరపడాలని కోరుకున్నాడు. దాసుగణు, దాము అన్నా షిర్డీ వెళ్ళినప్పుడు దాముఅన్నా చాలా శ్రావ్యంగా భజన చేసాడు. "గర్ జానె దేవ్ జానెశ్యామ్ మురారి" (శ్యామ మురారి, నన్ను ఇంటికి వెళ్ళని, తప్పకుండా ఇంటికి వెళ్ళని). ఇతడి అత్యంత భక్తి మరియు ప్రేమతో కూడిన భజన విన్న బాబాగారి కంటి వెంట ఆనంద అశ్రువులు రాలాయి. అక్కడ, నానాసాహెబ్ చందోర్కర్, కాకా దీక్షిత్, కాకామహజని మరియు ఇతర భక్తులు కూడా అప్పుడు వున్నారు. అతని పాట విని అందరూ కళ్ళ వెంబడి నీళ్ళు కార్చారు తన్మయత్వంతో.

కాకాసాహెబ్ దీక్షిత్ తన డైరీలో, బాబాగారు తన్మయత్వంతో ఆ పాటలో లీనము అయిపోయారని వ్రాసాడు. దాము అన్నాని నాలుగుసార్లు పాడమని చెప్పారు. ఆ భజనకి చాలామంది జనాలు వచ్చారు. పెద్ద సంఖ్యలో జనము గుమికూడారు. ఆ జనంలో డా॥మహబల్, అతని భార్యాకూతురు ఉన్నారు. భజన అయిన తరువాత బాబాగారు డా॥మహబల్ వైపు చేయి చూపిస్తూ అతని కూతురుని దాముఅన్నాకి ఇచ్చి ఎందుకు పెళ్ళి చెయ్యకూడదు అని అన్నారు. ఈ మాటలు విని నిశ్చేష్టుడయిన డాక్టరు గారు ఏమి మాట్లాడలేకపోయారు.

దర్శనము తర్వాత డాక్టరు కుటుంబము సంగోలియాకి వెళ్ళిపోయారు. అక్కడికి వెళ్ళిన తరువాత స్థిమితంగా ఉండలేకపోయాడు. ఎందుకంటే బాబాగారి మాటలు అతని చెవుల్లో మ్రోగుతున్నాయి. 1914, డా॥మహాబల్ కూతరుకమల్‌ని దాముఅన్నా పెళ్ళి చేసుకున్నాడు. బాబాగారి ఆశీర్వాదముతో పెళ్ళి బాగా జరిగింది. బాబాగారు పెళ్ళికి వచ్చి దంపతుల మీద అక్షింతలు వేసారు. కమల్‌కు రాధ అనే పేరు మార్చారు. రాధ మరియు దాము చాలా ప్రశాంతమైన ఆనందకరమైన జీవితము గడిపారు. ఆనందరావు అనే అబ్బాయి కొద్దికాలము తర్వాత జన్మించాడు.

వారిని విషాదము అలుముకుంది. దాముఅన్నా క్షయతో బాధపడ్డాడు. దాసుగణు చాలా డబ్బులు ఖర్చుపెట్టి బొంబాయి మరియు పూనె నుంచి డాక్టర్లని తీసుకొచ్చి చికిత్స చేయించాడు. తన శిష్యుడికి అన్నిరకాలైన చికిత్సలు అంటే ఈ ప్రపంచంలో దొరికే అన్ని చికిత్సలు చేయించాడు, తన శిష్యునికి,

కాని జబ్బు తగ్గలేదు. చివరగా దాముఅన్నా అతని కుటుంబాన్ని పండరీపురము తీసుకువెళ్ళాడు. తన ఇంటి ప్రాంగణంలో తమ కుటుంబము వుండడానికి చిన్న పాక వేసాడు. రాత్రిపూట అవసరమైనప్పుడు పిలవటానికి దాముఅన్నా వద్ద ఒక గంట కట్టాడు. ఆగంట శబ్ధము వినగానే దాసుగణు వెళ్ళి సహాయము చెయ్యడానికి.

1924 దశమి, పౌష్యశుక్లపక్షమినాడు, తెల్లవారురఝామున ఆ గంటశబ్ధము గట్టిగా వినబడసాగింది మరియు దాముఅన్నా దాసుగణుని పిలుస్తున్నాడు. దాసగణు పాక వద్దకు వెళ్ళాడు. అతనితోపాటు చాలామంది జనము అక్కడ గుమికూడారు. దాముఅన్నా మంచము మీద ఎండిపోయి, చిక్కిపోయి వున్నాడు. దాసుగణు ఆ గదిలోకి వెళ్ళగానే దాముఅన్నా లేచి, దాసుగణు పాదాలకు సాష్టాంగ నమస్కారం చేసాడు. అతను తిరిగి లేవలేదు. ఎందుకంటే దాసుగణు పాదాల వద్ద చివర శ్వాస వదిలాడు.

దాసుగణు దయకు అంతులేదు. రాధని మరియు ఆనందరావుని, కన్నతండ్రి వలె చూసుకొన్నాడు. ఆనందరావు చాలా అదృష్టవంతుడు ఎందుకంటే, అతడు దాసుగణు, తొడలమీద కూర్చుని ఆడుకుని పెరిగాడు. దాసుగణు అతన్ని సన్యాసము తీసుకోమని చెప్పాడు కాని అతడు దాసుగణు మరియు తనతల్లి బ్రతికి వున్నంత కాలము తీసుకోలేదు.

* * *

## లీల: 36
## మారిఆయి మరియు మరణం

జ్యోతింద్ర తర్కడ్‌కి బాబాతో అవినాభావ సంబంధము వుంది. ప్రత్యేకమైన బంధము. జ్యోతింద్ర తర్కడ్ బాబాని అమితంగా ప్రేమించేవాడు. అదేవిధంగా బాబాగారు అతన్ని తండ్రిలా ప్రేమగా చూసుకొనేవారు. వారిమధ్య ఉన్న ఋణానుబంధం లోతైనది. ముంబాయిలో సెయింట్ గ్జేనియర్ స్కూలులో చదువుతున్నప్పుడు 14సంవత్సరాలు.

అతను షిర్డి వెళ్ళినప్పుడు కలరా వ్యాపించి వుంది. బాబాగారి మీద అమిత విశ్వాసం వల్ల అతను భయపడలేదు. బాబా ఉండగా తనకు ఏమి జరగదని అతని విశ్వాసము. తన పూజాకార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. రోజూ పెట్రోమెక్సో లైట్లు వెలిగించి ద్వారకామాయిలో పెట్టేవాడు. ఒకరోజు ఈ పని నిర్వహించిన తరువాత, గర్భగుడిలోకి అడుగు పెట్టగానే బాబాగారు కోపంతో ఊగిసలాడుతూ కనిపించేరు. ఇతను కోపంతో అరుస్తున్నారు. పైగా ఇతనిని ఏడు ముక్కలుగా నరికి ద్వారకామాయిలో పాతిపెడతానని చెప్పారు. తన తప్పు ఏమైనా వుంటే క్షమించమని, భయపడిన జ్యోతీంద్రతర్కడ్ బాబాను వేడుకున్నాడు. దీనితో బాబా కోపము తారా స్థాయికి పెరిగిపోయింది. తనకాళ్ళను మర్దనా చెయ్యమని బాబా చెప్పారు.

వెంటనే అతడు భక్తితో బాబాగారి కాళ్ళను పట్టసాగాడు. పాపిష్టి అయిన ఒక స్త్రీ బాబాగారి ముందు నిలబడడం చూసాడు. ఆమె భయంకరమైనది అంటే ఆమెను వర్ణించడానికి ఇతనికి మాటరావటం లేదు. బాబాగారి కాళ్ళు గట్టిగా పట్టుకొన్నాడు. బాబాగారు ఆమెతో ఏదో అంటున్నారు. ఈ విధంగా వారి వాగ్వాదము కొంతసేపు జరిగింది. అక్కడ ఏమి జరిగినది అతనికి తెలియటం లేదు. ఆ భయంతో స్పృహ తప్పిపోయాడు. కాసేపటి తరువాత ఆమె మాయమయ్యింది.

కాసేపటి తరువాత స్పృహ వచ్చిన తర్వాత, చూస్తే బాబాగారు తనను కుదుపు తున్నారు. పైకిలేవమని అంటున్నారు. అరెబాహు నా కాళ్ళు పట్టమంటే, నువ్వు నీ గోళ్ళతో నా కాలిని గుచ్చుతున్నావు అని బాబా అన్నారు. జ్యోతీంద్ర మంచినీళ్ళు అడగగా బాబాగారు కుండలోంచి నీరు ఇచ్చారు. వచ్చే నాలుగు రోజులలో అతని భోజనం అరగదని చెప్పి, తను షిర్డి రావాలా? వద్దా? అని ఆలోచించుకోవాలని చెప్పారు. నీవు ఏమి చూసావు చెప్పు అని బాబా అడిగారు. అప్పుడు అతను ఏమి చెప్పలేకపోయాడు. అరె ఏమి చూసావో చెప్పు అని బాబా అడగగా, బాబా నాకు మరల అటువంటి భయంకరమైన దృశ్యాలు చూపించకు అని అన్నాడు. ఆమె మారి ఆయి అంటే దురదృష్టానికి, చెడు శకునాలకి, దేవత

అని అన్నారు. నిన్ను తీసుకువెళ్ళి పోదామని వచ్చింది అని అన్నారు. నేను అంగీకరించి నీకు బదులు ఇంకొక అయిదుగురిని తీసుకువెళ్ళమని చెప్పారు. ఆనందంతో తర్కడ్ బాబాగారి పాదాలమీద శిరస్సును పెట్టి నమస్కరించాడు.

తర్కడ్ ఎప్పుడూ జబ్బు పడలేదుకాని 1965లో అస్వస్థతకు గురయ్యాడు. అతనికి బ్రాంకైటిస్ (ఉబ్బసము వ్యాధి) వచ్చి ఛాతి మరియు గుండెలో కండరాలు పట్టి వేసాయి. ఆకస్మిక ఉద్రేకము వచ్చింది. అందువలన మంచముపట్టాడు. ఎన్ని క్రీములు వాడినా ఆ నొప్పి తగ్గలేదు. జ్యోతింద్ర తన కొడుకు తనకు క్రీము రాయడం మరియు సేవ చెయ్యడం చూసి బాధపడ్డాడు.క్రమంగా ఆరోగ్యము క్షీణించడంతో కండరాలు కూడా పట్టు తప్పిపోవడంతో నానావతి ఆస్పత్రిలో ఒక వారం రోజులు జాయిన్ చేయబడ్డాడు. ఆఖరి శ్రావణ సోమవారము తాగడానికి టీ అడిగాడు (ఈ రోజు హిందువులకు చాలా పవిత్రమైనది. తర్వాత మరల టీ అడిగాడు. అంతకు ముందే టీ త్రాగారని అతని భార్య చెప్పింది.

కాని నాకు టీ కావాలి నా ముందు ఎవరో నుంచున్నారు. వారిని గుర్తు పట్టలేక పోతున్నానని చెప్పాడు. మరల టీ ఇవ్వబడింది. అప్పడే అతని భార్య టీ త్రాగే లోపల బాబా నామస్మరణ ఎందుకు చెయ్యకూడదు అని అడిగింది. నన్ను ఎవరో పిలుస్తున్నారు, గుర్తుపట్టలేకపోతున్నాను అని అన్నాడు. భార్య అతనికి తులసిమాల ఇచ్చి, జపము చెయ్యమని చెప్పి అతని నుదుటికి విభూది రాసింది.

అతను నామస్మరణ చెయ్యసాగాడు. కొద్దిసేపైన తరువాత బాబా కనిపించారు. బాబాగారికి నమస్కారము చేస్తూ బాబా నేను వస్తున్నానని అన్నాడు. తరువాత బాబా తనముందు ఉండగా కళ్ళు మూసుకొని చాలా ప్రశాంతంగా సమాధి చెందాడు.

వీరికి, బాబాగారికి గల ఋణానుబంధము గురించి చెప్పడానికి తార్కాణము ఏమి కావాలి. అటువంటిది వారి ఋణానుబంధము.

* * *

# లీల: 37

## చెడు ఆత్మ యొక్క లీల

ఇక్కడ నుంచి లేచివెళ్ళు అని ఒక కంఠము ఘర్షణ పద్ధతిలో గట్టిగా అరిచింది. ఆ భక్తుడు చుట్టూ చూసాడుకాని ఎవరూ కనిపించలేదు. తికమకతో తనను ఆజ్ఞాపించిన వ్యక్తి ఎవరు అని చూడసాగారు. అది పౌర్ణమి రోజు అవ్వడం వలన చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఆ స్థలంలో చిన్న గుండుసూది పడినా కనిపిస్తుంది. అది అర్ధరాత్రి అందువలన ఆ భక్తుడు కొంచెము సేద తీర్చుకోవడానికి బయటకు వెళ్ళాడు. దీక్షిత్ వాడా ప్రక్క వున్న మర్రి చెట్టు వద్ద నుంచున్నారు. ఆ ఎండు ఆకులు మీద గల గాలిశబ్ధము వినపడింది. అది పాము అనుకొని జాగ్రత్త వహించాడు. తరువాత తెల్లబట్టలు వేసుకొన్న మనిషిలాగ ఉన్న ఆత్మ అని నిశ్చయించుకొన్నాడు. ఆ ఆత్మ ఇది నా ప్రదేశము నువ్వు వెంటనే వదిలి వెళ్ళడము మంచిది అని అంది. ఆ భక్తుడు భయపడటం వలన చాలా నిశితంగా చూసాడు. నీకు ఆయన ఇలాకి (బాబా) రక్షణ, దయ మీద నమ్మకం వున్నట్టుంది. వుందా లేదా అని అడిగింది. అప్పుడు లేచి నించొని నిశ్చలంగా వున్నాడు. నా దగ్గరికి రా, నిన్ను ప్రదర్శించుకో అని అంది. ఆ ఆత్మ అతని దగ్గరికి జరిగి అతనికి 2లేక3 అడుగుల దూరంలో ఉంది.

అక్కడే ఆగు, బాబాగారిని పిలుస్తా ఆయన నిన్ను బూడిద చేస్తారు అని అన్నాడు. ఇది విని ఆ ఆత్మ చెట్టు మీదకి ఎగిరి మాయమైపోయింది. ఇతడు తన గదికి వెళ్ళిపోయాడు. ముందు ఈ విషయము తల్లికి చెబుదామనుకున్నాడు కాని ఆమె భయపడుతుంది అని వూరుకున్నాడు. మరుచటి రోజు స్నానము చేసి ద్వారకామాయికి వెళ్ళి బాబాగారి ముందు సాష్టాంగపడి, నెమ్మదిగా కూర్చున్నాడు.

బహు రాత్రి నీవు ఏమి చూసావు అని బాబా అడిగారు. బాబా నేను రాత్రి దెయ్యాన్ని చూసాను అని భక్తుడు అన్నాడు. అరె బహు అది నేనే అని అన్నారు. కానీ ఆ భక్తుడు బాబా అది నిజంగా దెయ్యమే నేను దానితో

మాట్లాడాను అని అన్నాడు. అది నేనే, కావాలంటే మీ అమ్మని అడుగు అని బాబా అన్నారు. అప్పుడు అతని తల్లి అవును బాబా సర్వాంతర్యామి, సకల జీవులలోను వున్నారు. అది మనిషి, పక్షి, దెయ్యము ఆత్మ అందరిలోను వున్నారు అని అంది. ఆత్మలు బాబా గారి ఆధీనంలో వుంటాయి. ఆ విధంగా బాబా సాహెబ్ తర్కడ్ ఒక పాఠం నేర్చుకున్నాడు.

(సూచిక : సాయిలీల అంకము 1-2 సంవత్సరము 8, 1930)

* * *

## లీల -38
## వినాయక శంకర్ గిరిధర్

అతను ఒక తలాతి (తలాతి అంటే గవర్నమెంటు రికార్డులను, రేషన్‌కార్డులు మరియు నివసించేవారి సమాచారము ఒక పద్ధతి ప్రకారము పెడతారు). అతను 1912లో అంధేరి వద్ద వున్న గోండ్‌విలెకి బదిలీ చెయ్యబడ్డాడు. అక్కడ ముకుంద్ సదాశివ పాటిలు గుడి వద్ద ఉన్న ఇంటిలో కుటుంబంతో నివసించసాగాడు. అంధేరి వచ్చిన తరువాత రామచంద్ర సీతారామ్ దేవ్‌ని కలిసాడు. త్వరలోనే వారు మంచి మిత్రులు అయ్యారు. దేవ్ అతనికి బాబా గురించి చెప్పి, తనతో షిర్డి రమ్మనమని చెప్పాడు. అతడు ఎండాకాలములో షిర్డి వెళ్ళి అక్కడ మూడురోజులు ఉన్నాడు. మూడు నెలలు తరువాత వర్షాకాలము మొదలు అయ్యి (ఎడతెరిపిలేని) వర్షము విపరీతంగా పడి, ఎక్కడ చూసినా నీళ్ళు నిలడి వున్నాయి. ఈ బిల్డింగ్ ముందు గిరిధర్ నివసించేవాడు. ప్రక్కన కిరాణాషాపు, దానిప్రక్కన ఒక గది కట్టబడుతుంది. పునాదులు తవ్వబడి వున్నాయి. అవి ఆరడుగుల లోతు రెండడుగుల వెడల్పు వుంది. వర్షం వల్ల పని ఆగిపోయింది. ఆ ఎడతెరిపి లేని వర్షంవల్ల ఆ ప్రాంతమంతా నీళ్ళతో నిండిపోయింది. ఆ గొయ్యి కూడా నిండిపోయి ప్రక్కకు పొంగి ప్రవహిస్తుంది.

ఒక సాయంకాలము తన మూడు సంవత్సరాల కుర్రవాడు ఆ వర్షంలో ఆడుతున్నాడు. టోపీ పెట్టుకుని, గోడుగు తీసుకొని ఇంటి వెనుక వైపు వెళ్ళాడు.

పునాదుల కొరకు త్రవ్విన గోతులో ఆ అబ్బాయి పడిపోయాడు. ఆ తల్లి ఇదంతా తెలియక, ఆ అబ్బాయి గురించి వెదకసాగింది.

ఆమె ఇంటి వెనుకకు వెళ్ళి చూడగా, ఆ గోతిలోంచి బయటకు రావటానికి, ఆ అబ్బాయి ప్రయత్నిస్తున్నాడు. చుట్టు ప్రక్కల ఎవ్వరూ లేరు. ఆ అబ్బాయి తడిచిపోయి వున్నాడు. కాని గాయపడలేదు. దీనితో భయపడి ఆ కుర్రవాడ్ని ఆ తల్లి, ఇంట్లోకి తీసుకువచ్చి, బట్టలుమార్చింది. అప్పటికే జనసమూహము అక్కడ చేరింది. గిరిధర్ ఆఫీస్ నుంచి వచ్చి అక్కడ వున్న గందరగోళము చూసాడు. తన కొడుకుని బయటకు ఎలాగ వచ్చావని అడిగాడు. అక్కడ మెట్లు తయారు చేసారని ఆ అబ్బాయి అన్నాడు. అంతకుముందురోజు కలలో తన కొడుకు కదలిక లేకుండా పడుకొని వుండడం, తను తన భార్య ఏడ్వడం చూసాడు. అప్పుడు బాబా కనపడి ఇలా అన్నారు. మీ అబ్బాయి పడుకొన్నాడు ఎందుకు ఏడుస్తున్నారని అన్నారు. తన కొడుకు నీట మునిగిపోలేదు. గాయపడక పోవడం చూసి, గిరిధర్‌కి బాబాయందు విశ్వాసము అంతులేనిదిగా పెరిగింది.

ఇంకొకసారి తను, సీతారామ్ చంద్రదేవ్, మరియు గణేష్ పాండురంగ బింద్రేతో, కలిసి దర్శించుకున్నారు. ఇంకొకసారి తన కొడుకు, సీతారామ్ మరియు బింద్రేతో షిర్డి వెళ్ళాడు. షిర్డి వెళ్ళే ముందు గిరిధర్ భార్య వీరికి ఒక గులాబి దండ ఇచ్చి బాబాగారి మెడలో వెయ్యమంది. ఆమె భక్తి, ప్రేమతో కట్టిన దండ అది. షిర్డి వెళ్ళిన తరువాత ద్వారకామాయి వెళ్ళి, బాబాగారికి సాష్టాంగ పడి బాబాగారికి దండ సమర్పించాడు. ఇదిప్రేమతో అల్లిన దండ అని, బాబా ఆ దండ తన వద్ద వుంచుకున్నారు. మిగిలిన దండలు ప్రక్కన పడవేసి ఇది దగ్గర పెట్టుకున్నారు. ఆ రాత్రి గిరిధర్ భార్య కలలో కనపడి, నువ్వు నాకు పంపిన దండ ప్రేమతో నిండి వుంది అని బాబా అన్నారు. ఇటువంటి దండలు నాకు సమర్పించు అని బాబా అన్నారు. తన కొడుకు చేత బాబాగారికి సాష్టాంగ నమస్కారము చేయించాడు. గిరిధర్ తన మనస్సులో బాబా అబ్బాయి మీవాడు ఇతనిని సంరక్షణగా చూసుకోండి అని ప్రార్ధించాడు. ఎనిమిది ఏళ్ళ

తరువాత 1922, ఈ అబ్బాయి ప్లేగు బారినపడ్డాడు. దీనికి ముందు అతనికి బాంద్రా బదిలీ అయ్యింది. అప్పుడు అతని భార్య పిల్లవాడు అగాసీలో ఉ న్నారు.

అగాసి నుంచి వచ్చిన బావమరిది అతని కొడుకు అస్వస్థత గురించి చెప్పాడు. అక్కడ తన కొడుకు అధ్వాన్న స్థితిలోను, అనిశ్చిత స్థితిలో ఉండడం చూసాడు. ఆ అబ్బాయి తీవ్రమైన ఉష్ణోగ్రత (టెంపరేచర్‌తో/బలహీనతతో) వుండి ఊపిరి పీల్చుకోలేక పోతున్నాడు. డా॥దినకర్ జగన్నాథ్‌గాల్వాంకల్ వారికి చికిత్స చేస్తున్నారు. గిరిధర్ బాబాను మనసారా ప్రార్థిస్తున్నాడు. అబ్బాయి తల ప్రక్కన బాబా ఫోటో పెట్టి, బాబా అబ్బాయి త్వరగా కోలుకోవాలి. సమాధి దర్శనానికి షిర్డి వస్తామని ప్రార్థించారు. అలాగే ఉదయము సాయంత్రము ఊదీ రాస్తున్నాడు. కాని ఏమి మంచి జరగడం లేదు. మొదటి మూడు రోజులు డాక్టరుగారు ఈ వ్యాధిని అదుపు చెయ్యలేకపోయారు. గిరిధర్ మనస్సంతా ఆందోళనలో ఉండి ఏమిచెయ్యాలో తెలియని సంధిగ్ధ స్థితిలో పడ్డాడు. కాని బాబాగారి దయ ఆ అబ్బాయికి వుంది. 11వ రోజు, డాక్టరు గారు వచ్చి ఇంజెక్షన్ ఇచ్చి, ఆందోళనవద్దు ఇతను త్వరలోనే కోలుకుంటాడని చెప్పాడు. కాని చికిత్స చాలా రోజులు జరిగింది. చివరకు జ్వరం తగ్గింది. (హృదయం బద్దలు అయ్యింది) వారి ఆనందానికి అంతులేకుండా పోయింది. ఆ అబ్బాయి కోలుకున్నాడు. చెక్కిళ్ళ వెంట కన్నీళ్ళు జాలు వారాయి.

ఈ అబ్బాయికి ప్లేగు వచ్చిన సంవత్సరము ముందు ఇతని భార్య న్యూమోనియాతో బాధపడసాగింది. ఇది ఒక అంటువ్యాధిలాగ తయారు అయ్యి చాలామంది వారి కుటుంబ సభ్యులు చనిపోయారు. ముందుగా అతని అత్త తరువాత ఇద్దరు దగ్గర బంధువులు చనిపోయారు. నాలుగు రోజుల తర్వాత అతని భార్య, దూరపుబంధువు అయిన అన్నయ్య, ఇది సోకి ఐదవ రోజున చనిపోయాడు. గిరిధర్‌కి బాబా యొక్క ఆశ్రయము పొందాడు. అందువల్ల అతని భార్యకు ఏమి జరగదనే విశ్వాసము వుంచి డా॥ దినకర్ జగన్నాథ్ గాల్వాంకర్ ఇతని భార్యకు చికిత్స చేస్తూ రోజుకి రెండుసార్లు వచ్చేవాడు. బాబాగారు ఇతని

వదిన గారి కలలోకి దత్తాత్రేయ రూపంలో వచ్చి, ఆమె కొంగుముడిలో ఊదీ మరియు పసుపుతో నింపారు (ఏమైనా పవిత్రమైన బహుమతి చీర కొంగుముడిలో వేయడం ఒక శుభ సూచకం). ఇది జరిగిన తర్వాత గిరిధర్ భార్య త్వరగా కోలుకోవడం మొదలు పెట్టింది. ఆవిడ జ్వరం మరియు దగ్గు తగ్గాయి.

బాబాగారు మహాసమాధి చెందేముందు గిరిధర్ భార్యకు ఒక కల వచ్చింది. అందులో బాబాగారు నీ కొడుకుని బయటకు తీసుకెళ్ళి స్నానము చేయించు అని చెప్పారు. కాని కల అర్థం తెలియలేదు. తరువాత కొంతకాలము బాంద్రావెళ్ళారు. అక్కడ గిరిధర్ విజయదశమి రోజున బాబాగారు సమాధి చెందారని విన్నాడు. అప్పుడు అతనికి కల అర్థమయ్యింది. (మహారాష్ట్రలో ఎవరైనా చనిపోతే వారి దగ్గర బంధువులు మరియు కావలసిన వారు ఇంటి బయట స్నానం చేస్తారు.)

(సూచిక : సాయిలీల అంకం11, సంవత్సరము 3, 1925)

* * *

# లీల -39
# ఆనందరావు పాఖర్డే

1910లో ఆనందరావు పాఖర్డే చాలా ప్రఖ్యాతగాంచిన వర్తకుడు (ఫోటో 23) అప్పట్లో కొద్దిమంది మరాఠీవారు వ్యాపారం చేసెడివారు. అతను లామింగ్టన్ రోడ్డులో వుండేవారు. ధనవంతుడు అయిన ఈ వ్యాపారి 1914లో విల్లే పార్లేలోని నెహ్రూ రోడ్డులో ఒక బంగళా కొన్నాడు. అప్పట్లో అది మారుమూల ప్రాంతము మరియు అప్పట్లో నాలుగు ఇళ్ళు ఉండేవి. అక్కడ విద్యుత్ గాని నీరు సౌఖర్యము లేని ప్రాంతము. వీరి కుటుంబము లాంతర్లు వాడేవారు. మరియు బావి నీరు త్రాగేవారు. ఈ పరిస్థితిలో ఆయన ప్రోపర్టీ ఓనర్సు అసోసియేషన్ ఏర్పాటు చెయ్యడానికి దోహదం చటేసింది. దీనికి ప్రెసిడెంట్‌గా చాలా సంవత్సరాలు పనిచేసారు. ఆయన చాలా నైపుణ్యంతో విల్లే పార్లే ప్రాంతాన్ని అందమైన, అద్భుతమైన ప్రదేశంగా మార్చారు. వారి ఇంటి దగ్గర, జంక్షన్ దగ్గర పాఖర్డే

చౌక్ అనే పేరు పెట్టి వారిని గౌరవించారు. దీక్షిత్ వీరి ఇంటి ప్రక్కనే వుంటారు మరియు మంచి మిత్రులు కూడా దీక్షిత్ బాబాగారి భక్తుడు కావున ఎల్లప్పుడు బాబాగారి లీలలు గురించి ఇతనికి చెబుతూ వుండేవాడు. ఆనందరావు, షిర్డి వెళ్ళడానికి దీక్షిత్ ప్రముఖపాత్ర వహించాడు. శ్రీసాయి సచ్చరిత్ర 45వ అధ్యాయంలో వీరికి వచ్చిన కల గురించి విపులంగా ఇవ్వబడింది.

ఒకసారి పాఖర్డేకి వచ్చిన కలలో బాబాగారు వజ్రఖచిత సింహాసనము మీద కూర్చొని కనిపించారు. వారి ముందు పాఖర్డే మరియు శ్యామా నుంచుని వున్నాను. ఆనందరావు, వంగొని బాబా వారి పాదాలకు నమస్కరించు అని శ్యామా అన్నాడు. ఆనందరావుకి అది తీవ్రమైన కోరిక, కాని వారి పాదాలు నీటిలో వున్నాయి. ఓ 'దేవా' నువ్వు నీళ్ళ నుంచి ఆ పాదాలు బయటకు తియ్యి అవి శ్యామా అన్నాడు. బాబా అలాగ చెయ్యగానే, పాఖర్డే వారి కాళ్ళు పట్టుకున్నాడు. బాబా పాఖర్డేని ఆశీర్వదించి, శ్యామాకి ఒక వెండి అంచు వున్న శాలువాని నా శ్యామాకి ఇవ్వు అని బాబా అన్నారు. దీనివల్ల నీకు ఆనందము, శాంతి కలుగుతాయి అని అన్నారు. అందువల్ల పాఖర్డే ఒక శాలువా కొని దీక్షిత్‌కి ఇచ్చి శ్యామాకి ఇవ్వమని చెప్పాడు.

ఆనందరావు(ఫోటో 24) ఇంట్లో బాబాగారి చిత్తరువు వుంది. దానికి రోజు పూజలు చేసేవాడు. బాబాగారి ప్రయాణము షిర్డిలో కొనసాగినంత కాలము నుంచి ఆ ఫోటో ఈ కుటుంబ వారసత్వంగా వుంది. ఆ ఫోటో బాబాగారు స్వయంగా ఇచ్చారో లేదో ఎవరికి తెలియదు.

* * *

## లీల -40

## గోవింద్ దామోదర్ పండిట్

ఇతను పన్వేల్ తాలుకాలోని ఫల్సేలో వుండేవాడు. (కుల్యాజిల్లా). తన కూతురికి సరైన సంబంధము దొరకకపోవడం వలన నిరుత్సాహంగా అశ్రుతగా వుండేవాడు. రెండు సంవత్సరాలు తన కూతురు సంబంధము గురించి చాలా చోట్ల తిరిగాడు. మూడేసి నెలలు సెలవు పెట్టి తన మిత్రులు బంధువులు

వద్దకు పెళ్ళి సంబంధము గురించి వెళ్ళేవాడు. కాని ఉపయోగము లేదు.

ఒక రోజు తన మిత్రుడి ఇంటికి వెళ్ళి చాలా కబుర్లు చెప్పుకోసాగాడు. అది మహారాష్ట్రలోని గొప్ప సాధువులు గురించి, అతని మిత్రుడు బాబా గురించి చెప్పాడు. అతని మిత్రుడు అకస్మాత్తుగా నీ కూతురి పెళ్ళి 15 రోజులలో అయితే షిర్డి వెళదాము. అక్కడ బాబాగారి దర్శనము చేసుకోమని అనగానే గోవిందరావు సరేనని అన్నాడు.

ఆశ్చర్యకరంగా, హార్దేర్‌కర్ కుటుంబము హైదరాబాద్ నుంచి వీరి ఇంటికి వచ్చింది. వారి అబ్బాయి సంబంధము గురించి అమ్మాయిని వెదుకుతున్నారు. ఆ అబ్బాయి గోవిందరావు కూతురుని చూసి పెళ్ళికి ఒప్పుకున్నాడు. పెళ్ళికి దగ్గర్లోనే మంచి ముహూర్తం కుదిరి పెళ్ళి జరిగిపోయింది. గోవిందరావు అటుఇటు వెళ్ళకుండా ఇంటిలోనే పెళ్ళి కుదిరింది. పెళ్ళి పదిహేను రోజులలో అయిపోయింది కాబట్టి వారి మిత్రుడు షిర్డి వెళ్ళాలని గుర్తు చేసాడు.

షిర్డి వెళ్ళేముందు ఇతను 30 రూపాయలు అప్పు చేసాడు. షిర్డి వెళ్ళగానే వెంటనే ముందుగా మారుతి మందిరము వెళ్ళి అక్కడ నుంచి ద్వారకామాయి వెళ్ళారు. బాబా భక్తులతో లెండీబాగ్ వెళ్ళారు. వారు గర్భగుడిలోకి వెళ్ళి నింబార్‌కి నమస్కారము చేసి కూర్చున్నారు. ఈ లోపల కొంతమంది భక్తులు వచ్చి, బాబాగారు లెండీబాగ్ నుంచి చాలా కోపంగా వస్తున్నారని బయటకు వచ్చేటప్పటికి మీరు సభా మండపంలో కూర్చోవడం మంచిదని లేకపోతే వారిచేత దెబ్బలు తినవలసి వస్తుందని చెప్పారు. వారి సలహా పాటించి గోవింద్ సభామండపంలో కూర్చున్నాడు. బాబాగారు కొద్దిసేపైన తరువాత ఊరేగింపుగా ద్వారకామాయికి వచ్చారు. ఆ ఊరేగింపులో ఉన్నవారు అందరూ సరదాగాను, నవ్వుతూ వున్నారు. కాని బాబా వారి ముఖంలో, కోపము తాలుకా ఛాయలు కనపడలేదు. అక్కడ వున్న భక్తులు ఈ అనందకరమైన ఊరేగింపు చూసి ఆశ్చర్యపోయారు.

నాకు స్నానానికి నీళ్ళు తెండి అని బాబా గర్భగుడిలోకి ప్రవేశించగానే చెప్పారు. ఆ సమయంలో ఇతను ద్వారకామాయి మెట్ల మీద నుంచున్నాడు. భక్తులు నీళ్ళు తెచ్చి వారి పాదాలు కడగసాగారు. గోవిందరావు ఈ అవకాశము

వదులుకోకుండా బాబాగారి పాద తీర్థము త్రాగాడు. తరువాత పైకి వెళ్ళి బాబాకి కొబ్బరికాయ, కిళ్ళీ రూపాయి దక్షిణ ఇచ్చాడు. తరువాత తన శిరస్సును బాబా పాదాలపై పెట్టి సాష్టాంగ నమస్కారము చేసాడు. నీ శిరస్సు, నా తలపై పెట్టవద్దు అని బాబా అన్నారు. నువ్వు దూరం నుండి నమస్కారము చేసినా నాకు చెందుతుంది అని అన్నారు. ఇదివిని గోవిందరావు మరల నమస్కారము చేసాడు. బాబా మరల అదే మాట చెప్పారు.

బాబాగారు దక్షిణలో రూపాయి చూసి ఇంకొక రూపాయి ఇవ్వు అడుగగా, ఒక రూపాయే ఎందుకు ఇచ్చావు అని అడగగా గోవిందరావు, ఇంకొక రూపాయి ఇచ్చాడు. ఇలా చేస్తూ గోవిందరావు ఒక రూపాయి తన మిత్రుడికి ఇచ్చి బాబాకి ఇవ్వమన్నారు. అతనికి రూపాయి ఇవ్వవద్దు, అతని జేబులో ఒక రూపాయి వుంది అని బాబా చెప్పగా వారు చూడగా వారి జేబులో రూపాయి వుంది. బాబామాట నిజమైంది.

బాబాగారు గోవిందరావు తనకి ఇచ్చిన రూపాయి దక్షిణ తీసుకున్నారు. దానిని పైకి ఎగరవేసి, టాస్ వేసి బాబా గోవిందరావు వైపు చూస్తూ నీకు ముప్పై రూపాయిలు ఋణపడి వున్నాను అని బాబా అన్నారు. ఇది బాబా చాలాసార్లు త్రిప్పిత్రిప్పి చెప్పారు. నిజానికి బాబాగారు గోవిందరావుకి ఋణపడలేదు. కాని గోవిందరావు, ఈ యాత్రకని మిత్రుని వద్ద ముప్పై రూపాయిలు అప్పు చేసాడు.

బాపుసాహెబ్ జోగ్, సోదరి, బాబాగారి దర్శనానికి వచ్చింది. ఆమె మనసులోని భావాలు బాబా తెలుసుకున్నారు. బాపుసాహెబ్ ఎక్కడ వున్నారని అడుగగా అతను ఆ సమయంలో నిద్రపోతున్నారని చెప్పింది. బాబా భక్తులవైపు తిరిగి. నారాయణ బాపుసాహెబ్‌జోగ్ వస్తే గట్టిగా కొట్టండి అని అన్నారు. నా దగ్గర నుంచి మూడు నుండి నాలుగు రూపాయలు అప్పుగా తీసుకొన్నాడు. ఎప్పుడు అడిగినా ఇస్తానంటున్నాడు కాని ఇప్పటి వరకు ఇవ్వలేదు అని బాబా అన్నారు. ఇది విని గోవిందరావు ఆశ్చర్యపోయాడు. ఎందుకంటే తన మిత్రుడైన బాపుసాహెబ్‌కి ఇంత మొత్తము డబ్బు అప్పుగా ఇచ్చాడు. కాని ఇస్తానని హామీ ఇస్తున్నాడు కాని ఇప్పటి వరకు ఇవ్వలేదు.

షిర్డి విడిచి వెళ్ళేముందు వారు బాబా గారి వద్దకు వెళ్ళగా, నీతో నేను వస్తాను. ఇక్కడ వున్న వారు చాలా ఇబ్బందులు పెడుతున్నారు అని అన్నారు. ఆ మాటలు గోవిందరావుకి అర్థముకాలేదు. బాబాగారు చెప్పింది నిజమే అని శ్యామా అన్నాడు. నీతో రావడం నిజమే. బాబాగారి అవసరము అక్కడ వుంది. అందువలన వారు అక్కడ వుంటారు అని అన్నాడు. ఇతడు షిర్డి వచ్చేముందు శ్యామా, ఫల్సే వచ్చాడు. అప్పుడు గోవిందరావు శ్యామాని ఊరంతా తిప్పాడు. అతని ఇంటి దగ్గర ఉన్న మర్రి, రావి చెట్టు క్రింద, చిన్నపీరు ఉంది. తరువాత బాబాగారు అతని నుదుటిన ఊదీ రాసి కొంత అతనికి ఇచ్చి, షిర్డి నుంచి వెళ్ళటానికి అనుమతి ఇచ్చారు.

(సూచిక : సాయిలీల అంకము 4 సంవత్సరము 3, 1925)

* * *

## లీల -41
## లక్ష్మీబాయి తుసె

శ్రీరాముడు ఆమె ఇష్ట దేవత మరియు బాబాగారి గురించి ఆమె ఎప్పుడు వినలేదు. 1912లో ఆమె తన తండ్రి, ఇంటికి వెళ్ళింది. అక్కడ శ్రీరాముడికి హనుమంతుడికి పూజ చేసింది. పూజావిగ్రహము అక్కడ వున్న అలమర మీద పెట్టబడివుంది. ఆమె రోజులాగానే చాలా విస్తృతమైన పూజ చేసింది. తరువాత మేడ మీదకు విశ్రాంతి కొరకు వెళ్ళింది. ఆ ఇంటిముందు జామి చెట్టువుంది. ఆ చెట్టు మీద ఒక కోతి కూర్చొని వుంది, అది చాలా కాంతివంతంగా, శక్తివంతంగా హనుమంతుడి వలె ఉంది. అది గెంతుతూ కిటికీ వరకు వచ్చి మాయము అయ్యింది.

ఆ రోజు రాత్రి బాబా కలలో కనపడి షిర్డిరా, నీ రాముడు ఇక్కడ వున్నాడు అని చెప్పారు. నువ్వు ఎప్పుడు కావాలంటే అప్పుడు తరచుగా రా అని అన్నారు. షిర్డి గురించి ఆమె ఎప్పుడు విని వుండలేదు. ఆమె గురువు షిర్డి గురించి అంతా చెప్పారు. ఆమె 1913లో అనుకోకుండా షిర్డి వెళ్ళే అవకాశము దొరికింది.

బాబాగారిని చూడగానే తన కలలో కనబడిన సాధువు అతనే అని గుర్తు పట్టింది.

1917లో మరల షిర్డి వెళ్ళింది. మధ్యాహ్నహారతి తరువాత భోజనం చేసి ద్వారకామాయిలో వుంది. లక్ష్మీభాయికి తన ఆస్తి గురించి చింతన వుండేది. శ్యామాకి మొత్తము తన కథ చెప్పింది. తన మావగారు తనకు చాలా పొలాలు ఇచ్చారు. ఎందుకంటే దానితో తాను సౌఖ్యంగా బతకవచ్చని ఇచ్చారు. కాని ఈమె తండ్రి ఆ పొలాన్ని స్వాధీనం చేసుకొని వుంచుకొని ఈమెకు ఇవ్వలేదు. అతను పొలము దగ్గర కూడా వుండేవాడు కాదు. తన తరపున బాబాగారితో మాట్లడలేరా అని ఆమె శ్యామాని అర్థించింది. దానికి శ్యామా సమ్మతించాడు.

అప్పుడు ఆ సమయంలో బాబాగారు ద్వారకామాయి గోడకు ఎదురుగా నుంచుని వున్నారు. వారు గట్టిగా తిడుతున్నారు. తరువాత కొద్దిసేపటి తరువాత, ద్వారకామాయికి వెళ్ళి, కట్టడవద్ద కూర్చున్నారు. అన్నా చించినీకర్ కాళ్ళకి మర్ధన చేస్తుండగా, జోగ్ సేవ చేస్తున్నాడు. లక్ష్మీభాయిపైకి వెళ్ళి కూర్చొంది. కాని ఏమి మాట్లాడలేదు. బాబా జోగ్‌తో, అన్నా, కాకా దగ్గర నుంచి మొత్తము పిండి లాకున్నాడు, అలాగే ఆమె వద్ద వున్న ఆస్తి అంతా లాగేసుకొన్నాడు. అతను నన్ను చాలా ఇబ్బంది పెడుతున్నాడు. దాని అన్నా ఈ విధంగా సమాధానము ఇచ్చాడు. నేను ఎవరి నుంచి ఆస్థిని దాచుకోలేదు. అంతేకాకుండా బాబాగారిని ఇబ్బంది పెట్టలేదు అన్నాడు. లక్ష్మీభాయితో ఈ విధంగా అన్నారు. కాకిని తిననియ్యి, అన్నానే కదా తింటున్నాడు అని అన్నారు. అతని మీద ఫిర్యాదు చెయ్యవద్దు. అల్లా నీకు మంచి చేస్తాడు చాలా ఇస్తాడు. నీకు ఏమిలోటు వుండదు అని అన్నారు. నీవు, నేను, అన్నా అందరము నాసిక్ వెళ్ళి జీవిద్దాము అని అన్నారు.

ఇది విని లక్ష్మీభాయి ఆశ్చర్యానికి లోనయ్యింది. ఆమె తండ్రి పేరు అన్నా. ఆమె నుంచి పొలాలను లాక్కొన్నాడు. చాలామంది శ్రేయోభిలాషులు

అతని మీద ఫిర్యాదు చెయ్యమని చెప్పారు. ఆమె బాబాగారి సలహా పాటించింది. ముందు చాలా కష్టాలు వచ్చినా, అవి అన్ని తొలగిపోయాయి. ఆమె నర్సు మరియు మంత్రసాని చదువు చదివి, చాలా సౌఖ్యవంతంగా జీవించ సాగింది.

(సూచిక : సాయిలీల, అంకము, 4 సంవత్సరము 1925)

* * *

# లీల -42
# శకారామ్ క్రిష్ణపాంగార్‌కర్

స్వధర్మదీప్ అనే పత్రిక నడపాలని ఇతని కోరిక. అందువల్ల ఒక గడువు మానసికంగా నిర్ణయించుకొన్నాడు. కాని పరిస్థితుల ప్రభావం వల్ల ఆర్థికంగా చితికి పోయాడు. డబ్బు ఎక్కడ నుంచి రావాలో తెలియక, ఆందోళనతో క్రుంగిపోయాడు. ఆ రాత్రి ఒక స్పష్టమైన కల వచ్చింది. ఆర్య విజయ ప్రింటింగ్ ప్రెస్ యజమాని, అతని వద్దకు వచ్చి ఎందువల్ల నువ్వు ఆర్థికంగా చితికిపోయావు? ఇది ఎందుకు ముందుగా ఊహించలేదు? నా మాట విని బర్సి దగ్గర వైరంగ్ అనే స్థలము వుంది, అక్కడకు వెళ్ళు అని సలహా ఇచ్చాడు. ఆ కల ప్రకారము శకారామ్ ఆ స్థలానికి వెళ్ళాడు. అక్కడ చెట్టు క్రింద ఒక సత్పురుషున్ని చూచాడు. అతడు తల క్రింద చేతులు పెట్టుకొని కాళ్ళ దగ్గరగా లాక్కొని విశ్రాంతి తీసుకుంటున్న పద్ధతిలో ఉన్నారు. వారి పాదాల మీద మోకరిల్లి, తన సమస్యలు ఏకరువు పెట్టాడు.

ఆ సత్పురుషుడు నాకు స్నానము చేయిస్తారా అని గంభీరంగా అడిగాడు. శకారామ్ అంగీకారము తరువాత ఇద్దరూ కలిసి ఒక కాలువ దగ్గరకు వెళ్ళిన తరువాత, శకారామ్ వారికి భక్తిశ్రద్ధలతో స్నానము చేయించాడు. ఆ స్నానం అయిన తరువాత ఒక చిన్న బాలుడు, బాలిక కనిపించారు. వారు ఈ సత్పురుషుణ్ని ప్రసాదములాంటి భోజనానికి ఆహ్వానించారు. శకారామ్‌ని తమతో పాటు భోజనం చేస్తారా అని అడుగగా శకారామ్ ఆనందంతో ఒప్పుకున్నాడు. ఆ బృందము ముందుకు సాగగా, ఆ పిల్లడు, ఆ సత్పురుషునికి

దారి చూపించసాగారు. వెనుక శకారామ్ వున్నాడు. వారిముందు ఒక దివ్యమైన కాంతితో వున్న ఒక ఆకారము ఉండడం శకారాం గమనించాడు. అది వర్షాకాలము అవడం వలన, చుట్టూ పచ్చదనం ఉంది, ఆకాశము నిర్మలంగా నీలంగా వుంది. వారంతా ఒక పొలము చేరుకొని, ఆ గట్టు మీద నడుస్తూ, ఇతనికి మెలకువ వచ్చేటప్పటికి మాయమయ్యారు. ఇది 1910లో జరిగింది. ఈ తరువాత ఇతని ఆర్థిక కష్టాలు అనుకోని రీతిలో మాయమయ్యాయి.

కొంతకాలము తరువాత తన పాత మిత్రుడైన ధనులో వుండే దేవ్ మమల్తాదార్‌ని కలుసుకున్నాడు. శకారాం తన తమ్ముడైన గణపతిరావు దేవ్ మెడికల్ డిగ్రీ చదువుతున్నాడు. అతన్ని ముంబాయిలో కలుసుకున్నాడు. కొంతసేపు మాట్లాతూ ఉండగా గణపతిరావ్, షిర్డిలోని బాబాగారి లీలలు (దివ్యత్వం)గురించి చెప్పాడు. నీకు ఇంకా బాబా గురించి తెలియాలంటే మా అన్నయ్యని అడుగు అని అన్నాడు. ఇప్పుడు అతను షిర్డిలో వున్నాడు. అక్కడికి వెళ్లి అతన్ని కలువు అని అన్నాడు. ఆ రోజు శకారాం బరోడా వెళ్ళవలసివున్నందు వలన షిర్డి వెళ్ళలేకపోయాడు. కాని అతడు బి.వి.దేవ్‌ని కలుసుకొని తన కల గురించి చెప్పాడు. నీవు ఒక సత్పురుషున్ని భవిష్యత్తులో కలుసుకుంటావని చెప్పాడు.

1912లో శకారామ్ కాలేయము వ్యాధితో బాధపడుతున్నాడు. అందువల్ల ధను వెళ్ళి తన మిత్రుడితో ఉండసాగాడు.(అతని పేరు ఇవ్వలేదు). అతని మిత్రుడు ఇతనిని అత్యంత, శ్రద్ధలతో చూసుకొని, డాక్టరుని తీసుకొచ్చి చూపించాడు. శకారము డాక్టరు ఇచ్చిన మందులను శ్రద్ధతో తీసుకుంటున్నాడు. కాని ఆరోగ్య పరిస్థితిలో మార్పులేదు. పది రోజుల తరువాత అతని మిత్రుడు శకారామ్‌ని షిర్డి తీసుకువెళ్ళాడు. శకారామ్, తన బట్టలలో, ఆ మందులను బ్యాగులో దాచాడు. వారు బయలుదేరారు. దారిలో శకారాం రహస్యంగా మందులు వేసుకో సాగాడు. వీరు ఊహించని ఘటన జరిగింది. తెల్లవారుఝామున కోపర్గాం చేరుకున్నారు. అది మార్గశిరము (నవంబరు) మరియు ఇతని మిత్రుడు గోదావరిలో స్నానము చెయ్యడానికి వెళ్ళాడు. ఆ

పవిత్ర గోదావరిలో శకారామ్‌ని కూడా స్నానము చెయ్యమన్నాడు. ఆ నీళ్ళు చల్లగా వున్నాయి కాని వీరికి ఏమి జరగలేదు. తన ఆరోగ్య పరిస్థితి వలన, తన బలహీనమైన మనస్సు వల్ల ఒక నెలపాటు శకారాం స్నానము చెయ్యలేదు. టాంగా మీద షిర్డి వెళ్ళి దీక్షిత్‌వాడా వద్ద దిగారు. సామాన్లు పెట్టి దర్శనానికి వెళ్ళారు. మెట్లు ఎక్కుతుండగా, బాబాగారు ఓ షావుకారు వచ్చావా? నీతో ఎంతమందిని తీసుకొచ్చావు 10లేక12 అని అడిగారు. అప్పుడు అతని మిత్రుడు దీక్షిత్‌వాడాలో కుటుంబాన్ని వదిలిపెట్టి, దర్శనానికి ఒక్కడే వచ్చాడు. ఆశ్చర్యంగా అక్కడ వారి కుటుంబ సభ్యులు 12మంది. వారు బాబా పాదాల మీద తల ఆన్చి సాష్టాంగ నమస్కారము చేసి బాబాకి దక్షిణ ఇచ్చారు.

అతని మిత్రుడికి రెండు రూపాయిలు దక్షిణ ఇవ్వాలనే కోరిక వుంది. ఆ రెండు రూపాయలు చిల్లర మార్చి 8 లేక 4 అణాలు క్రిందమార్చి, అది తన పిల్లలకి ఇచ్చి, బాబాకి దక్షిణగా ఇద్దామని అనుకొన్నాడు. అతనికి చిల్లర దొరకలేదు. పైగా పిల్లలు అతని వద్దలేరు. బాబా అతని మనస్సు చదివి, రెండు రూపాయలు దక్షిణ ఇప్పుడు ఎందుకు ఇవ్వకూడదు అని అన్నారు. శకారామ్‌కి ఆ విధంగా బాబా అంతర్యామి అని తెలుసుకున్నాడు. బాబాగారి చరణసేవ చేసి, ఊదీ ప్రసాదము తీసుకొన్న తరువాత బాబాగారి అనుమతితో వాడా వెళ్ళారు.

వాడాలో శకారాం తను మందులు వేసుకోవడానికి బ్యాగులోంచి బాటిల్ తీసుకున్నాడు. ఇక్కడ నీకు మందులు అవసరము లేదు అని మిత్రుడు అన్నాడు. ఆ మిత్రుడు ఆ బాటిలు తీసుకుని ఆ మందులు నేల మీద విసిరేసాడు. తరువాత హారతికి వెళ్ళగా, అక్కడ ఉన్న భక్తుల యొక్క అంకితమైన భక్తి భావాలకు, ప్రేమతోను, చూసి శకారాం చాలా ఆనందపడ్డాడు. అతనికి నచ్చింది. హారతి అయిపోయిన తరువాత శకారాం, ద్వారకామాయిలోని స్థంభానికి ఆనుకోని బాబాగారిని అత్యంత ప్రేమతో చూడసాగాడు. అతనిలో మానసిక ప్రశాంతత స్వస్థత ఏర్పడింది. గత కొద్ది నెలలుగా, అతనికి అజీర్తిగా, వికారంగా వుండి కొద్దిగా కూడా ఏమి తినలేక పోయాడు. ఆ రాత్రి తన జీవితం ముగుస్తున్నట్లు, ఏమి జరుగుతుందో తెలియని స్థితిలో వున్నాడు.

అతని మిత్రుడి కోరిక మీద షిర్డి వచ్చాడు. ఇక్కడికి వచ్చాక ఎంత ఆరోగ్యవంతు డయ్యాడో, అతనికి తెలిసింది. షిర్డిలో వారం రోజులు వున్నారు. అతనికి వికారము పోయి, జొన్నరొట్టె ఆశ్చర్యకరంగా, మొత్తము అంతా తినసాగాడు. వారు షిర్డిలో ఉన్నప్పుడు ఒకరోజున ఏకాదశి వచ్చింది. ఆహారంగా జామపండ్లు అతని మిత్రుడు తీసుకొచ్చాడు. శకారామ్‌కి తినాలని వుంది. కాని కడుపు నొప్పి వస్తుందని తినలేదు. అతను అది ప్రసాదంగా తినమని చెప్పాడు. కాని శకారామ్ ఏమి జరగలేదు. బాబాగారి అనుమతి పొందిన తరువాత, అతని మిత్రుడు, తను, కళ్యాణ్ తిరిగి వెళ్ళి అక్కడ నుంచి బొంబాయి వెళ్ళారు. ఈ యాత్ర అతని మీద చెరగని ముద్ర వేసింది. బాబాగారికి భక్తుల మీద వున్న ప్రేమ, వారి రక్షణ మరియు బాధ్యతలు చూసి, ఆశ్చర్యపోయాడు అప్పుడు బాబాగారి యొక్క దివ్యత్వము, అంతర్జానం, ప్రేమ మీద మరియు ఒక హారతి, మరియు భూపాలి వ్రాసాడు.

(సూచిక : సాయిలీల అంకము 4, సంవత్సరము 3,1925)

* * *

# లీల -43

# రామచంద్ర కేశవ్‌నాయక్

ఇతను పూనెలో జన్మించాడు. వీరి నాన్నగారు మిలటరీలోని అకౌంట్స్ సెక్షన్‌లో పనిచేస్తున్నాడు. ఆ సమయంలో స్వామి సమర్ధ అక్కల్‌కోట మహరాజ్ చాలామందిచేత పూజింపబడుతున్నారు. చాలా పేరు ప్రఖ్యాతలు పొందారు. వీరి తండ్రి గారు స్వామి సమర్థశిష్యులు. ఇతను అక్కల్‌కోట ఇతర భక్తులతో నడిచి వెళ్తుంటారు. (విఠల్ భక్తులు పండరీపురం నడిచి వెళ్ళినట్లు) అతను ఈ యాత్రలలో తనతో రామచంద్ర అనే అతన్ని తీసుకువెళ్తుంటారు. చాలా యాత్రలలో ఇతనితోపాటు కామటిపురంకి చెందిన లక్ష్మణ్ పండిట్ మరియు నగర్‌కి చెందిన నానాజోషీరాక్లే ఉండేవారు. స్వామి సమర్థ శరీర త్యాగము చేస్తున్నారని ఒక రోజు వీరికి టెలిగ్రామ్ వచ్చింది. అందువల్ల వారికి ఇష్టమైతే రావచ్చని అందులో సందేశము.

వెంటనే ఇతని తండ్రి రామచంద్రని తీసుకొని అకల్‌కోట వెళ్ళాడు. నానారాభీ మరియు స్వామి పండిట్ కూడా ఇతనితో వెళ్ళారు. అక్కడ వీరు స్వామి సమర్థతో మాట్లాడారు. రామచంద్ర, తండ్రి స్వామి! మీరు వెళ్ళిపోతే నేను నా కొడుకు అనాధులు అయిపోతాము. మమ్మల్ని ఎవరు రక్షిస్తారు అని అడిగాడు. స్వామి సమర్థ పాదుకలు విసిరి, దీనిని ప్రార్థించండి అని అన్నారు. అహ్మద్‌నగర్ జిల్లా షిర్డిలో నా అవతారము వుంది. నా మీద చూపెట్టే ప్రేమ, అనురాగము, భక్తి వారి మీద చూపెట్టండి అని అన్నారు. ఇక్కడికి వస్తున్నట్లే అక్కడికి తరచూ వెళ్ళండి అని అన్నారు.

అదేవిధంగా షిర్డికి తనతో రామచంద్ర, స్వామి లక్ష్మణ్ పండిట్ మరియు నానాజోషిని తీసుకువెళ్ళాడు. దారిలో షిర్డిలో వున్న ఫకీరు పిచ్చివాడని విన్నారు. అదిగాక అతను ముస్లిము అని విన్నారు. పండిట్ మరియు రాఖే, ఒక ముస్లిము ఫకీరు ముందు తలవంచడానికి ఇష్టపడలేదు. స్వామి సమర్థ మీకు నచ్చచెప్పారు, కాబట్టి మీరు వెళ్ళివారికి భక్తితో నమస్కరించండి అని అన్నారు.

మీరు ఇష్టమైనన్ని సార్లు వెళ్ళండికాని మేము ఆ ముస్లిము ఫకీరుకి వంగి నమస్కారము చెయ్యము అని అన్నారు. ఈ మాటలు ఆ తండ్రి కొడుకులు మీద ఏమి ప్రభావము చూపలేదు.

షిర్డికెళ్ళిన తరువాత బాబాగారి దర్శనము చేసుకున్నారు. తండ్రి కొడుకు బాబాగారిలో స్వామి సమర్ధను చూసుకొన్నారు. పండిట్ మరియు రేఖేను చూపిస్తూ, వీళ్ళు పెద్ద తరగతి చాందస బ్రాహ్మణులు, మరియు వేపచెట్టు వైపు చూపిస్తూ రామచంద్రని కొన్ని వేపాకులు కోసి తెమ్మన్నారు. అవి వచ్చిన తరువాత, ఆ కొమ్మలను విడదీస్తూ వాటి ఆకులను వారిని తినమన్నారు. రాఖే మరియు పండిట్ తిన్న ఆకులు ఎంత చేదుగా వున్నాయంటే, వారు వాటిని బయటకు ఉమ్మి వేద్దామనుకున్నారు.

మరోప్రక్క రామచంద్ర మరియు వారి అబ్బాయికి ఇచ్చిన ఆకులు తియ్యగా వుండి, దానిని భోజనములాగ తిన్నారు. నీరుత్రాగి హాయిగా త్రేన్చారు. వారి మిత్రులకు, ఈ ఉదంతము వల్ల బాధగా వున్నారు. కాని రామచంద్ర తండ్రికి, బాబాగారు, స్వామి సమర్థ అనే ఆధారం దొరికింది. అక్కల్‌కోటలో,

స్వామి సమర్ద సగం వేపాకులను తియ్యగా మార్చిన లీల గుర్తుకు వచ్చింది. గంగాపూర్‌లో కూడా వేపచెట్టు వుంది. దాని ఆకులు తియ్యగా వుంటాయి. ఈ లీల ద్వారా, సందేహంతో వున్న భక్తులను, సరైన మార్గంలో వుంచడానికి ఉపయోగిస్తారు. ఈ విధంగా అక్కల్‌కోట మహరాజ్ మరియు బాబాగారు ఒక్కటే అనడానికి ఆధారము దొరికింది.

రెండు ఫోటోలలో స్వామి సమర్థ రూపంలో, బాబాగారు ఆయనకు కనిపించి, ఆయన నమ్మకాన్ని మరింత ధృడ పరిచారు. అతను మరొక ఫోటో తీసుకున్నాడు. అందువల్ల అతని నమ్మకం మరింత ధృడపరిచారు. అతను మరొక ఫోటో తీసుకున్నారు. అందువల్ల మూడు ఫోటోలు తీసుకొని ఫ్రేము కట్టించాడు. అతని ఇంటికి వచ్చేవారి కందరికి ఆనందంగా ఈ ఫోటోలు చూపించేవాడు. అతని అడ్రసు, మోతివాలాజైన్, బ్లాక్ 11, తాడ్‌దేవ్ బ్రిడ్జి దగ్గర, తాడ్‌దేవ్ మెట్లకి ఎడమ ప్రక్కన గ్రాంట్ రోడీ పోస్ట్ ఆఫీసు, ముంబాయి.

రామచంద్ర, అతని తండ్రి తరచూ షిర్డి వెళ్ళేవారు. ఒకసారి అనుకోకుండా గణపతి క్రిష్ణాజి ఇంటికి వెళ్ళాడు. అతని అదృష్టంకొద్ది అక్కడ ఆనందనాథ్ మహరాజ్ వున్నారు. అతను వెంగులె నుంచి వచ్చిన పేరు పొందిన గౌడ్ బ్రాహ్మణుడు. అతని జీవితము మొత్తము స్వామి సమర్ధకి అర్పించారు. స్వామి సమర్థ మీద భజనలు రాసి పాడేవారు. బాబాగారి గురించి విని వారికి వందనాలు సమర్పించడానికి వచ్చారు. ఎవరైతే బాబాని పిచ్చి ముస్లిము ఫకీరు అనుకుంటారో వారే నిజమైన పిచ్చివాళ్ళు అని తనముందు వున్న భక్తులతో చెప్పారు. అక్కడ వున్నవారికి అది ఎంతవరకు మంచో, తమకు లాభము ఏమిటి అని అనుకొన్నారు. ఆధ్యాత్మికంగా పురోగతి సాధించాలను కొనేవారు, బాబాగారి పాదాలను ఆశ్రయించాలి అని చెప్పారు. ఎందుకంటే అతడు భగవంతుడుకాక వేరే కాదు. ఆ మహారాజు నోటిలోంచి వచ్చిన మాటలు విని ఆ తండ్రి కొడకలు చాలా ఆనందపడ్డారు. అప్పటి నుంచి అక్కల్‌కోట వెళ్ళి ముందు షిర్డి దర్శించుకునేవారు.

(సూచిక: సాయిలీల అంకము 4 సంవత్సరము 3, 1925)

* * *

# లీల -44
# నాగిన్‌దాస్ మోతీలాల్

బాబాచే మ్యాగజైన్ (బి.వి.దేవ్), సాయిలీల పత్రిక అంకం II విషయంలో కొంత ఇబ్బంది వచ్చింది. అందువల్ల ఆయన థానెలో వున్న నాగిన్ దాస్ గారి బీచ్ ఒడ్డున వున్న బంగ్లాకి వెళ్ళాడు. ఇతను చాలా డబ్బున్న దాతృత్వం గల వ్యక్తి వారికి బాబా ద్వారా ఏమైనా లీలలు జరిగాయా? అని తెలుసుకోవడానికి అవి 'మహరాజచె అనుభవ్' అను విభాగంలో వ్రాద్దామని వెళ్ళాడు.

వారు తమ అనుభవాల్ని, లీలలను ఈ విధంగా చెప్పారు. తన తండ్రికి షిర్డి వెళ్ళి బాబాగారి దర్శనము చేద్దామనే తీవ్రమైన కోరిక ఉండేది. ఆ కోరిక తీరకుండానే ఆయన స్వర్గస్తులయ్యారు. ఒకరోజు తన కొడుకుని పిలిచి, బాబాగారి పాదాల వద్ద శరణు పొందాలనే నా కోరిక నెరవేరలేదు కాని నువ్వు వెళ్ళి మహరాజ్‌ని కలుస్తావని ఆశిస్తున్నాను అని అన్నారు.

ఒకరోజు న్యాయవాదులైన వారి ఇద్దరి మిత్రులు, షిర్డి వెళ్తున్నారని విన్నారు. వారు ముంబాయికి చెందిన షింగె మరియు థానెకి చెందిన గంగాదాస్. తను వారితో రావచ్చునా అని అడగగా, వారు ఆనందంతో అంగీకరించారు. వారు ట్రైయిన్‌లో వెళ్ళడానికి నిర్ణయించుకొని అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. ఈలోగా ఇతను తన ప్రయాణాన్ని రద్దు చేసుకున్నాడు. ఆ రాత్రి అతనికి వాళ్ళతో వెళ్ళాలనే తీవ్రమైన కోరిక కలిగింది! మరియు వారు వెళ్ళే ట్రైయిను గురించి ఇతనికి తెలుసును, వెంటనే స్టేషనుకి సమయంలో వెళ్ళి వారిని కలుసుకున్నాడు. వారు ముగ్గురు షిర్డి వెళ్ళారు. అంతదూరము వెళ్ళిన తరువాత బాబాగారికి 15 రూపాయిలు దక్షిణగా ఇవ్వదలుచుకున్నాడు.

ఎంత ఇవ్వాలని వారి మిత్రులను అడిగాడు. ఒక రూపాయి చాలని వారు అన్నారు. ఒక రూపాయి ఇవ్వడం సమంజసముకాదని నాగిన్‌దాస్ అనుకొన్నాడు. వారు గ్రూపుగా వచ్చారు కాబట్టి తను ఒక్కడే 15 రూపాయిలు ఇవ్వడం కుదరదు అని అనుకొన్నాడు. ఆ సంధిగ్ధంలో ముందుగా అయిదు

రూపాయిలు దక్షిణ ఇద్దామని నిర్ణయించుకొన్నాడు. కాని అతని హృదయములో 15 రూపాయిలు దక్షిణ ఇవ్వాలని వుంది.

వీరు ముగ్గురు బాబాగారి ముందుకు వెళ్ళి నుంచున్నారు. నాగిన్‌దాస్‌వైపు బాబా చూస్తూ. ఆ (ముసలి మనిషి) మహతార ఇక్కడికి రాలేకపోయాడు అతని కొడుకు రావడం మంచిది అయ్యింది అని అన్నారు. వారు బాబా పాదాల మీదపడి, దక్షిణ ఇచ్చారు. మిగతా ఇద్దరూ రూపాయి దక్షిణ ఇవ్వగా, నాగిన్‌దాస్ 5 రూపాయిలు దక్షిణ ఇచ్చాడు. బాబానాగిన్ వైపు తిరిగి, ఇంకా ఎక్కువ దక్షిణ ఇవ్వు. నీ మనస్సులో ఎమనుకొన్నావో అంత ఇస్తే చాలు అని అన్నారు. లేవు, వాడాకి వెళ్ళి దక్షిణ తీసుకువస్తానని ఆనందంగా అన్నాడు. అతను అంతకుముందే అయిదు రూపాయిలు ఇచ్చినందువల్ల, ఇంకా పదిరూపాయిలు బాకీ వున్నాడు. కాని అది సరిసంఖ్య మరియు సరిసంఖ్యలో దక్షిణ ఇవ్వడం శుభం కాదని, ఎందుకంటే అందులో సున్నా వుంది. అందువలన 11 రూపాయిలు దక్షిణగా ఇచ్చాడు. ఇది చూసి బాబాగారు నీ మనస్సులో ఎంత అనుకొంటే అంతే ఇవ్వు. ఎక్కువ వద్దు అని అన్నారు. పది రూపాయిలు వుంచుకొని, రూపాయి బాబా వెనక్కి పంపించేశారు. ఈ రూపాయి నాగిన్ భద్రంగా సంపదలా దాచుకొన్నాడు.

(సూచిక : సాయిలీల, అంకము 11 సంవత్సరము 2, 1924)

* * *

# లీల -45

## ఒక గృహస్థుడు మరియు అతని చిన్ని తమ్ముడు

ధానెలో ఒక గృహస్థుడు ఉన్నాడు. అతడు కాకాపురాణిక్ భక్తుడు అని బివిదేవ్ వ్రాసారు. అతనికి ఒక తమ్ముడు ఉన్నాడు. వారిద్దరికి సత్సంగంలో పాల్గొనడం, సాధువులను కలియటం అలవాటు. (వారిపేర్లు ఇవ్వలేదు). సతీర దగ్గర పిర్‌వాడిలో చాలా ప్రఖ్యాతి పొందిన సాధువు కొండిబా మహరాజ్ వున్నారు. ఇతని పెద్ద అన్నయ్య పిర్‌వాడి తరచుగా వెళుతుంటాడు. ఒకోసారి ఆ మహరాజ్

ధానెలో వారి ఇంటికి వస్తుంటారు. 1911లో వారి మిత్రులు మహరాష్ట్ర మరియు షిర్డి వెళ్ళాలని అనుకొన్నారు. డిసెంబర్ నెలలో ఒక రోజు అనుకొని ఆ రోజు యాత్ర చేద్దామని అనుకొని చాలా ఏర్పాట్లు చేసుకున్నారు. అనుకొన్న రోజున ఇతని తమ్ముడు కొన్ని కారణాల వల్ల వెళ్ళలేకపోయాడు. అతను చాలా బాధతో మీరు వెళ్ళండి నాకు బాబా దర్శనము కావాలంటే ఇక్కడే దొరుకుతుందని అని అన్నాడు. ఆ బృందము షిర్డికి బయలుదేరి వెళ్ళింది. ఒక్కొక్కరు ఒక్కొక్క కొబ్బరికాయ బాబాగారికి సమర్పించడానికి తీసుకువెళ్ళారు. అన్నయ్య రెండు కొబ్బరికాయలు, ఒకటి తనకి రెండవది తన తమ్ముడికి అని తీసుకెళ్ళాడు.

అందరూ బాబా గారి దర్శనము చేసుకొని, తాము తెచ్చిన కొబ్బరికాయ, దక్షిణ బాబాగారి పాదాలకు సమర్పించారు. బాబాగారు కొబ్బరికాయ కొట్టి మిగిలిన సగము ముక్క దాని యజమానికి ఇచ్చారు. ఈ గృహస్థుడు రెండు కొబ్బరికాయలు ఇచ్చాడు. సగభాగము తిరిగి ఇచ్చి బాబాగారు అతనివైపు చూసి ఇంకొక కొబ్బరికాయ తనవద్ద వుంచుకున్నారు. మిగతావారికి సగభాగము వచ్చిందా అని అడిగారు. ఆ గృహస్థుడు బాబాగారు తన తమ్ముడి కొబ్బరికాయ తన వద్ద పెట్టుకున్నారని తెలిసి ఆనందించాడు.

తరువాత రోజు ఆ బృందము బాబా దర్శనానికి వెళ్ళారు. అప్పుడు బాబాగారు ఒక కాలు చాచి ఒకటి మడతపెట్టుకొని కూర్చున్నారు. అందువల్ల వారి రెండు కాళ్ళకు మ్రొక్కడం కుదరలేదు. బాబాగారు రెండు కాళ్ళుచాచిన దాక ఇక్కడ కూర్చుంటాను. అప్పుడే నమస్కారము చేస్తానని అనుకొన్నాడు. బాబాగారి వద్ద నిల్చొని వేచియున్నాడు. కొంతసేపైన తరువాత బాబా రెండు కాళు ్ళ చాచగా ఆనందంగా వారి కాళ్ళ మీద పడ్డాడు. ఆ విధంగా చేస్తున్నప్పుడు బాబా అతని తలమీద టోపి తీసిపడివేసారు. అతనికి కొంత విబూధి తీసుకురమ్మనమని చెప్పారు. ఆ విధంగా ఊదీ ఇవ్వగానే బాబాగారు ఆ ఊదీని తన బొటనవేలితో అతని నుదుటికి రాసారు. ఇంకొక చేతిని అతని తలమీద పెట్టి ఆశీర్వదించారు. ఈ యొక్క సన్నివేశం అతన్ని పార్యవశ్యంలో పడివేసింది.

అతను ఉదయము సాయంకాలము బాబాగారి కాళ్ళమీద తల ఆన్చి

నమస్కరించేవాడు. ఇది అతనికి ఆనందంగా వుండేది. ఒకవేళ పాదనమస్కారము చెయ్యకపోతే, చాలా అనిశ్చితంగా వుండడం వల్ల తనవంతు వచ్చేవరకు ఆగేవాడు. బాబాగారు అంత తొందరగా అనుమతి ఇవ్వరని అతనికి తెలుసు. ఇంటివద్ద సమస్య వుండడం వలన వెంటనే అతనికి వెళ్ళాలని అనిపించింది. అందువలన అనుమతి కోసము బాబాగారి వద్దకు వెళ్ళాడు. అప్పుడు బాబా లెండీబాగ్ నుంచి వస్తున్నారు. బాబాగారు గోడమీద చెయ్యిపెట్టి నిల్చున్నారు. ఈ గృహస్థుడు వెళ్ళగానే, బాబాగారు తిట్ల వర్షం కురిపించారు. అతను కొంచెము ముందుకు రాగా, ఎన్నిరోజులుగా నువ్వు ఈ బ్రాహ్మణుడి ముందు సాష్టాంగ నమస్కారాలు చేసావు. అతను చచ్చిపోయాడు. అతన్ని చంపివేసారు. ఇప్పుడు నువ్వు ఒక ముస్లిము ముందు సాష్టాంగ ప్రణామము చెయ్యడానికి వచ్చావు అని అన్నారు. అప్పుడు ఆ గృహస్థుడికి, కాకాపురాణిక్ మరియు బాబా ఒక్కరే అని తెలుసుకున్నాడు.

తరువాత అతను వెళ్ళడానికి మహరాజ్ అనుమతి ఇచ్చారు. మా తమ్ముడు మీ దర్శనానికి ఆత్రుత పడుతున్నాడు. ఎప్పుడు అతనికి దర్శనము ఇస్తారని ఆ గృహస్థుడు అడిగాడు. దానికి బాబా అది జరుగుతుంది. నువ్వు వెళ్ళు అని అన్నారు. కొద్ది కాలము తరువాత ఒక కొంకణి గృహస్థుడు బాబాగారి దర్శనానికి కుటుంబంతో సహా వెళ్ళాడు. వెళ్ళేముందు బాబాగారి అనుమతి కోసము వెళ్ళాడు. అతనికి అనుమతికి ఇస్తూ బాబాగారు నాకొక చిన్న పని చెయ్యగలవా అని అడగగా, అతడు వెంటనే అంగీకరించాడు. బాబాగారు ఊదీ ఒక ప్యాకెటులో కట్టి, అతనికి ఇస్తూ, ఇప్పుడు నువ్వు వెళితే మెయిల్ అందుతుంది అని అన్నారు. నీవు ఎక్కే ట్రెయిన్ కల్యాణ్ మరియు ముంబాయి మధ్య ఉ ండగా ఒకవ్యక్తి ట్రెయిన్‌లోకి ఎక్కి కొంచెము స్థలము ఇవ్వమని అడుగుతాడు. అతనికి ఈ విబూది ఇవ్వు అని అన్నారు బాబా. ఆ వ్యక్తి ఒకవేళ రాకపోతే మీకు ఉత్తరం రాస్తానని ఆ భక్తుడు అనగా బాబాగారు అలాగే అని అన్నారు. అది అలా జరిగింది. ఆ భక్తుడు కోపర్‌గావ్ వెళ్ళగా బొంబాయి వెళ్ళడానికి, మెయిల్ తప్ప వారికి ట్రెయిన్ లేదని తెలుసుకున్నాడు. వారి కుటుంబానికి ట్రెయిన్‌లో రెండు బెర్తులు దొరికి ప్రయాణం సుఖవంతంగా జరిగింది. ఆ మరుసటి

రోజు ఉదయం కల్యాణ్ చేరుకున్నారు. అప్పటికి కంపార్టుమెంటు నిండా జనము నిండిపోయి ఊపిరి సలపనంతగా వుంది. అతడు ఆ వ్యక్తి కోసము ఆతృతగా చూసాడు. ఎవరు కూడా వచ్చి కొద్దిగా స్థలము ఇవ్వమని అడగలేదు. అక్కడ నుంచి మెయిల్ బొంబాయి బయలు దేరింది. ఆ ట్రెయిన్ ఠాణె ఆగిన సంగతి ఆ కొంకణి భక్తుడికి తెలియదు. తను బాబాకి ఉత్తరం వ్రాద్దామని అనుకొన్నాడు. అప్పటికి ట్రెయిన్ ఠాణాలో ఆగింది.

ఠాణా స్టేషన్‌లో అతని చిన్న తమ్ముడు, ఆ ట్రెయిన్‌లో తను పనికి వెళ్తూ తన అన్నయ్యని కలుసుకుందామని అనుకొన్నాడు. తను ఆలస్యం అయిపోవడం వలన, కదులుతున్న ట్రెయిన్‌ని పరిగెత్తి అందుకున్నాడు. అందులోనే కొంకణి భక్తుడు ఉన్నాడు. ఆ కంపార్టుమెంటు కిక్కిరిసిపోయివుంది. అతను చుట్టూ చూసి కొంకణి భక్తుడు వైపు చూసాడు. వారు రెండు బెర్తుల మీద సౌఖ్యంగా కూర్చొని ఉన్నారు. చిన్నబ్బాయి తండ్రి ప్రక్కన పడుకొన్నాడు. వారిద్దరి మధ్య కొంత స్థలము వుంది. ఆ యువ తమ్ముడు కొంకణి భక్తునితో నాకు కొంచెము తల తిరుగుతంది. కొంచెము స్థలము ఇవ్వగలరా అని అడిగాడు. ఇది విని, బాబాగారి మాటలు కొంకణి భక్తుడికి గుర్తుకు వచ్చాయి. తన కొడుకుని ఎత్తుకొని కిటికి వద్ద అతనికి స్థలము ఇచ్చాడు. అతను బాబా గారి ఇచ్చిన ఊదీ ఇతనికి ఇచ్చి జరిగిన ఉదంతము అంతా చెప్పాడు. ఆయన తమ్ముడి ఆనందానికి అవధులు లేవు. ఆ ప్యాకెట్ అందుకొని తన నుదుటిని పెట్టుకొన్నాడు. అతని కళ ్ళ ఆనందభాష్పాలతో నిండిపోయాయి. ఎందుకంటే బాబాగారి దర్శనము ఇక్కడే అతనికి దొరికింది.

(ఆ గృహస్థుడు మరియు అతని చిన్నతమ్ముడు తమ పేర్లు రాయవద్దని బివి దేవ్‌కి చెప్పారు. అందువలన గృహస్థుడు మరియు చిన్న తమ్ముడిగా రాసారు)

(సూచిక : సాయిలీల అంకము 11 సంవత్సరము2, 1924)

* * *

# లీల -46
# తుముచె మి భర్ వాహినె సర్వతా
# (మీ భారములను నేను మోసెదను)

మర్తాండ్ మహల్సాపతి, బాబాగారు తమ భక్తుల ఎడల ఎంత ప్రేమ, సంరక్షణతో చూసుకునే రెండు లీలలు చెప్పారు. సాయి చరిత్ర 7వ అధ్యాయంలో బాబాగారు బలవంత్ కపర్దె యొక్క ప్లేగు వ్యాధిని తను తీసుకున్న వైనం వివరించారు.

మార్తాండ్ (మహల్సాపతి కొడుకు) మరియు తల్లి, తన సోదరుని చూడడానికి  నందూర్ సింగోట వెళ్ళారు. యధావిధిగానే మహల్సాపతికి బాబాగారి ప్రక్కన కూర్చొని సేవ చేస్తున్నాడు. అరె నా భక్తుడు ఇతడు సెగ్గెడ్డ పుండుతో చాలా బాధపడుతున్నాడు, అని అకస్మాత్తుగా బాబా అన్నారు. నా పిరుదుల మీద కూడా సెగ్గెడ్డ పుండు లేచింది. నేను తొందరలో బాగుంటాను అని అన్నారు. మహల్సాపతి బాబాగారు పిరుదుల మీద లేచిన పుండు చూసాడు. దానితో వారు కూర్చోడానికి చాలా ఇబ్బందిపడుతున్నారు. అసౌఖర్యంగా ఉ న్నారు. ఇది చూచి మహల్సాపతి ఆందోళన చెందాడు. భగత్ నీవు కంగారుపడవద్దు. ఇది రెండుమూడు రోజుల్లో తగ్గిపోతుంది. నేను బాగుంటాను అని అన్నారు. ఆ సమయంలో బాబాగారు, ఎవరి పుండు తను తీసుకున్నారో మహల్సాపతికి అర్ధం కాలేదు. బాబాగారు భక్తుల అస్వస్థతలను/రోగాలను తను తీసుకొని వారిని ఆ జబ్బు నుంచి విముక్తిడిని చేస్తారని తెలుసును. రెండురోజుల తర్వాత ఆ పుండు/ సెగ్గెడ్డ పగిలి బాబాగారు ఆ బాధ నుండి విముక్తిపొందారు.

ఈ సంఘటన జరిగిన మూడు రోజుల తర్వాత మహల్సాపతి భార్య వద్ద నుంచి ఉత్తరం వచ్చింది. అందులో తనకు పిరుదుల మీద సెగ్గెడ్డ/ పుండు వచ్చిన వైనం రాసింది. అది భరించలేనంతగా వుండడం వలన బాబాని ప్రార్థించిన వెంటనే ఉపశమనము లభించి రెండురోజుల తర్వాత, మాములు పరిస్థితికి వచ్చింది. అంటే బాగు అయినది. అప్పుడు మహల్సాపతికి,

నా భార్య ప్రార్థన మేరకు బాబాగారు ఆ పుండును/ సెగ్గెడ్డను బాబా తను తీసుకొనట్లు అర్థమయ్యింది. బాబాగారి ప్రేమ అనురాగానికి జాలి,దయ భావము చూసి, మహల్సాపతి ఇలా అన్నాడు. మార్తాండ్, మీ అమ్మ బాధ నుంచి విముక్తి చెయ్యడానికి ఆ బాధను మరియు పుండును/ సెగ్గెడ్డను బాబా తీసుకున్నారు అని చెప్పాడు. అందువలన మీ అమ్మకు స్వస్థత చేకూరింది. మనతల్లి మరియు దైవము చాలా బాధపడ్డారు.

(సూచిక : సాయిలీల అంకము 4 సంవత్సరము 29,1952)

* * *

# లీల -47

## నువ్వు ఎంత గొప్ప తల్లివి? నీ బిడ్డను తీసుకో

బాబాగారు అరుదుగా తన శరీరంతో షిరిడి విడిచి వెళ్ళేవారు. ఒక్కొక్కసారి, నీమ్‌గావ్‌గాని రహతాగాని వెళ్ళేవారు. అక్కడ నానా సాహెబ్ డెంగ్లే ఇంటికి వెళ్ళేవారు. ఇతడు స్వతహాగా ధనవంతుడు మరియు కొన్ని వందల ఎకరాల పొలాలు ఉండేవి. బాపూమాలి ఇతనికి పొలము పనులలో సహాయపడేవారు. ఆ పొలాల ప్రక్క ఉండే దారిలోనే బాబాగారు, డెంగ్లే ఇంటికి పోవడం, రావడం జరిగేది.

ఈ లీల వర్షాకాలంలో జరిగింది. పచ్చికబయలులో గడ్డికోయడానికి, బాపుమాలి 10 నుంచి 15కూలీలను తీసుకొని వెళ్ళాడు. అక్కడ ఒక చింతచెట్టు, వెలగపండు చెట్టు ఉన్నాయి. అక్కడ ఆడపనిమనిషి, తన బిడ్డను చింతచెట్టు క్రింద పడుకోబెట్టింది. అది చాలా పెద్దగా వుండి నీడను ఇస్తుంది. అక్కడ తరుచుగా ప్రజలు చెట్టు క్రింద కూర్చొని భోజనం చేసేవారు. ఆ పాపను అక్కడ పడుకోబెట్టి ఆమె పనిలోకి వెళ్ళింది. ఈలోగా సుడిగాలి వచ్చింది. దాని వెంట తుఫాను భారీ వర్షము కురువ సాగింది. అందరూ పరిగెట్టి అక్కడ ఉన్న ఒక పాకలో తలదాచుకున్నారు. ఆ తల్లి, మిగతావారితో పరిగెట్టి బిడ్డ సంగతి మర్చిపోయింది. కొంతసేపైన తరువాత బిడ్డ సంగతి గుర్తుకు

వచ్చింది. ఆమె భయంతో పిల్లవాడిని పేరు పెట్టి బిగ్గరగా పిలవసాగింది. అప్పటికి వర్షం కొంచెం తగ్గింది కాని ఎక్కడ చూసినా బురద వుంది. ఆమె కొన్నిచోట్ల గెంతుకుంటూ, చాలా కష్టంగా నీళ్ళల్లో కాళ్ళను ఈడ్చుకుని ఆ బిడ్డ కోసం వెళ్ళింది. బాపు ఇంకొందరు ఆమె వెంట పరిగెత్తారు. చింతచెట్టు దగ్గరికి వెళ్ళేప్పటికి అక్కడ ఉన్న దృశ్యము చూసి అందరూ సంభ్రమాశ్చర్యాలకులోనయ్యారు. చెట్టు క్రింద బాబాగారు నుంచుని, ఆ బిడ్డను తన చేతులతో ఆడిస్తున్నారు. ఆ తల్లిని గుర్తుపట్టి బాబాగారు గట్టిగా అరిచారు. ఆవోరండె (తిట్టు) నువ్వు ఎంత గొప్పతల్లివి? ఇదిగో నీ బిడ్డను తీసుకో అని అన్నారు. ఆ తల్లి బిడ్డను తీసుకొని వారివైపు ఆశ్చర్యంగా చూసింది. ఆ అబ్బాయి చాలా పొడిగా వున్నాడు. తడిచి లేదు. ఆమె తలెత్తి చెట్టు కొమ్మల నుంచి పడుతున్న వర్షం చూసింది. బాబా మరియు పిల్లవాడు మాత్రమే తడవకుండా ఉన్నారు. మరియు బాబానుంచున్న ప్రదేశము పొడిగా వుంది. బాపుమాలి మరియు ఇతర కూలీలు ఈ విషయాల్ని జాగ్రత్తగా గమనించారు. బాబాగారు అక్కడకు వచ్చి ఆ అబ్బాయిని రక్షించారని అనుకొన్నారు.

ఆ వెలగ చెట్టు చనిపోయింది కాని, చింత చెట్టు మాత్రము ఇప్పటికి అలాగే వుంది. ఎందుకంటే బాబాగారు తను అక్కడ నిల్చోని దానిని పవిత్రము చేసారు.

(సూచిక : సాయిలీల. అంకము 4 సంవత్సరము 29,1952)

* * *

## లీల -48
## కాశీనాథ్‌శంకర్ దుబె మరియు రఘునాథ్ దుబె

కాశీనాథ్ పూనెలోని గణేష్ పేటలో ఉండేవారు. అక్కడ 1913 లేక 1914 సంవత్సరంలో ప్లేగు వ్యాధి వ్యాపించింది. అక్కడి ప్రజలు ఇల్లులు ఖాళీ చేసి, విడిచి పెట్టి వేరే ప్రాంతంకు వెళ్ళిపోయారు. కాని కాశీనాథ్ ఇల్లు వదిలిపెట్టి వెళ్ళలేదు. బాబా మీద విశ్వాసము వుంది. బాబా తనను రక్షిస్తారని

తెలుసు. కాని కొడుకు రఘునాథ్‌ని అతని మావగారి ఇంటికి అతని కుటుంబాన్ని తీసుకువెళ్ళమని చెప్పాడు. రఘునాథ్ పూనె విడిచి వెళ్ళేముందు షిర్డి వెళ్ళాలని నిర్ణయించుకొన్నాడు. తను సామాన్లు సర్దు కోవటంలోను, తన భార్య పిల్లవాడితో దూర ప్రయాణము చెయ్యడం వలన షిర్డి వెళ్ళడం మర్చిపోయాడు.

డోండ్ స్టేషను వరకు ప్రయాణము బాగా జరిగింది. అకస్మాత్తుగా అతని చిన్న కొడుకుకి అప్పటి వరకు ఆరోగ్యంగా వున్నవాడు అకస్మాత్తుగా అస్వస్థత వచ్చి చావుకి సిద్ధమయ్యాడు. అతని భార్య కూడా ఉష్ణోగ్రత పెరిగి తీవ్రమైన జ్వరముతో బాధపడసాగింది. సాయంత్రానికి, ఆ జ్వరము ఇంకా పెరిగి ప్లేగు వ్యాధి లక్షణాలు బయటపడ్డాయి. తన భార్య గ్రామము అయిన నావల్‌గుడాస్, చివరకు చేరుకున్నారు. అక్కడ సమస్య తీరలేదు. అక్కడ అతనికి ఎవరూ తెలియదు. కన్నడము కూడా తెలియదు. అక్కడ అంతా కన్నడము మాట్లాడతారు. అక్కడ అతనికి డాక్టరు దొరకలేదు. అక్కడ ఒక దయామయుడైన పెద్ద మనిషి స్నేహితుడుగా, ఇతని బాధను చూసి ఒక పేరు ప్రఖ్యాతలు గల డాక్టరుని ఇతని ఇంటికి, భార్య వైద్యము గురించి తీసుకొచ్చాడు. ఆమె పరిస్థితి చూసి డాక్టరు ఆమె బతకదని చెప్పాడు. ఆమె ఆరు నెలల గర్భవతి అయినందు వలన తను వైద్యము చెయ్యలేనని చెప్పాడు.

రఘునాథ్ ఆ ఇంట్లో పెద్ద వాడు అవడం వలన మొత్తము భారము అంతా ఆయన మీద పడింది. గంటలు గడిచేకొద్ది ఆమె జ్వరము ఎక్కువ అయ్యి ఆమె పరిస్థితి దీనంగా మారింది. ఈ పరిస్థితుల్లో అసహాయత మరియు నిరుత్సాహంతో బాబాను సహాయము గురించి ప్రార్థించాడు. ఏకాగ్రతతో తన బాధను అంతా బాబాగారి పాదాల మీద పెట్టాడు. ఆరోజు సా॥ 4గంటలకు బాబాగారు సాక్షాత్కారము ఇచ్చారు. బాబాగారు ఉత్తరం ద్వారము ద్వారా వచ్చి అక్కడ వున్న పూజలకు ఉపయోగించే చిన్నపీట మీద కూర్చొన్నారు. అతని భార్య వైపు ప్రేమ మరియు దయతో చూసారు. తన కమండలము నుంచి నీరు తీసుకొని ఆమెచే త్రాగించారు. ఇలాచేస్తూ ఆమె శరీరము మీద చేతులు పెట్టారు. తన కఫ్నీ జేబులోంచి ఊదీని తీసి ఆమె నుదుటికి, శరీరానికి

వ్రాసి ఇలా అన్నారు. ప్రాయశ్చిత ఆషెబోలెలయు ప్రమాణె కరవె. నకాలెయాస్తయాంచె భోగావె, లగ్తె/నువ్వు చెప్పింది చెయ్యి. అది చెయ్యకపోతే ఇలాగే బాధపడి, పశ్చాత్తాప పడవలసి వుంటుందని అని అన్నారు. అప్పుడు ఆ సమయంలో చిన్న పిల్లలు గొడవ చెయ్యడం వలన, రఘునాధ్ బాబాగారి మాటల మీద శ్రద్ధ పెట్టలేకపోయాడు. ఆ గొడవ ఏమిటని ప్రక్కకు చూసేటప్పటికి బాబాగారు అదృశ్యమైపోయారు.

ఆ జరిగిన ఉదంతంతో, అతనికి నోట మాట రాలేదు సరికదా ఏమి జరిగిందో అతనికి అర్ధము కాలేదు. అతని భార్యవైపు చూసేటప్పటికి నుదుటి మీద విభూది ఉంది. దీనితో బాబాగారు తమ క్షేమము గురించి తన ఇంటికి వచ్చారని అర్ధము అయ్యింది. ఆ రాత్రి 9 గంటలకు జ్వరం తీవ్రత తగ్గింది. మరుసటి రోజు ఆమె భోజనం తీసుకొంది. కొంతకాలము తర్వాతవారు షిర్డియాత్ర చేసారు. బాబా ఈ కథను అందరికి చెప్పేవారు.

(సూచిక : సాయిలీల అంకము 11, 1924)

* * *

## లీల -49
## ఏకసాయి భక్త కడూన్
## (ఒకసాయి భక్తుని వద్ద నుంచి)

1917లో ఇతను షిర్డి బాబాగారి దర్శనానికి వెళ్ళాడు. (ఇతడు తన పేరు చెప్పలేదు). ఇతడు తన మిత్రులు, సహచరుల నుంచి బాబాగారి లీలలు, దివ్యత్వము, కీర్తి గురించి విన్నాడు. అందువలన బాబాగారి దర్శనానికి తొందర పడసాగాడు. అతనికి తొందరగా వెళ్ళాలని ఉన్నా, అయోమయ స్థితిలోపడ్డాడు. ఎందుకంటే షిర్డి ఎక్కడ వుందో అతనికి తెలియదు. మనస్సు ఆందోళనగా వుంది. షిర్డి ఎలా వెళ్ళాలి. ప్రయాణ సౌకర్యము కలదా, నాకు అక్కడ ఎవరు తెలియదు అని ఆలోచించసాగాడు.

అతడు షిర్డి ప్రయాణము 15రోజుల ముందు, అతనికి 7నెలల కొడుకు

జ్వరముతో చనిపోయాడు. ఈ సంఘటనతో అతని హృదయము విచారముతో కృంగిపోయింది. ఇంతేకాక షిర్డి వెళ్ళాలని ఆతృత ఎక్కువ అయింది. నేను ఎప్పుడు బాబా దర్శనం చేసుకుంటాను అనే ఆలోచన తీవ్రతరం కాసాగింది. అతనికి రాత్రి ఒక వైవిద్యమైన స్పష్టమైన కల వచ్చింది. అయిదుగురు సత్పురుషులుతో కనిపించారు. వారిలో బాబాగారు వున్నారు. వారు ఒక స్థలంలో కూర్చొని ఉన్నారు. అది మసీదులాగ కనిపించసాగింది. అది ద్వారకామాయి అని అప్పటికి అతనికి తెలియదు. వారి ముందు ఊదిరాశిగా వడి వుంది. తన ప్రక్కన ఉన్న మనిషిని బాబాగారు ఎవరు అని అడిగగా బాబాగారి వైపు వేలిపెట్టి చూపించాడు. అతను పరిగెట్టి బాబా కాళ్ళ మీద పడ్డాడు. అతను నిద్ర నుంచి లేవగా ఆ కల చెదిరిపోయింది/ ఆగిపోయింది.

ఈ కల వెంబడి అన్ని సక్రమంగా జరిగాయి. ఐదు రోజుల తర్వాత తన యాత్రకు కావలసిన డబ్బులు సమకూరాయి. పొరుగింటి ఆయన వచ్చి, తనతోపాటు షిర్డి వస్తావా అని అడిగాడు. వాళిద్దరూ ప్రయాణించారు. ఆ పొరుగింటి ఆయన అన్ని బాధ్యతలు భుజాలపై వేసుకున్నాడు. షిర్డి వెళ్ళగానే దర్శనానికి వెళ్ళారు. బాబాగారికి రూపాయి దక్షిణ ఇద్దామని మనస్సులో అనుకొన్నాడు. దర్శనము అయిన తరువాత బాబాగారు రూపాయి దక్షిణ అడిగారు. అక్కడ అతను కూర్చున్నాడు. బాబాగారు అతని వైపుచూస్తూ దుఃఖే/ కరాయా చె కారణ్ క్యా? మానె ముల్గా గయాలా, మలాల హే ఏక్దివె దె తేవా వ్యాకా ఆహే. మృత్యులోకాత్ ఆలవ్యవర్, మృత్యుహ దుఃఖే/ ష్ ఆజ్నాహె ఉద్య యెనార్చ (నీ దుఃఖానికి కారణం ఏమిటి? నీ కొడుకు వెళ్ళిపోయాడు. ఈ శరీరాన్ని ఒకరోజు నేను విడిచి వెళ్ళవలసిందే. ఈ భూమి మీదకు వచ్చినప్పుడే మరణము నిశ్చయముగా వస్తుంది. ఈ రోజు కాకపోయినా రేపైన వస్తుంది.)

బాబాగారి మాటలతో స్వస్థత చెంది 4 రోజులు షిర్డిలో వున్నాడు. ఊరు వెళ్ళడానికి బాబాగారి అనుమతి కోరగా వెంటనే ఇచ్చారు. కోపర్గావ్ స్టేషన్లో ట్రెయిన్ ఒక గంట ఆలస్యము అని ముందు స్టేషన్లో ఏక్సిడెంట్/ ప్రమాదము జరిగిందని తెలుసుకొన్నాడు. దీనివలన, తను బొంబాయికి వెళ్ళవలసిన

మెయిల్ అందుకోలేక పోయాడు. ఇది అతనిని బాధించలేదు. ఎందుకంటే బాబాగారు తనను చూసుకొంటారని అతనికి తెలుసును. అతను ట్రెయిన్ ఎక్కి మన్మాడ్ చేరేటప్పటికి, మెయిల్ కూడా గంట లేటని తెలుసుకున్నాడు. అతడు బొంబాయి క్షేమంగా చేరుకున్నాడు. కాలంతో పాటు అతని ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడ సాగింది. అది అంతా బాబాగారు దయ అని అతను గ్రహించాడు.

అతని ఇష్టదైవము శంకరుడు మరియు వారిని మానసికంగా పూజించేవాడు. షిర్డి యాత్ర తరువాత, ఇతను మానసిక పూజ చేసినప్పుడల్లా శివలింగము మీద బాబాగారు కూర్చొని వుండడం చూసేవాడు.

(సూచిక : సాయిలీల, అంకము 13, సంవత్సరము 1926)

* * *

## లీల -50
## శ్రీమతి జోగ్ మరియు గేదె/దున్న

బాబాగారికి తాయిజోగ్ (జోగ్ గారి భార్య) అంటే ఎనలేని గౌరవం మరియు ప్రేమ ఆమెను ప్రేమతో ఆయి(తల్లి) అనిపిలిచేవారు. ఆమెకు బాబాగారు అంటే అకింత భక్తి, అంకిత భావము మరియు ఏ ప్రసాదము బాబా కావాలన్న చేసేపెట్టేది. తరువాత బాబాగారు తన ఇంటికి పంపే భక్తులను అత్యంత జాగ్రత్తగా శ్రద్ధతో చూసేది.

ఒక రోజు ఉదయము అల్పాహార ప్రసాదాన్ని ద్వారకామాయికి తీసుకురాగా, బాబాగారు ఆమెతో మీ ఇంటికి ఒక గేదె/దున్న వస్తుంది. అందువలన ఎక్కువగా బొబ్బట్లు చేసి, నేయి వేసి ఆ గేదెకు/దున్నకు పెట్టు అని అన్నారు. ఆయి అలా చెయ్యడానికి ఒప్పుకుంది. బాబా అలాగే ఎక్కువ నేతితో బొబ్బట్లు చేస్తాను అని అన్నాది. ఆ గేదెకు/దున్నకు తిండి పెడతాను కాని దానిని ఎక్కడ వెతకను అని అడగగా. దానిని ఎలా గుర్తు పట్టాలి అని అడగగా, ఎందుకు కంగారుపడుతున్నావు ఆయి, నీవు బొబ్బట్లు పూర్తి చేసిన వెంటనే

ఆ గేదె/దున్న నీ ఇంటి గుమ్మము వద్దకు వస్తుంది అని బాబా అన్నారు. నిస్పృహతో, ఆయి, బాబా ఇంటికి రెండు ద్వారాలు ఉన్నాయి. ఆ దారిలో చాలా గేదెలు/దున్నలు గడ్డి మేయడానికి వెళుతుంటాయి అని అంది. చాలాసార్లు నేను పెట్టే ఆహారము గురించి మా ఇంటి వద్ద ఆగుతాయి అని అంది. ఆయి, నువ్వు నేతితో బొబ్బట్లు పూర్తి చేసిన వెంటనే ఆ గేదె/దున్న మీ ఇంటి వెనుక ద్వారము వద్దకు వస్తుంది అని అన్నారు.

బాబాగారి మాటలతో సంతృప్తి పడి ఆయి ఇంటికి వెళ్ళింది. చాలా జాగ్రత్తగా చాలా బొబ్బట్లు చేసింది. వాని మీద చాలా నెయ్యి రాసి జాగ్రత్తగా వండింది. అప్పుడు 12:30 అయ్యింది. ఆయి ఇంటి వెనుక తలుపు తియ్యగా అక్కడ గేదె/దున్న వుంది.

అదిచూసి, బాబాగారి మాటలు నిజమైనందుకు ఆనందపడింది. ఇంట్లో వున్న బొబ్బట్లు అన్నీ తీసుకువచ్చి గేదె/దున్నకు తినిపించింది. అన్ని బొబ్బట్లు తిన్న తరువాత ఆ గేదె/దున్న ఆ గుమ్మం ముందు చనిపోయింది. ఈ జరుగుతున్న పరిణామాలు చూసి ఆయి, భయపడిపోయింది. నిరాశ పడింది. విచారపడింది. విషాదంలో పడింది. ఆ గేదె/ దున్న మరణానికి తానే కారణము అని బాధపడింది. ఇంట్లోకి వెళ్ళి తను వాడిన పదార్థాలన్నీ జాగ్రత్తగా చూసింది కాని అందులో విషపదార్థాలు ఏమిలేవు. ఆమె మనస్సు సంక్షోభంలో పడింది. ఈ బొబ్బట్లు ప్రేమతోను, ఆనందంతో చేసాను. ఎందుకిలా జరిగింది? గేదె/దున్న ఎందుకు చనిపోయంది. నేను దానికి చంపకపోయినా అందరూ నన్ను బాధ్యురాలిని చేస్తారని అనుకొంది. బాబాగారి ఆజ్ఞ పాటించాను. ఈ గేదె/దున్న ఎవరిది? దాని యజమానికి తెలిస్తే నేనే చంపానని అంటాడు. దాని ఖరీదు ఎంత? అతడు ఫిర్యాదు చేస్తే ఏమి చెయ్యాలి? దాని పర్యావసానము ఏమిటి? ఈ అవస్థకి మూలకారకుడు బాబా, నేను వారి ఆజ్ఞను పాటించాను. దీనివలన చెడు జరిగింది. అందువల్ల వారు నన్ను క్షమిస్తారు అని పరిపరి విధాల ఆలోచిస్తూ తనను తాను సమాధాన పరుచుకుంది.

బాబాగారి వద్దకు వెళ్ళి జరిగినదంతా చెప్పింది. ఆయి నువ్వు భయపడవద్దు అని బాబా అన్నారు. జరగవలసినది జరిగింది. అందుకు తప్పులేదు

అన్నారు. ఆ గేదెకు/దున్నకు గల కోరిక (వాసన)నెరవేరింది. ఆ కోరిక నెరవేరగానే అది తన గర్భము నుంచి /శరీరము నుంచి వెళ్ళిపోయింది. ఇప్పుడు దానికి మంచి జన్మ లభిస్తుంది. ఇప్పుడు నువ్వు ఇంటికి నిశ్చింతగా వెళ్ళు అని బాబా అన్నారు. నువ్వు జరిగిన దానికి బాధపడకు, ఎందుకంటే తనకి ఈ తక్కువ జన్మ నుంచి విముక్తి కలిగించావు. ఒక మంచి జన్మకు అవకాశము ఇచ్చావు. అందువలన నీవు విచారంగా వుండవద్దు. ఈ మాటలతో, బాబా ఆమెకు సుఖం చేకూర్చారు. ఆమె ఇంటికి ఆనందంగా వెళ్ళింది.

(సూచిక: సాయిలీల అంకము 11 మరియు 12సంవత్సరము4, 1926)

* * *

## లీల -51
## జోగ్ మరియు గంగాస్నానము

బాబా తరుచుగా చెబుతుండేవారు పుడెలియో చాంగ్లే దివేసీ, యతిలె. (భవిష్యత్తులో మంచిరోజులు వస్తాయి). ఈ లీల మహతార వ్రాసారు. నాగ మహాశేషయ్య తండ్రి గురించిన లీల, అంటే అతడు భగీరద నదిలో స్నానంలో చేయాలనుకున్నాడు. కారణం ఏమిటంటే ఆ రోజు పర్వాని (శుభకాలము) అందువలన అందరు నదీస్నానము చెయ్యాలని అనుకుంటారు. తన కొడుకుని భగీరద నదీ స్నానమునకు తీసుకుని వెళ్ళమని ఒత్తిడి చేసాడు. కాని అతడు చూద్దాంలే అని దాటవేసాడు. తన కొడుకు తీరుని చూసి తనకు అదృష్టం లేదనుకొన్నాడు. ఒక ముహూర్తంలో డామ్‌గోడకి రంధ్రము పడి ఆ నది చాలా ఉధృతంగా నేల మీద ప్రవహిస్తుంది అని కొద్దిగా తెలుసుకున్నాడు. ఆ విధంగా ఆ తండ్రి మరియు గ్రామస్థులు ఆ నదిలో, భగీరధిలో స్నానము చేసారు.

చాలా దశాబ్ధాల తర్వాత, ఈ యొక్క పర్యాని (శుభ ముహూర్తము) వచ్చింది. అందువలన బాపుసాహెబ్‌జోగ్ మరియు అతని భార్య, కోపర్‌గావ్ వద్ద గంగలో స్నానము చేద్దామని అనుకొన్నారు. బాబాగారు గోదావరి నదిని గంగ అని పిలుస్తారు. అందువలన మిగతా భక్తులు కూడా అదేవిధంగా స్నానం చేసారు.

జోగ్, బాబాగారి వద్ద అనుమతి తీసుకుందామని వెళ్ళగా బాబా “బాపు సాహెబ్ బగుత్యాచ విచార్ ఉద్యా సకాలి ‘బాపుసాహెబ్, ఇలా చూడు. ఈ విషయమై రేపు ఆలోచిద్దాము) అని అన్నారు. బాబా, ఉదయము 7గంటలకు శుభముహూర్తము ఉంది. మేము తెల్లవారుఝామున 4గంటలకు లేచి, కోపర్‌గావ్ వెళ్ళాలి అని జోగ్ సమాధానమిచ్చాడు.

అప్పుడు మాత్రమే గంగలో స్నానము చెయ్యటానికి వీలుంటుంది. బాబా తిరిగి అవే మాటలు చెప్పారు. జోగ్ బాబాని చాలా రకాలుగా బతిమాలాడు. కాని బాబా అన్నిటికి రేపు చూద్దాము అని సమాధానమిచ్చారు. జోగ్ మరియు అతని భార్య నిరుత్సాహపడ్డారు. ఎందుకంటే అటువంటి శు భముహూర్తము జీవితకాలంలో ఒకసారే వస్తుంది.

బాపుసాహెబ్, బాబాగారి అంకిత భక్తుడు అందువల్ల బాబాగారి ఆజ్ఞ జవదాట లేదు. ఆ రాత్రి చాలా విరామం లేకుండా ఉన్నాడు. అదే సమయంలో చావడిలో బాబా గారు నిద్రపోతున్నారు. మరుచటి రోజు కాకడహారతి చేసి, ఇతర పూజాకార్యక్రమాలు నిర్వహించగా, కొంతమంది గ్రామస్థులు పరుగెత్తుకొంటు వచ్చారు. ఆ కాలువలు గంగ నీటితో నిండిపోయి పొర్లిపోతున్నాయని కేకలు వేసారు. బాబా జోగ్ వైపు చూస్తూ ‘తుసగ్లి రథ్ లేయె షివె దిలెయాస్, పాన్ దేవచెదయ, గంగ, అటలా పసీ ఆలె. జో అతా అంగోలె కరున్‌గమ్. (గతరాత్రి అంతా నువ్వు నన్ను తిడుతూ కూర్చున్నావు. కాని దేవుడి దయవల్ల గంగ మన వద్దకు వచ్చింది. ఇప్పుడు వెళ్ళి ఆ నదిలో స్నానము చెయ్యి అని బాబా అన్నారు. ఆ విధంగా బాపుసాహెబ్ జోగ్ అతని భార్య మిగతా గ్రామస్థులు అందరూ గంగలో స్నానము చేసారు.

ఆ సమయంలో, షిర్డికి నీరు తీసుకువచ్చే కాలువ పూర్తి అవ్వలేదు. నీళ్ళు అందులోకి రావడానికి నాలుగు నెలలు సమయం పడుతుంది. ఆ వరద నీరు షిర్డిని ముంచెత్తటం అనేది ఎవ్వరూ కలగనలేదు. దానికి కారణం, ప్రవాహముపైన ఉన్న డామ్ పగిలిపోయింది. అది పనికిరాదని తేల్చి, వేరే డామ్ నుండి షిర్డికి నీళ్ళు ఇచ్చారు. అక్కడ నీరు పుష్కలంగా వుండడం వలన

జోగ్ ఉదయము మరియు మధ్యాహ్నం కూడా స్నానం చేసాడు. అతని ఆనందము చూసి బాబాగారు దేవుడు ఎంత కరుణా మయుడు చూడు అని అన్నారు. కాని మనము పూర్తిగా అతని మీద విశ్వాసము వుంచము. అలాగే సబూరి కూడా లేదు. బాబాగారు చాలాసార్లు సబూరి అనే మాట వాడడం ఈ రచయిత విన్నాడు. వారి భాషలో సబూరి అంటే నిజమైన కేంద్రీకరించబడిన విశ్వాసము అని అర్థము.

సెప్టెంబర్10న మహతార షిర్డి వెళ్ళారు. అప్పుడు తమ అవసరాలకు, బావిలోని నీరు వాడుకునేవారు. బాబా చెప్పడం అతనికి గుర్తు వచ్చింది. అరె గంగా ఆపల్యా పాయ పషీ యె యెలె. అరె, గంగ మన పాదాల వద్ద వుంది).

అప్పట్లో అది అసాధ్యము అని అనిపించింది. కొన్ని సంవత్సరాల తర్వాత సర్వే డిపార్టుమెంటు, ప్రణాళిక ఇవ్వగా ప్రభుత్వము దానిని ఆమోదించింది. గోదావరి నీళ్ళు కాలువ ద్వారా షిర్డి తీసుకురావడానికి కోపర్‌గావ్ షిర్డికి ఎనిమిది మైళ్ళ దూరంలో ఉంది. చాలా భూభాగము, బీడు భూమిగా మైదాన ప్రాంతంగా వుంది. ఇప్పుడు అవి పచ్చదనంతో కళకళలాడుతున్న పొలాలుగా మారాయి. ఇప్పుడు నిజంగా షిర్డి చుట్టూ గోదావరి నుంచి చాలా కాలువలు వచ్చాయి.

(సూచిక : సాయిలీల, అంకము 4-5 సంవత్సరము 6, 1928)

* * *

# లీల -52
# విఠలుని దర్శనము

మహతారా (తర్కడ్)కి ఒక మిత్రుడు ఉండేవాడు. అతడు భార్య, కొడుకు కోడలుతో పండరీపురము వెళ్ళాడు. (ఇక్కడ తర్కడ్ తన మిత్రుని కుటుంబము అని చెప్పిన, ఈ అనుభవాలు తర్కడ్‌కి జరిగే వుంటాయని నా నమ్మకం. ఎందుకంటే ఇక్కడ ఎవ్వరి పేరు ఇవ్వలేదు). అతని భార్య వయస్సు 57 సంవత్సరాలు. ఆమె మంచి ఆరోగ్యవంతురాలు మంచి కంటి దృష్టి ఉందికాని

పొట్టిది. విగ్రహము వరకు దర్శనానికి వెళ్ళారు. అతని కొడుకు ఈ బృందాన్ని తీసుకువెళ్ళాడు. అతడు స్వామి విగ్రహము పాదాల శిరస్సు పెట్టి వెళ్ళిపోయాడు. తరువాత తల్లి, స్వామికి పాదాల మీద శిరస్సు పెట్టి నమస్కారము చెయ్యాలనుకుంది. నమస్కారము తరువాత తన కొడుకుని పిలిచి, ఈ స్వామి పాదాలు ఎంత మెత్తగా వేడిగా వున్నాయో అని అంది. కొడుకుకి కూడా అది అనుభవము రాగా అవును అని అన్నాడు. కోడలుకి అదే అనుభవము అయ్యింది. ఆ ముగ్గురుకి కూడా ఆ అనుభవంతో అమితమైన ఆనందము పొందారు.

తర్కడ్ బాబాకి అంకిత భక్తుడు. వారి కుటుంబము రోజూ పూజ చేస్తుంది. ఆమె ఆధ్యాత్మిక మనిషి అవడం వలన, రోజూ ఎన్నో పవిత్రమైన మతగ్రంథాలు, పురాణాలు, పవిత్రమైన గ్రంథాల నుంచి గాథలు చదివేది. తనకు తెలిసిన వారి అందరికి, పండరీపురము జీవితంలో ఒకసారైనా వెళ్ళమని, అది వారిని జీవన్ముక్తులను చేస్తుంది అని పాపాల నుండి విముక్తిని చేస్తుంది అని చెప్పేది. జ్యోతింద్రకు కూడా చెప్పి ఒకసారి యాత్ర చెయ్యమని చెప్పింది. జ్యోతింద్ర బాబాగారిని అనుమతి తీసుకుని భార్యతో చెప్పాడు.

తన తరువాత సందర్శనలో బాబాగారిని పండరీపురము వెళ్ళడానికి అనుమతి కోరింది. అప్పుడు బాబా "అరె ఆయి మనకు షిర్డియే సర్వస్వం. మనము ఎక్కడికి వెళ్ళవలసిన అవసరము లేదని అన్నారు. అయినా ఆవిడ, బాబాగారితో భక్తులు పండరీపురము విఠలుడు ఉన్నాడనే నమ్మకంతో వెళు తున్నారని చెప్పింది. ఒకసారి దర్శనము చేసుకుంటే, మన పాపాలు పోయి, జీవన్ముక్తులు అవుతారని చెప్పింది. మోక్షము లభిస్తుంది అని చెప్పింది. ఆ యాత్ర జీవితంలో ఒకసారి చెయ్యాలనే కోరిక వెల్లబుచ్చింది. బాబాగారికి, ఆమె విఠలుని యొక్క భక్తురాలని, నిజంగా మనసారా పండరీపురము యాత్ర చెయ్యాలి అని అనుకుంటుందని తెలుసు. అప్పుడు బాబా "ఆయి నువ్వు త్వరలోనే పండరీపురము వెళ్తావు. నీ కోరిక తీరుతుంది అని అన్నారు. ఇంటికి వెళ్ళిన తరువాత బాబా సాహెబ్‌తో బాబాగారు అనుమతి ఇచ్చిన విషయము చెప్పింది. అన్ని ఏర్పాట్లు చేసుకుని జ్యోతింద్ర, ఆమె పండరీపురము వెళ్ళారు.

స్నానము, ఉపాహారము అయ్యాక, ఉదయము పూట జనము తగ్గిన తరువాత వారు గుడిలోకి అడుగుపెట్టారు. శ్రీమతి తర్కడ్ పూజాసామగ్రి అంతా తెచ్చుకుంది. గర్భగుడిలోకి వెళ్ళి పూజచేసుకోవడానికి పూజారి అనుమతి అడిగారు. ఆమె అత్యంత భక్తితో పూజ చేసింది. పూజ తరువాత భగవంతునికి పూలదండ వెయ్యాలని అనుకుంది. ఆ యొక్క వేదిక ఎక్కి అక్కడ వున్న మూర్తికి దండ వెయ్యడానికి పూజారి నిరాకరించాడు. దీనంగా, జ్యోతింద్రతో తన పూజ పూర్తి కాలేదని చెప్పింది. ఎప్పటిలాగానే జ్యోతింద్ర, తన భార్యను, బాబాను సహాయం వేడుకోమని చెప్పాడు. ఎందుకంటే వారే అనుమతి ఇచ్చారు కనుక ఆమె కళ్ళు మూసుకొని విఠలుణ్ణి తన దండ స్వీకరించమని కోరింది.

ఆశ్చర్యం, ఆ మూర్తి ఆ వేదిక మీద నుంచి చిన్నగా జారి, ఆ దండను స్వీకరించడానికి వచ్చాడు. జ్యోతింద్ర ఇది చూసి, ఆమె భార్యను కుదిపి, ఆమెతో చూడు భగవంతుడు నీ మొర ఆలకించాడు అని అన్నాడు. ఆమె ఆనందంతో దండ స్వామి మెడలో వేయగా, స్వామి మరల యధాస్థానానికి వెళ్ళిపోయారు. దీనికి సాక్షి ఆ పూజారి. అతడు వేదిక మీద నుంచి క్రిందకు వచ్చి, వారి పాదాల మీద పడ్డాడు. జ్యోతింద్ర ఆ పూజారితో తాము బాబా భక్తులమని, వారి అనుమతితో పండరీపురము వచ్చామని చెప్పాడు.

ఆమె షిర్డి వెళ్ళినప్పుడు బాబా ఆమె వైపు సూటిగా చూస్తూ ఆయా, విఠోబాను కలుసుకొన్నావా అని అడిగారు. ఆమె కళ్ళల్లో ఆనందభాష్పాలతో, ఇదంతా నీ లీల / నీ దయ బాబా అని అంది. నేను ఈ ప్రపంచము నుంచి విడిచి వెళ్ళడానికి సిద్ధంగా వున్నాను. ఎందుకంటే నా జీవితం ముగిసిందని నాకు తెలుసును అని అంది. బాబాగారు ఇచ్చిన అనుభవంతో ఆమె అమితమైన కృతజ్ఞతలు చెప్పింది.

(సూచిక : సాయిలీల, అంకం 4,5 సంవత్సరము 6, 1928)

* * *

# లీల -53
## శంకరరావు గవాంకర్ మరియు లాలా లక్ష్మీ చంద్

1907లో శంకరరావుకి సాధువులని చూడలనే కోరిక కలిగింది. వారి కథలు చదవడం, వారి భజనలు, ఉపన్యాసాలు వినేవాడు. ఖేడ్‌గావ్‌లోని నారాయణమహరాజ్ గురించి విని థానె జిల్లా ములుందుకి వారు పర్యటనకి వచ్చినప్పుడు కలుసుకున్నాడు.

గోవిందరావు దబోల్కర్ ఇంట్లో దాసుగణు మహరాజ్ కీర్తనలు విన్నాడు. ఈ రోజుల్లో వున్న సాధువులు, ప్రాచీన సాధువులు లాగ వున్నారని తెలుసుకున్నాడు. అతనికి ఎన్నో అద్భుతమైన అనుభవాలు జరిగాయి. అతనికి తీవ్రమైన ఇచ్ఛ ఉండడంతో  తన ప్రమేయము లేకుండానే ఎంతోమంది సాధువులను కలుసుకున్నాడు. చాలాసార్లు వారి మిత్రులు యాత్రకు ఎప్పుడు వెళ్ళినా ఇతనిని పిలుచుకు వెళ్ళేవారు. ఆ విధంగా అక్కడ సాధువుల్ని కలుసుకునేవాడు.

ఆ వసాయిలో ఉంటూ అతను వసాయి కోర్టులో పనిచేస్తున్నాడు. సిమ్లాలో వుంటున్న అతని మిత్రుడు రైల్వే బోర్డులో పనిచేస్తున్న లాలా మదన్ గోపాల్ నుంచి, బి. ఉత్తరం వచ్చింది. శంకరరావుని, ఖేడ్‌గావ్‌లో వుంటున్న నారాయణ మహరాజ్‌ని చూడడానికి తనతో రమ్మనమని చెప్పాడు. సిమ్లా నుంచి వచ్చి, తను వుండడానికి కళ్యాణ్‌లో ఏర్పాటు చేసుకుని అక్కడ కలుద్దామని చెప్పాడు. శంకరరావు వారం రోజులు సెలవు తీసుకుని అన్ని సర్దుకొని బయలుదేరాడు. మొదట విల్లే పార్లేలోని తన సోదరుని ఇంటికి వెళ్ళాడు. ఈలోగా శంకరరావుకి అనుకోని పరిస్థితుల వల్ల రాలేకపోతున్నానని లాలా వద్ద నుంచి టెలిగ్రామ్ వచ్చింది. అతని సోదరుడు ఈ విషయం చెప్పాలి. తను ఒక వారం రోజులు సెలవు తీసుకున్నాడు కాబట్టి విల్లేపార్లేలో వుండాలా? లేక లీవు తగ్గించుకొని వెళ్ళిపోవాలా అని ఆలోచించసాగాడు. ఆ రోజు సాయంత్రం అతని మిత్రుడు లాలా లక్ష్మీచందు, శంకరరావుని కలుసుకుని తనతో షిర్డి రమ్మనమని చెప్పాడు. లక్ష్మీ చంద్, తనకు అనుకూలమైన వ్యక్తి అంటే తన భావాలు ఆలోచనలు

పంచుకొనే వ్యక్తి కోసము తన తోడుగా చూసాడు. ఇద్దరు కలసి షిర్డి వెళ్ళడానికి నిర్ణయించుకొన్నారు. తనకి వారము రోజులు సెలవు వుంది కాబట్టి ఇక్కడి కంటే షిర్డిలో గడపవచ్చని అనుకొన్నాడు. అది వారు మొదటిసారి షిర్డి వెళు తున్నారు. కాబట్టి చాలా సమాచారము సేకరించారు. ఇక్కడ నుంచి ఎంత దూరము వుంటుంది ఎక్కడ దిగాలి? ఎలా వెళ్ళాలి? ఎంత ఖర్చు అవుతుందని వివరాలు సేకరించారు. అలాగే వారు మొదటిసారి బాబా దగ్గరికి వెళ్ళినవారిని కొడతారని విన్నారు. చివరగా బహుసాహెబ్ వారికి సరియైన సమాచారం ఇచ్చాడు.

బాబాగారికి ఇవ్వమని, బుట్టనిండా పువ్వులు బహుసాహెబ్ వారికి ఇచ్చాడు. రఘునాద్ వాఘే ఒక దండ ఇవ్వగా కన్నాయలాల్ నాలుగు అణాలు ఇచ్చి దానితో జామపళ్ళు కొని బాబాకు ఇవ్వమన్నాడు. ఎందుకంటే అవి వారికి ఇష్టం కాబట్టి. దాదర్‌లో దిగి మన్మాడ్ వెళ్ళి ట్రెయిన్ ఎక్కారు. నానాసాహెబ్ చందోర్కర్ కూడా అదే కంపార్టుమెంట్‌లోకి ఎక్కడం చూసి చాలా ఆనందపడ్డారు. వారి సామాన్లు చూసి, కొన్ని కల్యాణ్‌లో వదిలి పెట్టమని తనతో తను తీసుకువెళతానని తిరిగి ప్రయాణంలో, తన వద్ద తీసుకోమని చెప్పాడు. బాబాగారికి తన నమస్కారములు చెప్పమని చెప్పాడు.

వాళ్ళిద్దరికి భజనలు చెయ్యడం ఇష్టం కాబట్టి నాసిక్ వరకు భజనలు చెయ్యసాగారు. అర్ధరాత్రి ఒక ముస్లిము వ్యక్తి ఆ కంపార్టుమెంటులోకి ఎక్కి షిర్డి వెళుతున్నాని చెప్పాడు. అందువలన వారు బాబాగారి గురించి అడిగారు. వారు గొప్ప అవాలియా అని చెప్పాడు. మరుసటి రోజు ఉదయం ఆరు గంటలకు కోపర్‌గావ్‌లో దిగారు. ఒక టాంగా కూడా స్టేషను వద్ద లేదు. ఆ లగేజ్/సామాన్లు టాంగాలో పెట్టి ఇద్దరు మిత్రులు రెండు గంటలు విశ్రాంతి తీసుకున్నారు. అల్పాహారము మరియు స్నానం అనంతరం షిర్డి బయలుదేరారు. మొదటి పదినిమిషాలు ఆ గుర్రాలు పరిగెత్త లేదు. నెమ్మదిగా నడుస్తున్నాయి. అవి చాలా ధృడంగా వుండి, ఆ మాష్టరు కొరడా దెబ్బలు కూడా అవి వేగంగా వెళ్ళడానికి ప్రేరేపించలేదు. ఈలోగా జామపళ్ళు బుట్ట పట్టుకొని ఒక ఆవిడ టాంగా వద్దకు

పరుగెత్తుకొని వచ్చి, దాదా మీరు పళ్ళుకొనాలని అనుకుంటున్నారు కదా మీకు కావలసినవి కొని మిగతావి బాబాగారికి ఇవ్వండి అని చెప్పింది. ఇది తాను కన్నాయలాల్‌కి ఇచ్చిన హామీ గుర్తుకు వచ్చింది.

అప్పటివరకు అతనికి గోదావరి ప్రాంతంలో వున్న ప్రఖ్యాతిగాంచిన జామపళ్ళు తియ్యగా, రుచికరంగా వుంటాయని తెలియదు. అతడు షిర్డిలో కొందామని అనుకొన్నాడు. అతను జామపళ్ళు కొన్నవెంటనే గుర్రాలు వేగంగా ఎక్కడ ఆగక పరుగుతీసి షిర్డి చేరారు. ఇది సాయి సచ్చరిత్ర 28వ అధ్యాయంలో రాయబడి వుంది. ఇక్కడ శంకరరావు వివరణ ఇచ్చారు.

వారు సాఠెవాడ దగ్గర దిగారు. అప్పుడు అక్కడ 100 నుంచి 150మంది వరకు యాత్రికులు ఉన్నారు. అక్కడ నూల్కర్ అతని మిత్రుడు నీలకంఠ్‌ని కలుసుకొని వారు ఇచ్చిన టీ త్రాగారు. వారు బాబాగారి దర్శనానికి ఎలా వెళ్ళాలి అని అడిగారు. ద్వారకామాయి వెళ్ళగానే బాబా అక్కడ ఉన్న భక్తులను అందరిని తిడుతున్నారు. అక్కడ ఒంటరిగా బాబాతోపాటు దేశత్ బ్రాహ్మణుడు ఒక్కడే బాబా కాళ్ళుపడుతూ వున్నాడు. మిగతా భక్తులందరూ సభా మండపము నుంచి వెళ్ళిపోయారు. వారు గర్భగుడిలోకి ప్రవేశిస్తుండగా మిగతా భక్తులందరూ బాబాగారు కోపంతో ఉన్నారని వద్దని వారించారు. వారు చెప్పింది వినకుండా నించున్నాడు. బాబా అరుస్తున్న, వారు ఏమి అన్నారో ఇతనికి తెలియలేదు. బాబా అప్పుడు "జావ్ ఇదర్ సే" (ఇక్కడ నుండి వెళ్ళిపోండి) అని అనడం విన్నాడు. అందువల్ల వెనక్కి వెళ్ళి మసీదు గోడకి ఆనుకొని కూర్చున్నాడు. అతని మనస్సు అంతా గందరగోళం ఆందోళనలో వుండి, బాబా పిలిచేదాక వెళ్ళను అని అనుకొన్నాడు. బాబాగారిని చూడగానే వీరికి అక్కల్‌కోట మహరాజ్‌లాగ కనిపించారు. బాబాగారు మరియు సద్గురుకి తనంటే మాతృప్రేమ అని గ్రహించాడు. ఒక నిమిషంలోనే బాబాగారు ఇతన్ని రమ్మనమని ఒక వ్యక్తిని పంపించారు. వారు జాంపళ్ళు, దండలు, పళ్ళు సమర్పించి సాష్టాంగ ప్రమాణము చేసారు. తరువాత పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆ జాంపళ్ళు ప్రసాదంలాగ బాబాగారు వేరొకరిచేత పంచి

బెట్టించారు. బాబా ఒక జాంపడు తీసుకుని రెండు భాగాలు చేసి ఒకటి శంకరరావుకి, మరొకటి లక్ష్మీచంద్‌కి ఇచ్చారు. ఊదీరాస్తూ 'ఖానా కావు ఐర్ వాడామె, ఆరామ్, కరో' (మీరు భోజనం చేసి వాడాలో విశ్రాంతి తీసుకోండి) అని అన్నారు.

మిగతా రెండు మూడు రోజులు వాడాలో వున్నారు. ద్వారకామాయిలో ఎక్కువ సమయం గడపలేదు. కాని ఉదయము బాబాగారి దర్శనం, వాడా ప్రక్క నుంచి లెండీబాగ్‌కి వెళ్ళేటప్పుడు బాబా దర్శనం చేసుకొనేవారు. రెండు రోజుల తరువాత బొంబాయి నుంచి వచ్చిన భక్తులు వెళ్ళిపోయారు. అప్పుడు నలుగురు ఉన్నారు. శంకరరావు, లక్ష్మీచంద్ మరియు నూల్కర్. ఇతడు తన మిత్రుడు నీలకంఠ్‌తో శాశ్వతంగా ఉంటున్నాడు. షిర్డి వచ్చిన తరువాత నాలో చాలా మార్పు వచ్చింది అని నీలకంఠ శంకరరావుతో అన్నాడు. పిచ్చిపిచ్చి ఆలోచనలు శంకరరావు మనస్సులోకి రాసాగాయి. బాబాగారు సత్పురుషులు అయితే, అంతకోపంగా ఎందుకు అరుస్తున్నారు. దీనివల్ల భక్తులకు ఏమి ఉపయోగము? దీనివల్ల ప్రపంచానికి, దేశానికి ఏమి ఉపయోగము? అతను ఉపదేశము ఇవ్వకపోతే నేను ఇక్కడికి రావడం వ్యర్థం. నేను ఇక్కడ ఎందుకు ఉండాలి. వారు ఎల్లప్పుడు "ఖానీ కావు ఐర్ ఆరామ్‌కరో' (తిని విశ్రాంతి తీసుకోండి) తప్ప ఏమి చెప్పరు. ఈ ఆలోచనలు ఇతని మనస్సులో రెండురోజులు వున్నాయి.

మరుచటి రోజు అల్పాహారము తరువాత 8 గంటలకు నూల్కర్‌తో మాట్లాడు తుండగా మంచిన సువాసనలు, అగరుబత్తి వాసనలు వచ్చాయి. నూల్కర్ అగరుబత్తి వెలిగించలేదు. ఎక్కడ నుంచి వస్తున్నాయి అని ఆ వాసనను వెతుకుతుంటే ద్వారకామాయి నుంచి అని కనిపెట్టాడు. అక్కడ కూడా అగరుబత్తీలు ఎవరూ వెలిగించలేదు. అది బాబాగారు ద్వారకామాయికి తనను తీసుకురావడానికి వేసిన ఆలోచన అని గ్రహించాడు. శంకరరావు, లక్ష్మీచంద్ గర్భగుడిలోకి ప్రవేశించి బాబా గారి కాలుకి ఇరువైపుల కూర్చుని కాళ్ళు పడుతున్నారు. బాబాగారు చిలుము తీసుకు రమ్మనమని ఒక భక్తుడితో చెప్పారు. బాబా ఒక చిలుము పీల్చిన తరువాత, శంకరరావు మరియు లక్ష్మీచంద్‌కి పీల్చమని ఇచ్చారు.

ఈవిధంగా మూడుసార్లు జరిగిన తరువాత లక్ష్మీచంద్ రెండుసార్లు పీల్చాడు. శంకరరావుకి ఇచ్చినప్పుడు చేతితో చిలుము పట్టుకున్నాడు. అతని మనస్సులో అనేకమైన ఆలోచనలు వచ్చాయి. బాబాగారు విశ్రాంతి తీసుకోవడానికి నాకు పట్టుకోమని ఇచ్చారు. వారి అంత అధ్యాత్మిక స్థాయిలేదు నాకు. ఇది పీల్చి వారిని తక్కువ పరచలేను అని అనుకొన్నాడు. అప్పుడు బాబాగారు దీనిని పీల్చు అని చిలుము ఇతని చేతికి ఇచ్చారు. ఒకసారికాదు. మరల మరల పీల్చాడు. ఇది జరుగుతుండగా బాబాగారు ఏదో చెబుతున్నారు. ఏదో దృశ్యము జరిగిన సంఘటనలు, అన్ని చెబుతున్నట్లుగా అనిపించింది.

ఇతని తాతల వద్ద నుంచి ఇతని కుటుంబచరిత్ర తారీఖులతో సహా బాబాగారు చెప్పసాగారు. కొన్ని సంఘటనలు ఇతనికి తెలుసును. మిగిలినవి ఇంటికి వెళ్ళి సరిచూసుకున్నాడు. ఇతని తాతగారి గురువు వీరితో పాటు 12 సంవత్సరములు  వున్నారని బాబా చెప్పారు.

అతను ఇంకా ఇలా చెప్పాడు. మా అమ్మ, నాన్న అక్కడ ఉన్నప్పుడు పన్నెండు సంవత్సరాలు వారితో ఉన్నారు. నన్ను బాగా చూసుకొన్నారు. చాలామంది ప్రజలు, బంధువులు, మిత్రులు అసహ్యాకరమైన మాటలు చెప్పి మాకు చాలా కష్టాలు కలిగించారు అని అన్నారు. దీనివల్ల ఏమైనా కోల్పోయారా? ఏ విషయంలోనైనా లోటు జరిగిందా? అల్లా వీరిని బాగా చూసుకొన్నారు. వీరిని బాధపెట్టిన వారిని చూసుకొన్నారు. నీవు సక్రమంగా వుండి, మంచిగా వుంటే అల్లా మంచి చేస్తాడు. మీరు చెడుగా ప్రవర్తిస్తే అల్లా శిక్షిస్తాడు. నేను గంగాపూర్‌లోను, పండరీపూర్‌లోను వున్నాను. నేను సర్వాంతర్యామిని. నేను ప్రపంచమంతా ఉన్నాను. అలాగే ప్రపంచము నాలో వుంది. నీ చేతిలో వున్నవి వదిలిపెట్టకు. 2,3, రోజుల్లో అల్లా కనిపిస్తాడు అని బాబా అన్నారు. ఇది జరిగిన తరువాత బాబా ఊదీ ఎక్కువగా తీసుకొని అతని ముఖానికి మొత్తము రాసి, భోజనం చేసి విశ్రాంతి తీసుకోండి అని అన్నారు. కొబ్బరి కురిడి ముక్కలు తీసుకుని అందరికి ప్రసాదంగా ఇచ్చి భోజనం చేసి, విశ్రాంతి తీసుకున్నారు. ఆ రోజు వారు వెళ్ళాల్సినరోజు. భోజనం అయిన తర్వాత బాబా వద్దకు అనుమతి

గురించి వెళ్ళారు. వారి దగ్గర డబ్బులు లేకపోవటం వలన శంకరరావు అయిదు రూపాయలు నూల్కర్ నుంచి అప్పు తీసుకున్నాడు. అప్పులు అన్ని తీర్చాక 1రూ॥ మాత్రమే మిగిలింది. నూల్కర్ని అడగడానికి ఇబ్బంది పడ్డాడు. ఆ డబ్బుతో అతను మరుచటి రోజువాసై వెళ్ళలేడు. మరుచటి రోజు ఉ 11గంటలకు ఉద్యోగంలో చేరాలి. అప్పటికి మధ్యాహ్నం 2 గంటలు అయ్యింది. టాంగాలేదు. డబ్బులు లేవు, బాబాగారు వెళ్ళడానికి అనుమతిని ఇచ్చారు. మరల ఒకసారి బాబాగారిని వెళ్ళే ముందు దర్శనం చేద్దామని అనుకొన్నాడు. (వీడ్కోలు ముందు చేసే విన్యాసము) కొబ్బరికాయ తీసుకొని ద్వారకామాయి వెళ్ళాడు. బాబాగారి భోజనం అప్పుడే పూర్తి అయ్యింది. బాబాగారు అతనిని చూసి నీవు రేపు డ్యూటీలో చేరాలి. ఇప్పుడు వెళితే నీవు ట్రైయిన్ అందుకో వచ్చని అన్నారు.

అప్పుడే అతని మిత్రుడు ఒకడు ఇండోర్ నుంచి వచ్చాడు. (అతని పేరు ఇవ్వలేదు) వారిని అనుసరించమని బాబా చెప్పారు. ఆ ఇండోర్ మిత్రుడు బొంబాయి వెళుతూ మార్గమధ్యంలో షిరిడి దర్శనానికి వచ్చాడు. అతడు షిర్డి రావటానికి, వెళ్ళటానికి టాంగా మాట్లాడాడు. అందువలన శంకరరావు, లక్ష్మీచంద్ వారితో వెళ్ళారు. కోపర్గావ్ రాగానే వారు వెళ్ళే ట్రైయిన్ వెళ్ళిపోయిందని తెలుసుకున్నారు. ట్రైయిన్ తప్పిపోయింది. తరువాతది రాత్రి 8గంటలకు వుంది. ఇండోర్ స్నేహితుడు దానికి టిక్కెట్లు తీసుకున్నాడు. వారు మన్మాడ్ చేరినప్పటికి, వారు వెళ్ళవలసిన ముంబాయి ట్రైయిన్, ఎక్కడో పట్టాలు తప్పడం వలన 3గంటలు ఆలస్యం అని తెలుసుకున్నారు. మరుచటి రోజు ఇంకా దారిలో ఉన్నారు. ఇతను 11గంటలకు డ్యూటీలో జాయిన్ అవ్వాలి. ఇన్ని దుస్సంఘటనల తర్వాత వారు బొంబాయి మధ్యాహ్నం 3గంటలకు చేరుకున్నారు. ఆరోజు లక్ష్మీచంద్ డ్యూటికి హాజరయ్యాడు. కాని శంకరరావు వెళ్ళ లేకపోయాడు. తను మిత్రుడి ఆతిథ్యం స్వీకరించి సియాన్లోని అతని ఇంటికి వెళ్ళాడు. చివరికి ఫలితం ఏమిటంటే ఆ మిత్రుడి దయవల్ల ఇతని జేబులో $1\frac{1}{2}$ మిగిలి వుంది. ఇతని మిత్రుడు ప్రఖ్యాతి చెందిన దాల్వి కుటుంబానికి చెందినవాడు మరియు

కస్టమ్స్ శాఖలో మంచి ఉద్యోగంలో వున్నాడు. శంకరరావు తన మిత్రుడిని చాలా సంవత్సరాల తరువాత కలుసుకున్నాడు. ఇద్దరూ ఎలిఫెన్‌స్టాన్ హైస్కూల్‌లో చదువుకున్నారు.

ఆరోజు సాయంత్రం ఇతని సహోద్యోగి పని నుంచి వస్తూ ఇతనిని అపఖ్యాతి పాలుచేస్తూ, సూపర్‌వైజర్ వద్ద నువ్వు బాధ్యతారాహిత్యంగా వుంటానని, శెలవు అయినపోయిన తరువాత కూడా రాలేదని ఒక ఉద్యోగి ఫిర్యాదు చేసాడని చెప్పాడు. కాని ఇది అతనిలో ఆందోళన కలిగించలేదు. అతను మరుచటి రోజు పనికి వెళ్ళేటప్పటికి వీరి అత్తయ్య ఒక గదిలో కూర్చొని వుండడం చూసారు. వీరి పై అధికారిని కలుసుకొన్నాడు. వీరు సెలవు అయిపోయినా ఎందుకు ఎక్కువ రోజులు ఉన్నావని అడిగారు. ఇతను జరిగినదంతా నిజాయితీగా చెప్పాడు. ఇతని సమాదానంతో సంతృప్తి పడిన అధికారి, అతనిచ్చిన దరఖాస్తుపై ఒక రోజు సెలవు మంజూరు చేసాడు. అతనికి సెలవు సులభంగా దొరికినందుకు అత్తగారు ఆశ్చర్యపోయారు.

శంకరరావు ఈ లీల చెబుతూ, సాధువులు, చాలా కారణాలతో చమత్కారాలు చేస్తారు. ఇదంతా మనలో విశ్వాసాన్ని నింపడానికి అని అన్నారు. ఒక్కొక్కసారి మంచి దారిలో పెట్టడానికి మరొకసారి ఆధ్యాత్మిక మార్గంలో పెట్టడానికి ఈ చమత్కారాలు చేస్తుంటారని అన్నాడు. ప్రతిభక్తుడు సాధువుల దగ్గరకు వెళ్ళేముందు తను వెళ్ళడానికి మనస్సులో కారణం తెలుసుకొని వెళ్ళాలని అన్నాడు.

(సూచిక : సాయిలీల, అంకము 12 సంవత్సరము 3. 1926)

* * *

# లీల -54
# యోగ మరియు సిద్ధులు

సాయిలీల పత్రికకు చాలా సంవత్సరాలు రామచంద్ర ఆత్మారామ్ తర్కడ్ ఎడిటర్‌గా వ్యవహరించేవారు. వారు, మతము, ఆధ్యాత్మికం, మరియు క్షుద్రవిద్యలు మీద మహతార అనే పేరు మీద చాలా వ్యాసాలు వ్రాసారు. ఆ పేరుతోనే బాబాగారు పిలిచేవారు. బాబాగారికి సిద్ధుల మీద ఉన్న అభిప్రాయాలు, మనల్ని చాలా లోతుగా తీసుకువెళతాయి.

వారి మిత్రుడు (పేరు లేదు) 1910లో షిర్డి ప్రధమంగా వచ్చారు. కాని అతను బాబాగారి లీలలను అభినందించలేకపోయారు. లేక గ్రహించలేకపోయారు. జీవించి వున్న సాధువుల మీద పుస్తకాలు చదవడం మొదలుపెట్టాడు. రామక్రిష్ణ పరమ హంస మరియు వివేకానంద జీవితాల్ని చదివాడు. వివేకానందుడు రాసిన రాజయోగ్ పుస్తకం ఇతనికి వచ్చింది. ఇతనికి శరీరశాస్త్రము మరియు శరీర నిర్మాణములో అవగాహన ఉండడం వలన యోగా సాధన అతనికి సులభంగా అర్ధమయ్యింది. ఇతను యోగా సాధన తీవ్రంగా చెయ్యడం ద్వారా దేవుని చేరుకోవాలనుకొన్నాడు. సిద్ధులు దానిద్వారా వచ్చే సిద్ధులు వద్దనుకొన్నాడు. యోగ నిద్ర చెయ్యడం వలన క్రమంగా మానసికంగాను, శారీరకంగాను బాగు అయ్యాడు. అవి 1912 సెప్టెంబర్ 12న రాత్రి 7గంటలకు, పని నుండి వచ్చి చన్నీటి స్నానము చేసి యోగ సాధనకు ఉపక్రమించాడు. యోగ భంగిమలో వున్నాడు. ప్రాణాయామము చేస్తుండగా లేత ఎరుపు వెలుతురు కనిపించింది. అతను ఏమి చేసినా అది అదృశ్యము కాలేదు.

అతను చన్నీటితో ముఖము కడుక్కొని మరల కూర్చున్నాడు. మరల ఆ కాంతి కనపడింది కాని ఈసారి ఎరువు రంగులో వుంది. అతడు చాలాసార్లు ముఖము కడుకొన్నాడు కాని ఆ కాంతి పోలేదు. అతడు తలతిప్పి పక్కకు చూడగా అక్కడ ఒక భవంతి కాలిపోతూ కనిపించింది. అది ఎవరిది అని చూడగా తన మిల్లు కాలిపోతోందని గుర్తించాడు. ఆ అగ్నిలో తన మిల్లు సగం నాశనం

అవడం గమనించాడు. అది భరించలేక బాబా ఫోటో ముందు నిల్చొని దేవా నేను ప్రాణాయామము నిన్ను చేరడానికి చేస్తున్నాను కాని సిద్ధులు పొందడానికి కాదు అని ప్రార్థించాడు. ఈ రోజు నుంచి అది ఆపివేస్తాను అని అన్నాడు. ఈ విషయాన్ని / ఉదంతాన్ని తన కుటుంబ సభ్యులకు చెబుతుండగా ఒక సిపాయి వచ్చి అగ్ని ప్రమాదము గురించి చెప్పాడు. నాకు తెలుసును అని చెప్పి అతనితో మిల్లుకు వెళ్ళి, ఆ విధంగా అగ్ని ఆర్పివేసారు.

ఈ ఉదంతము జరిగిన మూడు నెలల తర్వాత తర్కడ్ అతని మిత్రుడు, అతని భార్య షిర్డి వెళ్ళారు. వారందరూ దర్శనానికి వెళ్ళి సాష్టాంగ నమస్కారము చేసారు. బాబా అతని మిత్రుడిని చూస్తూ, కాయారె రాండ్ చిటికాయాల పహత్‌హాతీ? అరె మెకాశి చిట్కాన్ దెనె! అపల్యాల ఆష, రండో బోరోబార్, కాహీ, కారయవనహీ. (ఆ వ్యభిచారి (ఇక్కడ సిద్ధులు అని అర్థం) నిన్ను పట్టుకుంది.) అది నేను ఉండగా ఎలా పట్టుకుంటుంది. మనకు ఈ వ్యభిచారితో పనిలేదు. ఇది విని ఆ మిత్రుడు మనస్సులోని బాధ తొలగిపోయి ఉపశమనం పొంది ఆనంద పడ్డాడు. కాని ఇతని భార్యకు ఆ సంభాషణ అర్థం కాలేదు. ఆమెకు భర్తపై చాలా విశ్వాసము వుందికాని ఇక్కడ తికమక పడింది. ఏమైనను ఇవి బాబా నోటి నుంచి వచ్చాయి. అందువల్ల దానిలో నిజము వుంది అని అనుకొంది. తరువాత తన భార్యకు బాబాగారు చెప్పింది వివరంగా చెప్పాడు. ఈ మిత్రుడు బాబాగారి కృపతో, ప్రాణాయామం చెయ్యడం మొదలుపెట్టి అద్భుతమైన ఫలితాన్ని సాధించాడు.

(సూచిక: సాయిలీల అంకము 4-5సంవత్సరము 6-1929)

* * *

# లీల -55

# షిర్డిలో అన్నపూర్ణ దేవత

1910 సెప్టెంబర్ 6న రామచంద్ర ఎ.తర్కడ్ అతని కుటుంబము మరియు అతని మిత్రుడు (పేరు ఇవ్వలేదు) షిర్డి వెళ్ళారు. మొత్తము 30 మంది సభ్యులు ఆ బృందంలో వున్నారు. రాత్రి దాదర్‌లో ట్రెయిన్ ఎక్కి, ఉదయము 10 గంటలకు షిర్డి వెళ్ళారు. వారి మిత్రుడు బాబాగారిని కలవాలని ఆతృతగా వున్నాడు. ఎందుకంటే అతను ప్రధాన సమాజిస్ట్ మరియు ప్రార్ధన సహాజిస్ట్ విగ్రహారాధన మీద నమ్మకం లేదు. అతను చాలా మత గ్రంథాలు చదివినా చాలా అనుమానాలు వుండి గందర గోళంలో వున్నాడు/తికమకగా వున్నాడు. రెండు నెలలు క్రితము విన్న దాసుగణు కీర్తన ఇతని మీద చాలా ప్రభావము చూపింది. అందువలన బాబాగారిని కలవాలనే కోరిక తీవ్ర తరము కాసాగింది.

బాబాగారి దివ్యమైన, ప్రశాంతమైన, ప్రేమమయమైన సుందర రూపము చూసి చాలా ఆనందపడ్డాడు. నువ్వు సత్పురుషుడవుకాని, నిన్ను అంగీకరించడానికి కావలసిన జ్ఞానము కాని మానసిక శక్తిగాని నాకు లేదు. అందరూ నీకు, కొబ్బరి కాయలు, అగరుబత్తీలు, కర్పూరము ఇస్తున్నారు కాబట్టి నేను ఇస్తున్నాను అని అన్నారు. ఈ విధంగా చెయ్యడం వలన నీ వలలో చిక్కిపోతాను అని అనుకోగానే అప్పుడు బాబా ఒక కొబ్బరి కాయ తీసుకొని ఇది ఎవరిది అని అన్నారు. ఇది ఇతనిది అని, వీరితో వచ్చిన వారు అన్నారు. బాబా ఇది తీసుకో అని అన్నారు. అతను తీసుకోవడానికి లేచాడు. కాని బాబా, అతను లేవడానికి సమయము పడుతుంది అని అన్నారు. ఇది విని ఆ బృంద సభ్యులు అందరూ నవ్వారు కాని ఇతను బాధపడలేదు. ప్రసాదము తీసుకుంటూ బాబా "నాకు ఏమి అర్ధము కావటం లేదు అని అన్నాడు. ఇక మీదట నా బరువులు అన్ని నీ మీద పెడతాను అని అన్నాడు. బాబా అలాగే అని అన్నారు. మిగతా అందరూ ఆధ్యాత్మికంగా ముందు వున్నారని. ఈ విషయంలో తను అజ్ఞాని అని అనుకొన్నాడు. తనకు సహాయము చెయ్యడానికి ఎవరో ఒకరు ఉన్నారని అనుకొన్నాడు. బాబా ఒక ప్రశ్న అడగనా అని అనగా, బాబా అడుగు అని అన్నారు.

అందరిని సమదృష్టితో చూస్తావా బాబా అని అడగగా. నీకో ఈ ప్రశ్న అడగడానికి విచక్షణ వుండాలి. నా యొక్క దయ అందరి మీద సమానంగా వుంటుంది అని అన్నారు. అందరిని సమదృష్టితో చూస్తాను అని అన్నారు. మరల ఆ బృంద సభ్యులు అందరూ హృదయము నిండుగా నవ్వుకొన్నారు. వారి నవ్వుల వలన ఇతను ఏమి బాధపడలేదు అంతేకాక బాబాగారు తన ప్రక్కన వున్నారన్న ధైర్యము, ఆశ ఉన్నాయి. తను ప్రార్థన చెయ్యడానికి, ధ్యానము చెయ్యడానికి తనకంటూ ఒక ఇష్టదేవత ఉండాలని ఆశించాడు. ఆ సమయంలో హారతి మొదలు అయ్యింది. అందరితో పాటు అతను నించున్నాడు. అతను చుట్టుప్రక్కల బయటకు చూడగా, పాత స్కూలు బిల్డింగు యొక్క కిటికీ తలుపు తెరిచి వుండడం చూసాడు. ప్రతిరోజు రాధామాయి దీపాలు వెలిగించి అక్కడ పెడుతుంది. ఆ కిటికి ద్వారా ఒక అందమైన తేజస్విని అయిన స్త్రీని చూసాడు. ఆమె తల నుంచి కాళ్ళ వరకు ఆభరణాలతో నిండి వుంది. ఆవిడ ఖరీదైన పట్టుచీర కట్టుకొని ఆభరణాలు వేసుకొంది.

అటువంటి దివ్యమైన అందాలరాశిని ఇప్పటి వరకు చూడలేదు. ఇకమీదట చూడకుండా ఆమె ఇతని వైపు ఉద్దేశ్యపూర్వకంగా చూసింది. ఇతను ఆనందంతో తాను ఆశ్చర్యంతోను చూసాడు.ఇంత అందమైన స్త్రీలు ఆమెకు ఈ గ్రామంలో ఖరీదైన బట్టలు, ఆభరణములు ఎలా వచ్చాయా అని ఆలోచించాడు? భయంలేకుండా ఎలా తిరుగుతుంది? ఆమె ఆభరణాలు ఎక్కడ పెడుతుంది? ఈ విధమైన ప్రశ్నలు అతని మనస్సులో మెదిలాయి. అతను వేరే వారి భార్య వైపు చూస్తున్నానని అకస్మాత్తుగా అన్నాడు. తన దృష్టి మరల్చుకొని బాబాగారి వైపు చూడగా, తనకు అంతా తెలుసుననే చూపు బాబాగారిలో వుంది. ఆరతి జరుగుతున్న అతని మనస్సు ఆ అందాలరాశి వైపు దృష్టి మళ్ళింది. చివరగా ఆమెవైపు చూడకూడదని నిర్ణయించుకొన్నాడు.

కొన్ని నెలల తరువాత షిర్డి వెళ్ళి ఆవిడను మళ్ళీ చూసాడు. ఒకరోజు సాయంకాలము బలరామ్ మన్కర్‌తో ఆ స్త్రీ గురించి చెప్పాడు. ఆవిడ అన్నపూర్ణతల్లి అని చెప్పాడు. ఆవిడ దర్శనము ఇతని అదృష్టం వలన జరిగింది అని అన్నారు.

ఆవిడ దర్శనము తరువాత ఈ బాహ్య ప్రపంచ వాసనలు, కోరికలు అన్నీ వదిలిపెట్టి సన్యాసము తీసుకొని షిర్డిలో వున్నానని చెప్పాడు. అతని మిత్రుడికి కూడా జీవితంలో మార్పు వచ్చింది. పూర్వములాగ కాకుండా ఇప్పుడు ఆడవారిని గౌరవంగా చూడసాగాడు.

(సూచిక : సాయిలీల, అంకము 11, సంవత్సరము 2, 1924)

* * *

## లీల -56

## బాబాగారు తర్కడ్ ఇంటికి 3సార్లు బిక్షకు వెళ్ళుట

మహతార ఈ లీల చెప్పటం ద్వారా బాబాగారికి తర్కడ్ మరియు అతని మిత్రుడు అంటే ఎంత గాఢమైన ప్రేమ మరియు ఋణానుబంధము వుందో తెలియజేస్తుంది. 1917లో ఇతని మిత్రుడు షిర్డిలో మరియు ఖోజాగిరి పూర్ణిమకి ఉండి బొంబాయి తిరిగి వచ్చాడు. అతని మేనేజరు బాబాని కలియాలని అనుకొన్నాడు. అందువలన అతని మిత్రుడు, భార్య, చిన్న కొడుకు, షిర్డి వచ్చారు. (వారి పేర్లు ఇవ్వలేదు. అందువలన మిత్రుడు, భార్య మరియు కొడుకు అనే పేర్లు వాడాను) అక్కడ మూడు రోజులు వుండి బాబాగారిని వెళ్ళడానికి అనుమతి తీసుకున్నారు. బాబాగారి ముందు, ఆ మిత్రుడు పెద్దగా ఏడ్చి, అతని కన్నీరు ఆపుకోలేకపోయాడు. బాబాగారిని విడిచి వెళ్ళాలనే ఆలోచన భరించలేకపోయాడు. బాబాగారు వచ్చే దసరానాటికి మహాసమాధి చెందుతున్నారని అతనికి కొద్దిగా తెలుసు. బాబాగారు తన సహజ ధోరణిలో 'అసాకయారె యాడ్యపాని, కర్తుసే? మితిక్డె, తుజయాపాపీ, నహీకా? (నీవు ఇలా పిచ్చిగా ఎందుకు ప్రవర్తిస్తున్నావు? అక్కడ నేను లేనా అని అన్నారు.) దానికి ఆ మిత్రుడు నేను ఒక తెలివైన వాడిగా అర్ధము చేసుకోగలను కాని ఆ అనుభవము లేదు అని అన్నాడు. బాబాగారు తప్ప ఎవరు హామీ ఇవ్వగలరు? ఆ మిత్రుడు ఆ హామీతో జీవితాంతము ఆనందంగా గడిపాడు.

1915లో మిత్రుడు, భార్య, కొడుకు షిర్డి వెళ్ళారు. అక్కడ కొంతకాలము

ప్రశాంతంగా గడిపారు. వారు ఒకరోజు ద్వారకామాయిలో కూర్చుండగా బాబా, ఆయి నేను రోజుకి మూడుసార్లు మీ ఇంటికి వెళుతున్నాను. ఆ భార్య అవును బాబా అని అన్నది. అప్పుడు షిర్డిలో వుండే ఒక స్త్రీ బాబా నువ్వు చెప్పేది నమ్మదగినదిగా లేదు అని అంది. నువ్వు మూడుసార్లు వీరి ఇంటికి వెళుతున్నావని అంటున్నారు కాని నేను రోజు ఇక్కడ కూర్చోడం చూస్తున్నాను అని అంది. నేను అబద్ధం ఆడను. నేను మహాలక్ష్మిని, ఆయి నేను రోజూ నీ ఇంటికి రావటం లేదు, కడుపునిండా భోజనము, రుచికరమైన కూరలు పెట్టడం లేదా అని అన్నారు. ఆమె మరల అవును బాబా అని అంది. ఇది నిజమైన ఆ షిర్డి స్త్రీ అడగగా ఆమె నిజమని కుండబద్దలు కొట్టినట్టు చెప్పింది. బాబా మరల ఆ అబ్బాయిని నేను రోజు రావటం లేదా మీ ఇంటికి అని అడగగా ఆ అబ్బాయి అవును అని అన్నాడు. నేను ఇక్కడ నుంచి వెళ్ళి నేరుగా/ తిన్నగా వున్న రహదారిని ఎంచుకొంటాను వారి ఇంటి ముందువున్న గోడమీంచి దూకుతాను. రైల్వే లైను దాటాలి. అప్పుడే బహు ఇల్లు వస్తుంది. ఇది నిజమేనా అని అడిగారు.

అబ్బాయి తికమకపడి బాబా ముందు ఇల్లు తరువాత రైలు పట్టాలు అని అన్నాడు. బాబా పట్టుపట్టి రైలు పట్టాలు తరువాత ఇల్లు అని అన్నారు. ఆ అబ్బాయి కాసేపు సంధిగ్ధంలో పడ్డాడు. తరువాత ఆ అబ్బాయి రోజూ తను, తన తల్లి తను ఏమి తిన్నా, త్రాగినా, ముందుగా బాబాగారికి నైవేద్యంగా సమర్పిస్తానని గుర్తుకు తెచ్చుకున్నాడు. ఇల్లు తూర్పు ద్వారము, మరియు పడమటి ద్వారంగా, తాము నైవేద్యము సమర్పిస్తారు. ముంబాయికి షిర్డి పశ్చిమంగా వుండడం వలన, తాము అలా చేస్తున్నారు. తరువాత వారికి నైవేద్యము పెట్టిన తరువాత వారు తింటున్నారు. అది బాబా గారి ప్రసాదము అని వారి నమ్మిక. అటువంటి ప్రేమ, భక్తి ఉన్నప్పుడు బాబా వారి నైవేద్యము స్వీకరించడానికి వెళ్ళేవారు.

(సూచిక: సాయిలీల, అంకము 6-7 సంవత్సరము 6 1929)

* * *

# లీల -57

# బాబాంచ హేమద్రిపంత్ పాన్‌విడాబాబాకు సమర్పించుట

సెప్టెంబరు 15న హేమాద్రిపంత్‌కి తెల్లవారుఝామున 4 గంటలకు ఒక స్పష్టమైన కల వచ్చింది. దంబోలికి చెందిన స్వామి విమలానంద అతని కలలో కనపడి ఒక వెండి రూపాయి మరియు 2 వెండి నాలుగు అణాలు ఇచ్చి, రేపు నువ్వు పన్నెండు గంటలకు నువ్వు వక్క మరియు 100 తమలపాకులతో ఇది సమర్పించు అని అన్నారు. వాటిని సంపాదించి నాకు సమర్పించు అని అన్నారు. అక్కడితో కల ఆగిపోయింది. హేమాద్రిపంత్ చుట్టూ చూసాడు. అక్కడ స్వామి గాని వెండి నాణెలు గాని లేవు. బాబాగారి గురించి గాని ఏదైనా సద్గురు గురించి గాని కలవస్తే రాయటం అలవాటు. ఎందుకంటే దానిలో ఏదో సందేశము లేక లీల ఉంటుందని అది కొంత కాలము తరువాత తెలుస్తుందని ఆయన ఉ ద్దేశ్యం.

ప్రతి సంవత్సరము గణపతి ఉత్సవాలు ఐదు రోజులు జరుపుతారు మరియు నిమజ్జనము చేస్తారు. నిమజ్జన కార్యక్రమము రెండు రోజులు క్రిందట జరిగింది. అందువలన తన ఇంట్లో కిళ్ళీ ఉంటుందని అనుకుని భార్యను అడిగాడు. ఒక కట్ట మిగిలి వుందని అందులో 100 తమలపాకులు ఉన్నాయని చెప్పింది. తృప్తితో తన కల గురించి ఆలోచించసాగాడు. దంబోలిలాంటి దూరప్రదేశానికి వెళ్ళి కిళ్ళీ ఇవ్వడం అసాధ్యము అని అనుకున్నాడు. అందువలన షిర్డి పంపిద్దామనుకున్నాడు. కాని ఎవరు తీసుకువెళతారు అనే ఆలోచన వచ్చింది. అతడు కొన్ని పాదశబ్ధాలు విన్నాడు. అన్నా చించి నీకర్ అటుగా మెట్లు ఎక్కి వస్తున్నాడు. అది చూసి హేమాద్రిపంత్‌కి ఆనందమైంది. అతడిని ఇంట్లోకి ఆహ్వానించగా అన్నా ఊదీ ప్యాకెట్ ఇచ్చాడు. షిర్డి నుంచి వచ్చి అన్నా బంద్రాలో మిత్రుడి ఇంటిలో వుంటున్నాడు. తనకల గురించి తెలిసి హేమాద్రి, ఎవరైనా షిర్డి వెళుతున్నారా? అని అడిగాడు. మంగళవారమునాడు బాలసాహెబ్ దేశ్ షిర్డి వెళుతున్నాడని అని చెప్పాడు. హేమాద్రిపంత్ తమలపాకుల కట్ట, 2 పెద్ద

వక్కలు, ఎనిమిది అణాల నాణెము, బాబాకు ఇవ్వమని అన్నాకు ఇచ్చాడు. ఇది శనివారము నాడు జరిగింది.

థానెలో వున్న దేవ్ ఇంటికి ఈ పాకెట్ తీసుకుని అన్నా వెళ్ళాడు. హేమాద్రి పంత్‌కి వచ్చిన కల గురించి, బాబాకి కిళ్ళీ ఇవ్వడము గురించి చెప్పాడు. తను ఆనందంగా బాబాకి ఇస్తానని దేవ్ అన్నాడు. దేవ్ వెళ్ళేరోజున అతని కూతురు అస్వస్థతకు గురైంది. అందువల్ల రెండు రోజులు ప్రయాణము వాయిదా తీసుకున్నాడు. ఈ రెండు రోజులు కిళ్ళీ ఆయన వద్దే వుండి, అది ఎండిపోవడనాకి ఆపే మార్గము వారి వద్ద లేదు.

అతను షిర్డి వెళ్ళిన వెంటనే ద్వారకామాయిలో బాబా గారికి కిళ్ళీ ఇచ్చాడు. షిర్డి వచ్చేదాక జరిగినదంతా చెప్పాడు. బాబాగారు దానిని స్వీకరించారు. ఆ ఎనిమిది అణాలు జేబులో పెట్టుకుని, ఆ కిళ్ళీని గద్దె మీద పెట్టారు. చాలామంది భక్తులు పళ్ళు, ఫలాలు, స్వీట్లు, కిళ్ళీలు ఇచ్చారు. దానిని బాబా అందరికీ పంచారు. అది అందరికి అయ్యింది. ఈ వెనుక కిళ్ళీ చాలా ప్రేమ, భక్తితో ఇవ్వబడింది. అందువలన అది గాది మీద పెట్టి ఇలా అన్నారు. ఆసుదె సుఖీలెలె పానే మజా విడా ఆహేతో రహుదె (ఎండి పోయిన తమలపాకులు, కిళ్ళీనాదే, దానిని అని అక్కడనే ఉండనివ్వండి)

దేవ్, హేమాద్రికి, షిర్డిలో జరిగినదంతా రాద్దామని అనుకున్నాడు. కాని 27 సెప్టెంబర్ అన్నా మరియు శ్యామా చించినీ/వెళ్తూ దారిలో దానెలో ఆగారు. వారిని కలుసుకోమని వర్తమానము పంపారు. హేమాద్రిని కలుసుకుని, షిర్డిలో జరిగినదంతా చెప్పారు. ఆరోజు సాయంకాలము గజగౌరిపూజ నిమిత్తము విల్లే పార్లెలోని దీక్షిత్ ఇంటికి వెళ్ళాడు. అక్కడ అర్ధరాత్రి అవ్వడం వలన అక్కడ నిద్రించి మరుచటి రోజు ఉదయము ఉపాహారము తరువాత ఇంటికి వెళుతుండగా దీక్షిత్ తను చదివే భాగము విని, వెళ్ళమన్నాడు. దీక్షిత్ రోజు ఏకనాథ్ భాగపదంలోని ఒక అధ్యాయము చదువుతాడు. ఆ రోజు అతను చదువుతున్న శ్లోకంలో అర్ధం ఇలా ఉంది. దైవభక్తితోను, ప్రేమతోను సమర్పిస్తే దానిని భగవంతుడు స్వీకరిస్తారు మరియు రుచిగా వుంటుంది.

ఇది జరిగిన ఒక నెల తరువాత బాబా 15 అక్టోబర్ 1918లో

మహాసమాధి చెందారు. బాబాగారికి తన భక్తుల యందు గల ప్రేమ ఈ యొక్క లీల తెలియజేస్తుంది. హేమాద్రిపంత్‌కు ఇది ఒక అనుకూలమైన ఋజువు ఎందుకంటే తను ఎండిపోయిన కిళ్ళీ ఇచ్చినా, భక్తితో ఇవ్వడం వలన దానిని సద్గురువు స్వీకరించారు.

(సూచిక: సాయిలీల అంకం 9-10 సంవత్సరము5, 1926)

* * *

## లీల -58

## రామకృష్ణ నానా వగల్ మరియు హరిశ్చంద్ర పితలె

హరిశ్చంద్ర పితలె (ఫోటో 31) రామక్రిష్ణ యన్.వగల్ మిత్రుడు. గ్రామా కాలేజిలో చదువుతున్న కంపెనీ సేల్స్‌మేన్‌గా పనిచేసేవాడు. 1910, 11 ఏప్రిల్‌న ఇతని పెద్ద కొడుకు, అస్వస్థతతో చనిపోయాడు. అతనికి భార్య ఒక చిన్న కొడుకు ఉన్నారు. దీనికి దుఃఖభరితమై/ మనశ్శాంతి స్వాస్థత కోసము/ ఎక్కడ దొరుకుతుందని వెదకసాగాడు. అదే సమయంలో రఘునాథ్ సాఠె టెండుల్కర్ కూడా అదే ఆఫీసులో పని చేస్తున్నాడు. ఇతను శాంతాకృజ్‌లోని వారి ఇంట్లో జూన్ 6న దాసుగణ్‌మహరాజ్ కీర్తన ఏర్పాటు చేసాడు. దీనివలన ఆ కుటుంబం మొత్తము బాబాగారి భక్తులు అయ్యారు. వారిలో బాబాగారి దర్శనము చేసుకోవాలనే ఆతృత ఎక్కువ అయ్యి ఉదయము నుంచి సాయంత్రము వరకు దర్శన్‌దేసాయి బాబా అనే భజనలు పాడేవారు. (దాసుగణు భజనలు)

23న ఏప్రిల్‌లో తాము షిర్డి వెళ్ళడానికి ఐదు రోజులు సెలవు పెట్టమని రఘునాథ్ చెప్పాడు. అతని మనస్సులో బాబా స్థిరంగా వుండడం వలన ఒక నిర్ణయం తీసుకోవాలని అనుకొన్నాడు. బాబా ముందు కొన్ని చీటీలు వేసాడు (దీక్షిత్‌కి, సందేహము వచ్చినప్పుడు చీటీలు వేసేవాడు). ఆ చీటీల్లో, సెలవు వద్దు, ఎనిమిది రోజులు సెలవు పెట్టు అని, ఆఖరి దాంట్లో ఈ రోజు నుంచి సెలవు పెట్టు అని వుంది. ఈ రోజు సెలవు పెట్టు అనే చీటీ చూసి ఆశ్చర్యపోయాడు. ఎందుకంటే ఆ రోజు సెలవు పెట్టాలనే ఆలోచన అతనికి లేదు.

మిస్టర్ గ్రామ్‌సెక్రటరీ నందారాం ఈయన వద్దకు వచ్చి, సెలవు ఎప్పుడు పెడుతున్నారని తనంత తాను వీరి ఇంటికి వచ్చి అడిగినప్పుడు ఆశ్చర్యపోయాడు. దానికి కారణం ఏమిటంటే, మరుచటి రోజు ఆయన 15 రోజులు కరాచి వెళుతున్నాడు. అందువల్ల ఆ రోజే సెలవు పెట్టడం మంచిది అని వారి సలహా ప్రకారము చెయ్యగా, ఏ సమస్య లేకుండా సెలవు మంజూరు అయ్యింది.

ఆ మరుచటి రోజు సాయంత్రము, రఘునాథ్ సాఠెతో కలసి దంబోల్కర్‌ను మరియు దీక్షిత్‌ని కలియడానికి వెళ్ళాడు. రావ్‌సాహెబ్ సాఠె నుంచి కూడా ఒక పరిచయ ఉత్తరం తీసుకున్నాడు. ఆ రోజు సాయంత్రము వాగల్, పితలె ఇంటికి వెళ్ళాడు, "వారి అబ్బాయి తన తండ్రి వచ్చేదాక వేచి యుండమని చెప్పాడు" కాని రాత్రి 10 గంటలకు వచ్చిన పితలెతో, తమతో షిర్డి రమ్మనమని చెప్పాడు. ఇది అసాధ్యము అని వగల్ అన్నాడు. ఎందుకంటే "ఎగ్జామినరీ మెరైన్ ఎకౌంట్స్" వారు కలకత్తాలో బ్రాంచ్ తెరిచారు అని ఏడుగురు ఆఫీసర్లు ఇక్కడకు అంటే జూలై 2న ముంబాయి ఆఫీస్‌కి వచ్చి ఛార్జి తీసుకుంటారని చెప్పాడు. దీనిని చూడవలసిన బాధ్యత తన మీద వుంది. దానికి వారము గడువు వుంది. కాబట్టి తాను ఇక్కడ వుండాలని చెప్పాడు. దీనికి హరిశ్చంద్ర, బాబాగారు నాతో రమ్మనమని చెప్పారు. నీవు సెలవు పెట్టు నా విషయంలో లీల జరిగిన విధంగా నీకు కూడా జరిగి అది మంజూరు అవుతుంది అని అన్నాడు.

అది విని వగల్ ఆశ్చర్యపోయి మనిద్దరము కూడా బాబాను చూడలేదు. నా పేరు ఎలాగ తెలుస్తుంది. ఆయన ఎప్పుడు ఎక్కడ నీతో అన్నారు. నా మీద ప్రేమతో ఇలా అంటున్నావు అని అన్నాడు. నేను బాంద్రా నుంచి ట్రెయిన్‌లో వస్తుంటే కాసేపు నిద్రపోయాను. బాంద్రా బ్రిడ్జి మీద ట్రెయిన్ వుండగా కల వచ్చింది. అందులో నా రామకృష్ణుని నీతో తీసుకురా అనే స్వరం వినిపించింది. అది 27జూన్, వారు షిర్డి 2 జూలైన వెళ్ళాలి. వగల్‌కి సెలవు అడిగే ధైర్యం లేదు. అందువలన హరిశ్చంద్ర ఇతని పెంపు గురించి అడిగేవాడు.

ఒక శుక్రవారము హెడ్‌క్లర్క్‌తో మాట్లాడుతుండగా తన సెలవు

విషయము చెప్పగా 4 రోజు సెలవు మంజూరు అయ్యింది. కాని ఆ లోపే అతను మెరైన్ ఆఫీస్‌కి వెళ్ళాలి. అక్కడ ఆఫీసర్‌కి కలకత్తా ఆఫీస్ నుంచి ఒక పని గూర్చి టెలిగ్రామ్ వచ్చింది. ఆ పని వలన ఆ ఆఫీసర్ సెలవు ఒక వారము రోజులకి వాయిదా వెయ్యిబడింది.

వగల్ సోమవారము సెలవు ఇవ్వమని, మంగళవారము తాను తప్పక వస్తానని చెప్పాడు. ఆ రోజున వెళ్ళి కోపర్‌గావ్ ఉదయం 8 గంటలకు చేరుకున్నారు. వరదల వల్ల గోదావరి ఉధృతంగా వుండి ఆ గ్రామము అంతా నీరు వుంది. అందువల్ల ఎక్కువ దూరము వారు ప్రయాణించవలసి వస్తుంది. వీరు శకారాంని కలిసారు. ఆ రోజు రావు సాహెబ్ శాకారం మమలతా డార్ మిరికల్‌ని వారు కలుసుకోవాలి ఎందుకంటే మిష్టర్ మేడమ్ షిర్డి వెళ్ళాలని అనుకుంటున్నారని 'నగర్ నుంచి ఉత్తరం వచ్చింది. వారి గురించి నిరీక్షించారు. వారు మిరికల్ ఇంటికి వెళ్ళారు.

ఇది అవకాశంగా వాగల్ బాబాగారి గురించి అడిగాడు. తాను ఒకసారే బాబా దగ్గరికి వెళ్ళానని అందువల్ల అంత విశ్వాసము లేదని చెప్పాడు. కాని ఒకసారి బాబాను చూస్తే వారిని చూడాలనే కోరిక ఆపుకోలేరని చెప్పాడు. వారి గదిలో బాబాగారి ఫోటోను చూసాడు. దానికి చందనము మరియు పూలదండ వుంది. మేడమ్ 12 గంటలకు వచ్చింది. ఆమె వెంటనే తిరిగి వెళ్ళిపోవాలి కనుక వెంటనే బయల్దేరారు.

ఆ బృందంలో 12 మంది ఉన్నారు. వారు సా॥ 4గంటలకు షిర్డి చేరుకున్నారు. "వాగల్‌లో ఆందోళన మొదలైంది. ఎందుకంటే బాబాగారి అనుమతి లేకుండా ఎవ్వరూ బాబాను విడిచి వెళ్ళరు. తనకు సమయం కూడా లేదని ఆలోచించాడు. వారు ద్వారకామాయికి వెళ్ళేటప్పటికి బాబాగారు ఎడమ చేయి కాలు మీద పెట్టుకుని కూర్చున్నారు. వారి పాదాలకు నమస్కరించి బాబా వద్ద కూర్చున్నారు. మదన్ కుడివైపు ఎదురుగా, వారి ప్రక్క వాగల్ కుటుంబము కూర్చున్నారు. తరువాత హరిష్‌చంద్ర కుటుంబము వున్నారు. ధుని ప్రక్కనే కూర్చున్నారు.

శ్యామా ప్రక్కనే, వారి ముందు కూర్చొని, కట్టడా దగ్గర వుండి, బాబా, కలెక్టర్ మేడమ్ మీ దర్శనానికి వచ్చారు అని అన్నాడు. బాబా మంచిది అని అన్నారు. బాబా వైపు తిరిగి తన చిలుము ఇస్తూ నీవు ఈ రోజే వెళ్ళాలి కదా? ఎందుకంటే, ప్రభుత్వము పట్ల ఆవిధంగా చెయ్యడం నీ బాధ్యత అని అన్నారు.

హరిష్చంద్ర సాయి పాదాల మీద పడిన తరువాత వాగల్ తను బొంబాయి వెళ్ళడానికి అనుమతి గురించి అడగాలని అనుకున్నాడు. మీ అమ్మగారు నీ కుటుంబము నాదర్శనము గురించి నిన్ను ఇక్కడకు పంపించారు. (ఇది అక్కల్‌కోట మహరాజ్ స్వామి సమర్ధ దర్శనమునకు వెళ్ళేటప్పుడు హరిష్చంద్రని తన తల్లి తీసుకువెళ్ళేది). ఈ రోజు నీవు వుండవలసిన అవసరము (సాఠెవాడాలో) లేదు. ప్రసాదము తీసుకో. రేపటి నుంచి నీ అన్నము నువ్వు వండుకో అని అన్నారు. తనకు ఒక రోజు సెలవు వుంది. వెళ్ళాలి అనే ఆలోచనతో బాబా ముందు మోకరిల్లాడు. బాబా అతని వీపు తట్టి, ఆందోళన ఎందుకు! ప్రశాంతంగా వుండు అని అన్నారు. అతని కుటుంబానికి అర్ధము కాలేకపోయినా, వాగల్ మనస్సులో ప్రేమ, భక్తి ఉప్పొంగి కళ్ళ వెంబడి నీళ్ళు కారసాగాయి. నేను కూడా ప్రభుత్వములో ఉన్నాను. నాకు సెలవు అయిపోతుంది అని అన్నాడు. బాధపడకు వాడాకు వెళ్ళి ప్రసాదం తినండి అని అన్నారు.

(సూచిక : సాయిలీల అంకము 7-10 సంవత్సరము 4, 1926)

* * *

**వాగల్ పనిలో చేరుట**

సోమవారము ఉదయము బాబా దర్శనము చేసుకున్నారు. ఇతని బంధువు పూజలు చేసి, నారాయణ మహరాజు హారతి పాడాడు. ఆ హారతి బాబా ఆనందంగా విన్నారు. వర్షం వస్తున్నందువల్ల వాడాకి వెళ్ళమన్నారు. అసలు వర్షం కొంచెమునేపైన తరువాత వచ్చింది. ఆ కుంభవృష్టి మూడు రోజులు సాగింది. ఇలా వాగల్‌కి రెండు రోజులు ఆలస్యం అయ్యింది. బుధవారము బొంబాయి వెళ్ళమని బాబా చెప్పారు. బాబాగారి ఊదీ ప్రసాదము, వారి

ఆశీర్వాదము తీసుకుని సాయంత్రము కోపర్‌గావ్ చేరుకున్నారు. అక్కడ యశ్వంతారావ్ అనే మమలతా దార్‌ని గోదావరి నది ఒడ్డున కలుసుకున్నారు. వారిని ఇంట్లోకి ఆహ్వానించి చాలా బాగా చూసుకున్నాడు. ఆ రాత్రి ఉండమని అన్నాడు. వారి కోరిక ప్రకారము దగ్గర బంగళాలో వారి విడిదికి ఏర్పాట్లు చేసాడు. మరుచటి రోజు గోదావరి స్నానము, దత్త మందిరము దర్శనము తరువాత 9గంటలకి ట్రెయిన్ ఎక్కారు. మన్మాడ్‌కి వెళ్ళేటప్పటికివారు వెళ్ళాల్సిన మెయిల్ సమయమునకు రావడం వలన వారి ముంబాయి ప్రయాణము సుఖంగా జరిగింది. ఆ మరుచటి రోజు పనికి వెళ్ళాడు. తన సూపర్‌వైజర్, తన ఆలస్యానికి కారణము అడగనందుకు ఆశ్చర్యపోయాడు. ఏమి జరిగిందని అడగగా, జరిగిందంతా చెప్పగా సరే అని అన్నాడు. అతని సెలువు మంజూరు అయ్యి, ఆ ప్రాజెక్టు 15 రోజుల తరువాత కలకత్తా పంపబడింది.

* * *

## సాయిలీల - 59
## హరిశ్చంద్ర పితలె మరియు అతని మూర్ఛ కొడుకు

సాయి సచ్చరిత్ర 26వ అధ్యాయంలో వారి లీల వర్ణించబడింది. ఇక్కడ కొన్ని విషయాలు ఎక్కువగా ఇవ్వబడ్డాయి. ఇంతకముందు చెప్పినట్లు హరిశ్చంద్ర మరియు అతని కుటుంబము ధుని వద్ద కూర్చున్నారు. వారు వాడాకి వెళదామని బయలు దేరుదామని లేచారు. అతని కొడుకు కూడా (ఫోటో 32) లేచాడు. ఆ అబ్బాయి మూర్ఛవ్యాధితో చాలా రోజుల నుంచి బాధపడుతున్నాడు. అక్కడ మూర్ఛ రోగము వచ్చి ధునిలో పడ్డాడు. ఆ తల్లి అతని వ్యాధి గమనించి అతను ధునిలో పడకుండా వెంటనే పట్టుకుంది.

ఆ తల్లి భయపడింది మరియు నిరాశ నిస్పృహతో ఏడవడం మొదలు పెట్టింది. బాబా, ఆయి నువ్వు భయపడకు అల్లా మాలిక్ అతనిని బాగు చేస్తారు అని ధునిలో ఊదీ తీసుకొని అబ్బాయి నుదుటి మీద రాసారు. ద్వారకానాథ్ కోలుకున్నాడు. అప్పటి నుంచి అతనికి ఫిట్స్ రాలేదు. అతడు ఒక మంచి మనిషిగా

ఎదిగాడు. అతనికి పెళ్ళి అయి ఇద్దరు కొడుకులు మరియు తన తండ్రి చనిపోయిన తరువాత, తల్లి కోరిక ప్రకారము తన చిన్న తమ్ముడు చంద్రకాంత్, తన తండ్రి వ్యాపారాన్ని చూసుకున్నాడు.

(సూచిక : సాయిలీల, అంకము 7-10, సంవత్సరము 4, 1926)

* * *

# లీల - 60
# పురుషోత్తమ్ ఆర్. అవస్థి మరియు రాధాకృష్ణమాయి లీలలు

అవస్థి 1914లో యమ్.బి. రేగెతో షిర్డి వచ్చారు. రేగేను బాబా ఆయితో వుండమని చెప్పడం వలన, షిర్డి వచ్చినప్పుడల్లా ఆయి ఇంట్లో ఉండేవారు. ఇద్దరూ షిర్డి వచ్చినప్పుడల్లా ఆయి ఇంట్లో సహజంగా వుండేవారు. అవస్థి ఆమెకు సన్నిహితము అయ్యారు. 1917నవంబర్‌లో ఆయి సమాధి చెందారు. ఆమె మరణించాక అవస్థికి ఎన్నో అద్భుతమైన అనుభవాలు ఇచ్చింది. ఆమె మరణించిన రాత్రి తనకు ఆయి ఇచ్చిన అధ్యాత్మిక మార్గదర్శనము ఇచ్చినందువలన అవస్థి మనస్సులోనే కృతజ్ఞతలు తెలుపు కున్నాడు. ఆమె దర్శనానికి అవస్థికి అనుమతి దొరికింది.

మరుచటి రోజు ఉదయము నిద్రపోతుండగా అబ్దుల్ బాయి పిలవడం వినిపించింది. తలుపు తీసి చుట్టూ చూసాడు. అక్కడ అబ్దుల్ బాయి లేదుకాని ఒక ప్రక్కింటి ఆయన బాబా కొరకు పువ్వులు కోస్తూ కనపించాడు. అక్కడకి ఎవరైనా వచ్చారా అని అడిగాడు. మూడవ రోజున ఆయి చనిపోయిందని వామనరావు పటేల్ ఉత్తరం రాసాడు.

1918లో మే నెలలో తన చెల్లెలు మరియు వదినగారితో షిర్డి వెళ్ళాడు. అక్కడ ఆయి ఇంట్లో వున్నారు. ఆ రోజు సాయంత్రము పిట్లా బకార్ వకార్ నైవేద్యంగా ఇవ్వాలని అనుకున్నాడు. ఆడవాళ్ళు ఇద్దరూ పొయ్యి వెలిగిద్దామనుకున్నారు కాని అది వెలగలేదు. వాళ్ళు ఆయి గురించి ఆలోచిస్తూ ఆవిడ ఎంత ఆనందంగా బాబాగారి ప్రసాదాన్ని చేసిందని అనుకొన్నారు. పై

అంతస్థు నుంచి ఆయి దిగి రావడం చూసి ఆశ్చర్యపోయారు. ఆవిడ రావడమేకాక క్రింద కూర్చుని ఊదీ, పొయ్యిలోని అగ్నిని వెలిగించింది. ఆ స్త్రీలు ఇద్దరూ పిట్లా భకార్ చేసి బాబాకు నైవేద్యంగా సమర్పించారు. ఆయి ఆ విధంగా వారికి సాక్షాత్కారము ఇచ్చింది. ఆయి నిజానికి బ్రతికి వుందని, అవస్థి మరియు ఆ కుటుంబము తమతో వుందని భావించారు. కొంతసేపైన తర్వాత ఆయి చనిపోయిందని తెలుసుకొని, వారు ఆశ్చర్యంలో మునిగిపోయారు.

(సూచిక : సాయిలీల, పుణ్యతిథి అంకము, జూలై ఆగష్టు, సెప్టెంబర్ 1952)

* * *

## లీల - 61
## అవస్థి ప్రసాదము

ఒకసారి వీరి కుటుంబ సభ్యులు అందరూ గుమికూడి పూజాగదిలో భజనలు మరియు సత్సంగము చేయసాగారు. అది అర్ధరాత్రి వరకు కొనసాగింది. అకస్మాత్తుగా, గులాబి పరిమళం వచ్చి, ఆ గదంతా నిండింది. దీనితో ఆడవాళ్ళు భజన ఆపి తమ గదులకు వెళ్ళిపోయారు.

మూడవ రోజు బాబాగారికి ప్రసాదము ఇవ్వాలని అవస్థికి తీవ్రమైన కోరిక కలిగి కుటుంబము వారికి చెప్పాడు. వారి ఇద్దరి వదినలు కొంచెం బియ్యము తీసుకొని కడిగారు. వారిద్దరికి ఒకరికి ఒకరు తెలియకుండా బియ్యము కడిగారు. వారిద్దరూ కడిగిన బియ్యము తీసుకుని వంట గదిలోకి వెళ్ళారు. అంత బియ్యముతో ఏమి చెయ్యాలో తెలియలేదు. కేసరిబాత్ చెయ్యమని అవస్థి అన్నాడు. ఎందుకంటే అది బాబాగారికి ఇష్టం కాబట్టి అది బాబాగారికి ప్రేమతోను, భక్తితోను సమర్పించాడు. ఈ ప్రసాదము అర్పించిన వెంటనే బాబాగారు మహాసమాధి చెందినట్లు ఉత్తరం వచ్చింది. కొద్దికాలము తరువాత వీరి ప్రియమిత్రుడు ఇతనిని కలియడానికి వచ్చి బాబాగారి నిర్యాణం విని ఆశ్చర్యపోయాడు. ముస్లిము సాంప్రదాయము ప్రకారము వ్యక్తి చనిపోయిన మూడవ రోజున కేసరిబాత్ ఇవ్వడం ఆచారమని చెప్పాడు.

* * *

# లీల - 62

## మాధవరావ్ దేశ్‌పాండే (శ్యామా)

బాబా మరియు శ్యామా మధ్య బంధము వివరించలేనిది. వీరిద్దరి మధ్య ఋణానుబంధము చాలా లోతైనది మరియు అర్థము చేసుకోలేనిది. శ్రీకృష్ణుడు మరియు అర్జునుడికి ఉన్న బంధములాంటిది. ఇలా చాలా సామీప్యాలు మనము చూడవచ్చు. వారి మధ్య జరిగిన సంభాషణలు, ఈ క్రింద లీలలు ఇవ్వబడినది.

బాబా పిలిచే శ్యామా యజుర్వేద బ్రాహ్మణ కుటుంబానికి చెందినవాడు వారి ఊరు నిమోన్‌గావ్. ఇతను రెండున్నర ఏళ్ళ పిల్లవాడుగా ఉండగానే వీరి కుటుంబము షిర్డి వచ్చి స్థిరపడ్డారు. షిర్డిలో చదువుకుని స్కూలు టీచరు అయ్యారు. ఇది ద్వారకామాయి ప్రక్కనే వుంది. అది తరువాత శ్యామకర్ణి గుర్రానికి షెడ్డుగా మారింది. బాబా వీరిని శ్యామా అని ఒక్కొక్కసారి శామయా అని ప్రేమతోను, భక్తితోను పిలిచేవారు. శ్యామా అనేది సంస్కృతంలో నలుపు. ఇది మచ్చలేని, ఆకర్షణీయమైన రంగు. శ్యామా అంటే పవిత్రత అని, తులసిలాగ పవిత్రమైనది, అని లేక యమునానది అంత పవిత్రమైనది. శ్యామా ముందు శ్యామసుందర్ అని పిలవడంలో అర్థము శ్రీకృష్ణ అని లేక శ్యామ కంఠ అనగా శివుడు అని అర్థము. శ్యామ కరన్ అనగా అశ్వమేధ గుర్రం, అది పవిత్రమైనది. మరియు ఓడింపబడనిది అని అర్థము.

బాబా మరియు శ్యామ మధ్య బంధము చూస్తే మన తల తిరిగిపోతుంది. అది ఒక ప్రియమిత్రుడు బంధం అని వర్ణించవచ్చును. ఇటువంటిదే అర్జునుడు మరియు కృష్ణుడి మధ్య వున్న బంధం అని వివరించబడినది. వీరి బంధము గురించి సాయి సచ్చరిత్ర 35వ అధ్యాయంలో వర్ణించబడినది. శ్రీమతి ఐరాంగాబాద్‌కర్, తను తల్లి కావడం విషయంలో శ్యామా సహాయము కోరి, బాబాగారికి నివేదించమంది. శ్యామా సమయం గురించి వేచి చూసాడు. ఒకరోజు ఆనంద సమయంలో, శ్యామా బుగ్గని గిల్లారు. శ్యామా బాధపడినట్లు నటించాడు. మనది 72 జన్మల సంబంధము, ఎప్పుడైనా

నిన్ను ముట్టకున్నానా? ఆలోచించు అని బాబా అన్నారు. వారి ఋణాను బంధము 72 జన్మల నుంచి వుంది.

ఒకసారి కాకాసాహెబ్ ద్వారకామాయి వచ్చి బాబాగారి పాదాల వద్ద మోకరిల్లాగా ఏమి కావాలని బాబా అడిగారు. కళ్ళల్లో నీళ్ళతో కాకాసాహెబ్, నీవు ఎప్పుడు నా వెంట వుండాలి అని అన్నారు. శ్యామాను అంటిపెట్టుకుని వుంటే నాతో వున్నట్టే అని బాబా అన్నారు. అప్పటి నుంచి కాకా, శ్యామాను తనతో ఉంచుకునేవాడు. సాయి సచ్చరిత్ర 22 అధ్యాయము మిరికర్ బాబా దర్శనం తరువాత చితలె వెళ్ళిపోవాలని అనుకొంటాడు.

అతనికి పాము గండము వుందని తెలసి శ్యామాను అతనితో తీసుకువెళ్ళమని బాబా అన్నారు. ఎందుకంటే బాబాగారు అతనితో వచ్చినట్లే శ్యామా ఎప్పుడు దేవా అనిపిలిచేవాడు. కాని వారితో స్వాతంత్ర్యముగా వుండేవారు. మిగతా భక్తులకు, బాబాగారిని భోజనం కూర్చోమనే ధైర్యము వుండేదికాదు. హారతి అయిపోయాక శ్యామా, బాబా మీరు లేచి మీ సీట్లో కూర్చోండి, ప్రసాదము తీసుకోండి అని అనేవాడు. బాబాగారు మారు మాట్లాడకుండగా, నింబారు దగ్గరకు వెళ్ళి కూర్చునేవారు.

* * *

## లీల 63
## రామాయణం నేర్చుకోవాలనే శ్యామా అన్వేషణ

ఒకసారి శ్యామా (ఫోటో 60) బాబాని కయ్యారే అని అడిగాడు (ఇవి సామాన్యంగా మిత్రుల మధ్య వాడే మాట). బాబా రామాయణంలో ఒక కోటి కోతుల వారధి నిర్మించారని వుంది. ఇది సముద్ర మధ్యంగా ఉండటం వలన దీని ద్వారా శ్రీరాముడు లంకను సులభంగా చేరుకున్నాడు. తరువాత రాముడు రావణాసురుణ్ని ఓడించాడు వధించాడు. దేవా ఇది నిజమా అని శ్యామా అడిగాడు. బాబా ఇది నిజము అని అన్నారు. సముద్రము ఎంత నిజమో, రాముడు కూడా అంత నిజము. అన్ని కోతులు ఎక్కడ కూర్చుంటాయి? అవి

ఎలా కూర్చుంటాయి అని శ్యామా అడగగా, బాబా అవి చెట్ల మీద కూర్చుని కొమ్మలకి వ్రేలాడి వుంటాయి అని అన్నారు. అవి చీమల అంత చిన్నవిగా వుండి అనేక వేల సంఖ్యలో ఉన్నాయి. మీరు మీ కళ్ళతో చూసారా అని శ్యామా అడగగా, బాబా అవును నా కళ్ళతోనే చూసాను అని బాబా అన్నారు. అలాగే శ్యామా అని అన్నారు. నేను మిమ్మల్ని కూడా మొదటిసారి చూడగా చిన్న మీసాలతో వుండేవారు. అటువంటి అప్పుడు వానరసేనని ఎప్పుడు చూసావు అని శ్యామా అడిగాడు. అప్పుడు బాబా, శ్యామా నువ్వు నేను చాలా జన్మలు కలిసి వున్నాము. అవి నాకు జ్ఞాపకము వున్నాయి కాని నీకు లేవు. అప్పుడు శ్యామా ఆశ్చర్యంతో నీ వయస్సు ఎంత అని బాబాను అడిగాడు.

నువ్వు చూస్తున్నంత అని బాబా అన్నారు. బాబా ఇప్పుడు, ఎప్పుడు ఒకలాగే ఎలా వుంటారని, శ్యామాకు అర్థం కాలేదు. ఇది నిజమా అని అడుగగా, బాబా ద్వారకామాయిలో నీ ముందు కూర్చుని ఎప్పుడైనా అబద్ధము చెప్పానా అని అన్నారు. నేను చెప్పేది నిజం. నీ మీద ఒట్టు. ఇదే విషయం ఒకసారి శ్రీకృష్ణుడు అర్జునుకి చెప్పాడు. ధ్యానేశ్వరి శ్లోకము 1368లో శ్రీకృష్ణుడు నేను చెప్పేదానికి అపార్థము చేసుకోకు అని అన్నారు. నీ మీద ప్రమాణం చేసి చెబుతున్నాను. ఇది అంతా నిజము అని చెప్పారు.

* * *

## లీల - 64

## శ్యామాకి కంట్లో అంటువ్యాధి వచ్చుట

తమ శారీరక వ్యాధుల నిర్మూలన గురించి భక్తులు బాబా వద్దకు వచ్చి నిర్మూలను చేసుకునేవారు. ద్వారకామాయిలో కూర్చొని, బాబాగారు ఊదీతో అందరి బాధలు, వ్యాధులు నయం చేయడం ఒక నిత్యకృత్యం. ఒకసారి శ్యామాకి కంట్లో చిన్న వ్యాధి వచ్చింది. కళ్ళు ఎర్రగా వాచి ఉబ్బిపోయి నీళ్ళు దారాళంగా కారుతున్నాయి. అతను ఆయింట్‌మెంట్లు, మందులు వాడాడు, కాని వ్యాధి నివారణ కాలేదు. పైపెచ్చు ఎక్కువ అయ్యింది. ఆ వాపు ఎక్కువ అయ్యి నొప్పి భరించలేనంతంగా మారింది. చివరకు బాబా వద్దకు వచ్చి జబ్బు

గురించి ఘర్షణ పడ్డాడు. అంతా సవ్యంగా జరుగుతుందని బాబా అన్నారు. ఇది విని శ్యామా కలత చెంది, నేను నీలాంటి మనిషిని ఎక్కడా చూడలేదు. నీ అంత నిర్లక్ష్యపు మనిషిని, ఎదుటివారి రక్షణ చూడలేనివాడిని. ఎవరిని పట్టించుకోని, నీలాంటి దేవుడిని చూడలేదు. అందరిని బాగు చేసావు. గత నాలుగు రోజులుగా కళ్ళు వాచిపోయి, నీరు కారి, ఎర్రగా మారి చాలా బాధపడుతున్నాను. దీనివలన నేను రోజు ఏడుస్తున్నాను. నొప్పితో అరుస్తున్నాను. కానీ నీకు ఏమి పట్టడం లేదు. నీకు చెవుడా? గుడ్డివాడివా? ఇది నీకు సిగ్గుగా అనిపించటం లేదా? నువ్వు ఏ దేవుడివి? నీ వల్ల ఉపయోగము ఏమిటి? రేపటికల్లా, ఈ కంటి వ్యాధి పోకపోతే, నిన్ను ద్వారకా నుంచి వెళ్ళగొట్టకపోతే నా పేరు శ్యామాయే కాదు అని అన్నాడు.

బాబా అన్నారు. ఉగాచె. వత్‌వత్ కరు నకోస్ శ్యామా. సాధీమీర్‌యాచె దానె ఉగాలె ఆనిదె దుల్యాత్, గలూన్ మాంగె భగ్‌తుజె దూలె, వింగావాని హోతిల్ (శ్యామా లేని దాని గురించి బాధపడకు. ఏడు నల్ల మిరియాల విత్తనాలు తీసుకొని వేడి నీళ్ళలో కాచి కళ్ళల్లో వేసుకో. చాలా స్ఫటికపు నీళ్ళలాగ స్పష్టంగా కనపడతాయి. నా విభూది తీసుకొని వెళ్ళు.) ఈ మాటలతో శ్యామా ఇంకా కోపంతో రెచ్చిపోయి నువ్వు చాలా తెలివైనవాడివి అనుకుంటున్నావా? ఈ ప్రపంచంలో ఎక్కడ నేర్చుకోన్నావు ఈ విద్యను అని అన్నాడు. ఈ మిరియాల పాలు కంట్లో వేసుకుంటే అవి పోతాయి. నీ వైద్యము ఎంత బాగుంది? నీ వైద్యము వల్ల అందరి కళ్ళుపోతాయి అని అన్నాడు. బాబా ప్రశాంతంగా శ్యామా అతి తెలివిగా ప్రవర్తించకు. నేను చెప్పింది వెళ్ళి చెయ్యి అని అన్నారు. నీ కళ్ళు బాగు పడకపోతే, నా మీద కోపము చూపించు అని అన్నారు. మాధవరావు ఇలాగ అన్నా, అతనికి బాబా మీద అత్యంత విశ్వాసము వుంది. బాబా చెప్పినట్లు చేసాడు. ఆశ్చర్యము అతని కళ్ళు వెంటనే స్ఫటికములాగ శుభ్రం అయ్యాయి. శ్రీకృష్ణునితో అర్జునుడు (ద్యానేశ్వరి, అధ్యాయము 3, శ్లోకం 8) “ఒక వైద్యుడు రోగిని పరీక్ష చేసి మందుతోపాటు విషము ఇచ్చి సేవింపజేస్తే ఆ రోగి బ్రతికే అవకాశము వుందా? అని అడిగాడు.

(సూచిక : షిర్డిచె సాయిబాబా. వ్రాసినవారు డా॥కేశవ్ చి.గవాంకర్)

# లీల - 65

## బాబా శ్యామాకు మూడు లోకములు చూపించుట

ఒకసారి శ్యామా, మూడు లోకాలు ఉన్నాయా అని బాబాను అడిగాడు తన ధోరణిలో. బాబా, బ్రహ్మలోకము, విష్ణులోకము, శివలోకం వున్నాయా అని అడగగా, వున్నాయి అని బాబాగారు స్పష్టమైన సమాధానమిచ్చారు. నాకు ఎందుకు చూపకూడదని అడగగా. భగవంతుడికి ఈ యొక్క సంపదలు, ఐశ్వర్యము చిన్న విషయములు. ఈ రకము సంపద వారికి కాదు. మరల యాహెక్ ఐశ్వర్య ప్రమాణె హె దేవచె ఐశ్వర్య హేతూచ్ ఆహే శ్యామా తను చూడాలని పట్టుబడ్డాడు. అతనిని కళ్ళు మూసుకొని తెరవమని బాబా చెప్పారు. అతడు బ్రహ్మ లోకంలో రత్న, వజ్ర, ఖచితమైన బంగారు సింహాసనంపై బ్రహ్మ కూర్చొని వుండడం చూసాడు. తన మంత్రులతో సభలో వున్నారు. వారు కూడా వజ్రాలతో పొదగబడిన బంగారు సింహాసనంపై కూర్చున్నారు. అక్కడ వున్న బంగారం, మణి మాణిక్యాలు యొక్క విలువ లెక్క గట్టలేను. శ్యామా ఇది సత్యలోకము, మరియు ఇతను బ్రహ్మ దేవుడు అని బాబా అన్నారు. బాబా మరల శ్యామాను కళ ్ళ మూసుకుని తెరవమనగా విష్ణు లోకము కనపడింది. ఆఖరిగా కైలాస లోకము చూపించారు. ప్రతిసారి ఒక్కొక్క లోకము చూపిస్తున్నప్పుడు బాబా దానిని గురించి వర్ణిస్తూ అక్కడ వున్న ప్రధాన దేవుళ్ళు గురించి వర్ణించసాగారు. అది చూసి శ్యామా ఆనందానికి అంతులేదు. ఆ సంపద, ఐశ్వర్యము, చూసి కాసేపు భయము, ఆనందము పొందాడు. బాబా శ్యామాతో ఈ సంపద మనదికాదు. మన లక్ష్యము వేరు. వేరేది/ అసాధారణమైనది. బాబాగారు ఇచ్చిన దివ్యదృష్టితో శ్యామా ఇవన్నీ చూసాడు. ఇంగ్లీషులో వేరే పదము లేకపోవడం వలన ఈ పదము రాసాను. పరిపక్వత చెందిన ఆత్మలు భగవంతుని యొక్క స్థానాన్ని చూడగలవు అనే అర్ధము మనకు దీని ద్వారా తోస్తుంది. శ్రీకృష్ణుడు, అర్జునునికి దివ్యదృష్టి ఇచ్చాడు. అందువలన వారిని మిత్రుడులాగకాక దేవుడిలా చూసాడు.

(సూచిక: షిర్డి చేసాయిబాబా. వ్రాసినవారు డా॥కేశవ్ బి.గవాంకర్)

* * *

# లీల - 66

## శ్యామా మరియు విష్ణు సహస్ర నామము

శ్రీ కృష్ణుడు అర్జునుడు, మరియు ఉద్దవ్ మీద తన కృపను దయను తను చూపించినట్లు బాబా, శ్యామా మీద చూపించారు. ఇక్కడ పద్ధతి వేరే. బాబాగారి పద్ధతి అనూహ్యమైనది. అర్ధముకానిది.

ఒకసారి రామదాసి షిర్డి వచ్చి, ద్వారకామాయిలోని సభా మండపంలో కూర్చున్నాడు. ప్రతిరోజు ఉదయము భగవంతునికి సంబంధించిన పుస్తకము చదువుతాడు. ఒకరోజు బాబాకి కడుపునొప్పి వచ్చింది. శ్యామా ఏమిటని అడగగా, బాబా తనకు కడుపునొప్పి అని చెప్పారు. రామదాసిని వెళ్ళి సోనాముఖిని తీసుకురమ్మని చెప్పారు. ఎందుకంటే దానివలన కడుపు నొప్పి తగ్గుతుంది. రామదాస్ వెళ్ళగానే బాబాగారు లేచి, రామదాసి వద్ద వున్న పుస్తకాల కట్టలోంచి విష్ణు సహస్రనామము పుస్తకము తీసి శ్యామాకి ఇచ్చి ఉంచమన్నారు. ఇదిచూసి, కలత పడి, ఈ పుస్తకము నాకు వద్దు అని అన్నాడు. పుస్తకం తీసుకోమని బాబా చెప్పారు. అప్పుడు శ్యామా కోపంతో దేవా నువ్వు కడుపునొప్పి అని అబద్దాలు ఆడావు మరియు ఈ పుస్తకాన్ని దొంగిలించావు అని శ్యామా అన్నాడు. ఈ పుస్తకాన్ని దొంగిలించివేసి ఒకరికి ఇవ్వడము, ఇలా పని చేసేవాడిని దొంగ అని అంటారు. నువ్వు వచ్చే వాళ్ళతో తియ్యగా మాట్లాడి నా పేరు చెడకుండా చూసుకొంటావు ఈ దొంగతనము ఎక్కడ నుంచి నేర్చుకున్నావు రా అని శ్యామా అడగగా, బాబా ఇది అబద్దము ఆడడం, దొంగిలించడము కాదు. శ్రీకృష్ణుడు గోపికలతో తియ్యగా మాట్లాడి వెన్న దొంగలించేవాడు. తరువాత తను దొంగతనము చెయ్యలేదని అబద్ధము ఆడేవాడు. శ్యామా కోపంతో, నువ్వు గొప్ప దేవుడివి అని అందరూ అంటారు. కాని నువ్వు అబద్ధాలు ఆడి, దొంగతనము చేస్తున్నావు. కాని నిన్ను ఎవరు దొంగ, అబ్ధాలకోరు అని అనరు. పిచ్చివాడివి ఎందుకంటే నీ మాట వింటున్నాను కాబట్టి. నువ్వు చెప్పిందంతా శిరసావహిస్తున్నాను. నువ్వు తియ్యగా మాట్లాడి, నా కాళ్ళు, మెడ,

చేతులు పట్టుకొని, నీ పని చేయించుకోవడానికి కపటంగా మాట్లాడుతావు. నీవు ఒకటి చెప్పి మరొకటి చేస్తావు అని అన్నాడు.

ఆ సమయంలో రామదాసి బజారు నుంచి వచ్చాడు. విష్ణు సహస్రనామము, శ్యామా చేతిలో చూసి దొంగవి, పథక రచయితవి అని అన్నాడు. బాబా ఇదిచూసి, నువ్వు రామదాసుడవు. భజనలు చేస్తున్న నీకు ఇంత కోపము పనికి రాదు అని అన్నారు. నీకు ఈ పుస్తకం అంటే అంత ఇష్టం దేనికి. నువ్వు దైవ భక్తుడివి. మెడలో దండలు ధరించి ఇలా మాట్లాడడం నీకు సిగ్గుగా లేదా అని బాబా అన్నారు. శ్యామా కంగారు పడకు ఈ ఊదీ తీసుకొని ఇంటికి వెళ్ళు అని బాబా అన్నారు. ఈ లీలసాయి సచ్చరిత్ర 27వ అధ్యాయంలో ఇవ్వబడింది. ఇంకా కొన్ని విషయాలు ఇవ్వబడ్డాయి. శ్యామా నిమోన్‌గావ్ నుంచి, రెండున్నర సంవత్సరాల వయస్సులో షిర్డికి వచ్చాడు. ఏడవ తరగతి దాకా మరాఠి మాధ్యమంలో చదివాడు. పల్లెటూరిలో వుండడం వలన సరియైన మరాఠి భాష మాట్లాడేవారు, ఇతనికి పరిచయము కాలేదు. అందువలన గ్రామ భాషలో మోటుగా మాట్లాడతాడు. మరాఠి బాగా వచ్చినను సంస్కృతము రాదు. అతని మీద దయతో బాబాగారు విష్ణు సహస్రనామము ఇచ్చి చదవమన్నారు. ఇది అసాధ్యమైనను బాబాగారి దయతో దానిని కంఠస్థము చేసాడు. దానిని చక్కగా చదివి అర్థము చెప్పేవాడు. ఒకదశలో గొప్ప పండితులైన దీక్షిత్ మరియు ప్రొఫెసర్ నార్కె ఇతని వద్దకు, కష్టమైన సంస్కృత పదాలకు అర్థాలు ఇతనిచేత చెప్పించుకొనేవారు.

(సూచిక: షిర్డిచెసాయిబాబా రాసినవారు డా॥ కేశవ్.బి.గవాంకర్)

* * *

# లీల - 67

## శ్యామా మరియు డబ్బులు

బాబాగారికి భక్తుడు అయ్యేముందు శ్యామా చాలా ఉద్యోగాలు చేసాడు. ద్వారకామాయి దగ్గర వున్న జూనియర్ స్కూలులో అసిస్టెంట్ మాస్టర్‌గా పనిచేసాడు. షిర్డీకి 20మైళ్ళ దూరంలో వున్న అస్తాగవ్‌లో పటేల్‌గా పనిచేసాడు.

ఆయుర్వేదము కూడా నేర్చుకొని జడిబూటి(మందు మొక్కలు)తో జబ్బుతోవున్న వాళ్ళకి ఇచ్చేవాడు. అప్పుడు బాబాగారికి దగ్గర అయ్యాడు. వారి ఋణానుబంధం బలపడింది. ఒతను ఆయుర్వేదంలో నిపుణుడు అవ్వడం వలన బొంబాయి నుండి చాలామంది వైద్యానికి వచ్చేవారు. ఇతను ఆయుర్వేదము నేర్చుకోవడానికి స్కూలుకి వెళ్ళలేదు. అతను పుస్తకాలు చదవలేదు. కాని సూక్ష్మగ్రాహి అవ్వడం వలన బాబాగారు, భక్తులకు ఇచ్చే మందులు, అవి వాడే విధానము చూసి తను అలాగే చేసేవాడు. తన జ్ఞానంతో ఇతర డాక్టర్లు వదిలించలేని జబ్బులను నయం చేసేవాడు. చాలా దూర ప్రదేశాల నుంచి రోగులు వచ్చేవారు. అలాగే ఇతను ఇచ్చే మందులలో ఊదీ కలిపేవాడు బాబాగారి పేరు తలచుకొని వైద్యము మొదలుపెట్టేవాడు. అందువలన అతను ఎలా విఫలం అవుతాడు?

బాబా మహాసమాధి చెందినంత వరకు షిర్డీలో శ్యామా తన సొంత ఇంట్లోనే వుండేవాడు నిమోన్‌గావ్‌లో దేశ్‌పాండె వారు టాక్స్‌వసూలు చేసేవారు. (వతందారులు) మరియు కొన్ని వేల ఎకరాల భూమి వుంది. దాని నుంచి ఆదాయము కూడా వచ్చేది. నాసిక్, సిన్నర్, కోపర్‌గాం వారు వసూలు చేసే టాక్స్ నుంచి కొంత డబ్బులు ఇచ్చేవారు. శ్యామ తన ఆదాయము అంతా కోల్పోయాడు. ఎందుకంటే ఎల్లప్పుడు బాబా ప్రక్కన వుండడం వలన ఆయుర్వేదము కూడా ప్రాక్టీస్ చెయ్యలేకపోయాడు.

రోజు బాబాగారు డబ్బులు పంచేవారు. (రోజు 400 నుంచి 500 వరకు రోజూ ఇచ్చేవారు). వారు తాత్యా, రామచంద్ర మరియు బయ్యాజీపాటిల్‌కి డబ్బులు ఇచ్చేవారు. కొంతమంది భక్తులు బాబా నుంచి డబ్బులు తీసుకునేవారు.

శ్యామాకి బాబా ఎప్పుడు డబ్బులు ఇవ్వలేదు. ఒకరోజు శ్యామా బాబా నువ్వు దయకలవాడివి అని అందరి రక్షణ చూసుకుంటావని ప్రతీతి. భక్తులు ఏది కోరితే అది ఇస్తావు. కొందరికి, భర్తని, భార్యని, ఆస్తులు, సంపదలు, పిల్లల్ను ఇస్తున్నావు అని శ్యామా అన్నాడు. నేను నీ ప్రక్కనవున్నా, పొగాకు కొనడానికి కూడా డబ్బులు ఇవ్వరు? ఇది ఎలా జరుగుతుంది? నీ అంత పిసినారి ఇంకొకరు ఈ ప్రపంచంలో లేరు దేవా అని అన్నారు. తలకి గుడ్డ చుట్టుకొని చిలుము పీల్చుకుంటూ భిక్షకి గ్రామంలోకి వెళ్ళి అది తింటారు. అది నాకు అంతా ఎందుకు ఇవ్వరు? నిన్ను అందరికీ దేవుడిని చేసింది నేను, లేకపోతే అందరూ నిన్ను పిచ్చి ఫకీరు అంటారు. బాబా ప్రశాంతంగా వుండి శ్యామా డబ్బు నీకు కుదరదు. నీ యొక్క జీవిత లక్ష్యము, అనూహ్యమైనది అని అన్నారు.

వేరొకసారి చాలామంది సనాతన సాంప్రదాయ బ్రాహ్మణులను బాబా శ్యామా ఇంటికి భోజనానికి పంపించేవారు. ప్రాపంచిక వాసనలు, శ్యామాలో తక్కువ కాని బాబాగారు వానికి ఆధ్యాత్మిక ప్రగతి, వెలకట్టలేనిది ఇచ్చారు. బాబాగారు శ్యామాకి అమూల్యమైన మతగ్రంథాల ఇచ్చేవారు. దానిని శ్యామా ఎంతో ఉత్సాహంతో చదివేవారు. ఆవిధంగా ఆధ్యాత్మిక సంపద పెరిగింది. బాబాగారి సమాధి చెందేముందు చాలా పుస్తకాలు వున్నాయి. అందులో వున్న విషయాలు చాలా విపులంగా అర్థము అయ్యేటట్టు చెప్పేవాడు.

ఇంకొక ఆధ్యాత్మిక బహుమతి ఏమిటంటే బాబా శ్యామాని తీర్థయాత్రలకు పంపించేవారు. శ్యామా ఇండియాలో వున్న పుణ్యక్షేత్రాలు అన్ని చూసాడు. కాశి, చార్‌ధామ్, జగన్నాథ్ పూరీ, వారు సందర్శించిన పుణ్యక్షేత్రాల్లో కొన్ని.

ప్రతిరోజు బాబాకి వచ్చే ఉత్తరాలన్నీ శ్యామా బిగ్గరగా చదివి వినిపించేవాడు. వారు చెప్పేవి ఉత్తరంలో రాసేవాడు. ఎవరైనా మనియార్డరు ద్వారా డబ్బులు పంపిస్తే శ్యామా పోస్ట్ ఆఫీస్‌కి వెళ్ళి డబ్బులు తీసుకొచ్చి, బాబాకి ఇచ్చేవాడు. డబ్బులు చక్కగా లెక్కపెట్టి బాబాకి ఇచ్చేవాడు. ఒకసారి

ఒక భక్తుడు రెండు రూపాయలు పంపిస్తే శ్యామా పోస్టాఫీస్‌కి వెళ్ళి ఆ డబ్బులు తెచ్చారు.

ఒకసారి తిరిగి వచ్చేటప్పుడు అతను మనస్సు మార్చుకొని ఆ డబ్బులు బాబాకి ఇవ్వకుండా, ద్వారకామాయిలో దాచాడు. రథము పెట్టే గదికి పెద్ద తలుపు వుంది. అక్కడ తలుపు మీద, గోడకు వున్న కన్నంలో పెట్టాడు. సర్వాంతర్యామి అయిన బాబా, ఏమి మాట్లాడలేదు. దేవాకి ఎట్లా తెలుస్తుందని శ్యామా అనుకున్నాడు.

అనుకోకుండా ఆపద జరిగింది. ఒకరోజు శ్యామా ఇంట్లో దొంగతనము జరిగి రూ 250/– దోచుకున్నారు. అన్నిచోట్ల వెదికాడు, పోలీసు రిపోర్టు ఇచ్చాడు కాని ఫలితం లేదు. తన డబ్బు కాని, దొంగజాడ కాని తెలియలేదు. నిరాశతో బాబా వద్దకు వెళ్ళి, బాబా, నా ఇంట్లో దొంగతనం జరిగి రూ. 250/ – పోయాయి. ఇది నీకు ఏమైనా బాగుందా బాబా? నాలాంటి బీదవాడికి అంత డబ్బు పోవడం చాలా కష్టం. నీకు తప్ప వేరెవరితో కష్టం చెప్పుకోను. బాబా అప్పుడు అరె శ్యామా. విషయము ఏమిటి? దొంగతనము జరిగింది. కాబట్టి డబ్బులు పోయాయి. అనే ఫిర్యాదుతో నా వద్దకు వచ్చావు. నా రెండు రూపాయిలు పోయినప్పుడు నేను ఎవరికి ఫిర్యాదు చెయ్యాలి అని అన్నారు. బాబా మాటలు శ్యామాకి అర్థము అయ్యింది. దేవా నువ్వే చేయించావా దొంగతనము అని అన్నాడు. నువ్వు చాలా గొప్పవాడివి. నీ రెండు రూపాయలుపోయాయి. కాబట్టి నా రూ. 250/– దొంగతనము చేయిస్తారా అని అన్నాడు. ఇది ఏమి రకము శిక్ష? నాకు రూ. 250/–. నీకు 2 రూపాయిలు పోయాయి. ఇది ఏమి న్యాయము అని అనగా. బాబా "నీలాంటి పేదవాడికి రూ. 250/–లు విలువ ఎంతో, నాలాంటి ఫకీరు 2/–లు కూడా అంతే అని బాబా అన్నారు.

(సూచిక : సాయిలీల అంకము 5 సంవత్సరము 17, 1940)

* * *

# లీల - 68

## శ్యామా నాగపూర్ ప్రయాణం

శ్యామా సాధుస్వభావంకల మనిషి మరియు ఏ విషయమైన పరిపక్వతతో సాధించేవాడు. బాబాగారితో మిత్రుడులాగ మాట్లాడినా వారంటే గౌరవము వుంది. ఒకరోజు నాగపూర్, అమరావతి వెళ్ళి మధ్యాహ్నం షిర్డి వచ్చాడు. రాగానే ద్వారకామాయికి నేరుగా వెళ్ళాడు. అరె, బాబా శ్యామా నువ్వు ఏఏ స్థలాలకు వెళ్ళావు అని అడిగాడు. నాగపూర్ వెళ్ళానని చెప్పాడు. శ్యామా దక్షిణ నాగపూర్ వెళ్ళావా, అక్కడ బంగారము చెట్టు వుంది చూసావా అని అడిగారు. బాబా, నేను దక్షిణ నాగపూర్‌లోని బోస్లే రావుజి రాజా తోటకి వెళ్ళి శ్రీతాజుద్దీన్ బాబా దర్శనము చేసుకున్నాను అని చెప్పాడు. బాబాగారు బంగారు చెట్టు అంటే తాజుద్దీన్ బాబా (ఫోటో 7) అని అనుకొన్నాడు. ఇంకా ఏమి చూసావు అని అడగగా అమరావతి వెళ్ళాను అని అన్నాడు. భీడ్‌గావ్‌లోని భేట్ గ్రామంలో నారాయణ మహరాజ్ దర్శనము చేసుకున్నానని చెప్పాడు. అక్కడ నారాయణ మహరాజ్ దర్బార్‌లో కొన్ని వేలమంది దర్శనానికి వున్నారని చెప్పాడు. ఇది చాలాసార్లు చెప్పాడు. అక్కడ వున్న గణేష్‌గోవింద్‌నార్కే ఇది ఆసక్తికరంగాను, సంకోచంతో వింటూ శ్యామా, బాబాగారు ఏమి చెబుతారని చూస్తున్నాడు. ఇది ఏమిటంటే, మీ నాన్నే నీకు నాన్న. అతను నిన్ను ఎంత కొట్టినా, అరిచినా నీకు ఇష్టం లేకపోయినా, నిన్ను దండించినా, నువ్వంటే సానుభూతి. ప్రేమ, జాలి, దయ అనురాగము ఉంటాయి. అది ఇతరులకు వుండదు. నేను నీ తండ్రిని, ఇతరులతో పని ఏమిటి?

ఈ విధంగా శ్యామాకు బాబా తన సహజ ధోరణిలో ఒక విలువైన పాఠం చెప్పారు. ఎవరిని నిందించకు, చిన్నచూపు చూడకు, ముఖ్యంగా ఒక సత్పురుషుడుని, ఎందుకంటే ఈయొక్క చెడు పరిణామాలు భవిష్యత్తు తరాలలో చూడవచ్చును. నీ గురువు, తండ్రిని పేరు మరియు గౌరవముతో చూడాలి. వారిమీద విశ్వాసము వుంచి, వారికి వీలైనంత సేవ చెయ్యి అని అన్నారు

బాబా. అప్పుడు నార్కే నన్ను నా కుటుంబాన్ని ఆధ్యాత్మికత నిండి వున్న పుణ్యక్షేత్రాలకు పంపించు. దీనివలన మాలో ఆధ్యాత్మికత ఎక్కువ అవుతుందని, అన్నాడు. బాబాగారు వారి ఇష్టదేవతలను, తను కోరికలను తీరడానికి ప్రార్థించమనేవారు.

(సూచిక : సాయిలీల అంకము 5, సంవత్సరము 17, 1940)

* * *

# లీల - 69

## శ్యామా మరియు ఏకాదశి ఉపవాసము

ఒకసారి ఒక భక్తుడు బాబా దగ్గరికి వచ్చి వేడి జొన్నరొట్టెలు ఇవ్వగా, ఇవి నీకు శ్యామా నీకు అని బాబా అనగా, శ్యామా కోపంతో, నేను సనాతన సాంప్రదాయము గల బ్రహ్మణుడిని. నీకు ఇది సిగ్గుగాలేదా. ఈ రోజు ఏకాదశి ఉపవాసము మరియు తింటే పాపము చుట్టుకోదా అని అన్నాడు. నేను తీసుకోను వెళ్ళు అని అన్నాడు. బాబా అతనిని శాంతపరుస్తూ అలాగే శ్యామా అని అన్నారు.

జ్ఞానేశ్వరిలో కూడా శ్రీకృష్ణుడు అర్జునితో ఇదే విషయం చెప్పారు. బాబాని ఏకాదశి రోజున వుల్లిపాయ తిన వచ్చునా అని ఒక భక్తుడు అడగగా తీసుకోకూడదని బాబా చెప్పారు. భక్తుడు మరి అవి దుంపజాతికి చెందినవి కాబట్టి ఉల్లిపాయ ఎందుకు తినకూడదని? అడిగాడు. అయితే తిను అని బాబా అన్నారు. శ్యామా వెంటనే, అరె దేవా, నువ్వు తినకూడదని అన్నావు మరల తినవచ్చని అంటున్నావు. మేము అజ్ఞానులము అందుకే అడుగుతున్నాను అని అన్నాడు. ద్వారకామాయిలో కూర్చుని అబద్ధము చెప్పను. నీ పాదాల మీద ఒట్టు శ్యామా. ఏకాదశినాడు ఉల్లిపాయ తినకూడదు. ఎవరైతే తిని జీర్ణించుకుంటారో వారే తినాలి అని బాబా అన్నారు.

(సూచిక: షిర్డిచేసాయిబాబా. రచయిత డా॥కేశవ్ గవాంకర్)

ఇతర భక్తుల వలె శ్యామా, బాబాకు వైదికమైన పూజలు చేసేవాడు కాదు. కాని బాబాగారంటే అమితమైన విశ్వాసము, అది వర్ణింపలేనిది.

మరాఠీలు “బాబాచె అలాత్ అన్యయ, ఏకనిష్ఠ, నిర్‌సిమ్ భక్తి ‘(ఏకాగ్రమైన, దృష్టి, అంకితభావము, గల స్వార్థరహిత భక్తి). తన శ్వాసలో శ్యామా జపము లేక నామస్మరణ చేసేవాడు. షిర్డి డైరీలో 1911 డిసెంబరున ఇలా వ్రాసి వుంది.” మాదవురావుదేశ్ పాండే ఇక్కడ నిద్రపోతున్నాడు. నా కంటితో చూసాను. చెవులతో విన్నాను. అది చూసి ఎప్పుడు నేను అనుభవం చెందలేదు. ప్రతి ఉఛ్వాస్య, నిఛ్వాశ్యల్లోను సాయినాథ్ మహరాజ్, సాయినాథ్ బాబా, నామస్మరణ వినబడుతుంది. ఇది చాలా స్పష్టంగా వుండి, అతడు గురక పెట్టినప్పుడు చాలా దూరం వినిపిస్తుంది. ఇది చాలా అద్భుతం. బాబా శ్యామా ద్వారకామాయికి వచ్చినప్పుడు, వెళ్ళేటప్పుడు ఊదీ ఇచ్చేవారు. అది ఇంటికి తీసుకు వెళ్ళేవాడు. అది పెద్ద కుప్ప అయ్యింది. అతని భార్యకు ఇది తెలియదు. బాబా సమాధి తరువాత అవసరము అయిన వారికి ఈ ఊదీ ఇచ్చేవాడు. దానితో వారు స్వస్థత పొందేవారు. అద్భుతమైన ఫలితాలు వచ్చేయి. ఒకసారి శ్యామా ముంబాయి వెళ్ళినప్పుడు, అతని భార్య ఇల్లు శుభ్రపరుస్తూ ఈ విభూదిని బయటపడ వేసింది. బొంబాయిలో వున్న శ్యామాకి బాబా కలలో కనపడి, నీకు నేను స్వయంగా నా చేతులతో ఇచ్చిన ఊదీ, నీవు భద్రంగా దాచుకొన్నది, బయటకు విసిరి వేయబడుతున్నది. వెంటనే వెళ్ళి దానిని భద్రపరుచు అని అన్నారు. శ్యామా తొందరగా షిర్డి వెళ్ళాడు. బాబా చెప్పింది నిజమని శ్యామా గమనించాడు. శ్యామా మీద ఒక పుస్తకం రాయవచ్చును.

<u>శ్యామా కుటుంబము:</u>

క్లుప్తంగా వారి కుటుంబము గురించి వ్రాస్తున్నాను. మార్గశిర శుద్ధ పంచమి 1782(1880సంవత్సరము)లో శ్యామా జన్మించాడు. ఈమె తల్లి అతని తండ్రికి 4వ భార్య. ముందు ముగ్గురుకి పిల్లలు లేకపోవడం వలన లక్ష్మణ్‌మామ కులకర్ణి చెల్లెల్ని పెళ్ళి చేసుకున్నాడు. శ్యామా పెద్దవాడు. అతనికి ఇద్దరు తమ్ముళ్ళు కాశీనాథ్ బల్వంత్ వీరిని దత్తత తీసుకొని వీరికి గణేష్ శ్రీధర్ అని పేరు పెట్టారు మరియు బప్పాజీ బల్వంత్ (సాయి సచ్చరిత్ర–అధ్యాయము 34) శ్యామాకి రెండుసార్లు పెళ్ళి అయ్యింది. మొదటి భార్య పేరు సావిత్రిబాయి,

వీరి తండ్రి నిమోన్ గ్రామానికి చెందిన గోపాల్ కచ్‌వార్ కులకర్ణి. ఏకనాథ్ అనే కొడుకు ఉన్నాడు. రెండవ భార్య ద్వారకాబాయికి ఇద్దరు కొడుకులు. ఉద్ధవరావ్ మరియు జగన్నాథ్‌పంత్ మరియు కూతురిపేరు బేబితాయి.

షిర్డి సాయి సంస్థాన్ స్థాపించినప్పుడు శ్యామా దీక్షిత్ వాడాలో ఉండేవాడు. ఇంక నాలుగు నెలల్లో సమాధి చెందుతారనగా, కొన్ని అవసరాల వల్ల అతన్ని రెండు నెలల్లో దీక్షిత్ వాడా ఖాళీ చెయ్యమన్నారు. అతను అలాగే ఖాళీ చేసి, ద్వారకామాయి దగ్గరలోని తన ఇంటికి వెళ్ళాడు. శ్యామా ఆరోగ్యవంతమైన గ్రామస్థుడు. ఎనభై ఏళ్ళ వయస్సు. బుధవారము మధ్యాహ్నం స్పృహ కోల్పోయాడు. అపస్మారక పరిస్థితిలోకి వెళ్ళి మరుచటి రోజు గురువారము అనగా 1914 ఏప్రిల్ 16న రాత్రి సమయంలో తన చివరి శ్వాస పీల్చి తన సద్గురువు బాబాలో ఐక్యమయ్యారు.

(సూచిక: సాయిలీల: అంకము 1 సంవత్సరము 33, 1956)

* * *

## లీల - 70
## రామచంద్ర యమ్ అడ్కర్

ఏప్రిల్ 14, 1915లో రామచంద్ర, మాధవరావు వామన్ మరియు గంగాబాయి అడ్కర్ దంపతులకు జన్మించాడు. మాధవరావు ఒక తపస్వి మరియు ఇతను పండరీపురము యాత్రకి వెళ్ళేవాడు. ఒకసారి మాధవరావు షిర్డి వెళ్ళి బాబా గారికి సేవ చేయ్యసాగాడు. ఒకసారి ద్వారకామాయిలో బాబా, మాధవరావుతో నీ గురించి ఇద్దరు వ్యక్తులు వస్తారు. వారితో వెళ్ళు అని అన్నారు. నీకు ఒక కొడుకు పుడతాడు. వాడికి రామ అని పేరు పెట్టు. కాసేపైన తరువాత ఇతని తండ్రి, మామగారు ద్వారకామాయికి వచ్చారు. వారిద్దరూ బాబాకి మాధవరావుని ఇంటికి పంపించమని, ఆయన పెళ్ళి అయినా ఇంటి బాధ్యతలు అన్ని వదిలివేసాడు అని ప్రార్థించారు. మీతో వస్తాడని బాబా అన్నారు. మాధవరావు ఇంటికి వెళ్ళిపోయిన ఒక సంవత్సరం తరువాత ఒక మగపిల్లవాడు

పుట్టాడు. వానికి రామచంద్ర అని పేరు పెట్టారు. గంగాబాయి ఆ పిల్లవాడిని బాబాగారి దర్శనం మరియు ఆశీర్వాదం గురించి తీసుకువచ్చింది. ఈ పిల్లవాడికి రెండు సంవత్సరాలు అప్పుడు తల్లి చనిపోతే, తన అమ్మమ్మ, తాతల వద్ద పెరిగాడు.

రామచంద్ర (ఫోటో 53) 5వ తరగతి వరకు మరాఠి మాధ్యమములో చదివాడు. వారి నాన్నగారు భాష ప్రవీణుడు ఇతనికి ఉర్దూ చదువడం, మాట్లాడం నేర్పించారు. అతను ఎదిగిన తరువాత స్కూలు మాష్టారు ఉద్యోగం కొరకు వెళ్ళగా ప్రధానోపాధ్యాయుడుగా నియమింపబడ్డాడు. ఆవిధంగా 4 స్కూళ్ళకి అదనపు బాధ్యతలు స్వికరించారు. 3 నెలలు తరువాత మధురాబాయి కులకర్ణిని పెళ్ళి చేసుకున్నాడు. బర్సీలో ఉన్నవారి తండ్రిగారి యింట్లో నివాసం ఉండి ప్రాధానోపాధ్యాయుడుగా ఉద్యోగం చేసాడు. వీరికి ఇద్దరు కొడుకులు, ముగ్గురు ఆడపిల్లలు. 1972లో పదవి విరమణ పొందిన తరువాత 1980లో పూణె వెళ్ళి స్థిరపడి జీవించిఉన్నారు.

బాబాగారి ఆశీర్వదంతో వీరి పిల్లలు ఆనందంగా జీవిస్తున్నారు.

* * *

## లీల - 71

## గోపాలరావు సోమనాథ్ నిమోన్‌కర్

ఇతడు సంగంనేర్ జిల్లాలోని నిమోన్‌లో మకర సంక్రాంతినాడు సోమనాథ్, దేశ్‌పాండే దంపతులకు జన్మించాడు. వీరు బాగా చదువుకున్నవారు. ఎన్.పి కళాశాల పూణెలో చదువుకొని, బి.ఏ.ఎల్.ఎల్.బి చేసారు. సంస్కృతం, ఇంగ్లీష్ మరియు ఖగోళ శాస్త్రంలో మంచి ప్రావిణ్యం సంపాదించాడు. వీరి నాన్నగారికి ఖగోళ శాస్త్రంలో మంచి పేరు ఉంది. అందువలన వారి ప్రభావం కొడుకు మీద పడింది. అంతే కాకుండా యోగాలో మంచి ప్రావీణ్యం సంపాదించారు మరియు ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితిలో వున్నారు.

చిన్న పిల్లవాడిగా ఉన్న తనను వారి తల్లితండ్రులు బాబాగారి వద్దకు

తీసుకొచ్చినప్పుడు బాబాగారు తనని ఒడిలోకి తీసుకున్నారు. ఒక శాలువా కప్పి ఏకనాథ్ అని పిలవండి అన్నారు. సోమనాథ్ (ఫోటో 51)కి చాలా ఆశ్చర్యంగా వుంది. ఎందుకంటే అతనిని గోపాలరావు అని పిలవసాగారు. (నామకరణం చేసారు) బాబా మరల ఇతడు నా ఏకనాథుడు అని అన్నారు. ఇతడు లెండిబాగ్‌కి వెళ్ళే ఊరేగింపులో తీసిన ఫోటోలో చిన్న బాలుడు ఆ ఫోటోగ్రాఫ్ 1916లోనిది. (ఇతని కూతురు చెప్పింది.)

అహ్మద్‌నగర్‌లో తన లాయర్ వృత్తిలో బాగా రాణించి పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఇతను బాగా వాదించేవారు. చాలామంది విద్యార్థులు ఇతని వద్ద కేసులు ఎలా వాదించాలో నేర్చుకునేవారు. అతనికి ఆంగ్ల భాష అంటే అమితమైన ఉత్సాహం. అలాగే సంస్కృతము అన్నా చాలా ఇష్టం. విష్ణు సహస్రనామము, రుద్రాభిషేకము, ఇతర సూక్తులు, శ్లోకాలు చాలా గంభీరమైన, శ్రావ్యమైన కంఠంతో ఉచ్ఛరించేవాడు. దీనితో ఆ ఇంట్లో ఒక విధమైన పవిత్రమైన కంపనం/తరంగాలతో నిండి వుండేది. సుమారు 22 సంవత్సరాలు, ఇతను, వీరి సహ లాయర్లు, పాదయాత్ర, ఏకనాథ్ పైఠాన్ నుంచి మాథర్‌దేవ్ (పర్ది జిల్లా వరకు) శివరాత్రి పూట నడిచి వెళ్ళేవారు. అక్కడ రుద్రాభిషేకము చేసాడు. ఇందులో ఆశ్చర్యం ఏముంది? అందువల్లే బాబాగారు ఇతన్ని ఏకనాథ్ అని పిలిచేవారు.

మొదటిసారి గుండెపోటు 73ఏళ్ళ వయస్సులోన వచ్చింది. 1997 డిసెంబర్ 19న, తన 84వ ఏట నిర్యాణం చెందారు. సాయిబాబా భక్తులు అందరూ, మనము కూడా గుర్తుంచుకుంటాము. ఎందుకంటే పూణె నుంచి షిర్డి వరకు శ్రీరామనవమి రోజున (సాయి సచ్చరిత్ర అధ్యాయంలో శ్రీరామనవమి ఉత్సవాల గురించి వివరించబడినది.) జెండా తీసుకువచ్చి, ఒక సత్సంప్రదాయాన్ని కొనసాగించాడు. ద్వారకామాయి శిఖరంపై ప్రతి సంవత్సరము రెండు జెండాలు ప్రతిష్టించబడేవి. ఒక జెండా నిమోన్‌కర్ ఇంటి నుంచి మరొకటి దామోదర్ అన్నా ఇంటి నుంచి వచ్చేది. గోపాలరావు ద్వారా ఇప్పటికీ అందరూ ఈ సాంప్రదాయాన్ని పాటిస్తూ సజీవంగా దానిని నిలబెడుతున్నారు.

* * *

# లీల - 72

## సరోజినిములె

### (కాకాసాహెబ్ మహజని కూతురు)

సరోజిని 1910 మే 2న బాంద్రాలో పుట్టింది. తల్లిదండ్రులు బాబాగారి భక్తులు. అందువలన ఈమె చిన్నప్పటి నుంచి భక్తి మార్గంలోకి వెళ్ళింది/అది ధృడపడింది. ఈమె లక్ష్మణ్ గణేశ్ మహాజని కూతురు. బాబా వీరిని కాకా అని పిలిచేవారు. వీరి గురించి సాయిసచ్చరిత్ర అధ్యాయము 12, 35లో ఇవ్వబడింది.

1918లో సరోజిని వాళ్ళ నాన్నగారితో షిర్డి వెళ్ళింది. బాబాగారు ఆమెను చూచిన వెంటనే సైగచేసి దగ్గరికి రమ్మనమని పిలిచి ఈమె నామైనా అన్నారు (పిచ్చుక). తరువాత ఆమె బాబా గారి ఒడిలో కూర్చుంది. షిర్డి తరచూ తన తండ్రితో వెళ్ళేది. శ్యామా ఇంట్లో వుండమని బాబా చెప్పేవారు. బాబాగారి అనుమతి ఇచ్చేవరకు  వారు 5 నుంచి 7 రోజులు, లేక ఇంకా ఎక్కువ కాలము ఉండేవారు.

సరోజిని (ఫోటో 66) హుజూర్‌సాగా హైస్కూల్ పూణేలో ఆమె ప్రాథమిక విద్యాభ్యాసము జరిగింది. ఆమె సాంప్రదాయ సంగీతము నేర్చుకుంది. ఆమె హార్మోనియము మరియు దిల్‌రుబ రెండింటిని చాలా చక్కగా నైపుణ్యంతో వాయించేది. చాలా పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి చాలా సర్టిఫికెట్లు పొందింది. 1928లో భాస్కర్ వినాయకీములెని పెళ్ళి చేసుకుని ఇండోర్ వెళ్ళిపోయింది. వారి భర్త మొదటిసారి హాల్కర్ స్టేట్ ఆఫీస్‌లో పనిచేసేవాడు. తరువాత మధ్యప్రదేశ్ గవర్నమెంట్‌లో ఉన్నత ఉద్యోగం చేసేవాడు. సరోజిని పదవీవిరమణ తర్వాత తన భార్యతో కలిసి చాలా సామాజిక సేవ చేసాడు. సరోజిని టుకోగాంగ్ భగాని మండల్‌లో ఒక ఉద్యోగి. దాని ద్వారా చాలా ధార్మిక/ పథకాలలో పనిచేసింది.

ఒకసారి కాకా, షిర్డి వెళ్ళగా, బాబా పూణేలోని వారి ఇంటికి ఆనంద ఆశ్రమానికి వెళ్ళాను గాని తలుపు వేసి వుంది అని అన్నారు. ఇంటికి రాగానే

భార్యని అడగగా, తాను ఆ సమయంలో రామమందిరానికి వెళ్ళనని చెప్పింది. సరోజిని షిర్డి సంస్థానానికి అలుపెరగని పనిచేసింది. 1981లో జరిగిన సాయిలీల పత్రిక సమావేశానికి అధ్యక్షురాలు. 1998 నవంబరు 16న సమాధి చెందారు. ఈమె కూతురు తన కుటుంబంతో ఇండోర్‌లో నివసిస్తున్నారు.

* * *

## లీల - 73
## బాబాగారి జేబు

బాబాగారి జేబులు చాలా చిన్నవి. 200 లేక 300 నాణేలు అందులో పడతాయి. కాని బాబాగారు తన జేబులోంచి 500 నుంచి 1000 రూపాయలు తీసేవారు. అది కుబేరుని ఖజానా. బాబాగారు ఆ డబ్బును తన వద్ద వుంచుకునేవారు కారు. వారు రూపాయి బిళ్ళలు తీసుకొనేవారు, నోట్లు వద్దనేవారు. ఎవరైనా నోట్లు ఇస్తే దానిని నాణేలుగామార్చి తీసుకురమ్మనేవారు. తనకు వచ్చిన దక్షిణను, జేబులో పెట్టుకొని, కావలసిన డబ్బును, సరిగ్గా లెక్కపెట్టి జేబులోంచి తీసేవారు. రోజు 200 నుంచి 300 రూపాయులు పంచేవారు. ఇది తను మహాసమాధి అయ్యేవరకు కొనసాగింది.

బడేబాబాకి 55 రూపాయలు ఇచ్చేవారు. అసూయతో గ్రామస్థులు, ఆ డబ్బుతో గేటు పెట్టమని, బడే బాబాతో అనేవారు. అతను నిరాకరించడం వలన అతనిని నీవ్‌గామ్‌కి తరిమివేసారు. బాబాగారు లెండీబాగ్ వెళ్ళి అతనికి డబ్బులు ఇచ్చేవారు. బాబాగారు లెండీతోటకు వెళ్ళి, బడేబాబా గురించి నిరీక్షించడము వారికి నచ్చలేదు.

అందువలన బడేబాబాని వెనక్కి పిలిచారు. కాని అతను డబ్బు విచక్షణ లేకుండా ఖర్చు పెట్టేవాడు. వారికి వచ్చే ఆదాయంకి కూడా టాక్స్ కట్టాలి. బాబాగారు మహాసమాధి చెందిన తరువాత ఇతను బిక్ష మెత్తుకుంటూ కనిపించాడు. బాబా తరుచుగా “హ సైచా పైసహే, తాయాచా సద్ ఉపమోగ్ కర. నాహితార్, తుమ్‌చ సన్‌సార్ రభ్ రంగోలి హోయోల్. (ఇది సాయిబాబా

డబ్బులు, విచక్షణగా ఉపయోగించు లేకపోతే నీ జీవితము మట్టిలోను, బూడిదలోను కలిసిపోతుంది) బాబా డబ్బుని, ఆస్తిని, ఐశ్వర్యాన్ని, ఒక అద్దంకిగా చూసేవారు. అది అవసరమైన, దానిని తెలివి తేటలుగా ఉపయోగించాలని అనేవారు.

అప్పట్లో నాణేలు వెండితో చేసేవారు. ఏ విధమైన లోహము కలిపేవారు కాదు. వెండి మూలానా, వేడిని, నిల్వ ఉంచుతుంది. ఎవరైనా భక్తుడు, బాబాగారికి దక్షిణ ఇస్తే. ఆవేడిని బాబాగారి చేతుల్లోకి బదిలీ అవుతుంది. ఆ విధంగా ఆ భక్తుల యొక్క ప్రారబ్ధకర్మలు తీసుకునేవారు. బాబాగారు నోట్ల రూపంలో తీసుకునేవారు కాదు. ఎందుకంటే అది వేడితో కాలిపోతుంది కాని వెండి అలాకాదు.

వారి వద్ద చిన్న గుడ్డ సంచి వుండేది. అందులో ఈ నాణేలు వుంచేవారు. దానిని గట్టిగా తాడుతో కట్టేవారు. అందువలన నాణేలు జారకుండా వుండేవి. తరువాత దానిని జేబులో పెట్టుకోనేవారు. మధ్యాహ్న భోజనం తరువాత, బాబాగారు సంచి తీసి, నాణేలు లెక్క పెట్టేవారు. ఒక నాణేన్ని రుద్దుతూ ఇది, కాకాది, ఇది నానాది అనేవారు. ఆ సమయంలో ఎవరైనా గర్భగుడిలోకి వస్తే ఆ సంచిని దాచి వేసేవారు. నాణేలను బాబా ఎంత గట్టిగా రుద్దారంటే దాని మీద గుర్తులు పోయేవి. ఆ విధంగా వారి చెడు కర్మలను నిర్మూలించేవారు.

బాబాగారు నుంచి దక్షిణ జేబును పొందిన భక్తులుదాని పర్యావసానము చూసి ఆశ్చర్యపడేవారు. తాత్యాకోతేకి ఇద్దరు భార్యలు వున్నా పిల్లలు లేరు. (ఫోటో 58,59) బాబా దగ్గర నుంచి జేబును తీసుకున్న తరువాత, ముగ్గురు కొడుకులు పుట్టారు. మధ్యాహ్నం భక్తులు అందరూ వెళ్ళిపోయిన తరువాత బాబా జేబుని కుట్టుకునేవారు. జ్యోతీంద్ర బాబాగారు ఇచ్చిన జేబులోని డబ్బులతో (ఫోటో 56) టాటా బిల్డింగ్‌లో ఒక ఇంటిని కొనుక్కున్నాడు. (ఫోటో 73)

బొంబాయిలోని బాంద్రాలోని తర్కడ్ నివసించిన టాటా భవనము

కాయ్‌కర్వే ఆయి ఆజ్, గెలోమి వంద్రాసి జైసా రోజ్ నాహి కవయా పియా వయా, పాజె ఉపాసి, మజ్‌యవ లగెలె (సాయి సచ్చరిత్ర) అధ్యాయము9, ఓ.వి.107, 109)

తల్లి, నేను ఏమి చెయ్యను? ప్రతిరోజులాగే బాంద్రాలోని మీ ఇంటికి వెళ్ళాను. కాని ప్రసాదము (అన్నము గాని, గంజిగాని) తినడానికి గాని త్రాగడానికి ఏమి లేవు. అందువల్ల వెనక్కి వచ్చేసాను అని బాబా అన్నారు. కైసాపహరుణాని బంధి కవడ్ హోతి జరిబంద్. తరిమె ప్రవేశ్‌లో స్వచ్ఛంద కౌన్ ప్రతిబంద్ మజ్‌కరి (ఈ ఋణాను బంధము చూడండి. తలుపులు మూసి వున్నను, నేను ఆ ఇంట్లోకి నా అంతట నేను వెళ్ళాను నన్ను ఎవరు ఆపగలరు.) ఆ యజమాని ఇంట్లో లేరు. ఆ మధ్యాహ్నం నేను ఆకలితో, ప్రేగులు, నకనక లాడాయి. నేను వెనక్కి మరలాను అని శ్రీమతి తర్కడ్ బాబా అన్నారు. అప్పుడు జ్యోతింద్ర తర్కడ్ అక్కడ వున్నారు. జ్యోతీంద్ర తన తల్లితో షిర్డి వెళ్ళడానికి విముఖత చూపించాడు. తన తండ్రి రోజూ బాబాగారి ఫోటోకు నైవేద్యము సమర్పించి తరువాత భోజనం చేస్తారనే విషయంలో నమ్మకం లేదు. వారి తండ్రి అతనితో ప్రసాదం సమర్పిస్తానని చెప్పారు. ఒకరోజు పని తొందరలో నైవేద్యము పెట్టకుండా వెళ్ళిపోయాడు. ఈ విషయాన్ని బాబా ద్వారకామాయిలో కూర్చుని చెప్పారు. ఇదే ఇంట్లో బాబాగారు ప్రసాదము గురించి వెళ్ళారు.

బాబాగారికి, జ్యోతింద్రకి ఋణానుబంధము వుంది. ఇది చెప్పలేనిది. జ్యోతీంద్ర సెయింట్ గ్జేవియర్ స్కూలులో చదువుతున్నాడు. అతనికి స్కూలు ఎదురుగా ఉన్న ఇరాని హెూటల్‌లో భోజనం చెయ్యడం అలవాటు. అతను భోజనం చేసి రోడ్డు దాటుతుండగా ఒక ఫకీరు అడ్డుగా వచ్చి భిక్ష అడిగాడు. ఆ దయ గల అబ్బాయి, ఒక పైసా నాణేము ఇచ్చి స్కూల్‌కి (ఇది రాగితో చేసిన నాణేము. మధ్యలో రంధ్రము ఉంటుంది). వెళ్ళాడు. ఆ ఫకీరు అబ్బాయిని ఆపి ఇది 1894సంవత్సరానికి చెందిన నాణేము అని చెప్పాడు. ఆశ్చర్యపోయిన జ్యోతింద్ర అలాగా అని తనకి రోజూ భోజనానికి నాలుగు అణాలు ఇస్తారని

చెప్పాడు. ఈ సంవత్సరానికి చెందిన నాణం కాబట్టి ఈ విషయంలో ఫకీరు ఆందోళన చెందవలసిన అవసరము లేదని చెప్పాడు.

అల్లా మంచి చేస్తాడు అని ఫకీరు చెప్పాడు.

ఈ విషయం రోజులు గడుస్తున్నకొద్దీ అతను మరిచిపోయాడు. శ్రీమతి తర్కడ్, తలనొప్పితో బాధపడసాగాడు. రోజురోజుకి తీవ్రము అయ్యింది. పీర్ మౌలానా సాహెబ్ సలహా ప్రకారము షిర్డి వెళ్ళింది. జ్యోతీంద్రను తనతో షిర్డీ తీసుకువెళ్ళింది. ద్వారకామాయికి బాబాను చూడడానికి వెళ్ళగా, మీ గురించే చూస్తున్నానని చెప్పారు. బాబాగారు శ్రీమతి తర్కడ్ తలనొప్పి నయం చేసారు. (ఈ యొక్క లీల గురించి ఇంకొక చోట ఇవ్వబడింది). జ్యోతీంద్ర వైపు తిరిగి బాబాగారు బాహు నన్ను గుర్తు పట్టావా అని అడిగారు. జ్యోతీంద్ర లేదనగా బాబా గుర్తుకు తెచ్చుకో అని అన్నారు. బాబాగారు జేబులో చెయ్యిపెట్టి రాగి నాణేము తీసారు. ఇది 1894 సంవత్సరానికి చెందిన రాగి నాణము అని గుర్తుందా అని అడిగారు. నీవు దక్షిణ ఇచ్చిన, ఫకీరుని నేనే అని అన్నారు.

బాబాగారు ఆ నాణాన్ని జ్యోతీంద్రకి ఇస్తూ దీనిని జాగ్రత్తగా దాచుకో అని అన్నారు. దీని నుంచి చాలా నాణాలు పుడతాయి అని అన్నారు. జ్యోతీంద్ర దానిని తీసుకుని మంచి పనికి ఉపయోగించాడు. అతను రోజు నెయ్యి దీపము వెలిగించి, దీపపు కుందె/ మధ్యలో ఈ నాణెము పెట్టి అందులో ఒత్తి పెట్టి నిలబెట్టేవారు. ఈ యొక్క నాణాన్ని ఎంతో అద్భుతంగా వాడాడు.

* * *

## లీల - 74

## సావిత్రి బాయి రఘునాథ్ టెండుల్కర్

సావిత్రిబాయి (ఫోటో 34) ముంబాయిలోని బాంద్రాలో నివసించేది. ఆమె కుటుంబము అంతా బాబాగారి భక్తులు. ప్రతి గురువారము ప్రసాదముతో పారిజాత పూలదండ తీసుకుని షిర్డి వెళ్ళేది. వీరి ఇంట్లో పారిజాతము చెట్టు వుండేది. ఈ చెట్టు మూడు నెలలు పువ్వులు పూస్తుంది. తరువాత మోడుబారి

పువ్వులు పుయ్యవు. క్షీణిస్తాయి. ఉదయాన్నే చాలా గంపలకొద్దీ పువ్వులు పూస్తాయి. ఇవన్నీ సేకరించి బాబాకి ఈమె సమర్పించేది. ఇది ఆమె రోజూ చేసే పూజా విధానం. తన ఇంట్లో వున్న బాబా చిన్న ఫోటోకి పూజ చేసేది. పువ్వులతో ఒక కుప్పలాగ తయారు చేసి అందులో బాబా ఫోటో పెట్టేది. నామజపము చేస్తూ మిగతా పువ్వులు వాడేది. పెద్ద పూలకుప్ప ఫోటో ముందు వుండేది.

ఒకసారి ఆమె షిర్డి వెళ్ళగా బాబాగారి ముందు చాలామంది భక్తులు వున్నారు. అప్పుడు ఆమె వైపు చూసి, సాయి మూడు నెలలుగా షిర్డిలో లేను. మాయి ఇంట్లో వుంటున్నాను. నన్ను పారిజాతము పూలతో ఊపిరాడకుండా చేసింది. ఆ వాసనతో నాకు మత్తు వచ్చింది. (సాయి సచ్చరిత్ర) అధ్యాయము 2 మరియు 29)

వీరి అబ్బాయి బాపు చిన్న కుర్రవాడిగా వున్నప్పుడు చాలా చురుకుగా వుండేవాడు. అందువలన ఈ అబ్బాయిని షిర్డి తీసుకువచ్చి బాబా దగ్గర వదిలి పెట్టింది. ఆమె ఒకసారి షిర్డి వచ్చినప్పుడు ఆ అబ్బాయి తీవ్రమైన జ్వరంతో వున్నాడు. ధుని మూలన కూర్చొని బాధతో మూలుగుతున్నాడు. బాబాని ఇదంతా ఏమిటి అని అడిగింది. ఆయి కంగారు పడకు, త్వరలోనే కోలుకుంటాడు అని అన్నారు. నీళ్ళలో కలిపి ఊదీని ఇవ్వు అని అన్నారు. ఆమె అలాగే చెయ్యగా ఆ అబ్బాయి కోలుకున్నాడు. ఆమె ఆశ్చర్యానికి అంతులేదు.

సావిత్రిబాయి మరియు ఆమె కుటుంబము వాకారి సాంప్రదాయానికి చెందినవారు. వారి కుటుంబము వారికి సనాతన సాంప్రదాయము పాటిస్తున్నను, సావిత్రిబాయి కాలంతోబాటు పురోగమించింది. ఆమె భజనమాల, పదాలు మరియు అభంగాలు రాసింది. ఇవి బాబాగారి లీలలు మరియు దివ్యత్వానికి సంబంధించినవి. ఈమె నైపుణ్యం గల రచయిత మరియు సాయిలీల పత్రికకు వ్యాసాలు రాసి పంపేది.

బాబాగారు ఆమెకు ఇచ్చిన చిన్న ఫోటో వారి వారసుల వద్ద వుంది. దానికి ఈ కుటుంబము వారు ఎంతో విలువ ఇస్తారు. ఎందుకంటే దానిని

వారు చెరపలేదు. ఎందుకంటే బాబాగారి స్పర్శను వారు చెరపదలుచుకోలేదు.

**<u>మాధవరావు టెండుల్కర్</u>**

సావిత్రిబాయి మరియు రఘునాథ్ (ఫోటో 35)కి నలుగురు పిల్లలు, అందులో బాపు చిన్నవాడు. సాయి సచ్చరిత్ర అధ్యాయం 29లో, దీని గురించి వివరింపబడినది. అందులో ఇతని డాక్టరు పరీక్ష ఉత్తీర్ణత గురించి, తల్లికి బాబాగారు హామీ ఇచ్చారు. అతని పేరు మాధవరావు (ఫోటో 36) అతను 1898లో జన్మించాడు. అందువల్ల అతని తల్లి షిర్డీలో బాబా వద్ద వదిలివేసింది.

అప్పుడు అతని వయస్సు 8 సంవత్సరాలు. బాబాగారితో పాటు బిక్షకు వెళ్ళేవారు. బాపు ముందు పరుగెత్తి భిక్ష తీసుకునేవాడు. బాబాగారు బిక్ష తీసుకుని వెనక్కి వచ్చేటప్పుడు, బాబాగారి వద్ద మొదటి భిక్ష ప్రసాదాన్ని బాపు సేకరించేవాడు. ఇతను అదృష్టవంతుడు. ఎందుకంటే బాబాగారు ఇతనిని రోజూ చూసుకునేవారు. మాధవరావ్, ఒక గొప్ప డాక్టరుగా తయారు అయ్యాడు. వారి క్లినిక్ పేరు సాయినాథ్ క్లినిక్, ఇది బొంబాయిలోని వర్లిలో వుంది.

* * *

# లీల - 75
# మహదేవ్ యన్ చందోర్కర్
# అలియాస్ బాపు

బాపు 1896లో బాబాగారి అంకితభక్తులైన నానా మరియు రాధాబాయి చందోర్కర్‌కి కళ్యాణ్‌లో జన్మించాడు. ఇద్దరు కొడుకులుకంటే చిన్నవాడు. చిన్నప్పటి నుంచి బాబాగారితో సన్నిహితంగా వుండేవాడు. 1900 సంవత్సరంలో 4 సంవత్సరాల బాలుడిగా ఇంట్లో దేవుళ్ళకి దిద్దినట్లు బాబాకి నుదుటి మీద చందనం రాసాడు.

అప్పట్లో మహల్సాపతి, బాబాగారి కంఠానికి చందనము రాసేవాడు. ఆ విధంగా అమాయకంగా ఆ బాలుడు నానాతో, బాబాగారి పూజకి ఒక సాంప్రదాయము నెలకొల్పాడు.

1908లో తండ్రితో షిర్డి వెళ్ళినప్పుడు, బాబా, నానా అతనితో చెప్పు, అతను నాతో చాలా సంవత్సరాలుగా ఉన్నాడు. కాని నేను చీమలు, ఎగిరే పశుపక్ష్యాదులలో కూడా ఉంటానని తెలియదు అని చెప్పడం విన్నాడు.

ఈనాడు బాబా, నానాతో, తాను ఒక ఈగ రూపంలోను, చీమ రూపంలోను వచ్చి ప్రసాదం స్వీకరించానని అన్న మాటలు బాపు హృదయంలో నాటుకొన్నాయి. బాబాగారు పరబ్రహ్మ స్వరూపమని, ప్రతీ జీవిలోను ఉన్నారని తెలుసుకున్నాడు. శాస్త్రాలు చెప్పే అత్యున్నతమైన నీతిని బాబాగారు మాట్లాడతారని అనుకున్నాడు. ఈ నీతిని జీవితాంతము పాటించాడు.

బాపు (ఫోటో 38) పూణేలో ప్రాథమిక విద్య పూర్తి చేసాడు. డిగ్రీని క్రిష్ణ కర్మ అంగలె విద్యాలయములో హానర్సుతో పూర్తి చేసాడు. (వ్యవసాయము మరియు ఉద్యానవనమునకు చెందిన కళాశాల) కళ్యాణ్‌కి 6 నుండి 8 కి.మీ దూరములో ఉన్న సోనార్ పడాగావ్‌లో 300 ఎకరాల భూమి వుంది. బాపు శ్రద్ధతో ఇందులో ద్రాక్ష మరియు ధాన్యము పండించేవాడు. వీరికి డైరీఫాం కూడా వుంది. ఇక్కడ నుంచి పాల ఉత్పత్తులు ప్రక్క పట్టణాలలో అమ్మేవాడు.

త్రివిక్రమ కాశీనాధ్ ఎలియాస్ తాత్యాసాహెబ్ పితారే కూతురు గిరిజాబాయిని పెళ్ళి చేసుకున్నాడు. వీరు ధరార్‌కి చెందిన న్యాయవాది. ప్రతిసారి బాబాగారి చెప్పే మాటలు దానధర్మాలు చెయ్యి. మంచి చెయ్యి, మీ తల్లిదండ్రుల మాట విను, తల్లికి ఆమె పనులలో సాయం చెయ్యి అని ప్రతిసారి చెప్పేవారని బాపు అన్నాడు. బాబాగారు ధృడంగా నీవు నిజము మాట్లాడు, నిజమే చెప్పు. అని అన్నారు. ఈ మాటలు జీవితాంతము అనుసరించాడు. సత్యము అంటే అసత్యానికి ఎదురు కాదు. కాని నిజాయితీ అయిన భావము. అంటే బాబాగారికి శరణాగతుడు అవ్వడమూ నిజాయితీ. పశ్చాత్తాపము, వినయము, ధర్మం జాలి అని, కలిసినవే ఈ భావనకు ఉద్దేశ్యము. తన తండ్రి వలె అందరికి సహాయపడ్డాడు. పశువులను, గోవులకు, రక్షణ ఆశ్రయము గురించి 300 ఎకరాలు దానము చేసాడు.

1942లో జరిగిన బందిపోట్లు దాడి వలన మొత్తము సంపద అంతా

కోల్పోయాడు. దీనితో ఆయన నిరాశ, దిగులుతో జబ్బు/ అస్వస్థతకి గురయ్యాడు. వీరి మిత్రుడు డా॥సర్దేసాయి వీరికి చికిత్స చేసాడు. డా॥సర్దేసాయికి తేల్‌గావ్‌లో ఆఫీసు కామ్‌సెట్‌లో పొలాలు ఉన్నాయి. బాపుని కామ్‌సెట్ వెళ్ళి స్వస్థత పొందమని చెప్పాడు. ఇది లోనావాల దగ్గర ఉన్న మంచి అందమైన ప్రకృతి రమణీయమైన కొండ ప్రాంతము మరియు హిల్‌స్టేషన్ బాపు అక్కడకి వెళ్ళాడు. స్వస్థత చేకూరాక పొలాల పని చూసుకోసాగాడు.

మైనాతాయి జీవితంలో జరిగిన దుస్సంఘటనల తరువాత నానా అతని కుటుంబము షిర్డి వెళ్ళారు. నానా దిగులుతో కలతతో బాబా ఎదురుగా ఒక మూల మౌనంగా కూర్చున్నాడు. నువ్వు ఎందుకు నిశ్శబ్ధంగా వున్నావని బాబా అడగగా, తన కుటుంబంలో జరిగిన దుర్ఘటన సంఘటనలు గురించి చెప్పాడు.

బిడ్డ పుట్టడం, బంధువులు చనిపోవడం పూర్వజన్మ కర్మలు బట్టి వుంటుంది అని బాబా అన్నారు. ఈ జగత్తుని సృష్టించిన దేవుడు కూడా ఈ కర్మని తప్పించలేడు. సూర్యుడిని, చంద్రుడిని రెండు అడుగులు ముందుగా నిర్దిష్ఠ సమయానికి ముందుగా ఉదయించమని చెప్పగలరా?

తాము ఉదయించే స్థానం నుంచి రెండు గజాలుపైకి వారు చెప్పలేరు. ఎందుకంటే దీనివలన విపత్తులు వస్తాయి. అస్థవ్యస్తము అవుతుంది ఈ సృష్టి.

బాపు ఇది విని, బాబాగారి మాటల్లోని విజ్ఞానాన్ని, వేదాంతాన్ని గ్రహించాడు. వీరికి ఆరుగురు సంతానము వత్సల అనే కూతురు తప్ప అందరూ చనిపోయారు. ఒక జ్ఞానిలాగ, పరిణితి చెందినవాడిలా ఈ బాధను భరించాడు. వత్సలకి పెళ్ళి అయిన తరువాత పూణేలోని, అత్తగారింటికి వచ్చింది. 1963లో, ఈమె తన తండ్రిని పూణేకి తన వద్దకు తీసుకువచ్చింది. పూణేలో 1967లో సమాధి చెందారు.

* * *

## లీల - 76

## బాబు చందోర్కర్ అలియాస్ వాసుదేవ్ నారాయణ్ చందోర్కర్

శ్రీసాయి సచ్చరిత్ర 46వ అధ్యాయంలో వీరి వివాహము గురించి ఇవ్వబడింది. గ్వాలియర్‌కి చెందిన శ్రీమంత్ జటాహర్ గారి కుమార్తె ఇందిరాబాయిని వివాహము చేసుకున్నాడు. నానాకి పెద్దకొడుకు. ఇతడు పూణేలో జన్మించాడు. ఇతను పుట్టిన తేదీ/సంవత్సరము తెలియదు.

అక్కడ డక్కన్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ వరకు చదివాడు. మ్యాథమెటిక్స్‌లో బి.ఎ చదివి అందులో హానర్సు సంపాదించాడు. ఒక సివిలియన్‌గా (పౌరుడిగా) రెండవ ప్రపంచ యుద్ధంలో అస్సామ్‌లో పనిచేశాడు. తరువాత కళ్యాణ్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేసాడు.

తరచూ షిర్డి తండ్రితో గాని యమ్.ప్రధాన్‌తో గాని వెళ్ళేవాడు. ఒకసారి తన తమ్ముడితోను, ప్రధాన్‌తోను షిర్డి వెళ్ళినప్పుడు అన్నదానానికి బాబాగారు డేగిసా తయారు చేస్తున్నారు. బాబాగారు ద్వారకామాయి నుంచి అందరిని తరిమివేసారు. బాబా, వీరిని ఆహ్వానించగా ఆశ్చర్యపోయాను. ఒకవారం తరువాత షిర్డి విడిచి వెళ్ళడానికి బాబా అనుమతిని ఇచ్చారు. ఆ సమయంలో బాబు బాబాగారి పాదసేవ చేస్తున్నారు. (వారి కాళ్ళు కడుగుతున్నాడు), ఆ తీర్థమును సేకరించి అది ఇంటికి తీసుకువెళ్ళి తన మిత్రులకు మరియు బంధువులకు ఇచ్చాడు. ఆవిధంగా పాదపూజకు నాంది పలికాడు. ఆరోగ్యవంతమైన జీవితము గడిపి 1958లో సమాధి చెందారు.

* * *

## లీల - 77

## రఘువీర్ బి.పురందరె

నాకు వీరితో 7 శతాబ్దాల నుంచి సంబంధము వుంది. అతను దూరంగా వున్నా నేను మరిచిపోను అని బాబా, ఇతని తల్లితో 1909లో మొదటిసారి షిర్డి వచ్చినప్పుడు చెప్పారు.

అతనికి సొంత ఇల్లు కట్టుకోమని బాబా చెప్పారు. ఇతను చాలా బీదవాడు. అనాధ మరియు నెలకి 25 రూపాయల జీతముతో బ్రతికేవాడు. పైగా పెద్ద కుటుంబాన్ని పోషించాలి. ఎవ్వరి వద్ద నుంచి పైసా తీసుకోవద్దని బాబా చెప్పారు. మొదటిగా పురందరె దీని గురించి అంతర్మధనము చెందేవాడు మరియు బాబాగారు ఇతను ఎప్పుడు కలిసిన, ఇల్లు ఎంతవరకు వచ్చింది అని అడిగేవారు. అంత పురోగతి లేదని చెప్పినప్పుడు బాబాగారు తిడుతూ ఆలస్యానికి తన మీద రాళ్ళు వెయ్యమని చెప్పేవారు. దీక్షిత్, చందోర్కర్ అతనికి ఇల్లు కట్టిస్తామనగా బాబాగారు ఇంకా కోపోద్రిక్తులు అయ్యారు. పురందరెకు ఆఫీసు నుంచి 500/- అప్పు ఇవ్వగా, బాంద్రాలో స్థలము కొన్నాడు. అప్పట్లో అది చవిటి బురద/భూమి మరియు నిర్మానుష్యంగా ఎడారిగా ఉండేది.

బాబాగారు నిన్ను నీ భార్యను పగలు రాత్రి చూసుకుంటాను అని అనేవారు. ఆ ఇల్లు కట్టి, గృహప్రవేశము చెయ్యడానికి మూడు సంవత్సరాలు పట్టింది. ఇప్పుడు అది బహుళ అంతస్థుల భవనము, అందులో వారి మనుమడు వుంటున్నాడు(ఫోటో 45)

<u>దత్తమందిరము దాదర్</u>

1909 సంవత్సరములో పురందరె భార్యకు కలరా చాలా తీవ్రంగా వచ్చింది. విరోచనాలు, వాంతులు ఎక్కువుగా అయ్యి డాక్టర్లు ఆమె బ్రతికే అవకాశము లేదని చెప్పారు. ఆమెకు బాబాగారి విబూది, తీర్థము ఇచ్చి ఇంట్లోంచి బయటకు వెళ్ళాడు. బాబాగారు, దత్త మందిరము ప్రక్కన నుంచుని వున్నట్లు చూసాడు (ఫోటో 46). ఆమెకు విబూది, తీర్థము ఇవ్వు అని బాబాగారు చెప్పి మాయమయ్యారు. అతను మరల విబూది, తీర్థము ఇవ్వగా అరగంటలో స్వస్థత చేకూరి పూర్తిగా కోలుకుంది.

<u>బాబాగారి వెండి విగ్రహము:</u>

బాబాగారు ఎప్పుడు పురందరె నుంచి రెండు రూపాయలు దక్షిణ తీసుకునే వారు. దీని మీద కుతూహలంతో బాబాగారిని రెండు రూపాయల గురించి అడగగా నేను డబ్బుకి వున్న విలువ గురించి పట్టించుకోను. కాని

నేను శ్రద్ధ, సబూరి గురించి ప్రాధాన్యత ఇస్తాను. అందువలన నిన్ను రెండు రూపాయలు అడిగాను అని అన్నారు. బాబాగారు తరచూ ఇచ్చే డబ్బును పురందరె తన పూజగదిలో వుంచేవాడు. అలాగే అతని కొడుకు కూడా.

కాని భవిష్యత్ తరాలకు వాటి విలువ తెలియదు. అందువలన ఇతని మనుమడు మొత్తము అన్ని వెండి నాణేలు తీసుకొని, కంసాలి వద్దకు వెళ్ళి వాటిని కరిగించి (ఫోటో 47, 48) బాబాగారి వెండి విగ్రహము తయారు చేయించాడు. ఆ విగ్రహాన్ని అందరూ జాగ్రత్తగా చూస్తారని అనుకొన్నాడు. ఈ విగ్రహాన్ని ఇప్పుడు కూడా పూజిస్తున్నారు.

బాబాగారి ఫోటో

బాబాగారు చాలామంది భక్తులకు, డబ్బులతో పాటు ఫోటోలు ఇచ్చేవారు. కొంతమందికి పుస్తకాలు ఇచ్చి చదవమనేవారు. తరువాత దాని విషయమై ధ్యానం చేయమనేవారు. బాబాగారు తన ఫోటోను (ఫోటో 89)పురందరేకు ఇచ్చారు. దానిని ఎంతోభక్తితో రోజూ పూజించేవాడు. తను కష్టాల్లో వున్నప్పుడు బాబాగారి ఫోటో ముందు, గుండెలవిసిపోయేటట్టు ఏడ్చేవాడు మరియు బాబా అతని ముందు ప్రత్యక్షమయ్యి అతనిని ఓదార్చేవారు.

* * *

## లీల - 78

## కె.జె భీష్మ యొక్క సమాధి

నాగపూర్ వద్ద గల, బుట్టిబోరి అనే గ్రామంలో 1854లో జన్మించాడు. వీరు ధనవంతులు, సనాతన బ్రాహ్మణుడు మరియు సంఘపరమైన కార్యక్రమాలలో పాల్గొనేవారు. అంటరానితనం నిర్మూలన అనేది వారి జీవిత లక్ష్యం. మొదటి భార్య పెళ్లైన వెంటనే చనిపోయిన తరువాత రెండవ పెళ్ళి చేసుకున్నాడు. వారికి నలుగురు పిల్లలు.

రెండవ భార్య చనిపోయిన తరువాత సన్యాసం తీసుకున్నాడు. వారికున్న 90 ఎకరాల భూమిని, ఆస్తిని త్యజించారు. ఇల్లు వదిలిపెట్టి భజనలు మరియు

కీర్తనలు చేసి, చాలా మత గ్రంథాలు రాసారు. 8-7-1934లో వేద మహర్షి సీతారామ్ హెగ్దెవార్ వద్ద సన్యాసదీక్ష స్వీకరించారు.

దీనికిముందు ఇండియాలో చాలా పుణ్య స్థలాలు తిరిగారు. ఒకసారి అమరావతి వెళ్ళి బాబాసాహెబ్ కపర్దె (ఫోటో 49)ని కలుసుకున్నారు. అప్పటి నుంచి వీరు మంచి స్నేహితులు అయ్యారు. దాదాసాహెబ్ వీరిని షిర్డి తీసుకువచ్చారు. (ఈ విషయము కపర్దె డైరీలో, వీరి షిర్డి ప్రయాణము 6-12-1911లో జరిగినట్లు వ్రాసారు) షిర్డిలో శ్రీరామ నవమి/ రాముని జన్మదిన ఉత్సవాలు భీష్మ జరిపించాడు. (శ్రీసాయి సచ్చరిత్ర అధ్యాయము 6)

చావడి ఉత్సవముతోపాటు 10-9-1909లో, బాబాగారికి సామూహిక ప్రార్థన కూడా ప్రారంభమైంది. శ్రీసాయినాథ్ భీష్మాజీ సగుణ ఉపాసన పుస్తక (హారతి పుస్తకం) పుస్తకాన్ని బాబాగారి పాదాల వద్ద 1911లో పెట్టాడు. బాబాగారు ఐదు లడ్డులు అడిగిన దానికి ప్రతిఫలంగా హారతి వ్రాసాడు. బాబాగారి మీద రాసిన 16 హారతుల్లో అధిక భాగము అనగా హారతులు భీష్మాచే (మొత్తము 9) స్వరపరచ బడినవి. తన చివరి రోజులు నాగపూర్ దగ్గరవున్న మొహప్పాలోని మురళీధర్ మందిరంలో గడిపాడు. వీరు (ఫోటో 40) 8-8-1935న ఆధ్యాత్మికంగా ఎన్నో అద్భుతమైన శక్తులు సాధించిన పిమ్మట సమాధి చెందారు.

* * *

## లీల - 79
## లక్ష్మీభాయి చించినీకర్

లక్ష్మీబాయి పూర్వీకులు (ఫోటో 33) కొరెఅనె చిన్న గ్రామానికి చెందినవారు. ఆమె ఇంటి పేరు పుంరదరె. వీరు చాలా ధనవంతులు వ్యవసాయ కుటుంబీకులు, వీరికి చాలా భూమి వుంది. ఈమె 1862లో జన్మించారు. ఈమెకు అన్నా(దామోదర్) తో బాల్యవివాహము జరిగింది.

అన్నా ఈమె కంటే రెండేళ్ళు పెద్దవాడు. ఇతడు దేశత్ బ్రాహ్మణుడు, యజుర్వేద మరియు అత్రి గోత్రమునకు చెందినవాడు. మరియు ఇతనికి చాలా భూములు, వాడే, నేవాలె మరియు చించినిలోవున్నాయి. దురదృష్టవశాత్తు,

ఈ భూములకు చట్టపరమైన సమస్య వచ్చింది. అన్నాకి ఇంగ్లీషు కాని సంస్కృతము కాని రాయడం, చదవటం రాదు. తను జీవితంలో ఎక్కువ భాగము, చించిని గ్రామములో జరిగింది. అతను తన గ్రామాన్ని విడిచి వెళ్ళటంకాని, ఏ పట్టణానికి గాని వెళ్ళలేదు. తన బంధువులతో తరచూ ఆ విషయమై గొడవపడటం, న్యాయపరమైన చిక్కులు వుండడంతో అతనికి మనశ్శాంతి కరువై ఒక సత్పురుషుడి వద్దకు వెళ్ళి వారి పాదాల వద్ద మనశ్శాంతిని పొందాలనుకున్నాడు. తాను పెద్దగా చదువుకోలేకపోయినా అతను చేసే మంచి పని ఏమిటంటే ప్రతి విషయాన్ని జాగ్రత్తగా సాక్ష్యాధార పత్రము తయారు చేసేవాడు అంటే డబ్బు వ్యవహారాలు, దస్తావేజు పేపరు మీద వ్రాసేవాడు. తన పంట మీద వచ్చే డబ్బులు వసూలు చేయటానికి వాడె గ్రామానికి చెందిన పండరీనాథ్ ఆత్మారామ్ బాబ్‌రెకి ఇచ్చాడు. వీరి బంధువు ఇతడు చించిని మరియు నెవలె నుంచి డబ్బులు జాగ్రత్తగా వసూలు చేసేవాడు. అతను ఆర్థికంగా బాగున్నా, పిల్లలు లేరు. వారి వయస్సు అప్పుడు 50 ఏళ్ళు. అందువల్ల పిల్లలు పుడతారన్న ఆశ లేదు.

అన్నా చిన్నప్పుడే వీరినాన్న చనిపోయారు. ఇతనికి 20 ఏళ్ళ వయస్సులో అమ్మ చనిపోయింది. తరువాత కొన్ని సంవత్సరాలకు ఇతని తమ్ముడు చనిపోయాడు. అందువల్ల విధవరాలైన, పిల్లలు లేని వదిన గారిని జాగ్రత్తగా చూసుకోవడం తన ఆర్థిక సమస్యలు తీరిన తరువాత స్వతంత్రుడు అయిన సద్గురువుని వెదకాలని ప్రయత్నించారు. అతని సమస్య అల్లా ఉన్నతి జ్ఞానము పొందిన సద్గురువును పొందడం ఎలాగ అని ఆలోచించసాగాడు. చాలామంది, నీకు సమయము వచ్చినప్పుడు సద్గురువు వస్తాడు అని చెప్పేవారు. ఈ విషయమై అతను ఆలోచిస్తుండగా సాయిబాబా యొక్క దివ్యత్వము గురించి విన్నాడు. వెంటనే సమయం వృధా చెయ్యకుండా తన కుటుంబంతో బాబా దర్శనం గురించి షిర్డి వెళ్ళారు. మిగతాదంతా ఒక చరిత్ర ఈరోజుకి కూడా ఆ చరిత్ర మనకు నిదర్శనము. బాబా చావడి మీద వున్న బోర్డులో “శ్రీసాయినాథ్ బాబాంచి లక్ష్మీబాయి దామోదర్ బాబ్రె, చించినకర్ చావడి, శక 1850. (షిర్డిలో అంబ్రూసియా అనే పుస్తకంలో వివరంగా ఇవ్వబడ్డాయి.

ఆ దంపతులు, షిర్డినే తమ నివాసము చేసుకుని అక్కడే వుండి సేవ చేసుకునేవారు. వారు షిర్డి మొదటిగా వచ్చినప్పుడు గోండ్‌కర్‌గుల్లె ఇంట్లో దిగారు. తరువాత షిండె, వాడాకు మారిపోయారు. బాబాగారి ప్రక్కన ఎప్పుడు ఉండేవాడు. వారిని విడిచి ఉండే వాడుకాదు. బాబా అతనిని అన్నా అని పిలిచేవారు. అందరూ ఇదే పేరుతో పిలిచేవారు, అదే అన్న పేరు శాశ్వతమైపోయింది. ఇతని భార్యను హేదంబి అని పిలిచేవారు. (హేదంబి అనే ఆవిడ పాండవరాజ్యంలో ఒక రాక్షసి) బాబాగారికి మాత్రమే ఈవిడను హేదంబి అని పిలవడానికి కారణం తెలుసును. బాబాగారి, పొట్ట మరియు వీపు (మసాజ్) మర్దనం చెయ్యడము అన్నాకి ఇష్టం. ఈ లీల సాయిసచ్చరిత్ర 24వ అధ్యాయములో వుంది.

10-7-1919లో వ్రాసిన వీలునామా ద్వారా తన ఆస్థి మొత్తాన్ని షిర్డిసాయి బాబా సంస్థానానికి దానము చేసాడు/వ్రాసి ఇచ్చాడు. న్యాయ సంబంధమైన చిక్కులు మరియు అప్పులు తీరిపోగా సాయి సంస్థానానికి ప్రతినెల 500 నుంచి 700 రూపాయలు ఆదాయము వచ్చేది. ఈ డబ్బులు బాబాగారి నిత్య నైవేద్యానికి మరియు  సమాధి మందిరంలో వున్న అఖండ దీపానికి కావలసిన నూనె గురించి ఖర్చు పెట్టేవారు. ఆ రోజుల్లో ఈ సేవ చాలా స్వాగతించదగినది ఎందుకంటే, అప్పట్లో ఆ డబ్బులు తక్కువ ఏమికావు.

ఈ యొక్క గ్రామీణ మరియు అత్యంత గొప్పభక్తుడు తన చివరిశ్వాస 1920 ఏప్రిల్ 15న వదిలారు. లక్ష్మీబాయి ఒక సంవత్సరము తరువాత చనిపోయింది. చించినిలోని తన భూమిలో బాబాగారి మందిరము కట్టాలని అన్నా కోరిక. వారి కోరిక నెరవేరి, ఒక అందమైన మందిరము చించినిలోని వారి భూమిలో కట్టడం జరిగింది. షిర్డిసాయి సంస్థాన్ వారు ఈ భవన నిర్మాణానికి ధన సహాయము చేసారు.

(సూచిక: శ్రీసాయిలీల అంకము4 సంవత్సరము 32, 1955)

* * *

# లీల - 80

## అబ్దుల్‌జాన్ పఠాన్

అబ్దుల్‌జాన్ (ఫోటో 25) తర్బెలా నుంచి ఇండియాకు పిల్లవాడుగా వచ్చాడు. అతనికి మక్కా వెళ్ళాలనే కోరిక వున్నా, అతనికి సహాయము చేసేవారు ఎవ్వరూలేరు. బొంబాయి వెళ్ళడానికి మన్మాడ్‌లో దిగాడు. అక్కడ బాబాగారి దివ్యత్వము గురించి విన్నాడు మరియు ఫకీరులకు ఉదారంగా డబ్బులు ఇవ్వడం, వారికి మక్కా వెళ్ళడానికి ధన సహాయము చేస్తారని విన్నాడు. అందువల్ల షిర్డి వచ్చి ద్వారకామాయిలో బాబా గారిని కలిసాడు. బాబాగారు, ఇతను ఒకరిని ఒకరు చూసుకున్నారు. బాబాగారి కళ్ళల్లోకి చూసిన తరువాత అబ్దుల్‌కి శక్తి వచ్చినట్లు అయ్యింది. అతడు వెంటనే బాబా తన గురువు అని తలిచాడు. ఆ విధంగా షిర్డిలో ఉండిపోయాడు. చిన్నప్పటి నుంచి ఈర్ష్య ఎక్కువ మరియు మూఢభక్తి కలవాడు మరియు హిందువులను శత్రువులుగా చూసేవాడు. మూడు సంవత్సరాల తరువాత ఈ అభిప్రాయము మారింది. శతృత్వం వలన ఉపయోగము లేదని తెలుసుకొన్నాడు. దేవాలయాలను పడగొట్టడం, చంపడం, అతనిని బాధపరచాయి. బాబా అతని మనస్సు మీద తన ప్రభారం చూపించారు. అతడు షిర్డి విడిచి వెళ్ళలేదు.

షిర్డికి 12 మైళ్ళ దూరంలో గల కొహరాలె అనే గ్రామంలో ఇతనిని ఉండమని చెప్పారు. బాబాగారి కోరికను ఇతను మన్నించాడు. అతను మక్కా వెళ్ళలేదు. ఎందుకంటే షిర్డియే అతని మక్కా మరియు మదినా. ఇతను మహాసమాధి చెందే ముందు బాబాగారు నీవు ఏది అడిగినా నేను ఇస్తాను అని అన్నారు. అప్పుడు అబ్దుల్, బాబా నాకు ఆరు అడుగుల భూమి, నా శవాన్ని పాతి పెట్టడానికి బాబా అని అన్నాడు. ఇతని వంశస్థులు ఆ ఇంట్లోనే వుంటున్నారు మరియు ఇతని సమాధి పక్కనే ఉంది.

* * *

# లీల - 81
## రామ్‌బాబా

1914 ఫిబ్రవరి 22న బాబాగారు అతనిని ఆహ్వానిస్తూ “యే కుత్తె ఇదర్ ఆజాన, అరె! జో, హజమ్‌కర్ సక్తా వహితో కా సక్తా హై (ఓ కుక్కా ఇక్కడికి రా, ఎవరైతే తిని జీర్ణించుకుంటారో వారే తినాలి) ఈ లీల సాయి సచ్చరిత్ర 23న అధ్యాయములో వర్ణించబడినది. ఒకసారి చందోర్కర్, రామ్‌బాబా మసీదుకి వచ్చినప్పుడు, బాబాగారు రొట్టెను ఉల్లిపాయతో తినడం చూసినప్పుడు, రామ్‌బాబాకి అనుమానము వచ్చింది. ఉల్లిపాయతో రొట్టె తినేవాడు తనకు ఎలాగ సహాయము చేస్తాడు అని అనుకున్నాడు.

అతని మనస్సు గ్రహించి బాబా, నానా ఎవరైతే ఉల్లిపాయ తిని జీర్ణించు కుంటారో వారే తినాలి అని అన్నారు. ఇది విని రామ్‌బాబా(ఫోటో 67) నిశ్చేష్ఠుడయ్యి, ప్రశాంతమైన పరిశుభ్రమైన మనస్సుతో బాబాగారిని తాను సమాధి చెందడానికి వచ్చే సమస్యలు వివరించాడు.

తన జీవితము అలా పూర్తిగా అనుభవించాక 1910 రామ్‌బాబా సన్యాసము తీసుకున్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని, బులసంద్ సహార్ జిల్లాలోని కారన్‌బాస్‌లో సన్యాస దీక్ష ఇవ్వబడింది. సాధారణంగా సన్యాసి స్వభావం అవడం వలన, దేశము నలుమూలలా తిరిగి చాలామంది సన్యాసులను కలిసి వారితో సంభాషించేవాడు. స్వామి శివానంద, రమణ మహర్షి వంటి గొప్ప సాధువులను/ సత్పురుషులను కలుసుకున్నాడు.

తన బిక్షపాత్రతో (కాపర్), తన సిబ్బందితో అడవులు, కొండలలో ఇండియా అంతా తిరిగాడు. బాబాగారిని కలిసిన తరువాత అతని జీవితంలో మార్పు వచ్చింది. అతని యొక్క అహంకారాన్ని బాబాగారి పాదాల వద్ద వదలి పెట్టాడు. ఎలాగంటే ఎప్పుడు నేను అనే పదము వాడలేదు. సంభాషణలో తాను రాముడిగా చెప్పు కునేవాడు. తన భక్తులను ప్రియమైన నావారు అని పిలిచేవాడు.

నర్మదా నది పరిక్రమణ చేస్తున్నప్పుడు హన్సదేవ్‌జి మహరాజ్‌ని కలుసుకున్నాడు. ఇతనిని గరుడేశ్వరులోని తెంబేస్వామిని కలుసుకోమని చెప్పారు.

తరువాత ఇతను మని నాగేశ్వర్ వెళ్ళాడు. రామ్‌బాబా అక్కడ వుండగా, సౌరాష్ట్రకు చెందిన ఇద్దరు రాణులు నాథ్‌జి మహరాజ్‌వద్దకు వచ్చి, షిర్డి వెళ్ళడానికి అనుమతి అడిగారు. వారికి అనుమతి ఇచ్చి రామ్‌బాబాని వీరి వెంట వెళ్ళమని చెప్పారు. వీరు కారు మీద వెళ్ళి, మధ్యాహ్న హారతి ముందు చేరుకున్నారు.

బాబాగారిని కలుసుకోవడానికి గర్భగుడిలోకి రామ్‌బాబా వెళ్ళాడు. వారి కళ్ళతో ఒకరిని ఒకరు చూసుకున్నారు. అప్పుడు చాలా లోతైన, తీవ్రమైన దృష్టితో రెండు నిమిషాలు ఒకరిని ఒకరు చూసుకున్నారు. తరువాత రామ్‌బాబాలో చాలా మార్పు వచ్చింది. పూర్వములాగ లేదు. అతడు ఆనందము మరియు తన్మయత్వము పొందాడు. బాబాగారి దయ ఇతనికి లభించింది.

* * *

## లీల-82

## బాలాసాహెబ్ రుద్ర

సెప్టెంబరు 1905లో బాలాసాహెబ్, జలగావ్ (ఖాండేష్ జిల్లా)లో పుట్టాడు. వీరి నాన్నగారు పోలీస్ సూపరింటెండెంట్. ఆ రోజుల్లో ఈ పదవికి చాలా గౌరవము వుండేది మరియు జీతము కూడా ఎక్కువగా వుండేది. అతనికి ఇద్దరు తండ్రి వరుస చిన్నాన్నలు. ఒకరు లాయరు మరొకరు సార్జెంట్.

వీరి కుటుంబము షిర్డికి వచ్చిన పరిస్థితులు చాలా కుతూహలంగా వుంటాయి. ఒకసారి వీరి మామ్మ సరస్వతిబాల మరియు అత్తయ్య గంగాపూర్ యాత్ర వెళ్ళారు. బాలాసాహెబ్ (ఫోటో 78) అప్పుడు 10ఏళ్ళ బాలుడు వీరితో వెళ్ళాడు. ఆ యాత్ర చాలా ఫలవంతంగా జరిగింది. కానీ తిరుగు ప్రయాణంలో జరిగిన ఒక వింత సంఘటన వారి జీవితాన్ని మార్చివేసింది. వారు తిరుగుప్రయాణంలో ఒక శ్మశానము ప్రక్క నుంచి వస్తున్నారు. అక్కడ ఒక శవాన్ని దహనం చేస్తుండగా ఆ శవము చెయ్యి పైకెత్తి, ఊపుతున్నది. ఇది చూసి భయపడి ఆమెకు విరేచనాలు మొదలయ్యాయి. రోజూ ఉదయము, సాయంకాలము ఆవిడకు విరేచనాలు అయ్యి. టాయిలెట్‌కి వెళ్ళ సాగింది.

చాలా మందులు వాడినా విరేచనాలు ఆగలేదు. చాలా పూజలు సుమారు చేసినా వ్యాధి నయం కాలేదు. షిర్డి వెళ్ళి అక్కడ బాబాగారిని శరణుపొందితే తగ్గుతుందని ఎవరో సలహా ఇచ్చారు.

అది 1913సంవత్సరము, బాలాసాహెబ్ తన మామ్మతోను మరియు జబ్బుపడిన అత్తయ్యతోను షిర్డి వెళ్ళాడు. అందరికీ బాబాగారు ఊదీ అద్దారు. వారి అత్తయ్యకి మాత్రము ఊదీ నోట్లోకి తీసుకోమన్నారు. బాబాగారు, బాలసాహెబ్ నుదుటి మీద ఊదీ పెట్టిన తరువాత అతని తలను బాగా ఊపీ, నిశ్శబ్ధంగా ఆశీర్వాదము ఇచ్చారు. బాలసాహెబ్ చాలా ఆనందపడ్డాడు. అప్పటినుంచి బాబాగారంటే ప్రేమ, భక్తి పెరగసాగాయి.

బాలాసాహెబ్ చాలా మరాఠి పత్రికలకు సంపాదకుడిగా పనిచేసారు. వీరు కుటుంబముతో పూణేలో స్థిరపడ్డారు. వీరు ఆధ్యాత్మిక జీవితము గడిపి, బాబాగారికి అంకితభక్తుడు అయ్యాడు. వీరు 2006 లో గుడి గుడిపాడ్వ రోజున నిర్యాణము చెందారు.

* * *

# ముక్తాయింపు

ఇది ముగించేలోపు నేను 'షిలాది' మీద నా ఆలోచనలు, అభిప్రాయాలు ఇవ్వదలచు కొన్నాను. నాకు షిర్డి తల్లి లాంటిది. వారు చెడ్డవారైన, మంచివారైన అందరిని బాగా చూసుకుంటుంది. నీవు జీవితములో ఎక్కడికి వెళ్ళినా, అన్నిదారులు షిర్డి నుంచే మొదలు అవుతాయి.

డా॥కేశవ్ బి.గవాంకర్ ఈ విధంగా వ్రాస్తున్నారు. శ్రీ ఆదిగురు శంకరాచార్యుడు తన జఠాఝూటం నుంచి గంగను సృష్టించారు. శంకరుడు తన జుట్టును విదిలించినప్పుడు (చుట్టుకున్న జడలు)అందులోంచి త్రయంబకేశ్వర్ వద్దవున్న బ్రహ్మ గిరి పర్వతాల మీద నుంచి గోదావరి నది పొంగి పొర్లింది. గోదావరికి అర్థము ఇలా వుంది. గో–దా–వ–రిగా అంటే భూమి అంటే ఇవ్వడము. దరి అంటే మంచిని చేస్తుంది/ఇస్తుంది. అందరికంటే ముందు అని అర్థము.

ఉత్తర భారతంలో గంగానదిని పూజిస్తే దక్షిణ భారతములో గోదావరిని పూజిస్తారు. ఈ గోదావరి ఒడ్డులో చాలా మంది సాధువులు ఆశ్రయం పొందారు. చాలాకాలము జీవించారు. నివృత్తినాథుడు, బ్రహ్మగిరి వద్ద ప్రదక్షిణలు చేస్తున్న గైనినాథ్‌ని కలుసుకుని నాథ్ సాంప్రదాయము లేక భక్తి మార్గాన్ని ప్రాచుర్యము చెయ్యమని చెప్పారు. గైనినాథ్ తిరిగి ఈ బాధ్యతను ధ్యానేశ్వర్ మీద పెట్టారు. ఈ విధంగా నాథ్ సాంప్రదాయము, చాలా దూరం విస్తరించింది. ముఖ్యంగా మహారాష్ట్రలో ప్రజలు భక్తి మార్గంలోకి మళ్ళి చాలా భజనలు అభంగాలు వ్రాయబడి, పాడబడుతున్నాయి. మరియు వాకారి సాంప్రదాయము వర్థిల్లుతుంది.

బ్రిటీషువారు వచ్చిన తరువాత ప్రజలు పాశ్చాత్య సాంప్రదాయము వైపు మళ్ళారు. భక్తి మార్గము నెమ్మదిగా సన్నగిల్లసాగింది. అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో బాబా షిలాదిలో ఆవిర్భవించారు. షిలాది అహ్మద్‌నగర్‌జిల్లా, రహతా

తాలుకాలో చిన్న కుగ్రామం. గోదావరి నదికి ఎనిమిది మైళ్ళ దూరంలో వుంది.

ఆ రోజుల్లో షిలాది అని పిలువబడే ఈ గ్రామము చాలా అదృష్టవంతమైనది. ఎందుకంటే బాబాగారు ఇక్కడ నేలమీద నడిచి, దీనిని పవిత్రము చేసారు. షిలాది అనేది రెండు మూల పదాలుగా విభజించి చూడవచ్చును. షీల మరియు ది. షీల అంటే పర్వతము అని అర్థము. ఆ గ్రామము దాని బుద్ధి అని అర్థము.నిర్మలంగా, నిశ్శబ్దంగా ఏకాగ్రాతతో పవిత్రంగాను వుండే ఒక పర్వతంలా వుంటుంది. ఈ గ్రామము ఎంత పవిత్రమైనది అంటే గంగాఘీర్, దేవిదాసి లాంటి సాధువులు ఇక్కడ వుండడానికి వచ్చారు. కాలము గడుస్తున్నకొద్ది షీలాది షిర్డిగా మారింది. మోరేశ్వర్ ప్రధాన్ శ్యామరావు, జయకర్‌ని షిర్డికి తీసుకువచ్చాడు. బాబాగారి చిత్తరువు గీయమని చెప్పాడు. అతనిని మూడు చిత్తరువులు గీయమని చెప్పాడు. అందువల్ల జయకర్ షిర్డిలో తొమ్మిది నెలలు వున్నాడు. గీసిన ప్రతిసారి దానిని బాబాగారు చింపి వేసేవారు. చివరగా ఒక అందమైన బాబా చిత్తరువు గీసాడు. అది ఇప్పుడు మ్యూజియంలో వుంది. బాబా నవ్వుతూ బనావో ఐర్ బనావో మైతో గలిగలిమే రహ్నే వాలాహు (చాలా చిత్తరువులు తయారు చెయ్యి ఎందుకంటే నేను ప్రతీ వీధిలోను వుంటాను) బాబాగారి మాట నిజము అయ్యేను అన్నట్లుగా, మనము ఇండియాలో ప్రతి పట్టణము లోను, పల్లెలోను, ప్రతి వీధిలోను, మారుమూల వీధుల్లోను బాబాగారి గుడి చూస్తున్నాము.

మహల్సాపతితో బాబా మాట్లాడుతూ తరచూ షిర్డి భవిష్యత్తు గురించి చెప్పేవారు. అరె భగత్ ఈ చిన్న గ్రామము భవిష్యత్తులో చాలా ప్రసిద్ధమైన పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. పెద్దపెద్ద భవంతులు వస్తాయి మరియు యాత్రికులు/ భక్తులు చాలా దూర ప్రదేశాల నుంచి ఇక్కడకు వస్తారు. చాలా పెద్దపెద్ద ఉద్యోగస్తులు, పేరు ప్రఖ్యాతులు వున్న ప్రజలు షిర్డి దర్శనానికి

వస్తారు. ముందుముందు ఆడంబర ప్రదర్శనలు ఉత్సవాలు వుంటాయి. చీమలు బారులు తీరినట్లు ప్రజలు ఇక్కడికి వస్తారు. శ్యామాతోను, తర్కడ్‌తోను బాబాగారు, షిర్డి భవిష్యత్తు చెబుతూ బంగారురోజులు మనముందు వున్నాయి. వీరి మాటలు నిజము అయ్యి ప్రపంచము నలుమూలల నుంచి భక్తులు షిర్డి వస్తున్నారు. ఒకసారి షిర్డి వచ్చిన వారికి మరల మరల రావాలి అనే తపన ఉంటుంది.

* * *



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ ఉత్పాదన
విజయ
హైదరాబాద్
"నాణ్యతలో రాజీలేదు....
ధరలో సాటిరాదు...."
BRAND OF TELANGANA
కొన్ని బంధాలు నిలుస్తాయి తరతరాలుగా..
Vijaya
HYDERABAD
REFINED SUNFLOWER OIL
REFINED RICE BRAN OIL
REFINED GROUNDNUT OIL
RBD PALMOLIEN OIL
PREMIUM GINGELLY OIL
PURE COCONUT OIL
VEGETABLE COOKING OIL
COLD PRESSED GROUNDNUT OIL
Premium RBD Palmolein Oil
Premium Refined RiceBran Oil
Refined Sunflower Oil
Double Filtered Groundnut Oil
Premium GINGELLY OIL
For Consumer Feedback - Tel.: 040-23235501/02 | e-mail: tsoilfed@gmail.com | website: www.tsoilfed.com




శిరిడీ సాయిబాబా మందిరం, లక్ష్మీనగర్, సైదాబాద్, హైదరాబాద్

శ్రద్ధ　　సమర్థ సద్గురు శ్రీ సాయినాథాయనమః　　సబూరి



# శ్రీ సాయి జ్ఞానయజ్ఞం

జ్ఞానదానం - అన్నదానం



## సమర్థ సద్గురువు శ్రీ సాయినాథుల వారి ఆశీర్వాదంతో "శ్రీ సాయి జ్ఞానయజ్ఞం" నిర్వహిస్తున్న సేవా కార్యక్రమ వివరములు

హేమాడ్‌పంత్ గారు రచించిన బాబా యొక్క జీవిత చరిత్ర "శ్రీ సాయి సచ్చరిత్ర" మరియు దాసగణు మహారాజ్ గారు రచించిన "శ్రీ సాయినాథ స్తవనమంజరి" అను ఈ రెండు పవిత్ర గ్రంథములను సాయినాథుని ప్రియ భక్తుల అందరి ఇళ్ళల్లో ఉండాలనే సుసంకల్పంతో, శ్రీ సాయిబాబా కథలలోని మాధుర్యాన్ని, బాబా అమృత తుల్యమైన పలుకులను ప్రతి బాబా భక్తుని ఇంట ప్రసరింపచేయాలనే లక్ష్యంతో 12.05.2019 నాడు సాయినాథుని అనుజ్ఞ, ఆశీర్వాదాలతో "శ్రీ సాయి జ్ఞానయజ్ఞం" ఏర్పాటు చేయబడినది.

అనతి కాలంలోనే వేలాది కుటుంబాలకు ఈ గ్రంథాలు చేరువయ్యాయి / చేరువ అవుతూనే ఉన్నాయి.

**జ్ఞానదానం:** "విద్యాదానం సర్వదాన ప్రధానం" అంటే జ్ఞానం అత్యంత విలువైనది. సాయినాథుని ప్రఖ్యాత గ్రంథాలైన సచ్చరిత్ర, స్తవనమంజరి గ్రంథాలను ప్రతి భక్తుని గృహానికి ఉచితంగా పంపిణీ. జ్ఞానంతో భగవంతుడిని చేరుకోగలం, జ్ఞానాన్ని పంచి ఇతరులను భగవంతునికి దగ్గరగా చేర్చగలం. ఇదే శ్రీ సాయి జ్ఞానయజ్ఞం మొదటి సేవ.

**అన్నదానం:** అన్నం పరబ్రహ్మ స్వరూపం. ధర్మ, అర్థ, కామ మోక్షాలను పొందేందుకు ఆహారం మాత్రమే శరీరానికి తోడ్పడుతుంది. అన్నసంతర్పణలో పాల్గొనే వ్యక్తికి దేవతల యొక్క అనుగ్రహం లభిస్తుంది. జీవులు ఆహారం లేకుండా జీవించలేవు కాబట్టి అన్నదాతలను ప్రాణదాతలుగా పరిగణిస్తారు. శ్రీ సాయి జ్ఞానయజ్ఞంలో జరుగుతున్న రెండవ సేవ ఇదే.

భారతదేశపు నలుమూలలా గల వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలు, శారీరక మానసిక పునరావాస కేంద్రాలలో, రహదారులపై ఉండి నివసించిన వారికి అన్నదానాలు, ఆహారపొట్లాల పంపిణీలు, అవసరం మేరకు నిత్యావసర సరుకుల కిట్స్, పిల్లల ఆశ్రమాల్లో స్నాక్స్ కిట్స్, ఇలా అవసరం ఉన్న చోట్ల మన శక్తిమేర సాయి సేవలు నిర్వహిస్తున్నాము. మా లక్ష్యం బాధితులందరికి సేవ చేయలేకపోవచ్చు, కానీ అది ఖచ్చితంగా సహాయం చేయాల్సిన వారిలో కనీసం కొందరికైనా చేరుతుంది. శ్రీ సాయినాథుని సూచనల మేరకు పై రెండు సేవలను దశలవారీగా నిర్వహిస్తున్నాము.

**శ్రీ సాయి జ్ఞానయజ్ఞం యొక్క సేవా ద్వారాలు ఎల్లప్పుడు తెరిచే ఉంటాయి.**
**ఈ సేవలలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న భక్తులు దయచేసి మమ్మల్ని సంప్రదించగలరు.**

**శ్రీ సాయి జ్ఞానయజ్ఞం - ఫోన్: 8555097978, 7893000266.**

Regd. No. 218/IV to 2021